తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-2-2018 గురువారం సంపుటి :24 సంచిక : 1 పేజీలు :16 వెల : 5.00



బుధవారం మేడారంలోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద అశేష భక్తజన సందోహం

కొలువు దీరిన సారలమ్మ

కన్నెపల్లి వెన్నెలమ్మ రాకతో ఆరంభమైన మహాజాతర

సారలమ్మ పూజారి అలక.. రాత్రి 8.20కి కన్నెపెల్లి నుండి బయలుదేరిన సారలమ్మ

అర్ధరాత్రి 12.12 గం.కు గద్దెపైకి చేరిన వెన్నెలమ్మ.. జాతరలో మార్మోగిన వనదేవతల నామస్మరణ

జనారణ్యంగా మారిన మేడారం.. జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన ఉపముఖ్యమంత్రి కడియం

నేడు ప్రధాన ఘట్టం సమ్మక్క రాక.. తాడ్వాయి వద్ద రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భక్తులు మృతి

మేడారం నుండి అచ్యుత రఘునాథ్ / లక్ష్మీనారాయణ

మేడారం మహాజాతర తొలిఘట్టం ఆవిష్కృతమైంది. కోట్లాది భక్తులు ఎదురు చూసే అపురూప క్షణాలు సాక్షాత్కరించాయి. మేడారంలో బుధవారం సారలమ్మ రాక అపూర్వ ఘట్టంగా నిలిచింది. దారి పొడవునా లక్షలాది మంది అమ్మ కోసం ఎదురు చూస్తూ.. దండాలు పెడుతూ.. దూపదీపాలు సమర్పిస్తూ స్వాగతం పలికారు. భక్తజనుల ఆరాధ్యదైవమైన సారలమ్మ బుధవారం రాత్రి పొద్దుపోయాక మేడారం ఆలయంలోని గద్దెకు ఏతెంచింది. సారలమ్మతో పాటు గోవిందరాజులు, పగిడిద్దరాజులు కూడా జంపన్నవాగు దాటుకుంటూ తమ గద్దెలపై కొలువుదీరారు. మేడారం జాతర కమిటి చైర్మన్ కాకలింగయ్య ఆధ్యర్యంలో వంశీయులైన గిరిజన పూజారుల ప్రత్యేక సంప్రదాయ పూజల అనంతరం సారలమ్మ తల్లికి

≫2





బుధవారం మేడారంలోని జంపన్నవాగులో స్నానమాచరిస్తున్న భక్తజనం

వరాల కేంద్ర బడ్జెట్ నేడే

ఆదాయం పన్ను శ్లాబ్‌లు సవరించే అవకాశం

కార్పోరేట్ రంగానికి 25% పన్ను కుదింపు!

ఎన్నికల బడ్జెట్‌గా పలు పన్ను రాయితీలు

సామాన్యుడిపై ఎలాంటి భారం పడని పద్దులు

జిఎస్‌టి తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే

ఆర్థిక లోటును తగ్గించేందుకు పలు చర్యలు



పార్లమెంటుకు సమర్పించనున్న బడ్జెట్‌కు బుధవారం తుదిమెరుగులు దిద్దుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీ

న్యూఢిల్లీ,జనవరి 31: కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ గురువారం పార్లమెంటులోప్రవేశపెట్టనున్న తన పూర్తిస్థాయి బడ్జెట్‌లో అధికంగా వ్యవసాయరంగ సమస్యలు, ఉపాధి కొలువులు, అభివృద్ధినిమిత్తం మౌలిక వనరులరంగంపై వ్యయం వంటి వాటికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తాయని అంచనా. వీటికితోడు ఇప్పటికే కార్పొరేట్ పన్నులరంగంలో 30నుంచి 25శాతానికి పన్ను తగ్గింపు, వ్యక్తిగత ఆదాయపు పన్నులపరంగా శ్లాబ్ ల సవరణ వంటివిజరుగుతాయని మధ్యతరగతి ప్రజానీకం, ఉద్యోగరంగాలు ఎక్కువ దృష్టిపెడుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం అవుతున్న దశలో ఈ ఏడాది ఎనిమిది అసెంబ్లీలకు ఎన్నికలుజరుగు తున్నందున కార్పొ రేట్ రంగం, పెట్టుబడులు, వ్యక్తిగత ఆదాయపు పన్ను శ్లాబ్‌లు,కార్పొరేట్‌రంగానికి 25శాతానికి పన్ను కుదింపుతోపాటు ఆదాయపు పన్నుశ్లాబ్‌ల సవరణ కూడా కీలకం అవుతున్నాయి. అంతేకాకుండా చిరువ్యాపారులకు సైతం ఈబడ్జెట్‌పై ఎక్కువ ఆశలు కలుగుతున్నాయి. ప్రస్తుత ప్రాజెక్టులకు వ్యయంపెంచడంతో పాటు కేటాయింపులుసైతం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం ఈదిశగా దేశీయ సామర్ధ్యంపెంచుకునేందు రక్షణరంగానికికేటాయింపులు పెరుగుతాయని అంచనా. అలాగే ప్రధానంగ వ్యవసాయం, విద్య,హెల్త్‌కేర్‌రంగంతోపాటు కార్పొరేట్ రంగం, విదేశీ పెట్టుబడులకు మిన హాయింపులు ప్రోత్సాహకాలు వంటివిసైతం కీలకం అవుతున్నాయి. గ్రామీణప్రాంతంలో వ్యవసాయ రంగంపైమోడీ ప్రభుత్వం చిన్నచూపుచూస్తున్నదన్న అసహనంరైతుల్లో ఉంది. ఈ అంశం గుజరాత్ఎన్నికల్లోనే బోధపడింది. దీనిపై రానున్న కాలంలో బడ్జెట్‌పరంగా కేటాయింపులు పెంచకపోతే రైతుల్లో మరింత అసహనం పెరుగుతుంది. ఇన్‌పుట్‌సబ్సిడీ,ఎరువుల ధరల తగ్గింపుతోపాటు ప్రత్యేకించి పంటలబీమా పథం అమలు ఖచ్చితంగా జరగాలి. ఈ ప్రయోజనాలు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే. 2022 నాటికి దేశంలో అందరికీ పక్కాఇళ్లఅన్న నినాదం సార్ధకత చేకూరాలంటే గ్రామీణప్రాంతాల్లో పక్కా ఇళ్లనిర్మాణం పెరగాల్సి ఉంది. ఎంఎన్‌ఆర్‌ఇజిఎ సాగునీటి ప్రాజెక్టులు పంటలబీమా పథకం వంటివి రైతులపరంగా ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకోవాల్సిన అంశాలుగా చెపుతున్నారు. ఇక చిన్న వ్యాపారులుమొత్తంగా దేశంలో బిజెపి ఓటుబ్యాంకుగా నిలిచారు. ఇటీవల జిఎస్‌టి అమలుతో వీరందరికీ భారీ విఘాతం కలిగింది. ప్రస్తుతం ఈ రంగంపై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక వ్యక్తిగత ఆదాయపు పన్ను వియంలో ఇప్పటివరకూ ఉన్న 2.5 లక్షల పరిమితిని మూడు లక్షలకు పెంచాలని కొందరు, ఏకంగా ఐదు లక్షలకు పెంచినపక్షంలో ప్రజల్లో వినిమయ

≫2



బుధవారం అసాధారణంగా సంభవించిన చంద్రగ్రహణ దృశ్యాలు. ఎన్నడూ లేని విధంగా తెల్లటి చంద్రబింబం గ్రహణవేళ ఎర్రగా మారిన దృశ్యాన్ని చిత్రంలో చూడవచ్చు.

సిఎం లక్ష్యాల సాధనకు
నిరంతర కృషి

నిర్దేశిత సమయంలో ప్రాజెక్టుల పూర్తిపై ప్రత్యేక దృష్టి

కొత్త సిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్కే జోషి



బుధవారం కొత్త సిఎస్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌కె జోషి

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా డా.శైలేంద్ర కుమార్ జోషి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సీఎస్ ఎస్పీసింగ్ పదవీ కాలం ముగియడంతో నూతన సీఎస్‌గా ఎస్కే జోషిని నియమిస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు సాధారణ పరిపాలనా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జోషి ప్రస్తుతం నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్కే జోషి బుధవారం మధ్యాహ్నం 3-30 గంటలకు సచివాలయంలోని సి-బ్లాక్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్కే జోషి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తాననీ, ప్రభుత్వం ముందున్న సవాళ్లను టీం వర్క్‌తో అధిగమిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా చూడటమే తన ముందును ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో సీఎం కేసీఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వంటి అత్యున్నత పదవి అప్పగించిందుకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సమర్థవంగా పని చేస్తానని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది జూన్-జూలైలోగా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి కావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. ప్రభుత్వం ప్రజల అంచనాలకు అనుగుణంగానే పనిచేస్తున్నదనీ, ఉద్యోగుల విభజనకు సంబంధించి అన్ని వర్గాల వారీతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై స్పందిస్తూ అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు స్వీకరిస్తున్నామనీ, ప్రభుత్వ ప్రాధాన్యతలను బట్టి ఆయా శాఖలకు

≫2

800 మె.వా. కెటిపిఎస్ బాయిలర్
ట్రయల్‌రన్ షురూ!

ప్రారంభించిన ప్రభాకర్‌రావు, అభినందించిన కెసిఆర్

ప్లాంట్ల నిర్మాణం ప్రభుత్వరంగ సంస్థలకు అప్పగింత

ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులో 17వేల మె.వా.

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి31: కొత్తగూడంలో 800 మెగావాట్ల స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన కెటిపిఎస్ ఏడవదశ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తికి అత్యంత కీలకమైన బాయిలర్‌ను జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు బుధవారం ఉదయం వెలిగించారు. బాయిలర్ వెలిగించడంతో ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ట్రయలరన్ విజయవంతంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షంవ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ బుధవారం ఉదయం జెన్‌కో-ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు ఫోన్‌చేసి అభినందనలు తెలిపారు. పారదర్శకత, పనుల్లో వేగం సాధించాలనే లక్ష్యాలతో విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాన్ని ప్రభుత్వ రంగసంస్థలకు అప్పగించామని,ఈ లక్ష్యం నెరవేరుతుండటం సంతోషకరమన్నారు. తక్కువ సమయంలో నిర్మిస్తున్న కెటిపిఎస్‌ను స్ఫూర్తిగా తీసుకుని భద్రాద్రి,యాదాద్రి ప్లాంట్ల నిర్మాణం చేపట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణను మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యుత్‌శాఖ ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని సిఎం అభినందించారు. కాగా,ఉదయం కెటిపిఎస్‌లో విద్యుత్ ఉత్పత్తికి అత్యంత కీలకమైన బాయిలర్‌ను వెలిగించి, ట్రయల్‌రన్‌ను ప్రారంభించిన అనంతరం ప్రభాకర్ రావు మాట్లాడుతూ మార్చి 31లోగా ఈ ప్లాంటును గ్రిడ్‌కు సింక్రనైజ్ చేయనున్నట్లు ప్రకటించారు.ఉత్తరాంచల్ రాష్ట్రం హరిద్వార్ బిహెచ్ఇఎల్‌లో తయారు చేసి, ఇటీవలనే కెటిపిఎస్ తరలించిన భారీ జనరేటర్ స్టేటర్‌తో బాయిలర్‌ను అనుసంధానం చేశారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో డైరక్టర్లు రాధాకృష్ణ,సచ్చిదానంద, ఇడిలు అజయ్,లక్ష్మయ్య, ప్లాంట్ చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య,సిఇ శ్రీనివాస్, కన్సల్టెంట్ గోపాలకృష్ణ, బిహెచ్ఇఎల్ ఇడి ముఖోపాధ్యాయ, ఉన్నతాధికారులు మూర్కు, పిఎస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు. బాయిలర్ లైట్‌ఆఫ్ విజయవంతం కావడంతో మార్చి 31లోగా ప్లాంటును గ్రిడ్‌కు అనుసంధానం చేయాలనే లక్ష్యం నెరవేరేందుకు మార్గం సుగమమైంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రారంభించి,పూర్తి చేసే మొదటి ప్రాజెక్టుగా కెటిపిఎస్ ఏడవ దశ 800 మెగావాట్ల ప్లాంట్లు చరిత్రలో నిలవనుంది. రూ.5,700 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్లాంటు నిర్మాణ పనులను 2015 జనవరి 1న ప్రారంభించారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి సరిగ్గా 39 నెలలు అవుతుంది. దేశంలో కొత్త విద్యుత్ కేంద్రం ప్రారంభించి 48 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని కేంద్రీయ విద్యుత్ మండలి(సిఈఏ) నిబంధనలున్నాయి. అయితే కొత్తగూడెం ప్లాంటు నిర్మాణం అంతకన్నా తక్కువ వ్యవధిలోనే నిర్మాణం పూర్తి చేసుకుని ప్లాంట్ల నిర్మాణంలో కొత్త చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతున్నది. దేశంలో మరెక్కడా కూడా ఇంత తక్కువ సమయంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు నిర్మాణం జరగలేదు. కెటిపిఎస్ 7వ దశ అందుబాటులో వచ్చిన తర్వాత తెలంగాణకు అందుబాటులో ఉండే విద్యుత్ 15వేల మెగావాట్లు దాటుతుంది. దేశంలో శరవేగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ప్లాంటుగానే కాకుండా ఐడిసి భారం అధికంగా పడకుండా నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టుగా కూడా కెటిపిఎస్ 7 చరిత్రలో నిలిచిపోనుంది. అగ్రిమెంట్‌లో నిర్దేశించిన కాల వ్యవధిలోగా పని పూర్తి కాకపోతే ఇంట్రెస్ట్ డ్యూరింగ్ కన్‌స్ట్రక్షన్(ఐడిసి) రూపంలో అదనపు వ్యయం అవుతుంది. ఈ అదనపు వడ్డీ భారాన్ని కూడా విద్యుత్ సంస్థలు భరించి,కొనుగోలు చేయాల్సి వస్తుంది. అంతిమంగా ఆ భారం ప్రజలపై

≫2



ఢిల్లీకి రండి

తెలుగు రాష్ట్రాల బిజెపి కీలక నేతలకు అమిత్ షా పిలుపు!

అసెంబ్లీ సీట్ల పెంపుపై నేడు చర్చలు

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఒక కొత్త శుభవార్త ఢిల్లీ నుంచి అందింది. ఇరు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ నియోకజవర్గాల పెంపు విషయంలో బిజెపిలో కదలిక వచ్చింది. ఈనేపథ్యంలో.. వెంటనే ఢిల్లీకిబయలుదేరి రావాల్సిందిగా తెలంగాణ.. ఎపి రాష్ట్రాల బిజెపి కీలక నేతలకు ఆపార్టీ జాతీయ అధ్యక్షులు అమిత్ షా నుంచి పిలుపు వచ్చింది. గురువారం ఢిల్లీలో అమిత్ షా నివాసంలో ఈకీలక సమావేశం జరుగనుంది. ఈభేటీకి తెలంగాణ నుంచి బిజెపి రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, పార్టీ శాసన సభాపక్ష నాయకులు జి. కిషన్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ బండారు దత్తాత్రేయ హాజరవుతున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎంపీ హరిబాబు, శాసనసభా పక్ష నాయకులు విష్ణుకుమార్‌రాజు హాజరుకానున్నారు. ఈ భేటీలో రెండు రాష్ట్రాల 2019 ఎన్నికల నాటికి అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు పెంపుపై కీలక

≫2

ఇరిగేషన్‌లో జోషి రికార్డు

ఆయనను మంచి ఎంపిక అంటున్న సీనియర్ ఐఎఎస్‌లు.. అసంతృప్తితో బిపి ఆచార్య

కోనేటి రంగయ్య/ హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె జోషి ఎంపికను సీనియర్ ఐఎఎస్ అధికారులు మంచి నిర్ణయంగా వ్యాఖ్యానిస్తున్నారు. అతి కీలకమైన భారీ నీటిపారుదల శాఖను జోషి దాదాపు దశాబ్ద కాలంపాటు నిర్వహించి రికార్డును సృష్టించారని అంటున్నారు. ఇప్పటివరకు ఏ అధికారి కూడా ఒకే శాఖలో ఇంత ఎక్కువ కాలం పని చేయలేదు. రాష్ట్ర విభజన జరగక ముందుకూడా ఆయన ఇదే శాఖలో పనిచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ముఖ్యమంత్రి ఆయనను ఇదే శాఖలో కొనసాగిస్తూ, ఆయన సేవలు వినియోగించుకున్నారు. ప్రభుత్వంలో రెవెన్యూ, ఆర్థిక, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ వంటి ప్రధాన శాఖల్లో జోషి ఇరిగేషన్ శాఖలో అధిక కాలం పనిచేసి మంచి అనుభవాన్ని సాధించారు. ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా జోషి నీటిపారుదల రంగంపై తనకున్న ఆసక్తిని చెప్పకనే చెప్పారు. తెలంగాణకు వరప్రసాదినిగా చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి

≫2

కొలువు దీరిన సారలమ్మ

>> ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేడారం గద్దెలపైకి తోడ్కొని వెళ్లారు. కన్నెపల్లి నుండి మేడారం వరకూ అడుగడుగునా భక్త జనులు తల్లికి నీరాజనాలు పలికారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకగా సారలమ్మ తల్లిని తీసుకుని ప్రత్యేక పూజారులు కన్నెపల్లి ఆలయం నుండి రాత్రి 8.20 గంటల ప్రాంతంలో మేడారం బయలుదేరారు. సమ్మక్క తల్లీ దండాలో.. సారక్క తల్లే దండాలో.. అంటూ లక్షలాది భక్తజనం చేసిన నామస్మరణతో బుధవారం కన్నెపల్లి నుండి మేడారం వరకు జాతర ప్రాంగణమంతా మార్మోగింది. కన్నెపల్లిలో కొలువున్న సారలమ్మ మేడారం గద్దెకు చేరడంతో నాలుగు రోజుల పాటు జరగనున్న మహాఘట్టానికి తెరలేచింది. సారలమ్మ దర్శనం కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్న భక్తులు సారలమ్మ గద్దెపైకి చేరగానే భక్తిభావంతో ఊగిపోయారు.

అలిగిన సారలమ్మ పూజారి - సారలమ్మ రాక ఆలస్యం...

కాగా, సారలమ్మను మేడారం గద్దెపైకి తీసుకురావడంలో ఈ సారి ఆలస్యమైంది. కన్నెపల్లి నుండి బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో సారలమ్మను తీసుకురావాల్సిన పూజారి కాక సారయ్య అలక వహించాడు. గుడిలోకి వెళ్లి తలుపువేసుకోవడంతో ఉత్కంఠత నెలకొంది. పూజారి కోరికలను తీరుస్తామని ప్రభుత్వం తరఫున హామీ ఇచ్చిన అనంతరం. పూజారి అలకమాని తలుపులు తెరవడంతో రాత్రి 8.20 గంటలకు పూజారి కార్యక్రమాలు ముగించుకుని కన్నెపల్లి నుండి సారలమ్మమేడారానికి బయలు దేరింది. అక్కడి నుండి బయలు దేరిన సారలమ్మ తల్లి జంపన్నవాగులో నుండి మేడారంలోని సమ్మక్క గుడికి బుధవారం రాత్రి పొద్దుపోయాక చేరుకుంది. సారలమ్మకు అడుగడుగునా పోలీసులు దుర్భేద్యమైన రక్షణకవచంగా నిలిచారు. 102 మంది పోలీసులచే రోప్‌పార్టీ బృందాన్ని ఏర్పాటు చేశారు. అమ్మ వారిని ఎన్నడూ లేని విధంగా మూడంచెల బందోబస్తుతో రోప్ పార్టీ మేడారానికి అమ్మవారిని తీసుకువచ్చారు. కొత్తగూడం మండలం పునుగొండ్ల నుండి పగిడ్డిరాజు, ఏటూరునాగారం మండలం కొండాయి నుండి గోవిందరాజులు కూడా మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాత్రి సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను గద్దెలపైకి చేర్చారు. హనుమాన్ జెండా నీడన సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యతో పాటు ఇతర పూజారులు సారలమ్మను గద్దెపైకి చేర్చారు. కాగా, కన్నెపల్లి ఆలయంలో సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న క్రమంలో అనేక మంది భక్తులు సారలమ్మ గుడికి తరలివచ్చారు. మేడారంలోని గద్దెపైకి కొలువుదీరడానికి కన్నెపెల్లి నుండి ఆలస్యంగా బయలు దేరిన వెన్నెలమ్మకు దారి పొడవునా జాతరకు విచ్చేసిన భకులు దండాలు పెడుతూ భక్తిభావంతో ఉప్పొంగిపోయారు. సంతానం లేని పలువురు మహిళలు, పురుషులు కన్నెపల్లి గుడి వద్ద బుధవారం వరం పట్టారు. మొదట జంపన్న వాగులో స్నానాలు చేసి తడి బట్టలతో సారలమ్మ గుడికి చేరుకుని గుడి ముందు పొర్లుదండాలు పెట్టారు. అశేష భక్తుల రాకతో మేడారం భక్తజన గుడారంగా మారింది. జాతర ప్రాంగణంలో, చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఎటు వీక్షించినా భక్తజన సందోహమే కనిపించింది.

జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన డిప్యూటీ సీఎం కడియం...

కాగా, మహాజాతర ఏర్పాట్లను డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి స్వయంగా పర్యవేక్షించారు. బుధవారం మేడారానికి చేరుకున్న ఆయన జాతర ప్రాంగణంలో తిరుగుతూ భక్తులను కలుసుకుని ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. జాతరకు వచ్చే భక్త జనులకు ఏర్పాట్లు, సౌక ర్యాలపై అధికారులను ఎప్పటికపుడు అప్రమత్తం చేస్తూ పర్యవేక్షించారు. మేడారానికి వాహనాల రాకపోకల సందర్భంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో మేడారానికి విచ్చేస్తున్న కడియం అక్కడికి వెళ్లి పోలీసు అధికారులకు పలు సూచనలు చేస్తూ రద్దీ సమస్యను నివారించేందుకు దగ్గరుండి పర్యవేక్షించడం గమనార్హం. ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతరగా, తెలంగాణ కుంభమేళా ప్రసిద్ధి పొందిన మేడారం మహా జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. వివిధ ప్రాంతాల నుండి జాతరకు లక్షల దిగా తరలివచ్చే అశేష భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని శాఖలనే ముందస్తుగా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టింది. అదేవిధంగా జాతరను ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిర్వహించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించిన నేపథ్యంలో డిప్యూటీ సీఎం కడియం, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మేడారానికి తరలివచ్చి ఏర్పాట్లను సమీక్షిస్తూ పర్యవే క్షిస్తున్నారు.

జాతరలో విషాదం - రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి...

కాగా, మేడారం జాతరలో బుధవారం విషాద ఘటన చోటు చేసుకుంది. తల్లుల దర్శనార్థం మేడారానికి భక్తు_లతో విచ్చేస్తున్న ఓ ఆటోను భూపాలపల్లి జయశంకర్ జిల్లా తాడ్వాయి సమీపంలో ఓ లారీ ఢీ కొనడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. చనిపోయిన వీరు అదిలాబాద్ జిల్లాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారు. తల్లుల దర్శనార్థం విచ్చేసి ఇలా అర్థాంతరంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధిత కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. అదే విధంగా మేడారం ప్రయాణంలో భాగంగా అదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని నిర్మల్ జిల్లా ప్రాంతానికి చెందిన ఓ గర్భిణీ మార్గమధ్యంలోనే పండంటి బాబుకు జన్మనిచ్చింది. అయితే ప్రసవం సందర్భంలో తీవ్ర రక్తస్రావం జరగడం.. మరో వైపు ట్రాఫిక్ జాం ఏర్పడడంతో ఆసుపత్రికి వెళ్లే అవకాశంలేక ఆమె మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అదేవిధంగా మేడారం జాతరలో సిద్ధిపేటకు చెందిన సంగీత అనే నిండు గర్భిణీకి జంపన్న వాగు వద్ద పురిటి నొప్పులు రావడంతో వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా మగశిశువుకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

ట్రాఫిక్ జాంపై పోలీసు అధికారులకు డిజిపి అక్షింతలు...

కాగా, మేడారం మహాజాతర ఏర్పాట్లపై డిజిపి మహేందర్‌రెడ్డి బుధవారం ఏరియల్ సర్వే నిర్వహించారు. మేడారం జాతరకు వచ్చే రహదారులపై వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ అదుపుతప్పి భారీగా వాహనాలు నిలిచిపోవడంతో డిజపి రంగంలోకి దిగారు. హెలికాప్టర్ ద్వారా ఆయన మేడారంలో ఏర్పాట్లపై ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన ట్రాఫిక్ అంతరాయం, ఇబ్బందులపై సంబంధిత పోలీసు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్షింతలు వేశారు. మేడారానికి ప్రముఖుల రాక సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఇబ్బందుల నివారణకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా డిజిపి మహేందర్ వారికి సూచించారు. భక్తులు క్షేమంగా ఇంటికి చేరడమే పోలీసుశాఖ లక్ష్యమన్నారు. మేడారం మహాజాతరలో తొలిరోజు ఇబ్బందులు సహజమేనని.. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డిజిపి మహేందర్ మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

నేడు గద్దెపైకి సమ్మక్క రాక...

అశేష భక్తజనావళి ఎదురుచూసే అపురూప క్షణాలు మరికొన్ని గంటల్లో సమీపించనున్నాయి. మహాజాతర ప్రధాన ఘట్టం నేడు గురువారం ఆవిష్కృతం కాబోతోంది. సారలమ్మ రాకను చూసి తరించిన భక్తజనం.. సమ్మక్క తల్లి రాక కోసం ఒళ్లంతా కళ్లు చేసుకుని చూస్తున్నారు. నిండు పౌర్ణమి సాయంసంధ్య వేళలో ఆకాశం సైతం మేడారం వైపు చూస్తుండగా ఆ మహాతల్లి సమ్మక్క గద్దెను ప్రతష్ఠి ంచే అపురూప ఘట్టానికి నేడు తెరపడనుంది. మేడారం సమీపంలోని చిలకలగుట్ట నుండి గిరిజన పూజారుల సంప్రదాయ పూజల అనంతరం పటిష్ఠ పోలీసు బందోబస్తు మధ్య సమ్మక్కను పూజారులు గద్దెపైకి తోడ్కొని వస్తారు. తల్లి రాకకు సంకేతంగా పోలీసు ఉన్నతాధికారి తుపాకితో గాలిలో కాల్పులు జరుపుతారు. ఇది ఆనవాయితీగా వస్తోంది. కోట్లాది మంది ఆరాధ్యదైవంగా భక్తుల హృదయాల్లో విలసిల్లుతున్న మహా మతల్లి సమ్మక్క ఏతెంచే ఆ సమయం కోసం వీక్షిస్తున్నారు. కాగా, నేడు సమ్మక్క తల్లి గద్దెకు చేరుకునే నేపథ్యంలో భక్తజనుల సంఖ్య ఇంకా పెరగబోతోంది. గురువారం ఆవిష్కృతం కానున్న ప్రధాన ఘట్టమైన తల్లిని దర్శించుకునేందుకు.. మేడారం గద్దెలపై కొలువుదీరబోతున్న తల్లీకూతుళ్లకు శుక్రవారం నాడు మొక్కులను చెల్లించేందుకు పల్లెల నుండి మరో రెండు రోజుల పాటు ఇంకా భక్త జనులు అధిక సంఖ్యలో తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు.



మేడారంలో జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు కడియం, ఇద్రకరణ్



సారలమ్మను గద్దెపైకి తీసుకొస్తున్న దృశ్యం



మేడారం దారుల్లో తీవ్ర ట్రాఫిక్ జాం దృశ్యం

ట్రయల్‌రన్ షురూ!

>> పడుతుంది. అయితే నిర్ణీత సమయం కన్నా ముందే నిర్మాణం పూర్తి కావడం వల్ల కెటిపిఎస్ 7 నుంచి కొనుగోలు చేసే విద్యుత్‌కు ఐడిసి భారం ఎక్కువగా పడదు. దీని వల్ల ఇక్కడి నుంచి వచ్చే విద్యుత్ కూడా చాలా తక్కువ ధరకు లభ్యమవుతుంది. ఈ అరుదైన ఘనతను కూడా కెటిపిఎస్ సాధించనుంది. ఈ ఏడాది చివరి నాటికి 17వేల మెగావాట్లు: సిఎండి ప్రభాకర్‌రావు తెలంగాణ రాష్ట్రానికి 28వేల మెగావాట్లు విద్యుత్ అందుబాటులో ఉండే విధంగా ప్రణాళిక రచించి, రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాలని సిఎం కెసిఆర్ నిర్దేశించిన లక్ష్యం మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుతున్నట్లు సిఎండి ప్రభాకర్‌రావు వెల్లడించారు. బుధవారం ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మాణంలో ఉన్న కెటిపిఎస్ 7వ దశ,భద్రాద్రి ప్లాంట్లను సందర్శించారు. పనులపురోగతిని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ 2018 డిసెంబర్ చివరి నాటికి రాష్ట్రానికి 17వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడే నాటికి కేవలం 6,573 మెగావాట్ల విద్యుత్ మాత్రమే అందుబాటులో ఉండేదని, మూడున్నరేళ్లలోనే దాన్ని 14,972 మెగావాట్లకు చేర్చగలిగామని,ఇందులో 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కూడా ఉందన్నారు. మార్చి 31 నాటికి కెటిపిఎస్ నుంచి 800 మెగావాట్లు అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. డిసెంబర్ 31 నాటికి 1080 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన భద్రాద్రి ప్లాంటు నిర్మాణం కూడా పూర్తవుతుందని చెప్పారు. భద్రాద్రి ప్లాంటులో రెండు యూనిట్లను డిసెంబర్‌లో, మరో 2 యూనిట్లను ఏప్రిల్‌లో సింక్రనైజ్ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం 3,200 మెగావాట్ల సోలార్ విద్యుత్ వస్తుందని, డిసెంబర్ నాటికి మరింత సోలార్‌విద్యుత్ కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. డిసెంబర్ చివరి నాటికి 17వేల మెగావాట్ల విద్యుత్ తెలంగాణకు అందుబాటులోకి వస్తుందని సిఎండి ఆశాభావం వ్యక్తం చేశారు.

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:138 DrawDate on:31/01/18

SINGAM SERIES	KUIL SERIES
1st Prize Rs.50000/- 415108	1st Prize Rs.50000/- 113552
2nd Prize Rs.7000/- 70467	2nd Prize Rs.7000/- 14447
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
04227 28706 29238 58886 64896	07778 11513 26137 33412 35209
78597 85670 86585 88678 92662	50940 56477 63548 71069 91805
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0370 2700 2742 3296 3491 6399 6754	2201 6190 6303 6988 7272 7979 8343
6917 7200 8883	8833 8975 9388
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
2263 2446 2611 2753 3057 4821 6702	1758 2947 3929 6106 6141 6388 6414
7092 9126 9312	6819 7724 9516
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0009 1474 2616 4316 5366 7289 8504	0001 0922 2586 4263 5602 7320 9235
0046 1513 2690 4425 5622 7321 8837	0029 1291 2674 4283 5625 7494 9306
0083 1736 2808 4452 5699 7436 8868	0078 1424 2805 4292 6059 7495 9319
0132 1799 3002 4517 5752 7644 9017	0242 1969 2858 4396 6298 7801 9338
0219 1891 3063 4548 5811 7697 9061	0316 1993 3043 4400 6326 7810 9464
0340 2074 3132 4612 5864 7735 9187	0420 2098 3090 4590 6368 7879 9704
0473 2166 3353 4656 6083 7821 9204	0555 2157 3181 4691 6487 7992 9723
0487 2171 3422 4842 6224 7824 9325	0636 2195 3306 4809 6648 8062 9806
0521 2228 3625 4917 6310 7856 9487	0660 2207 3557 5002 6710 8247 9966
0537 2229 3814 5009 6559 7967 9888	0719 2284 3619 5217 6742 8259 9980
0783 2292 3849 5032 6602 7968	0789 2402 3666 5246 6852 8410
0959 2321 3891 5057 6637 8199	0817 2505 3677 5365 6869 8655
1098 2355 3970 5172 7141 8385	0819 2506 4039 5376 7002 8675
1276 2410 4049 5291 7215 8448	0855 2523 4042 5468 7094 8749
1429 2450 4071 5313 7243 8503	0909 2557 4190 5532 7153 8977

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:138 DrawDate on:31/01/18

ROSA SERIES	DEER SERIES
1st Prize Rs.50000/- 378717	1st Prize Rs.50000/- 538593
2nd Prize Rs.7000/- 52592	2nd Prize Rs.7000/- 31011
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
00450 03599 20239 30779 36074	03561 18685 22608 27749 64102
37509 40954 58727 66691 82798	70672 77287 89090 90384 93746
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1238 1609 1892 3013 3144 4321 5603	1477 1709 2265 2454 2741 2825 7058
6768 6898 8432	7340 9558 9768
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1488 2407 3262 5454 6481 6721 6727	0294 0818 1332 2921 3973 5309 6955
6999 8137 9935	8356 8532 9483
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0071 1307 2903 4754 6290 7350 9205	0042 1172 2282 4064 5205 6894 8729
0079 1313 2918 4890 6295 7373 9225	0089 1179 2295 4167 5271 6901 8791
0433 1417 3250 4893 6371 7487 9340	0135 1215 2304 4272 5404 7048 8828
0672 1570 3420 5089 6408 7541 9498	0187 1242 2385 4302 5611 7357 8924
0714 1623 3440 5100 6446 7612 9650	0197 1245 2440 4333 5615 7507 8959
0730 1648 3479 5186 6539 7637 9770	0210 1398 2723 4458 5620 7757 9004
0804 1699 3559 5248 6594 7717 9808	0261 1436 3228 4500 5788 7816 9148
0967 1835 3774 5371 6711 7734 9915	0276 1621 3291 4618 5891 7829 9233
1012 1894 3809 5702 6716 7937 9928	0419 1903 3376 4770 6157 7883 9397
1035 2091 3835 5841 6760 8225 9988	0439 1942 3397 4895 6204 7905 9772
1107 2489 3838 5952 6763 8285	0601 2030 3691 4933 6213 7954
1108 2530 3845 6024 7098 8644	0739 2108 3826 5015 6569 8145
1217 2651 4128 6087 7103 8677	0812 2154 3856 5036 6799 8156
1235 2720 4467 6214 7196 8719	0841 2158 3905 5071 6851 8669
1293 2902 4706 6286 7295 9095	1002 2281 4059 5097 6888 8728

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:138 DrawDate on:31/01/18

THANGAM SERIES	NALLANERAM SERIES
1st Prize Rs.50000/- 722089	1st prize Rs.50.000/- 181202
2nd Prize Rs.7000/- 24213	2nd Prize Rs.7000/- 73419
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
12018 19059 20376 30722 31077	02716 24301 33878 34298 39631
37324 54959 60437 64462 74269	44658 74313 77627 85131 96967
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0141 2152 3576 4564 4748 5020 5155	1504 4046 4367 4998 5016 5109 8051
5921 5978 7888	8326 8599 9344
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
2642 2785 2987 3381 4134 4416 6050	0453 0996 1580 3298 3410 4849 5195
7329 8519 9869	6324 9443 9778
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0090 1537 2764 5076 6856 7765 9267	0088 1549 3148 4632 5711 7620 8607
0162 1544 2815 5352 6934 7939 9728	0245 1556 3197 4642 5733 7780 8813
0189 1676 2875 5382 6997 8014 9763	0281 1806 3263 4662 5753 7952 8891
0659 1702 3055 5556 7039 8159 9788	0469 1809 3466 4790 5855 7956 9093
0747 1810 3097 5645 7047 8273 9802	0554 1844 3648 4828 5866 8024 9149
0859 1824 3143 5672 7060 8325 9883	0771 2020 3839 4837 6062 8078 9180
0875 1826 3214 5749 7121 8352 9913	0816 2277 3980 4968 6185 8091 9285
0914 1923 3597 5933 7155 8478 9938	0912 2290 3995 4977 6423 8202 9690
0937 2061 3759 6016 7248 8584 9993	1088 2322 4009 5030 6740 8210 9829
0947 2122 3867 6116 7304 8609 9994	1228 2443 4084 5106 6825 8240 9976
1093 2251 4130 6308 7439 8667	1247 2835 4261 5161 6975 8272
1218 2259 4347 6507 7582 8679	1250 2862 4365 5245 6986 8334
1270 2403 4465 6538 7643 8768	1308 2965 4483 5306 7134 8365
1335 2636 4537 6617 7698 8876	1316 2983 4494 5686 7355 8453
1510 2751 4611 6786 7700 9083	1484 2998 4582 5695 7491 8545

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:138 DrawDate on:31/01/18

KUMARAN SERIES	VISHNU SERIES
1st prize Rs.50.000/- 547276	1st prize Rs.50.000/- 254493
2nd Prize Rs.7000/- 69903	2nd Prize Rs.7000/- 78142
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
12174 24019 27074 35901 49186	03589 24749 29602 34497 53486
55292 63698 73194 75614 98484	73451 82239 87497 89858 97124
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
3069 3575 4435 4528 4999 6173 6488	2144 2526 3735 4505 6335 6725 7031
6680 7023 9952	7709 8735 9809
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0475 0985 3167 3745 5499 6057 7077	0824 1287 2083 2333 4361 5857 6274
7298 8148 9251	6937 7149 7184
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0017 1462 2797 4349 5741 7814 9455	0155 1466 3050 4280 5820 7237 8622
0171 1483 2972 4424 5861 7901 9521	0206 1661 3072 4418 5822 7254 9035
0188 1578 3007 4448 6038 7906 9590	0262 1667 3080 4530 5876 7262 9053
0213 1828 3254 4520 6411 8011 9603	0305 1984 3423 4609 5968 7307 9191
0223 1873 3271 4534 6557 8031 9669	0315 2190 3543 4610 6011 7446 9324
0343 1945 3304 4565 6574 8295 9680	0341 2256 3577 4826 6042 7504 9540
0430 1965 3338 4619 6600 8664 9812	0446 2328 3678 5087 6256 7616 9571
0611 2044 3368 4811 6662 8684 9892	0545 2332 3768 5162 6345 7683 9634
0692 2085 3450 4820 6718 8777 9917	0765 2339 3783 5242 6578 7807 9666
0744 2165 3530 4830 6753 8911 9962	0813 2460 3885 5302 6643 7981 9776
0802 2219 3546 5019 6809 8965	0943 2494 3888 5345 6769 8042
0845 2361 3609 5080 7091 9135	0994 2517 3965 5428 6820 8132
0887 2474 3739 5413 7168 9190	1149 2876 3977 5561 6840 8302
1367 2515 4025 5441 7503 9332	1351 2881 4038 5718 6906 8436
1410 2570 4201 5500 7555 9334	1449 3045 4264 5765 7099 8594

1-2-2018 గురువారం
హేవళంబి నామ సంవత్సరం
ఉత్తరాయణం, మాఘమాసం కృష్ణపక్షం
పాడ్యమి మ. 3.43
ఆశ్రేష మ. 3.06
రా. మ. 1.30-3.00
యమ. మ. 6.00-7.30
వ. రా. 2.03-3.30

వరాల కేంద్ర బడ్జెట్ నేడే

>> శక్తిపెరుగుతుందని అందువల్ల వ్యాపారసంస్థలకు మేలుజరుగుతుందని, స్వేఛాయుత నగదు మార్కెట్లకు వస్తుందని చెపుతున్నారు. ఇక మౌలికరంగ వనరులపరంగా చూస్తే వచ్చే పాతికేళ్లలో నాలుగు లక్షల కోట్ల డాలర్లు వ్యయంచేయాల్సి న అవసరం ఉందని సర్వేలు వెల్లడిస్తున్నాయి. అంతేకాకుండా పార్లమెంటులోప్రవేశపెట్టిన ఆర్థికసర్వేలో కూడా ఈఅంశంవెల్లడి అయింది. హైవేల ఆధునీకరణ,కొత్తప్రాజెక్టులు ఎయిర్‌పోర్టుల ఆధునీకరణ, ఓడరేవుల ఆధునీకరణ వంటివి మౌలిక వనరుల రంగం పరిధిలోనికే వస్తున్నాయి. ఇకప్రధానంగా ఆర్థికలోటు కట్టడి కీలకంగా ఉంటుంది. బడ్జెట్‌లో 3.2శాతానికి ఆర్థికలోటు కుదిస్తామని గతబడ్జెట్‌లో ఆర్థికమంత్రి స్పష్టంచేసారు. ఇందుకు అనుగుణంగానే వచ్చే ఆర్థికసంవత్సరంలో ఆర్థికలోటు మొత్తం జిడిపిలో 3శాతానికి తీసుకురావాలన్నలక్ష్యం ఆర్థిక శాఖను వెంటాడుతోంది. ప్రధానమంత్రి ఇప్పటికే కేంద్ర బడ్జెట్ మాస్‌ఓటర్లను ఆకర్షించేవిధంగా ఉండాలని యోచిస్తున్న తరుణంలో సామాన్య మానవునిఆశలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతోఉన్నట్లు కనిపిస్తోంది. జిఎస్‌టి అమలయినతర్వాత వెలువడుతున్న పూర్తి బడ్జెట్‌కావడంతో కార్పొరేట్,వ్యాపార రంగాలు ఎక్కువ దృష్టి పెడుతున్నాయి.

ఇరిగేషన్‌లో జోషి రికార్డు

>> చేసేలా తన కృషికొనసాగుతుందని కూడా జోషి స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులుగా కొనసాగుతూనే మరో శాఖను నిర్వహించే సంప్రదాయం తెలంగాణలో కొనసాగుతూ వస్తున్నది. ఈ మేరకు జోషికి ఇరిగేషన్ శాఖను కూడా అదే విధంగా నిర్వహించేలా అవకాశం ఇస్తుందా అనేది వేచి చూడాల్సిందే. బుధవారం విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వులో మాత్రం ఈ విషయం వెల్లడించలేదు. నీటిపారుదల శాఖ నుంచి ఆయనను బదిలీ చేసి ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లుగానే జిఒలో స్పష్టం చేశారు. దీంతో ఇరిగేషన్ శాఖలోనే ఉన్న వికాస్ రాజ్‌కు పూర్తిగా ఇరిగేషన్ శాఖను అప్పగించే అవకాశాలున్నాయని భావిస్తున్నా, ఈ మేరకు జిఒలో వివరించకపోవడంతో కొంతసందిగ్ధత ఏర్పడింది.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఇప్పటివరకున్న ఎస్‌పి సింగ్ పంచాయతి రాజ్ శాఖను కూడా నిర్వహిస్తూ వచ్చారు. ఈ మేరక మిషన్ భగీరథ పనులను ఆయన ఎప్పటికప్పుడు సమీక్షించారు. సిఎస్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటికీ, అప్పటివరకు తాను పర్యవేక్షిస్తున్న పంచాయతీ రాజ్ శాఖ తన వద్దనే ఉంది. దీంతో ఎస్‌పిసింగ్ రిటైర్ అయినప్పటికీ సలహాదారు హోదాలో మిషన్ భగీరథ అమలు కార్యక్రమాన్ని అప్పగించే అవకాశాలున్నాయనే ప్రచారం జరుగుతున్నది. తెలంగాణ ప్రభుత్వం తన ప్రప్రథమ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ రిటైర్ అయిన తర్వాత సలహాదారుగా నియమించింది. ఇప్పటికీ ఆయన ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుగా కొనసాగుతూ ఆయా శాఖల పనితీరును స్వయంగా పర్యవేక్షించేలా పలుదఫాలుగా సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నారు. పైగా సిఎం కెసిఆర్ అన్ని కీలక విషయాల్లో రాజీవ్ శర్మను సంప్రదిస్తూ,సలహాలు తీసుకుంటూ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఐఎఎస్ అధికారుల బదిలీల విషయంలో రాజీవ్ శర్మ పాత్ర అధికమని అంటున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఇప్పటివరకు రిటైర్ అయిన ముగ్గురు సీనియర్ ఐఎఎస్‌లకు మాత్రం తిరిగి అవకాశం ఇవ్వలేదు. సిసిఎల్ఎగా పనిచేసిన రేమాండ్ పీటర్‌కు పెద్దలతో మంచి సంబంధాలున్నాయని, ఆయన రిటైర్‌మెంట్ తర్వాత మంచిఅవకాశం వస్తుందని భావించారు. కానీ ఆయన సేవలను ప్రభుత్వం వినియోగించుకోలేదు. ఇక ఒక నెల మాత్రమే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ప్రదీప్ చంద్ర కు కూడా ఎలాంటి అవకాశం రాలేదు. కాగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రిటైర్ అయిన ఎంజి గోపాల్ కూడా ఎలాంటి పునర్‌నియామకం పొందలేకపోయారు. రాజీవ్ శర్మ స్థాయిలో ఇతర ఏ సీనియర్ అధికారికి ప్రభుత్వంలో మంచి అవకాశం రాలేదని అయితే ఎస్పీ సింగ్ విషయంలో ముఖ్యమంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియాల్సి ఉంది. మరో పదవిలో అవకాశం ఇవ్వాలని భావిస్తే ప్రభుత్వంలో సాధారణంగా ఒక అధికారి రిటైర్ కాగానే వెంటనే మరో పదవి ఇస్తున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వు వెలువడుతుంది. లేదా కొంత ఆలస్యంగా కూడా నిర్ణయం తీసుకోవచ్చని అంటున్నారు.

తీవ్ర అసంతృప్తితో బిపి ఆచార్య

తాను సీనియర్ అయినప్పటికీ ప్రధాన కార్యదర్శి లభించలేదని బిపి ఆచార్య మథనపడుతున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రితో కనీసం తన విషయం చర్చించేందుకుకూడా అవకాశం రాకపోవడం పట్ల ఆచార్య అసంతృప్తితో ఉన్నారు. ప్రణాళిక శాఖలో జరిగిన లోటుపాట్లకు తన ప్రమేయం లేక పోయినప్పటికీ తనను బాధ్యున్ని చేయడంతో ఆయనకు ఇబ్బందికర పరిస్థితికి ఏర్పడింది. ప్రణాళిక విభాగం ప్రచురించే పుస్తకాలకు సంబంధించిన రికార్డుల్లో నీటిపారుదల ఆయకట్టు విషయంలో ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. నికర ఆయకట్టు గణాంకాల విషయంలో కెసిఆర్ ప్రణాళిక శాఖను తప్పు పట్టినట్లు తెలిసింది. ఈ గణాంకాల రూపకల్పనలో జరిగినవాస్తవ సమాచారాన్ని స్వయంగా ముఖ్యమంత్రికి వివరించేందుకు ఆచార్యకు కనీసం అవకాశం లభించలేదు. కెసిఆర్‌తో అపాయింట్‌మెంట్ లభించకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. ముఖ్యమంత్రి పేషీకి చెందిన వారెవరూ అత్యంత సీనియర్ ఐఎఎస్ అధికారి అయిన ఆచార్యకు సహకరించలేదని అంటున్నారు. దీంతో తనకు బదిలీ జరిగిన పెద్దగా ప్రధాన్యత లేని పోస్టుకు పంపినా ఆచార్య ఆ పోస్టులో చేరారు. ఈ బదిలీతోనే ఆచార్యకు తనకు ప్రధాన కార్యదర్శి పదవి రాదని స్పష్టమైనప్పటికీ కనీసం సిఎంను కలిసి ప్రణాళికా గణాంకాల రూపకల్పనకు సంబంధించిన విషయాలు వివరించేందుకవీలు కాలేదు. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం లెక్కలు రెవెన్యూ, నీటిపారుదల ప్రణాళిక విభాగాలు జిల్లాల వారీగా రూపొందిస్తాయి. వీటిని కలెక్టర్ క్రోడీకరించి సచివాలయంలో ప్లానింగ్ విభాగానికి పంపుతారని అవే లెక్కలు తాము తీసుకుంటామనేది ఆచార్య అభిప్రాయం. భారీ నీటిపారుదల ప్రాజెక్టుల కాలువల కింద, చెరువుల కింద, బావులు లేదా బోరు బావుల కింద సాగయ్యే విస్తీర్ణం విషయంలో జరిగిన లెక్కల తతంగం ఆచార్య మెడకు చుట్టకుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కాలువల కింద తక్కువ విస్తీర్ణం లెక్కలు రావడంతో ముఖ్యమంత్రి ఈ మేరకు ఆగ్రహం వ్యక్తం చేశారని అంటున్నారు.

సాధారణంగా ఐఎఎస్ అధికారుల్లో సీనియారిటీని ఎక్కువగా గౌరవిస్తుంటారు. తనకంటే జూనియర్ అధికారి ఉన్నత పోస్టుల్లో ఉంటే ఆయనకు రిపోర్టు చేసే పోస్టులో పనిచేసేందుకు ఎక్కువ మంది ఇష్టపడరు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే జూనియర్ అయిన అధికారి సిఎస్‌గా ఉన్న సమయంలో తనకంటే సీనియర్ అధికారి ఒక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ ఈ మేరకు తగిన మర్యాదతోనే వ్యవహారిస్తుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎస్వీ ప్రసాదు ఉన్నారు. ఆయనకంటే నలుగురు సీనియర్లు ఆయా శాఖలు పర్యవేక్షిస్తుండే వారు. అయితే వారి శాఖలకు సంబంధించిన సమీక్షలు జరుపాలని ఎస్వీ ప్రసాదు భావిస్తే కొన్ని సమయాల్లో సిఎస్‌గా ఉన్నప్పటికీ ప్రసాదు, తన సీనియర్ ఛాంబర్‌కు స్వయంగా వెళ్లిన సంర్భాలున్నాయి. అయితే ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా పదవీ విరమణ చేసిన ఎస్‌పి సింగ్ కంటే మరో ఇద్దరు అధికారులు సీనియర్లుగా ఉన్నారు. వారిలో బిపి ఆచార తో పాటు రంజీవ్ ఆచార్య లిద్దరికి అవకాశం రాలేదు. వీరికంటే జూనియర్ అయిన జోషిని ఈ పదవి వరించింది. ప్రణాళిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న బిపి ఆచార్యను మానవ వనురుల అభివృద్ధి సంస్థకు బదిలీ చేయడంతోనే ఆయనకు ప్రధాన కార్యదర్శి పదవి లభించదని రూఢి అయింది.

సిఎం లక్ష్యాల సాధనకు నిరంతర కృషి

>> కేటాయింపులు ఉంటాయని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమదృష్టితో విజయవంతం చేసేందుకు శ్రమిస్తామన్నారు. రాష్ట్ర ప్రజలకు తన శక్తిసామర్థ్యాల మేరకు సేవ చేసేందుకు పునరంకితమవుతానని స్పష్టం చేశారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో 1959 డిసెంబర్ 20న జన్మించి జోషి రూర్కీ ఐఐటీలో ఇంజనీరింగ్ విద్య, ఢిల్లీ ఐఐటీలో ఎంటెక్ పూర్తి చేశారు. టెరీ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. సివిల్స్‌కు ఎంపిక కాకముందు రైల్వేలో ఎనమిది నెలల పాటు పనిచేశారు. సికింద్రాబాద్‌లోనే పనిచేశారు. 1984లో సివిల్ సర్వీసెస్‌లో చేరిన జోషి ముందుగా నెల్లూరు కలెక్టర్‌గా, తరువాత తెనాలి, వికారాబాద్ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తరువాత కృష్ణా జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఆయన ఐటీ, నీటి పారుదల, ఇంధన, రెవెన్యూ, పురపాలక, వైద్య-ఆరోగ్య వంటి కీలక శాఖలకు కార్యదర్శి, ముఖ్య కార్యదర్శి హోదాలో పనిచేశారు. ప్రస్తుతం నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కేంద్ర సర్వసులలో సైతం పనిచేసిన జోషి కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖలలో, జర్మనీ, జోహెన్స్ బర్గ్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులలో భారతదేశ ప్రతినిధిగా పాల్గొన్నారు. మేనేజ్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్ బౌండరీ వాటర్ రిసోర్సెస్ అనే పుస్తకాన్ని రచించారు. హైదరాబాద్‌ను చూడాలన్న తపనతో పాఠశాల స్థాయిలోనే తెలుగును మూడో భాషగా జోషి అభ్యసించారు. అనురాధతో ఆయనకు వివాహమైంది. ఎస్కే జోషి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా 23 నెలల పాటు కొనసాగనున్నారు.

ఎస్పీ సింగ్‌కు వీడ్కోలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ విరమణ చేసిన ఎస్పీ సింగ్‌కు సచివాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సింగ్ మాట్లాడుతూ తన పదవీ కాలంలో ఔటర్‌రింగ్‌రోడ్డు, హైదరాబాద్ మెట్రో రైల్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ప్రారంభం కావడం తనకు సంతృప్తినిచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకం దాదాపుగా పూర్తి కావచ్చిందనీ, ఈ ప్రాజెక్టు వల్ల ప్రతీ కుటుంబానికి సురక్షిత తాగునీరు అందుతుందనీ, దీని ద్వారా ప్రజల జీవితాలలో సమూల మార్పులు వస్తాయన్నారు. ఈ పథకాల అమలు ద్వారా రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెరుగుతుందనీ, అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానం పొందడానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. తాను ప్రభుత్వంలో వివిధ హోదాలలో పనిచేసిన సమయంలో ఆయా శాఖల అధికారులు, ప్రజలు తనకు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వీడ్కోలు సమావేశంలో సీనియర్ ఐఎఎస్‌లు ఆధార్ సిన్హా, అజయ్ మిశ్రా, కె.రామకృష్ణారావు, జయేష్ రంజన్, రాజీవ్ త్రివేది, సురేష్ చందా, పీకే ఝా, హర్‌ప్రీత్‌సింగ్, కల్యాణ చక్రవర్తి, సీవీ ఆనంద్, బి.జనార్ధనరెడ్డి, అనితా రాజేంద్ర, శ్రీలక్ష్మి, నవీన్ మిత్తల్ పాల్గొన్నారు.

ఢిల్లీకి రండి

>> నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంల విశాఖపట్నం రైల్వేజోన్, ఉభయ రాష్ట్రాల హైకోర్టు విభజన తదితర అంశాలకుసంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ సమావేశం అనంతం రెండు రాష్ట్రాలలో ఎమ్మెల్యే.. ఎంపీ సీట్ల పెంపుపై సంబంధిత తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి ముఖ్య నేతలతో కూడా అమిత్ షా చర్చించనున్నారు.

వార్తాఫలం

మేషం: వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు. వ్యాపారంలో వృద్ధి, యత్నకార్యసిద్ధి.

వృషభం: ఉద్యోగంలో అభివృద్ధిని పొందుతారు. సౌఖ్యంగా ఉంటారు. ప్రయత్నకార్యసిద్ధి. ఆరోగ్యసమస్యలను జయిస్తారు.

మిథునం: బంధువుల యోగక్షేమాలను అడిగితెలుసుకుంటూ వుండడం మంచిది. వృత్తివ్యాపారంలో సామాన్యధనలాభాలుంటాయి.

కర్కాటకం: బంధుమిత్ర సందర్శన సౌఖ్యాలు కలుగును. సమస్యలకు అవకాశం.మనోవ్యథలకు అవకాశం. అయినా ధైర్యంగా ఉంటారు.

సింహం: కుటుంబ సౌఖ్యాన్ని పొందుతారు. ధార్మిక చింతనలతో గడుపుతారు. కొన్ని శారీరక సమస్యలకు అవకాశం.

కన్య: కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. ధార్మిక చింతనతో ఉంటారు. కొన్ని వ్యతిరేకతలకు అవకాశం.

తుల: సోమరితనంతో ఉంటారు. కుటుంబంతో మనోవిచారంతో ఉంటారు. ధనలాభాలను పొందుతారు. దారిద్ర్య సమస్యలకు అవకాశం.

వృశ్చికం: వ్యతిరేక వాదాలతో కాలం గడుపుతారు. నేత్రబాధలకు అవకాశం. కొన్ని సమస్యలకు అవకాశం. వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు.

ధనుస్సు: వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. మీలోని భావోద్వేగాలను అదుపులో వుంచుకోవడం అవసరం.

మకరం: స్వల్ప ధనలాభాలను పొందుతారు. స్వల్పసౌఖ్యాన్ని కలిగి వుంటారు. బంధువులను దర్శిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు.

కుంభం: గృహసౌఖ్యంతో ఉంటారు. శారీరక, మానసిక ఒత్తిడితో వుంటారు. వృత్తివ్యాపారంలో సామాన్యధనలాభాలను పొందుతారు.

మీనం: కొన్నివిషయాలపై చర్చలు చేస్తారు. కొన్ని ప్రమాదాలకు అవకాశం. ధనంపై అధికకంత వాహన యోగం, రుణాలు తీరుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

పిల్లల ప్రాణాలతో వ్యాపారం!

- వ్యాక్సిన్లనూ వదలని కల్తీగాళ్లు - డానో పరిశ్రమలో అధికారుల తనిఖీ

- ఫార్మా కంపెనీ లైసెన్సు రద్దుకు ప్రభుత్వానికి సిఫారసు: సిపి శ్రీనివాసరావు



హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: కల్తీగాళ్ల ఆగడాలు అడ్డు అదుపూ లేకుండా పోతున్నాయి. పాలు, నూనె, కారం, నెయ్యి, ఆహారం...ఇప్పుడు చిన్నపిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్లను కూడా కల్తీ చేస్తూ పట్టుబడిన ఘటనతో జనం బెంబేలెత్తారు. అంబర్‌పేటలో మంగళవారం నకిలీవ్యాక్సిన్ తయారు చేసే ముఠాను పోలీసులు గుట్టు రట్టు చేసిన విషయం తెలిసిందే. నకిలీ టీటీ వ్యాక్సిన్ తయారీ కేసును డ్రగ్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి దర్యాప్తు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రింటింగ్ ప్రెస్‌లో కొత్త లేబుల్స్ ముద్రించడంతో అనుమానం వచ్చి టాస్క్ ఫోర్స్ దర్యాప్తులో నేరం బయటడింది. వ్యాక్సిన్ తయారుచేస్తున్న డానో కంపెనీ ప్రయోజనాలను సంస్థ డైరెక్టర్ ఫణంగా పెట్టి మోసానికి పాల్పడ్డాడని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ కేంద్రంగా టెటనస్ వ్యాక్సిన్ రీసైక్లింగ్, ప్యాకింగ్ చేస్తున్న ఘోరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎంతో కూల్ ప్లేస్‌లో చాలా భద్రంగా లేకుండా నిల్వ చేయాల్సిన వ్యాక్సిన్(టీకా) సీసాలను దుమ్ముకొట్టుకుపోయిన గోదాంలో నిల్ల చేశారు. నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 64వేల టెటనస్ వ్యాక్సిన్ సీసాలను స్వాధీనం చసుకున్నారు. దాదాపు రూ.10 లక్షల విలువ చేసే బాటిళ్లు గోదాముల్లో లభమయ్యాయి. డేట్ అయిపోయిన, కాలం చెల్లిన టెటనస్ వ్యాకి న్స్‌కు కొత లేబుల్ వేసి వాటినే మళ్లా ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఘట్‌కేసర్‌కు చెందిన డానో కంపెనీ టెటనస్ వ్యాక్సిన్ తయారు చేస్తోంది. అందుకు సంబంధించిన అట్టపెట్టెలను గోల్నాకలోని ఏఆర్ఎస్ ప్యాకేజింగ్ అండ్ ప్రింటర్స్‌లో తయారు చేస్తోంది. గర్భిణీలకు ధనుర్వాతం కాకుండా, గాయాలు అయిన సందర్భాల్లోనే ఈ టెటనస్ వ్యాక్సిన్ ఇస్తారు. దీన్ని రెండు నుంచి 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో భద్రపరచాలి. చాలా వాటికి మూతలు ఊడిపోయి, కాలం చెల్లిన వ్యాక్సిన్ సీసాలను గోదాంకి తరలించి అక్కడి నుండి కొత్త సీసీల్లో మందును ఎక్కించి వాటినే అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. బయోవేస్టేజ్‌కు తరలించకుండా రీ ప్యాకింగ్ చేసి మళ్లీ ఆస్పత్రులకు సరఫరా చేస్తున్నట్లు కంపెనీకి చెందిన కొందరిపైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంపెనీ ఉన్న ప్రాంతం ఘటకేసర్ నుంచి అంబర్‌పేటలోని గోదాంకు కాలం చెల్లిన వ్యాక్సిన్లను మొదటగా తరలిస్తారు. ఇక్కడ లేబుల్లు మార్చి కొత్త సీసాల్లో మందును ఎక్కించి అట్టాపెట్టెల్లో ప్యాక్ చేసి తిరిగి అంబర్‌పేట నుంచి మళ్లీ ఘట్‌కేసర్‌కు ట్రాన్స్‌పోర్ట్ అవుతాయి. ఇలా తయారైన వ్యాక్సిన్లను కొత్త వాటిగా చెప్పి మార్కెట్‌లోకి విక్రయించడమే కాకుండా ప్రభుత్వ ఆస్పత్రులకు సైతం సరఫరా చేస్తున్నారు. మంగళవారం జరిపిన దాడుల్లో గోదాంను సీజ్ చేసి యజమానితో పాటు కొందరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు. నకిలీ వ్యాక్సిన్‌ను ఇన్ని రోజులుగా ఎక్కడెక్కడ విక్రయించారనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు రూ.10 లక్షల విలువచేసే వ్యాక్సిన్లు దొరికాయి. అయితే ఇంకా భారీ మొత్తంలో వ్యాక్సిన్‌ను నిల్వ చేసినట్లు తెలుస్తోంది. అధికారులు కూడా వ్యాక్సిన్ ఎక్కడి నుంచి వచ్చింది? ఎంత మొత్తంలో వచ్చింది? ఎవరు పంపిచారు? ఇందులో ఎవరెవరి హస్తం దాగుంది? అనే కోణాల్లో విచారణ చేపడుతున్నారు.

డానో ఔషధ పరిశ్రమలో అధికారుల తనిఖీలు

ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని డానో ఔషధ పరిశ్రమలో బుధవారం డ్రగ్ అధికారులు తనిఖీలు జరిపారు. ఔషధ నియంత్రణ ఇన్‌స్పెక్టర్ అనిల్ రెడ్డిఆధ్వర్యంలో డ్రగ్ సిబ్బంది పరిశ్రమలో ఉదయం నుంచి సాయంత్రంవరకు సోదాలు నిర్వహించారు. అంబర్‌పేట్‌లో మంగళవారం నకిలీ మందులతయారీ ముఠాను పోలీసులు పట్టుకున్న నేపథ్యంలో డ్రగ్ అధికారులు డానోలో మందుల తనిఖీలు జరిపారు. అంబర్‌పేట్‌లో కాలం చెల్లిన మందులను తిరిగి రిసైక్లింగ్ చేసి నకిలీ మందులు తయారు చేస్తున్న కేంద్రంపై దాడి చేసి మందులు స్వాధీనం చేసుకున్న అధికారులు డానో పరిశ్రమపై కూడా దాడి చేశారు. అంబర్‌పేట్‌లో పట్టుబడ్డ నకిలీ మందులకు డానోకు సంబంధం ఉందనే కోణంలో అధికారులు దర్యాప్తు జరుపుతున్నట్లు సమాచారం. ఇక్కడ తయారుచేస్తున్న మందులను, వినియోగిస్తున్న రసాయనాలను, ముగింపు తేదీలను తదితర విషయాలపై ఆరా తీశారు. కంపెనీలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో డ్రగ్ అధికారులు, కంపెనీ యాజమాన్యం టీవీ చానల్, పత్రికా విలేకరులను లోపలికి అనుమతించకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వారు గేటు బయటే వేచి ఉండాల్సి వచ్చింది. సాయంత్రం బయటకు వచ్చిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌రెడ్డి తనిఖీలు పూర్తి కాగానే నివేదికను డ్రగ్ డైరక్టర్‌కు అందజేస్తామని ఆయన తెలిపారు.

నకిలీ వ్యాక్సిన్ కేసును వేగవంతం చేశాం: పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు

నకిలీ టెటానస్ వ్యాక్సిన్ తయారు చేస్తున్న డానో కంపెనీ లైసెన్స్ రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు హైదరాబాద్ సిపి శ్రీనివాస్‌రావు తెలిపారు. నకిలీ టెటానస్ వ్యాక్సిన్ తయారీ కేసులో దర్యాప్తు వేగంగా కొనసాగుతోందన్నారు. ఘట్‌కేసర్‌లోని డానో ఫార్మా కంపెనీ వ్యాక్సిన్ తయారు చేస్తున్నట్లు గుర్తించినట్లు ఆయన చెప్పారు. అంబర్‌పేట కేంద్రంగా నకిలీ వ్యాక్సిన్ తయారు చేస్తున్నారన్నారు. కేసులో ఇప్పటికే డానో కంపెనీ డైరెక్టర్, ప్రింటింగ్ ప్రెస్ సిబ్బందిని అదుపులోకి తీసు9కోవడంతో పాటు రూ.12 లక్షల విలువైన 64 వేల టెటానస్ వ్యాక్సిన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కంపెనీ డైరెక్టర్ ఇలాంటి మోసాలు చేయడం ఆశ్చర్యం కలిగించిందని ఆయన అన్నారు. కాలం చెల్లిన వ్యాక్సిన్‌ను మళ్లీ కొత్త తేదీతో తయారు చేస్తునా న్నరన్నారు. పట్టుబడిన టెటానస్ వ్యాక్సిన్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాకుంటే..

రాజకీయ సన్యాసం తీసుకుంటా

ఉత్తమ్! నీకాధైర్యం ఉందా?: కెటిఆర్ సంచలన సవాల్



జోగులాంబ గద్వాల్, జనవరి 31, ప్రభాతవార్త: వచ్చే 2019 శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో రాకుంటే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని, ఇదే కాంగ్రె స్ పార్టీ రాకుంటే పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ సవాల్‌ను స్వీకరిస్తారా...? అని రాష్ట్ర ఐటి, మున్సిపాలిటి శాఖల మంత్రి కెటిఆర్ సవాల్ చేశారు. వచ్చే ఎన్నికల్లో నూటికి నూరు శాతం గులాబి జెండానే ఎగురుతుందని, ఈ విషయంలో ఎవరికి ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని ఆయన తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో కెటిఆర్ బుధవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గూడూరులో చేనేత పార్కు. మౌలిక సదుపాయాలు, పరిపాలనా భవన నిర్మా ణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ కాంగ్రెస్ పార్టీని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ఓ ట్లు అడుగుతుందని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 70 స్థానాలు వస్తాయని ఆ పార్టీ నాయకులు చెబుతుండడం హాస్యాస్పదంగా వుందని కెటిఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సొంత నియోజికవర్గలోనే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ చిత్తుగా ఓడిపోయిందని కెటిఆర్ తెలిపారు. దేశ వ్యాప_ంగా కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి వీస్తుందని, ఈ విషయాన్ని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుర్తుంచుకోవాలని ఆయన గుర్తు చేశారు. టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వ చ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గూడూరులో 40 కోట్ల రపాయల విలువ చేసే పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా వుందని కెటిఆర్ అన్నారు. ఈ పనులు త్వరలోనే పూర్తవుతాయని ఆయన తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎడారిగా మారడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కారణమని ఆయన తెలిపారు. ఉమ్మడి ఎపి హయాంలో సీమాంధ్ర నాయకులు తెలంగాణ కు అన్ని విధాలా అన్యాయం చేశారని ఆయన తెలిపారు. కాగా ఆర్డీఎస్ ఆయకట్టు కోసమే తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని చేబట్టామని మంత్రి కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, గద్వాల నియోజిక వర్గ టిఆర్ఎస్ ఇంఛార్జి కృష్ణమోహన్ రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ బండారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేటలో కారులోంచి మంటలు

అప్రమత్తమై కిందికి దిగిన వ్యక్తి, తప్పిన ముప్పు



ప్రమాదానికి గురైన కారులో నుంచి పొగలు, మంటలు వస్తున్న దృశ్యం.2, కాలిపోయిన కారు

బేగంపేట, జనవరి 31, ప్రభాతవార్త: బేగంపేట లోని రోడ్డుపై ప్రయాణిస్తున్న ఓ కారులోనుంచి ఒక్కసారిగా మంటలు రావడం, అవి ఒక్కసారిగా పెద్దవిగా మారడంతో కారు కాలిపోయిన ఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. విజయ్‌పురి కాలనీకి చెందిన డి.మురళి అనే వ్యక్తి తనకు చెందిన ఏపీ 10ఏయూ 6862ఇండిగో కారులో సికింద్రాబాద్ వైపు నుంచి హైటెక్ సిటీకి వెళుతున్నాడు. ఉదయం సమయంలో కారు బేగంపేటలోని సెంట్రల్ బ్యాంకు ముందుకు వచ్చే సరికి కారులో ఏసీ లో నుంచి కొద్దిగా పొగలు రావడం గమనించిన మురళి కారును రోడ్డు పక్కగా నిలిపాడు. ఇదే సమయంలో కొద్దిగా పొగలు, మంటలు కల్సి రావడంతో తన పక్కనున్న బ్యాగుతీసుకుని మురళి కిందకి దిగాడు. అయితే మంటలు మరింత ఎక్కువగా వచ్చి కారు కాలిపోయింది. అయితే కారును రోడ్డు పక్కగా నిలపడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఉదయం సమయంలో కావడంతో కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ప్రయాణించే వాహనాలతో బేగంపేట ఎంతో రద్దీగా ఉంటుంది. ఇలాంటి సమయంలో రోడ్డుపై కారు కాలుతుండటాన్ని గమనించిన వాహనదారులు అప్రమత్తమయ్యారు. సమీపంలో ఉన్న దుకాణాల వారు సమాచారాన్ని పోలీసులకు తెలియజేయడంతో బేగంపేట అడ్మిన్ ఎస్సై శ్రవణ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. అనంతరం క్రేన్ సహాయంతో కాలిపోయిన కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కారును రోడ్డుపక్కకు నిలిపిన సమయంలో మంటలు పెద్దగా వ్యాపించడంతో వాహనదారులకు పెను ప్రమాదం తప్పినట్లైంది.

చంద్ర గ్రహణం కారణంగా ఆలయాల మూసివేత

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా బుధవారం తెలంగాణ-ఏపీ రాష్ట్రాలలోని ప్రముఖ ఆలయాలన్నింటినీ మూసి వేశారు. ఈ సందర్భంగా తిరుమలలోని శ్రీవారి ఆలయంలో జరిగే ఆర్జిత సేవలన్నింటినీ రద్దు చేశారు. గ్రహణం విడచిన తరువాత ఆలయాన్ని శాస్త్రోక్తంగా సంప్రోక్షణ చేసి తిరిగి భక్తుల దర్శనార్థం తెరవనున్నారు. అలాగే, విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయాన్ని సైతం చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు మూసివేశారు. శ్రీశైలంలోని శ్రీభ్రమరాంభ మల్లికార్జునస్వామి వార్ల ఉభయ దేవాలయాలను ఆలయ అర్చకులు, అధికారులు మూసి వేశారు. ఉదయం భక్తులు దర్శించుకున్న తరువాత ఆలయ ప్రధాన అర్చకుడు వేద మంత్రోచ్చారణల మధ్య ద్వార బంధనం చేశారు. గురువారం తెల్లవారుజామున సంప్రోక్షణ, ఆలయ శుద్ధి జరిపి ఆలయం మహాద్వారాలు తెరిచి అమ్మవార్లకు ప్రాత:కాల పూజలు నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు దర్శనాలు, ఆర్జిత సేవలకు అనుమతిస్తారు. అలాగే, తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన యదాద్రి, భద్రాద్రి, కాళేశ్వరంలను మూసి వేశారు.

కుళ్లిపోయిన స్థితిలో శవం

పేట్‌బషీరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: నగరశివారు గుండ్ల పోచంపల్లి అపర్ణ ఫామ్‌మెడోస్ సమీపంలోని ఓ నిర్మానుష్యప్రాంతంలో హత్యకు గురై కుళ్ళిపోయిన స్థితిలో పడి ఉన్న యువతి శవాన్ని బుధవారం సాయంత్రం గుర్తించారు. యువతిని దాదాపు 20రోజుల క్రితం హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుండ్లపోచంపల్లి అపర్ణఫామ్‌మెడోస్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో కుళ్ళిపోయిన స్థితిలో గుర్తుతెలియని యువతి శవాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పరిసరాలను పరిశీలించారు. హత్యకు గురైన యువతి దాదాపు 20ఏండ్ల వయసు ఉంటుందని భావిస్తున్నారు. యువతిని పథకం ప్రకారం తీసువచ్చి అత్యాచారం చేసి హత్య చేశారా లేదా ఎక్కడైన హత్య చేసి ఇక్కడ పడేశారా అనేది తేలాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించారు. ఇటీవల జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని హెచ్‌ఎంటి పాడుబడ్డ భవనంలో ఇదే తరహాలో ఓ యువతి దారుణ హత్యకు గురికావడంతో ఎవరైనా వ్యక్తులు పథకం ప్రకారం హత్యలు చేస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేశారు.

రౌడీగ్యాంగ్ కత్తులతో దాడి

ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

మెహదీపట్నం, జనవరి 31, ప్రభాతవార్త: హుమయూన్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫస్లాంసర్, బంజారాహిల్స్ రోడ్డ్ నంబరు 1లో రౌడీషీటర్ గ్యాంగ్ ఓ వ్యక్తిని కత్తులతో దాడిచేసి దారుణంగా పొడిచి చంపి, మరో ముగ్గురిని తీవ్రంగా గాయపరిచిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. షర్ఫుద్దీన్ 40 కొన్ని సంవత్సరాలుగా బంజారా హిల్స్ రోడ్డు నం. 1లో మెకానిక్ షాపు నిర్వహిస్తున్నాడని ,అతని వద్ద ఆరుమ్ 25, సాదిక్ 30, అడ్డు అనే ముగ్గురు వ్యక్తులు పనిచేస్తున్నారని అతని బంధువులు తెలిపారు. షర్ఫుద్దీన్ 40 మాముళ్లు ఇవ్వని కారణంగానే ఫిర్‌దౌస్ (రౌడీషీటర్)తోపాటు మరో ఐదుగురు వ్యక్తుల గ్యాంగ్ మారణాయుధాలతో వచ్చి దాడిచేసి విచక్షణా రహితంగా పొడవడంతో షర్ఫుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందాడని, అతని వద్ద పని చేస్తున్న వ్యక్తులు అడ్డురావడంతో ఆరుమ్ 25, సాదిక్ 30 ,అడ్డు అనే ముగ్గురు వ్యక్తులను తీవ్రంగా గాయపరిచి పారిపోయారని వారు తెలిపారు. పోలీసుల నిర్ల క్ష్యంవల్లనే ఈరోజు షర్ఫుద్దీన్ మృతి చెందాడని, రౌడీషీటర్లపై పోలీసులు చర్యలు తీసుకుంటే ఇంత దారుణం జరిగేది కాదని వారన్నారు. స్థానికులు గాయపడ్డ వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని వెస్ట్ జోన్ డిసిపి, ఆసిఫ్‌నగర్ ఎసిపి, క్లూస్‌టీం చేరుకుని పరిశీలించింది. పోలీ సులు షర్ఫుద్దీన్ మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. దాడికి ఆధిపత్యపోరు కారణమని తెలిసింది. హుమయూన్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రాజు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

భారత్‌లో జిఎస్‌టి ప్రచారం రద్దు

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ నిర్మించిన గాడ్ సెక్స్ అండ్ ట్రూత్ అనే సినిమా ఉచిత ప్రసారాలు భారత్‌లో రద్ద య్యాయి. ఈ మేరకు డిమియో వెబ్‌సైట్ ప్రతినిధులు హైదరాబాద్ సిసిఎస్ పోలీసులకు సమాచారం అందించారు. భారత్‌లో ఈ సినిమాను రద్దు చేయాలని సైబర్ క్రైం పోలీసులు చేసిన విజ్ఞప్తి మేరకు వెబ్‌సైట్ ప్రతినిధులు రాత పూర్వకంగా సమాచారం అందించారు.

చెక్ బౌన్స్ కేసులో రెండేళ్ల జైలుశిక్ష

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: చెక్ బౌన్స్ కేసులో ఓ కాంగ్రెస్ నాయకురాలిని కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించింది. సుమతి మోహన్ అనే కాంగ్రెస్ నాయకురాలిని 32 లక్షల చెక్‌ను బౌన్స్‌చేసిన కేసులో జైలుశిక్ష విధించినట్లు సిఐ జగదీశ్ చందర్ తెలిపారు.

వివాహిత మహిళతో ఎస్ఐ అక్రమ సంబంధం

- డిసిపికి భర్త ఫిర్యాదు - ఎస్ఐపై వేటువేసిన అధికారులు

జవహర్‌నగర్, జనవరి 31, ప్రభాతవార్త: పోలీసుల అక్రమ సంబందాల వ్యవహారాలు ఒక్కోక్కటిగా వరుసగా వెటుగుచూస్తున్నాయి. మొన్న ఎఎస్‌పి సునీతారెడ్డి, కల్వకుర్తి సిఐ మల్లికార్జున్‌రెడ్డిల వివాహేతర సంబంద బండారం భయటపడిన ఘటన మరువక ముందే మరో ఎస్సై అక్రమ సంబందం బాగోతం బయట పడింది. ఈ వరుస సంఘటనలు పోలీస్ వ్యవస్థను కించపరిచేలా ఉన్నాయి. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితురాలికి న్యాయం చేయాల్సిన ఎస్సై ఆ బాదితురాలినే ట్రాప్‌చేసి అమెతోనే అక్రమ సంబందం పెట్టుకున్నాడు. అడ్డుగా ఉన్న భర్తను విడాకులు ఇవ్వాలంటూ పోలీస్‌స్టైల్‌లో బెదిరించాడు. దీంతో బాదితుడు మల్కాజిగిరి డిసిపికి ఫిర్యాదు చేయడంతో ఎస్ఐపై అధికారులు వేటువేశారు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు.. దమ్మాయిగూడలో నివసించే సతీష్, జోష్ణదేవిలు భార్యాభర్తలు. గత కొంతకాలంగా వీరిమధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భర్త సతీష్‌పై ఫిర్యాదు చేసేందుకు భార్య జోష్ణదేవి జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. భర్తపై 498 ఎ కేసును పెట్టింది. కేసును ఎస్ఐ నర్సింహులుకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేసి భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. ఈ క్రమంలో ఎస్ఐ నర్సింహులు కేసు నెపంతో తరుచూ జోష్ణతో ఫోన్‌లో మాట్లాడుతూ దగ్గరయ్యాడు. ఇద్దరిమధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సతీష్ వారిపై నిఘాపెట్టాడు. భార్య సెల్‌ఫోన్‌లో వాట్సప్ మెసేజ్‌లు, వాయిస్ రికార్డింగ్‌తో బుధవారం మల్కాజిగిరి డిసిపి ఉమామహేశ్వర శర్మకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నర్సింహులు మాయ మాటలతో తన భార్యను లొంగదీసుకుని అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, తను లేని సమయంలో ఇంటికి వచ్చేవాడని, ఎస్ఐ క్రెడిట్ కార్డుతో తన భార్య షాపింగ్ కూడా చేసిందని తెలిపాడు, ఎస్ఐ నర్సింహులు నుంచి ప్రాణహాని ఉందని సతీష్ పేర్కొన్నాడు. తన భార్యకు విడాకులు ఇవ్వాలని పలుమార్లు ఎస్ఐ బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఎస్ఐ నర్సింహులుపై వేటు

పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళను ట్రాప్‌చేసి వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న ఆరోపణలు ఎదుర్కొన్న ఎస్ఐ జి.నర్సింహులుపై పోలీస్ ఉన్నతాధికారులు వేటు వేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణ చేపట్టిన అధికారులు అతనపై వేటువేసి హెడ్‌క్వాటర్‌కు అటాచ్ చేసినట్లు తెలిసింది.

బజారునపడుతున్న పోలీసులు

జవహర్‌నగర్‌లో నెల కొన్న వరుస సంఘటనలతో పోలీసుల ప్రతిష్ట బాజారున పడుతుంది. ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీసులే అన్యాయాలకు పాల్పడితే ప్రజలకు దిక్కెవరు. ఆరు నెలల క్రితం విధినిర్వహణలో మద్యం సేవిచండంతో ముగ్గురు పోలీసులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. నెల రోజులక్రితం అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే ముగ్గురు కానిస్టేబుళ్లపై వేటువేసి ఎసిపి కార్యాలయానికి అటాచ్ చేశారు. ఈ పోలీస్‌స్టేషన్‌లోనే పనిచేసి వెళ్లిన సిఐ గిరీష్‌రావు మద్యం మత్తులో తన ఇన్నోవా వాహనంతో సోమవారం రాత్రి పలు వాహనాలను ఢీకొట్టి పలువురి ప్రమాదానికి కారణమయ్యాడు. ఈ సంఘటనలు మరువక ముందే అక్రమ సంబంధం ఆరోపణలతో బుధవారం ఎస్ఐ నర్సింహులుపై ఉన్నతాధికారులు వేటువేశారు. ఈ వరుస సంఘటనలతో పోలీసులంటేనే.. ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి నెలకొంది. పోలీస్‌సేషన్‌కు వెళ్లాలంటేనే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ప్రజల ఆకాంక్షలు తీర్చేందుకు జీవితాంతం కృషిచేస్తా: గద్దర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా గాయకుడు గద్దర్

చిక్కడపల్లి, జనవరి 31, ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ, పైనుంచి వచ్చిన తెలంగాణ ఇప్పుడు ఎవరి చేతుల్లోకి పోయిందో ప్రజలకు భాగా అర్థమైపోయిందని, ఇకప్రజలు కోరుకున్న రాష్ట్ర సాధన, వారి ఆకాంక్షల అమలు కోసం తన పాటతో ఏకం చేస్తానని ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టి-మాస్ ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గద్దర్ 70ఏళ్ళ జన్మదినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గద్దర్ మాట్లాడుతూ అనేక ఏళ్ళు తాను విప్లవోద్యమంలో పనిచేశానని, 'నా పాటకు 40 ఏళ్ళకుపైగా' సాగిందన్నారు. ప్రజల గొంతుకను తన ఆట, పాటలతో లక్షలాది మందిని కదిలించానని అన్నారు. తాను బతికున్నంతకాలం ప్రజా సమస్యలను పాట రూపంలో మలిచి ప్రజల్లో చైతన్యం నింపుతానన్నారు. పూలే, అంబేద్కర్, మార్క్స సిద్ధాంతాలతో ముందుకు సాగుతానన్నారు. బహుజనుల రాజ్యాధికారం సాధించడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. 25ఏళ్ళ క్రితం తన శరీరంలోకి బుల్లెట్లను దించింది సర్కారా, ప్రైవేట్ వ్యక్తులా అని, ఇంతవరకు తెల్చలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఊపిరి ఉన్నంతకాలం ప్రజల కోసం పాడుతూ సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ప్రొఫెసర్ కంచ ఐలయ్య మాట్లాడుతూ జనవరి 31న పాటల దినోత్సవంగా ప్రభుత్వం జరపాలని డిమాండ్ చేశారు. అగ్రవర్ణాలేకాఉ, కింద కులాల వారు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు రాజ్యాధికారం సాధించే వరకు టి-మాస్ అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా గద్దర్ పాడిన గీతాలు ఆకట్టుకున్నాయి. సమావేశంలో టి-మాస్ రాష్ట్ర కన్వీనర్ జాన్‌వెస్లీ, సభ్యులు శ్రీరామ్‌నాయక్, పైళ్ళఆశయ్య, భూపతి వెంకటేశ్వర్లు, శోభన్‌నాయక్, కిల్లేగోపాల్, మన్నారం నాగరాజు, ధర్మానాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎసిబికి చిక్కిన అవినీతి అధికారులకు జైలుశిక్ష

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: ఓ రైతుకు సంబంధించిన పొలం తాలూకు పత్రాలు ఇచ్చేందుకు మూడున్నర వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయిన ఇద్దరు రెవెన్యూ అధికారులకు మూడు సెక్షన్ల కింద మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు తొమ్మిది వేల రూపాయల జరిమానా పడ్డ ఉదంతం ఇది. 13 ఏళ్ల నాటి ఘటనలో ఇద్దరు రెవెన్యూ అధికారులకు జైలు శిక్ష పడింది. దీనికి సంబంధించిన వివరాలను ఎసిబి డిజి డాక్టర్ జె.పూర్ణచంద్రరావు బుధవారం మీడియాకు వెల్లడించారు. 2015 జులై ఐదవ తేదీన పూర్వపు మెదక్ జిల్లా దుబ్బాకకుచెందిన సంగం సిద్దిరాములు అనే రైతు పొలం తాలూకుపత్రాలు ఇచ్చేందుకు స్థానిక ఎం. ఆర్.ఓ కార్యాలయానికి చెందిన సీనియర్ అసిస్టంట్ కృష్ణ, జూనియర్ అసిస్టంట్ దుర్గయ్యలు మూడున్నర వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేసిన ఎసిబి అధికారులు వారి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు. అనంతరం ఇద్దరిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయగా దీనిపై సుదీర్ఘ కాలం పాటు వాద ప్రతివాదనలు జరిగాయి. చివరకు ఈ కేసును విచారించిన నాంపల్లిలోని హైదరాబాద్ ఎసిబి ప్రత్యేక కోర్టుల న్యాయమూర్తి శైలజ బుధవారం తీర్పు ఇస్తూ నిందితులు కృష్ణ, దుర్గయ్యలకు వేరు వేరు సెక్షన్ల కింద మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. ఇదే సమయం లో తొమ్మిది వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో తొమ్మిది నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించాల్సి వుంటుంది.

పిల్లల ప్రాణాలతో వ్యాపారం!

- వ్యాక్సిన్లనూ వదలని కల్తీగాళ్లు - డానో పరిశ్రమలో అధికారుల తనిఖీ

- ఫార్మా కంపెనీ లైసెన్సు రద్దుకు ప్రభుత్వానికి సిఫారసు: సిపి శ్రీనివాసరావు



హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: కల్తీగాళ్ల ఆగడాలు అడ్డు అదుపూ లేకుండా పోతున్నాయి. పాలు, నూనె, కారం, నెయ్యి, ఆహారం...ఇప్పుడు చిన్నపిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్లను కూడా కల్తీ చేస్తూ పట్టుబడిన ఘటనతో జనం బెంబేలెత్తారు. అంబర్‌పేటలో మంగళవారం నకిలీవ్యాక్సిన్ తయారు చేసే ముఠాను పోలీసులు గుట్టు రట్టు చేసిన విషయం తెలిసిందే. నకిలీ టీటీ వ్యాక్సిన్ తయారీ కేసును డ్రగ్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి దర్యాప్తు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రింటింగ్ ప్రెస్‌లో కొత్త లేబుల్స్ ముద్రించడంతో అనుమానం వచ్చి టాస్క్ ఫోర్స్ దర్యాప్తులో నేరం బయటపడింది. వ్యాక్సిన్ తయారుచేస్తున్న డానో కంపెనీ ప్రయోజనాలను సంస్థ డైరెక్టర్ ఫణంగా పెట్టి మోసానికి పాల్పడ్డాడని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ కేంద్రంగా టెటనస్ వ్యాక్సిన్ రీసైక్లింగ్, ప్యాకింగ్ చేస్తున్న ఘోరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎంతో కూల్ ప్లేస్‌లో చాలా భద్రంగా లేకుండా నిల్వ చేయాల్సిన వ్యాక్సిన్(టీకా) సీసాలను దుమ్ముకొట్టుకుపోయిన గోదాంలో నిల్ల చేశారు. నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 64వేల టెటనస్ వ్యాక్సిన్ సీసాలను స్వాధీనం చసుకున్నారు. దాదాపు రూ.10 లక్షల విలువ చేసే బాటిళ్లు గోదాముల్లో లభమయ్యాయి. డేట్ అయిపోయిన, కాలం చెల్లిన టెటనస్ వ్యాక్సిన్స్‌కు కొత లేబుల్ వేసి వాటినే మళ్లా ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఘట్‌కేసర్‌కు చెందిన డానో కంపెనీ టెటనస్ వ్యాక్సిన్ తయారు చేస్తోంది. అందుకు సంబంధించిన అట్టపెట్టెలను గోల్నాకలోని ఏఆర్ఎస్ ప్యాకేజింగ్ అండ్ ప్రింటర్స్‌లో తయారు చేస్తోంది. గర్భిణీలకు ధనుర్వాతం కాకుండా, గాయాలు అయిన సందర్భాల్లోనే ఈ టెటనస్ వ్యాక్సిన్ ఇస్తారు. దీన్ని రెండు నుంచి 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో భద్రపరచాలి. చాలా వాటికి మూతలు ఊడిపోయి, కాలం చెల్లిన వ్యాక్సిన్ సీసాలను గోదాంకి తరలించి అక్కడి నుండి కొత్త సీసీల్లో మందును ఎక్కించి వాటినే అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. బయోవేస్టేజ్‌కు తరలించకుండా రీ ప్యాకింగ్ చేసి మళ్లీ ఆస్పత్రులకు సరఫరా చేస్తున్నట్లు కంపెనీకి చెందిన కొందరిపైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంపెనీ ఉన్న ప్రాంతం ఘటకేసర్ నుంచి అంబర్‌పేటలోని గోదాంకు కాలం చెల్లిన వ్యాక్సిన్లను మొదటగా తరలిస్తారు. ఇక్కడ లేబుల్లు మార్చి కొత్త సీసాల్లో మందును ఎక్కించి అట్టాపెట్టెల్లో ప్యాక్ చేసి తిరిగి అంబర్‌పేట నుంచి మళ్లీ ఘట్‌కేసర్‌కు ట్రాన్స్‌పోర్ట్ అవుతాయి. ఇలా తయారైన వ్యాక్సిన్లను కొత్త వాటిగా చెప్పి మార్కెట్‌లోకి విక్రయించడమే కాకుండా ప్రభుత్వ ఆస్పత్రులకు సైతం సరఫరా చేస్తున్నారు. మంగళవారం జరిపిన దాడుల్లో గోదాంను సీజ్ చేసి యజమానితో పాటు కొందరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు. నకిలీ వ్యాక్సిన్‌ను ఇన్ని రోజులుగా ఎక్కడెక్కడ విక్రయించారనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు రూ.10 లక్షల విలువచేసే వ్యాక్సిన్లు దొరికాయి. అయితే ఇంకా భారీ మొత్తంలో వ్యాక్సిన్‌ను నిల్వ చేసినట్లు తెలుస్తోంది. అధికారులు కూడా వ్యాక్సిన్ ఎక్కడి నుంచి వచ్చింది? ఎంత మొత్తంలో వచ్చింది? ఎవరు పంపిచారు? ఇందులో ఎవరెవరి హస్తం దాగుంది? అనే కోణాల్లో విచారణ చేపడుతున్నారు.

డానో ఔషధ పరిశ్రమలో అధికారుల తనిఖీలు

ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని డానో ఔషధ పరిశ్రమలో బుధవారం డ్రగ్ అధికారులు తనిఖీలు జరిపారు. ఔషధ నియంత్రణ ఇన్‌స్పెక్టర్ అనిల్ రెడ్డిఆధ్వర్యంలో డ్రగ్ సిబ్బంది పరిశ్రమలో ఉదయం నుంచి సాయంత్రంవరకు సోదాలు నిర్వహించారు. అంబర్‌పేట్‌లో మంగళవారం నకిలీ మందులతయారీ ముఠాను పోలీసులు పట్టుకున్న నేపథ్యంలో డ్రగ్ అధికారులు డానోలో మందుల తనిఖీలు జరిపారు. అంబర్‌పేట్‌లో కాలం చెల్లిన మందులను తిరిగి రిసైక్లింగ్ చేసి నకిలీ మందులు తయారు చేస్తున్న కేంద్రంపై దాడి చేసి మందులు స్వాధీనం చేసుకున్న అధికారులు డానో పరిశ్రమపై కూడా దాడి చేశారు. అంబర్‌పేట్‌లో పట్టుబడ్డ నకిలీ మందులకు డానోకు సంబంధం ఉందనే కోణంలో అధికారులు దర్యాప్తు జరుపుతున్నట్లు సమాచారం. ఇక్కడ తయారుచేస్తున్న మందులను, వినియోగిస్తున్న రసాయనాలను, ముగింపు తేదీలను తదితర విషయాలపై ఆరా తీశారు. కంపెనీలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో డ్రగ్ అధికారులు, కంపెనీ యాజమాన్యం టీవీ చానల్, పత్రికా విలేకరులను లోపలికి అనుమతించకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వారు గేటు బయటే వేచి ఉండాల్సి వచ్చింది. సాయంత్రం బయటకు వచ్చిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌రెడ్డి తనిఖీలు పూర్తి కాగానే నివేదికను డ్రగ్ డైరక్టర్‌కు అందజేస్తామని ఆయన తెలిపారు.

నకిలీ వ్యాక్సిన్ కేసును వేగవంతం చేశాం: పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు

నకిలీ టెటానస్ వ్యాక్సిన్ తయారు చేస్తున్న డానో కంపెనీ లైసెన్స్ రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు హైదరాబాద్ సిపి శ్రీనివాస్‌రావు తెలిపారు. నకిలీ టెటానస్ వ్యాక్సిన్ తయారీ కేసులో దర్యాప్తు వేగంగా కొనసాగుతోందన్నారు. ఘట్‌కేసర్‌లోని డానో ఫార్మా కంపెనీ వ్యాక్సిన్ తయారు చేస్తున్నట్లు గుర్తించినట్లు ఆయన చెప్పారు. అంబర్‌పేట కేంద్రంగా నకిలీ వ్యాక్సిన్ తయారు చేస్తున్నా రన్నారు. కేసులో ఇప్పటికే డానో కంపెనీ డైరెక్టర్, ప్రింటింగ్ ప్రెస్ సిబ్బందిని అదుపులోకి తీసు9కోవడంతో పాటు రూ.12 లక్షల విలువైన 64 వేల టెటానస్ వ్యాక్సిన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కంపెనీ డైరెక్టర్ ఇలాంటి మోసాలు చేయడం ఆశ్చర్యం కలిగించిందని ఆయన అన్నారు. కాలం చెల్లిన వ్యాక్సిన్‌ను మళ్లీ కొత్త తేదీతో తయారు చేస్తునా న్నరన్నారు. పట్టుబడిన టెటానస్ వ్యాక్సిన్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

వివాహిత మహిళతో ఎస్ఐ అక్రమ సంబంధం

- డిసిపికి భర్త ఫిర్యాదు - ఎస్ఐపై వేటువేసిన అధికారులు

జవహర్‌నగర్, జనవరి 31, ప్రభాతవార్త: పోలీసుల అక్రమ సంబందాల వ్యవహారాలు ఒక్కోక్కటిగా వరుసగా వెటుగుచూస్తున్నాయి. మొన్న ఎఎస్‌పి సునీతారెడ్డి, కల్వకుర్తి సిఐ మల్లికార్జున్‌రెడ్డిల వివాహేతర సంబంద బండారం భయటపడిన ఘటన మరువక ముందే మరో ఎస్సై అక్రమ సంబందం బాగోతం బయటపడింది. ఈ వరుస సంఘటనలు పోలీస్ వ్యవస్థను కించపరిచేలా ఉన్నాయి. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితురాలికి న్యాయం చేయాల్సిన ఎస్సై ఆ బాదితురాలినే ట్రాప్‌చేసి అమెతోనే అక్రమ సంబందం పెట్టుకున్నాడు. అడ్డుగా ఉన్న భర్తను విడాకులు ఇవ్వాలంటూ పోలీస్‌స్టేషల్‌లో బెదిరించాడు. దీంతో బాదితుడు మల్కాజిగిరి డిసిపికి ఫిర్యాదు చేయడంతో ఎస్ఐపై అధికారులు వేటువేశారు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు.. దమ్మాయిగూడలో నివసించే సతీష్, జోష్ణదేవిలు భార్యాభర్తలు. గత కొంతకాలంగా వీరిమద్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భర్త సతీష్‌పై ఫిర్యాదు చేసేందుకు భార్య జోష్ణదేవి జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. భర్తపై 498 ఎ కేసును పెట్టింది. కేసును ఎస్ఐ నర్సింహులుకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేసి భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. ఈ క్రమంలో ఎస్ఐ నర్సింహులు కేసు నెపంతో తరుచూ జోష్ణతో ఫోన్‌లో మాట్లాడుతూ దగ్గరయ్యాడు. ఇద్దరిమద్య వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సతీష్ వారిపై నిఘాపెట్టాడు. భార్య సెల్‌ఫోన్‌లో వాట్సప్ మెసేజ్‌లు, వాయిస్ రికార్డింగ్‌తో బుధవారం మల్కాజిగిరి డిసిపి ఉమామహేశ్వర శర్మకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నర్సింహులు మాయ మాటలతో తన భార్యను లొంగదీసుకుని అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, తను లేని సమయంలో ఇంటికి వచ్చేవాడని, ఎస్ఐ క్రెడిట్ కార్డుతో తన భార్య షాపింగ్ కూడా చేసిందని తెలిపాడు, ఎస్ఐ నర్సింహులు నుంచి ప్రాణహాని ఉందని సతీష్ పేర్కొన్నాడు. తన భార్యకు విడాకులు ఇవ్వాలని పలుమార్లు ఎస్ఐ బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఎస్ఐ నర్సింహులుపై వేటు

పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళను ట్రాప్‌చేసి వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న ఆరోపణలు ఎదుర్కొన్న ఎస్ఐ జి.నర్సింహులుపై పోలీస్ ఉన్నతాధికారులు వేటు వేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణ చేపట్టిన అధికారులు అతనపై వేటువేసి హెడ్‌క్వాటర్‌కు అటాచ్ చేసినట్లు తెలిసింది.

బజారునపడుతున్న పోలీసులు

జవహర్‌నగర్‌లో నెల కొన్న వరుస సంఘటనలతో పోలీసుల ప్రతిష్ట బాజారున పడుతుంది. ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీసులే అన్యాయాలకు పాల్పడితే ప్రజలకు దిక్కెవరు. ఆరు నెలల క్రితం విధినిర్వహణలో మద్యం సేవిచండంతో ముగ్గురు పోలీసులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. నెల రోజులక్రితం అవినీతి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే ముగ్గురు కానిస్టేబుళ్లపై వేటువేసి ఎసిపి కార్యాలయానికి అటాచ్ చేశారు. ఈ పోలీస్‌స్టేషన్‌లోనే పనిచేసి వెళ్లిన సిఐ గిరీష్‌రావు మద్యం మత్తులో తన ఇన్నోవా వాహనంతో సోమవారం రాత్రి పలు వాహనాలను ఢీకొట్టి పలువురి ప్రమాదానికి కారణమయ్యాడు. ఈ సంఘటనలు మరువక ముందే అక్రమ సంబంధం ఆరోపణలతో బుధవారం ఎస్ఐ నర్సింహులుపై ఉన్నతాధికారులు వేటువేశారు. ఈ వరుస సంఘటనలతో పోలీసులంటేనే.. ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి నెలకొంది. పోలీస్‌సేషన్‌కు వెళ్లాలంటేనే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ఎసిబికి చిక్కిన అవినీతి అధికారులకు జైలుశిక్ష

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: ఓ రైతుకు సంబంధించిన పొలం తాలూకు పత్రాలు ఇచ్చేందుకు మూడున్నర వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయిన ఇద్దరు రెవెన్యూ అధికారులకు మూడు సెక్షన్ల కింద మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు తొమ్మిది వేల రూపాయల జరిమానా పడ్డ ఉదంతం ఇది. 13 ఏళ్ల నాటి ఘటనలో ఇద్దరు రెవెన్యూ అధికారులకు జైలు శిక్ష పడింది. దీనికి సంబంధించిన వివరాలను ఎసిబి డిజి డాక్టర్ జె.పూర్ణచంద్రరావు బుధవారం మీడియాకు వెల్లడించారు. 2015 జులై ఐదవ తేదీన పూర్వపు మెదక్ జిల్లా దుబ్బాకకుచెందిన సంగం సిద్దిరాములు అనే రైతు పొలం తాలూకుపత్రాలు ఇచ్చేందుకు స్థానిక ఎం. ఆర్.ఓ కార్యాలయానికి చెందిన సీనియర్ అసిస్టంట్ కృష్ణ, జూనియర్ అసిస్టంట్ దుర్గయ్యలు మూడున్నర వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేసిన ఎసిబి అధికారులు వారి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు. అనంతరం ఇద్దరిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయగా దీనిపై సుదీర్ఘ కాలం పాటు వాద ప్రతివాదనలు జరిగాయి. చివరకు ఈ కేసును విచారించిన నాంపల్లిలోని హైదరాబాద్ ఎసిబి ప్రత్యేక కోర్టుల న్యాయమూర్తి శైలజ బుధవారం తీర్పు ఇస్తూ నిందితులు కృష్ణ, దుర్గయ్యలకు వేరు వేరు సెక్షన్ల కింద మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. ఇదే సమయం లో తొమ్మిది వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో తొమ్మిది నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించాల్సి వుంటుంది.

నింబోలి అడ్డ లైబ్రరీ స్థలం ప్రభుత్వానిదే: చైతన్యకన్నా

అంబర్‌పేట, జనవరి 31, ప్రభాతవార్త: కాచిగూడ డివిజన్, నింబోలిఅడ్డ లైబ్రరి స్థలం ప్రభుత్వానిదని, ఈ స్థలంలో అత్యాధునిక నూతనలైబ్రరీ నిర్మిస్తామని కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా అన్నారు. బుధవారం చెప్పల్‌బజార్‌లోని టిఆర్ఎస్ కార్యాలయంలో కాచిగూడ డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జి ఎక్కాలకన్నాతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. నింబోలి అడ్డ గ్రంథాలయం పరిస్థితిపై సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ల దృష్టికి దశలవారీగా తీసుకెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించి నూతన లైబ్రరీ భవానికి అనుమతులు జారీచేశారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి 14 ఏళ్లు స్థానిక ఎమ్మెల్యేగా ఉండి గ్రంథాలయాన్ని ఎందుకు అభి.వృద్ధి చేయలేకపోయాడని నిలదీశారు. లైబ్రరీ భవనానికి 126 గజాల ప్రభుత్వస్థలం ఉందన్నారు. ఇదేదో అక్కడ బిజెపి నాయ కుడి గుడికి చెందినట్లుగా..గ్రౌండ్‌ఫ్లోర్ స్లాబ్‌వేసి గుడికి వదిలేసి పై అంతస్తులో లైబ్రరీ నిర్మిస్తామని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి పేర్కొనడంపట్ల కార్పొరేటర్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

పిల్లల ప్రాణాలతో వ్యాపారం!

- వ్యాక్సిన్లనూ వదలని కల్తీగాళ్లు - డానో పరిశ్రమలో అధికారుల తనిఖీ
- ఫార్మా కంపెనీ లైసెన్సు రద్దుకు ప్రభుత్వానికి సిఫారసు: సిపి శ్రీనివాసరావు



హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: కల్తీగాళ్ల ఆగడాలు అడ్డు అదుపూ లేకుండా పోతున్నాయి. పాలు, నూనె, కారం, నెయ్యి, ఆహారం...ఇప్పుడు చిన్నపిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్లను కూడా కల్తీ చేస్తూ పట్టుబడిన ఘటనతో జనం బెంబేలెత్తారు. అంబర్‌పేటలో మంగళవారం నకిలీవ్యాక్సిన్ తయారు చేసే ముఠాను పోలీసులు గుట్టు రట్టు చేసిన విషయం తెలిసిందే. నకిలీ టీటీ వ్యాక్సిన్ తయారీ కేసును డ్రగ్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి దర్యాప్తు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రింటింగ్ ప్రెస్‌లో కొత్త లేబుల్స్ ముద్రించడంతో అనుమానం వచ్చి టాస్క్ ఫోర్స్ దర్యాప్తులో నేరం బయటపడింది. వ్యాక్సిన్ త యారుచేస్తున్న డానో కంపెనీ ప్రయోజ నాలను సంస్థ డైరెక్టర్ ఫణంగా పెట్టి మోసానికి పాల్పడ్డాడని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ కేంద్రంగా టెటనస్ వ్యాక్సిన్ రీసైక్లింగ్, ప్యా కింగ్ చేస్తున్న ఘోరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఎంతో కూల్ ప్లేస్‌లో చాలా భద్రంగా లేకుండా నిల్వ చేయాల్సిన వ్యా క్సిన్(టీకా) సీసాలను దుమ్ముకొట్టుకుపోయిన గోదాంలో నిల్ల చేశారు. నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 64వేల టెటనస్ వ్యాక్సిన్ సీసాలను స్వాధీనం చసుకున్నారు. దాదాపు రూ.10 లక్షల విలువ చేసే బాటిళ్ల గోదాముల్లో లభమయ్యాయి. డేట్ అయిపోయిన, కాలం చెల్లిన టెటనస్ వ్యాక్సిన్స్‌కు కొత్త లే బుల్ వేసి వాటినే మళ్లా ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఘట్‌కేసర్‌కు చెందిన డానో కంపెనీ టెటనస్ వ్యాక్సిన్ తయారు చేస్తోంది. అందుకు సంబంధించిన అట్టపెట్టెలను గోల్నా కలోని ఏఆర్ఎస్ ప్యాకేజింగ్ అండ్ ప్రింటర్స్‌లో తయారు చేస్తోంది. గర్భిణీలకు ధనుర్వాతం కాకుండా, గాయాలు అయిన సందర్భాల్లోనే ఈ టెటనస్ వ్యాక్సిన్ ఇస్తారు. దీన్ని రెండు నుంచి 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో భద్రపరచాలి. చాలా వాటికి మూతలు ఊడిపోయి, కాలం చెల్లిన వ్యాక్సిన్ సీసాలను గోదాంకి తరలించి అక్కడి నుండి కొత్త సీసీల్లో మందును ఎక్కించి వాటినే అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. బయోవేస్టేజ్‌కు తరలించకుండా రీ ప్యాకింగ్ చేసి మళ్లీ ఆస్పత్రులకు సరఫరా చేస్తున్నట్లు కంపెనీకి చెందిన కొందరిపైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంపెనీ ఉన్న ప్రాంతం ఘటకేసర్ నుంచి అంబర్‌పేటలోని గోదాంకు కాలం చెల్లిన వ్యాక్సిన్లను మొదటగా తరలిస్తారు. ఇక్కడ లేబుల్లు మార్చి కొత్త సీసాల్లో మందును ఎక్కించి అట్టాపెట్టెల్లో ప్యాక్ చేసి తిరిగి అంబర్‌పేట నుంచి మళ్లీ ఘట్‌కేసర్‌కు ట్రాన్స్‌పోర్ట్ అవుతాయి. ఇలా తయారైన వ్యాక్సిన్లను కొత్త వాటిగా చెప్పి మార్కెట్‌లోకి విక్రయించడమే కాకుండా ప్రభుత్వ ఆస్పత్రులకు సైతం సరఫరా చేస్తున్నారు. మంగళవారం జరిపిన దాడుల్లో గోదాంను సీజ్ చేసి యజమానితో పాటు కొందరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు. నకిలీ వ్యాక్సిన్‌ను ఇన్ని రోజులుగా ఎక్కడెక్కడ విక్రయించారనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు రూ.10 లక్షల విలువచేసే వ్యాక్సిన్లు దొరికాయి. అయితే ఇంకా భారీ మొత్తంలో వ్యాక్సిన్‌ను నిల్వ చేసినట్లు తెలుస్తోంది. అధికారులు కూడా వ్యాక్సిన్ ఎక్కడి నుంచి వచ్చింది? ఎంత మొత్తంలో వచ్చింది? ఎవరు పంపిచారు? ఇందులో ఎవరెవరి హస్తం దాగుంది? అనే కోణాల్లో విచారణ చేపడుతున్నారు.

డానో ఔషధ పరిశ్రమలో అధికారుల తనిఖీలు

ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని డానో ఔషధ పరిశ్రమలో బుధవారం డ్రగ్ అధికారులు తనిఖీలు జరిపారు. ఔషధ నియంత్రణ ఇన్‌స్పెక్టర్ అనిల్ రెడ్డిఆధ్వర్యంలో డ్రగ్ సిబ్బంది పరిశ్రమలో ఉదయం నుంచి సాయంత్రంవరకు సోదాలు నిర్వహించారు. అంబర్‌పేట్‌లో మంగళవారం నకిలీ మందులతయారీ ముఠాను పోలీసులు పట్టుకున్న నేపథ్యంలో డ్రగ్ అధికారులు డానోలో మందుల తనిఖీలు జరిపారు. అంబర్‌పేట్‌లో కాలం చెల్లిన మందులను తిరిగి రిసైక్లింగ్ చేసి నకిలీ మందులు తయారు చేస్తున్న కేంద్రంపై దాడి చేసి మందులు స్వాధీనం చేసుకున్న అధికారులు డానో పరిశ్రమపై కూడా దాడి చేశారు. అంబర్‌పేట్‌లో పట్టుబడ్డ నకిలీ మందులకు డానోకు సంబంధం ఉందనే కోణంలో అధికారులు దర్యాప్తు జరుపుతున్నట్లు సమాచారం. ఇక్కడ తయారుచేస్తున్న మందులను, వినియోగిస్తున్న రసాయనాలను, ముగింపు తేదీలను తదితర విషయాలపై ఆరా తీశారు. కంపెనీలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో డ్రగ్ అధికారులు, కంపెనీ యాజమాన్యం టీవీ చానల్, పత్రికా విలేకరులను లోపలికి అనుమతించకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు వారు గేటు బయటే వేచి ఉండాల్సి వచ్చింది. సాయంత్రం బయటకు వచ్చిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌రెడ్డి తనిఖీలు పూర్తి కాగానే నివేదికను డ్రగ్ డైరక్టర్‌కు అందజేస్తామని ఆయన తెలిపారు.

నకిలీ వ్యాక్సిన్ కేసును వేగవంతం చేశాం: పోలీస్ కమిషనర్ శ్రీనివాసరావు

నకిలీ టెటానస్ వ్యాక్సిన్ తయారు చేస్తున్న డానో కంపెనీ లైసెన్స్ రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు హైదరాబాద్ సిపి శ్రీనివాస్‌రావు తెలిపారు. నకిలీ టెటానస్ వ్యాక్సిన్ తయారీ కేసులో దర్యాప్తు వేగంగా కొనసాగుతోందన్నారు. ఘట్‌కేసర్‌లోని డానో ఫార్మా కంపెనీ వ్యాక్సిన్ తయారు చేస్తున్నట్లు గుర్తించినట్లు ఆయన చెప్పారు. అంబర్‌పేట కేంద్రంగా నకిలీ వ్యాక్సిన్ తయారు చేస్తున్నారన్నారు. కేసులో ఇప్పటికే డానో కంపెనీ డైరెక్టర్, ప్రింటింగ్ ప్రెస్ సిబ్బందిని అదుపులోకి తీసు9కోవడంతో పాటు రూ.12 లక్షల విలువైన 64 వేల టెటానస్ వ్యాక్సిన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కంపెనీ డైరెక్టర్ ఇలాంటి మోసాలు చేయడం ఆశ్చర్యం కలిగించిందని ఆయన అన్నారు. కాలం చెల్లిన వ్యాక్సిన్‌ను మళ్లీ కొత్త తేదీతో తయారు చేస్తునా న్నరన్నారు. పట్టుబడిన టెటానస్ వ్యాక్సిన్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాకుంటే..!
రాజకీయ సన్యాసం తీసుకుంటా

ఉత్తమ్! నీకాధైర్యం ఉందా?: కెటిఆర్ సంచలన సవాల్

జోగులాంబ గద్వాల్, జనవరి 31, ప్రభాతవార్త: వచ్చే 2019 శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో రాకుంటే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని, ఇదే కాంగ్రెస్ పార్టీ రాకుంటే పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ సవాల్‌ను స్వీకరిస్తారా...? అని రాష్ట్ర ఐటి, మున్సిపాలిటి శాఖల మంత్రి కెటిఆర్ సవాల్ చేశారు. వచ్చే ఎన్నికల్లో నూటికి నూరు శాతం గులాబి జెండానే ఎగురుతుందని, ఈ విషయంలో ఎవరికి ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని ఆయన తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో కెటిఆర్ బుధవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గూడూరులో చేనేత పార్కు. మౌలిక సదుపాయాలు, పరిపాలనా భవన నిర్మా ణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ కాంగ్రెస్ పార్టీని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ఓ ట్లు అడుగుతుందని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 70 స్థానాలు వస్తాయని ఆ పార్టీ నాయకులు చెబుతుండడం హాస్యాస్పదంగా వుందని కెటిఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సొంత నియోజికవర్గంలోనే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ చిత్తుగా ఓడిపోయిందని కెటిఆర్ తెలిపారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి వీస్తుందని, ఈ విషయాన్ని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుర్తుంచుకోవాలని ఆయన గుర్తు చేశారు. టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గూడూరులో 40 కోట్ల రపాయల విలువ చేసే పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా వుందని కెటిఆర్ అన్నారు. ఈ పనులు త్వరలోనే పూర్తవుతాయని ఆయన తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎడారిగా మారడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కారణమని ఆయన తెలిపారు. ఉమ్మడి ఎపి హయాంలో సీమాంధ్ర నాయకులు తెలంగాణ కు అన్ని విధాలా అన్యాయం చేశారని ఆయన తెలిపారు. కాగా ఆర్డీఎస్ ఆయకట్టు కోసమే తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని చేబట్టామని మంత్రి కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, గద్వాల నియోజిక వర్గ టిఆర్ఎస్ ఇంఛార్జి కృష్ణమోహన్ రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ బండారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



బేగంపేటలో కారులోంచి మంటలు
అప్రమత్తమై కిందికి దిగిన వ్యక్తి, తప్పిన ముప్ప



ప్రమాదానికి గురైన కారులో నుంచి పొగలు, మంటలు వస్తున్న దృశ్యం.2, కాలిపోయిన కారు

బేగంపేట, జనవరి 31, ప్రభాతవార్త: బేగంపేట లోని రోడ్డుపై ప్రయాణిస్తున్న ఓ కారులోనుంచి ఒక్కసారిగా మంటలు రావడం, అవి ఒక్కసారిగా పెద్దవిగా మారడంతో కారు కాలిపోయిన ఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. విజయ్‌పురి కాలనీకి చెందిన డి.మురళి అనే వ్యక్తి తనకు చెందిన ఏపీ 10ఏయూ 6862ఇండిగో కారులో సికింద్రాబాద్ వైపు నుంచి హైటెక్ సిటీకి వెళుతున్నాడు. ఉదయం సమయంలో కారు బేగంపేటలోని సెంట్రల్ బ్యాంకు ముందుకు వచ్చే సరికి కారులో ఏసీ లో నుంచి కొద్దిగా పొగలు రావడం గమనించిన మురళి కారును రోడ్డు పక్కగా నిలిపాడు. ఇదే సమయంలో కొద్దిగా పొగలు, మంటలు కల్సి రావడంతో తన పక్కనున్న బ్యాగుతీసుకుని మురళి కిందకి దిగాడు. అయితే మంటలు మరింత ఎక్కువగా వచ్చి కారు కాలిపోయింది. అయితే కారును రోడ్డు పక్కగా నిలపడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఉదయం సమయంలో కావడంతో కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ప్రయాణించే వాహనాలతో బేగంపేట ఎంతో రద్దీగా ఉంటుంది. ఇలాంటి సమయంలో రోడ్డుపై కారు కాలుతుండటాన్ని గమనించిన వాహనదారులు అప్రమత్తమయ్యారు. సమీపంలో ఉన్న దుకాణాల వారు సమాచారాన్ని పోలీసులకు తెలియజేయడంతో బేగంపేట అడ్మిన్ ఎస్సై శ్రవణ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. అనంతరం క్రేన్ సహాయంతో కాలిపోయిన కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కారును రోడ్డుపక్కకు నిలిపిన సమయంలో మంటలు పెద్దగా వ్యాపించడంతో వాహనదారులకు పెను ప్రమాదం తప్పినట్లైంది.

చంద్ర గ్రహణం కారణంగా ఆలయాల మూసివేత

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా బుధవారం తెలంగాణ–ఏపీ రాష్ట్రాలలోని ప్రముఖ ఆలయాలన్నింటినీ మూసి వేశారు. ఈ సందర్భంగా తిరుమలలోని శ్రీవారి ఆలయంలో జరిగే ఆర్జిత సేవలన్నింటినీ రద్దు చేశారు. గ్రహణం విడచిన తరువాత ఆలయాన్ని శాస్త్రోక్తంగా సంప్రోక్షణ చేసి తిరిగి భక్తుల దర్శనార్థం తెరవనున్నారు. అలాగే, విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయాన్ని సైతం చంద్రగ్రహణం సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు మూసివేశారు. శ్రీశైలంలోని శ్రీభ్రమరాంభ మల్లికార్జునస్వామి వార్ల ఉభయ దేవాలయాలను ఆలయ అర్చకులు, అధికారులు మూసివేశారు. ఉదయం భక్తులు దర్శించుకున్న తరువాత ఆలయ ప్రధాన అర్చకుడు వేద మంత్రోచ్ఛారణల మధ్య ద్వార బంధనం చేశారు. గురువారం తెల్లవారుజామున సంప్రోక్షణ, ఆలయ శుద్ధి జరిపి ఆలయం మహాద్వారాలు తెరిచి అమ్మవార్లకు ప్రాతఃకాల పూజలు నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు దర్శనాలు, ఆర్జిత సేవలకు అనుమతిస్తారు. అలాగే, తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన యదాద్రి, భద్రాద్రి, కాళేశ్వరంలను మూసి వేశారు.

కుళ్లిపోయిన స్థితిలో శవం

పేట్‌బషీరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: నగరశివారు గుండ్ల పోచంపల్లి అపర్ణ ఫామ్‌మెడోస్ సమీపంలోని ఓ నిర్మానుష్యప్రాంతంలో హత్యకు గురై కుళ్ళిపోయిన స్థితిలో పడి ఉన్న యువతి శవాన్ని బుధవారం సాయంత్రం గుర్తించారు. యువతిని దాదాపు 20రోజుల క్రితం హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. వివరాల్లోకి వెళితే..పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుండ్లపోచంపల్లి అపర్ణఫామ్‌మెడోస్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో కుళ్ళిపోయిన స్థితిలో గుర్తుతెలియని యువతి శవాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పరిసరాలను పరిశీలించారు. హత్యకు గురైన యువతి దాదాపు 20ఏండ్ల వయసు ఉంటుందని భావిస్తున్నారు. యువతిని పథకం ప్రకారం తీసువచ్చి అత్యాచారం చేసి హత్య చేశారా లేదా ఎక్కడైన హత్య చేసి ఇక్కడ పడేశారా అనేది తేలాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమార్టం కోసం గాంధీకి తరలించారు. ఇటీవల జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని హెచ్ఎంటి పాడుబడ్డ భవనంలో ఇదే తరహాలో ఓ యువతి దారుణ హత్యకు గురికావడంతో ఎవరైనా వ్యక్తులు పథకం ప్రకారం హత్యలు చేస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేశారు.

వివాహిత మహిళతో ఎస్ఐ అక్రమ సంబంధం
- డిసిపికి భర్త ఫిర్యాదు
- ఎస్ఐపై వేటువేసిన అధికారులు

జవహర్‌నగర్, జనవరి 31, ప్రభాతవార్త: పోలీసుల అక్రమ సంబందాల వ్యవహారాలు ఒక్కొక్కటిగా వరుసగా వెలుగుచూస్తు న్నాయి. మొన్న ఎఎస్‌పి సునీతారెడ్డి, కల్వకుర్తి సిఐ మల్లికార్జున్‌రెడ్డిల వివాహేతర సంబంధ బండారం భయటపడిన ఘటన మరువక ముందే మరో ఎస్సై అక్రమ సంబందం బాగోతం బయట పడింది. ఈ వరుస సంఘటనలు పోలీస్ వ్యవస్థను కించపరిచేలా ఉన్నాయి. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితు రాలికి న్యాయం చేయాల్సిన ఎస్సై ఆ బాదితురాలినే ట్రాప్‌చేసి అమెతోనే అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. అడ్డుగా ఉన్న భర్తను విడాకులు ఇవ్వాలంటూ పోలీస్‌స్టైల్‌లో బెదిరించాడు. దీంతో బాదితుడు మల్కాజిగిరి డిసిపికి ఫిర్యాదు చేయడంతో ఎస్ఐపై అధికారులు వేటువేశారు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు.. దమ్మాయిగూడలో నివసించే సతీష్, జ్యోష్ణదేవిలు భార్యాభర్తలు. గత కొంతకాలంగా వీరిమద్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భర్త సతీష్‌పై ఫిర్యాదు చేసేందుకు భార్య జ్యోష్ణదేవి జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. భర్తపై 498 ఎ కేసును పెట్టింది. కేసును ఎస్ఐ నర్సింహులుకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేసి భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. ఈ క్రమంలో ఎస్ఐ నర్సింహులు కేసు నెపంతో తరుచూ జ్యోష్ణతో ఫోన్‌లో మాట్లాడుతూ దగ్గరయ్యాడు. ఇద్దరిమధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సతీష్ వారిపై నిఘాపెట్టాడు. భార్య సెల్‌ఫోన్‌లో వాట్సప్ మెసేజ్‌లు, వా యిస్ రికార్డింగ్‌తో బుధవారం మల్కాజిగిరి డిసిపి ఉమామహేశ్వర శర్మకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నర్సింహులు మాయ మాటలతో తన భార్యను లొంగదీసుకుని అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, తను లేని సమయంలో ఇంటికి వచ్చేవాడని, ఎస్ఐ క్రెడిట్ కార్డుతో తన భార్య షాపింగ్ కూడా చేసిందని తెలిపాడు, ఎస్ఐ నర్సిం హులు నుంచి ప్రాణహాని ఉందని సతీష్ పేర్కొన్నాడు. తన భార్య కు విడాకులు ఇవ్వాలని పలుమార్లు ఎస్ఐ బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఎస్ఐ నర్సింహులుపై వేటు

పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళను ట్రాప్‌చేసి వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న ఆరోపణలు ఎదుర్కొన్న ఎస్ఐ జి.నర్సింహులుపై పోలీస్ ఉన్నతాధికారులు వేటు వేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణ చేపట్టిన అధికా రులు అతనపై వేటువేసి హెడ్‌క్వాటర్‌కు అటాచ్ చేసినట్లు తెలిసింది.

బజారునపడుతున్న పోలీసులు

జవహర్‌నగర్‌లో నెల కొన్న వరుస సంఘటనలతో పోలీసుల ప్రతిష్ట బాజారున పడుతుంది. ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీసులే అన్యాయాలకు పాల్పడితే ప్రజలకు దిక్కెవరు. ఆరు నెలల క్రితం విధినిర్వహణలో మద్యం సేవిచండంతో ముగ్గురు పోలీసులపై అధికారులు చర్యలు తీసుకున్నారు. నెల రోజులక్రితం అవినీతి అక్ర మాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే ముగ్గురు కానిస్టేబుళ్లపై వేటువేసి ఎసిపి కార్యాలయానికి అటాచ్ చేశారు. ఈ పోలీస్‌స్టేషన్‌లోనే పనిచేసి వెళ్లిన సిఐ గిరీష్ రావు మద్యం మత్తులో తన ఇన్నోవా వాహనంతో సోమవారం రాత్రి పలు వాహనాలను ఢీకొట్టి పలువురి ప్రమాదానికి కారణమయ్యాడు. ఈ సంఘటనలు మరువక ముందే అక్రమ సంబంధం ఆరోపణలతో బుధవారం ఎస్ఐ నర్సింహులుపై ఉన్నతాధికారులు వేటువేశారు. ఈ వరుస సంఘటనలతో పోలీసులంటేనే.. ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి నెలకొంది. పోలీస్‌సేషన్‌కు వెళ్లాలంటేనే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

రౌడీగ్యాంగ్ కత్తులతో దాడి
ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

మెహదీపట్నం, జనవరి 31, ప్రభాతవార్త: హుమయూన్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫస్లాంసర్, బంజారాహిల్స్ రోడ్డ నంబరు 1లో రౌడీషీటర్ గ్యాంగ్ ఓ వ్యక్తిని కత్తులతో దాడిచేసి దారుణంగా పొడిచి చంపి, మరో ముగ్గురిని తీవ్రంగా గాయపరిచిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. షర్ఫుద్దీన్ 40 కొన్ని సంవత్సరాలుగా బంజారా హిల్స్ రోడ్డు నం. 1లో మెకానిక్ షాపు నిర్వహిస్తున్నాడని ,అతని వద్ద ఆరుమ్ 25, సాదిక్ 30, అడ్డు అనే ముగ్గురు వ్యక్తులు పనిచేస్తున్నారని అతని బంధువులు తెలిపారు. షర్ఫుద్దీన్ 40 మాముళ్ల ఇవ్వని కారణంగానే ఫిర్‌దౌస్ (రౌడీషీటర్)తోపాటు మరో ఐదుగురు వ్యక్తుల గ్యాంగ్ మారణాయుధాలతో వచ్చి దాడిచేసి విచక్షణా రహితంగా పొడవడంతో షర్ఫుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందాడని, అతని వద్ద పని చేస్తున్న వ్యక్తులు అడ్డురావడంతో ఆరుమ్ 25, సాదిక్ 30 ,అడ్డు అనే ముగ్గురు వ్యక్తులను తీవ్రంగా గాయపరిచి పారిపోయారని వారు తెలిపారు. పోలీసుల నిర్ల క్ష్యంవల్లనే ఈరోజు షర్ఫుద్దీన్ మృతి చెందాడని, రౌడీషీటర్లపై పోలీసులు చర్యలు తీసుకుంటే ఇంత దారుణం జరిగేది కాదని వారన్నారు. స్థానికులు గాయపడ్డ వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని వెస్ట్ జోన్ డిసిపి, ఆసిఫ్‌నగర్ ఎసిపి, క్లూస్‌టీం చేరుకుని పరిశీలించింది. పోలీ సులు షర్ఫుద్దీన్ మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. దాడికి ఆధిపత్యపోరు కారణమని తెలిసింది. హుమయూన్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రాజు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

భారత్‌లో జిఎస్‌టి ప్రచారం రద్దు

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ నిర్మించిన గాడ్ సెక్స్ అండ్ ట్రూత్ అనే సినిమా ఉచిత ప్రసారాలు భారత్‌లో రద్ద య్యాయి. ఈ మేరకు డిమియో వెబ్‌సైట్ ప్రతినిధులు హైదరాబాద్ సిసిఎస్ పోలీసులకు సమాచారం అందించారు. భారత్‌లో ఈ సినిమాను రద్దు చేయాలని సైబర్ క్రైం పోలీసులు చేసిన విజ్ఞప్తి మేరకు వెబ్‌సైట్ ప్రతినిధులు రాత పూర్వకంగా సమాచారం అందించారు.

చెక్ బౌన్స్ కేసులో రెండేళ్ల జైలుశిక్ష

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: చెక్ బౌన్స్ కేసులో ఓ కాంగ్రెస్ నాయకురాలిని కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించింది. సుమతి మోహన్ అనే కాంగ్రెస్ నాయకురాలిని 32 లక్షల చెక్‌ను బౌన్స్‌చేసిన కేసులో జైలుశిక్ష విధించినట్లు సిఐ జగదీశ్ చందర్ తెలిపారు.

ప్రజల ఆకాంక్షలు తీర్చేందుకు జీవితాంతం కృషిచేస్తా: గద్దర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా గాయకుడు గద్దర్

చిక్కడపల్లి, జనవరి 31, ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ, పైనుంచి వచ్చిన తెలంగాణ ఇప్పుడు ఎవరి చేతుల్లోకి పోయిందో ప్రజలకు భాగా అర్థమైపోయిందని, ఇకప్రజలు కోరుకున్న రాష్ట్ర సాధన, వారి ఆకాంక్షల అమలు కోసం తన పాటతో ఏకం చేస్తానని ప్రజా గాయకుడు గద్దర్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టి-మాస్ ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గద్దర్ 70ఏళ్ళ జన్మదినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గద్దర్ మాట్లాడుతూ అనేక ఏళ్ళు తాను విప్లవోద్యమంలో పనిచేశానని, 'నా పాటకు 40 ఏళ్ళకుపైగా' సాగిందన్నారు. ప్రజల గొంతుకను తన ఆట, పాటలతో లక్షలాది మందిని కదిలించానని అన్నారు. తాను బతికున్నంతకాలం ప్రజా సమస్యలను పాట రూపంలో మలిచి ప్రజల్లో చైతన్యం నింపుతానన్నారు. పూలే, అంబేద్కర్, మార్క్స్ సిద్ధాంతాలతో ముందుకు సాగుతానన్నారు. బహుజనుల రాజ్యాధికారం సాధించడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. 25ఏళ్ళ క్రితం తన శరీరంలోకి బుల్లెట్లను దించింది సర్కారా, ప్రైవేట్ వ్యక్తులా అని, ఇంతవరకు తెల్చలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఊపిరి ఉన్నంతకాలం ప్రజల కోసం పాడుతూ సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ప్రొఫెసర్ కంచ ఐలయ్య మాట్లాడుతూ జనవరి 31న పాటల దినోత్సవంగా ప్రభుత్వం జరపాలని డిమాండ్ చేశారు. అగ్రవర్ణాలేకాఉ, కింద కులాల వారు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు రాజ్యాధికారం సాధించే వరకు టి-మాస్ అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా గద్దర్ పాడిన గీతాలు ఆకట్టుకున్నాయి. సమావేశంలో టి-మాస్ రాష్ట్ర కన్వీనర్ జాన్‌వెస్లీ, సభ్యులు శ్రీరామ్‌నాయక్, పైళ్ళఆశయ్య, భూపతి వెంకటేశ్వర్లు, శోభన్‌నాయక్, కిల్లెగోపాల్, మన్నారం నాగరాజు, ధర్మానాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.

-సోక్రటీస్

ఆర్థికసర్వేతో రైతుల్లో ఆందోళన


వాతావరణంలో మార్పులకారణంగా రైతుల ఆదాయం రాబోయే కాలంలో 25 శాతం వరకూ తగ్గే అవకాశాలున్నట్లు ఆర్థిక సర్వే పేర్కొనడం ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పటికే వ్యవసాయరంగం నష్టాల ఊబిలో కూరుకుపోయి ఉంది. ఆ సంక్షోభంనుంచి రైతులను బైటికిలాగి చేయూత ఇచ్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నా వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడంలేదు. ఈఏడాది ఖరీఫ్‌లో తెలంగాణ ప్రభుత్వం రైతులకు గతంలో ఎన్నడూలేని విధంగా ఎకరాకు నాలుగువేల రూపాయలు ఆర్థికసాయం అందించేందుకు సంసిద్ధత వ్యక్తంచేసింది. ఈమేరకు భూముల సర్వే తదితర కార్యక్రమాలుకూడా దాదాపు పూర్తిచేసింది. అయితే ఇలాంటి సహాయ సహకారాలు అందిస్తున్నా గతంలో కూడా ఎన్నోవేల కోట్లరూపాయలు వ్యవసాయ రంగంపై సబ్సిడీరూపంలో ఇతర ప్రోత్సాహకాలు అందించినా వ్యవసాయరంగం అంతకంతకూ కుదేలైపోతున్నది. రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు రాబోయే కాలంలో కేవలం ప్రకృతి కారణంగా 25శాతం వరకూ ఆదాయం తగ్గిపోతున్నదనే ఆర్థికసర్వే నివేదిక రైతుల్లో కలవరపాటుకు గురిచేస్తోంది. వ్యవసాయంలో ఆధునికపద్ధతుల ద్వారా సాంకేతికతను ఉపయోగించుకుని సమర్థవంతమైన నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం లాంటి కార్యక్రమాల ద్వారా ఈ ప్రతికూల పరిస్థితులుకొంతవరకు అధిగమించవచ్చని ఆర్థికసర్వేలో నిపుణులు అభిప్రాయపడినా రైతుల్లో మాత్రం నిరాశానిస్పృహలు నెలకొంటున్నాయి. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థికసర్వేలో వ్యవసాయరంగానికి సంబంధించి అనేక విషయాలు వెల్లడించింది. రైతుల ఆదాయాన్ని రెండింతలుగా చేయాలనే విధానాల్లో సమూల మార్పులు అవసరమని సర్వే చాలా స్పష్టంగా పేర్కొంది. వ్యవసాయరంగం కోసంముఖ్యంగా రైతుల ఆదాయం పెంచేందుకు ఆరంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకురావడంకోసం ఒక ప్రత్యేకయంత్రాంగాన్ని ఇక్కడ ఏర్పాటు చేయాలని సర్వే సూచించింది. ఎరువులు విద్యుత్‌పై రైతులకు ఇస్తున్న రాయితీలుకూడా ప్రత్యక్షనగదురూపంలో అందిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని కూడా ఈ నివేదికలో సూచించారు. అంతేకాదు భారత దేశంలో ప్రస్తుతం సాగుభూమి దాదాపు 40శాతం ఉండగా ఈ విస్తీర్ణాన్ని మరింతపెంచాల్సిన అవసరాన్ని కూడా ఈ సర్వే నొక్కిచెప్పింది. మధ్యప్రదేశ్ గుజరాత్ తదితర రాష్ట్రాల్లో తప్ప ఇతరప్రాంతాల్లో సాగునీటివసతి అంతంతమాత్రంగానేఉందని పేర్కొన్నది. సాగునీటి వసతిని మెరుగుపరిచేందుకు అవసరంమేరకు నిధులు కేటాయించాలని కూడా ఆర్థికసర్వే ప్రతిపాదన చేసింది. అన్నింటికంటే ముఖ్యంగా రైతులు నష్టపోకుండా మరింత ఆచరణయోగ్యంగా సమర్థవంతంగా పంటల బీమా సదుపాయాలను అమలు చేయాల్సిన విషయాన్ని కూడా సర్వే గుర్తించింది. అలాగే అనుబంధ సంస్థలు ప్రోత్సహించేందుకు కూడా చర్యలుచేపట్టాలని సూచించింది. ఎన్నిసర్వేలు చేసినా మరెన్ని నివేదికలు స్పష్టం చేసినా ఆచరణకు వచ్చేసరికి పాలకులు త్రికరణశుద్ధిగా వ్యవహరించడం లేదనే చెప్పవచ్చు. ఒకపక్క గిట్టుబాటు ధరరాక రైతులు అల్లాడుతుంటే మరొకపక్క పెట్టుబడులు అనుకోని రీతిలోపెరిగి పోయాయి. ఇపుడు తాజాగా ఎరువుల ధరలను ఈ బడ్జెట్‌లో పెంచనున్నట్లు వస్తున్న వార్తలు రైతులను కలవరపరుస్తున్నాయి .ఇప్పటికే దేశంలో చాలా ప్రాంతాల్లో రబీసీజన్ ఆరంభమైంది. ఎరువులు అవసరమయ్యే ఈ తరుణంలో ధరలు ఊహించని రీతిలో పెంచేందుకు సమాయత్తం అవుతున్నట్లు ఇప్పటికే సంకేతాలు వెలువడ్డాయి.ఎరువుల పెరుగుదల రైతులకు పెద్దభారంగా మారబోతున్నది.ఈపరిస్థితి ఇలా ఉంటే ఉపాధి హామీ పథకం ఏమేరకు ఉపయోగపడిందో ఎన్నికోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందో ఏమోకానీ వ్యవసాయ రంగంపై తీవ్రప్రభావం చూపుతున్నది. కూలీలుదొరక్క రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు.ఒకవేళ కూలీలువచ్చినా గతంలో ఎన్నడూ లేనివిధంగా డిమాండ్ చేస్తున్నారు. దీనితో కొన్ని ప్రాంతాల్లో రైతులు కాడికిందికి పెడుతున్నారు. దీనికితోడు నకిలీ విషయంలో ప్రభుత్వం మాటలు చెపుతున్నదే తప్ప చేతలు అంతంతమాత్రంగానే ఉన్నాయి.నకిలీవిత్తనాలు నాసిరకం ఎరువులు విస్తృతంగా పంపిణీ అవుతున్నాయి. విత్తనచట్టం రైతులకంటే దళారులకే ఉపయోగకరంగా ఉందనేది కాదనలేని వాస్తవం. ప్రతిఏటా ఈ నకిలీ నాశిరకం విత్తనాల అమ్మకందార్లపై దాడులుచేసి పెద్ద ఎత్తున నిల్వలు స్వాధీనం చేసుకుని కేసులుపెట్టి అరెస్టులుచేసి జైళ్లకు పంపుతున్నారు. అయినా జైళ్లనుంచి తిరిగివచ్చిన ఆ దళారులుమళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో కొందరి పెద్దలహస్తం కూడా ఉన్నట్లు ఆరోపణలున్నాయి. అందుకే ఈ నకిలీ సామ్రాజ్యానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. అధికారులకు స్పష్టంగాతెలిసినా నిస్సహాయంగా ఉండిపోతున్నారు. ఫలితంగా రైతులు చివరినిమిషంలో పంట నకిలీదని తెలిసి కుప్పకూలిపోతున్నారు. అప్పటికే పెట్టుబడి అంతా పెట్టి పంటచేతి కొస్తుందన్న దశలో అదిపెరిగే పంటే కానీ కాసేది కాదని తెలిసిపోవడంతో గుండె ఆగి మరణించిన రైతులుకూడా ఉన్నారు. ఈపరిస్థితినుంచి రైతులను గట్టెక్కించేందుకు విత్తనచట్టంలో సమగ్రమార్పులు తెచ్చి రైతుకు రక్షణ కల్పిస్తామని నకిలీ విత్తనం అమ్మేవారిపై ఉక్కుపాదం మోపుతామని దశాబ్దాలతరబడి పాలకులు చెపుతున్నా నేటికీ ఆచరణరూపం దాల్చలేదు. ఇన్ని కష్టనష్టాల్లో మునిగితేలుతున్న రైతులకు ఇపుడు ప్రకృతికూడా సహకరించదనే ఆర్థికసర్వే నివేదిక ఆందోళన కలిగిస్తున్నది.

మన సైనికులు సమర్థవంతులే అయినప్పటికీ సహనాన్ని పాటిస్తున్నారు. భారత సహనాన్నీ, హుందాతనాన్ని పాక్ నేతలు చేతగాని తనంగా భావిస్తే సమయం చూసి గట్టి గుణపాఠం చెబుతాం.



- రాజ్‌నాథ్ సింగ్
కేంద్ర హోంమంత్రి

ప్రజాస్వామ్యంలో ఏకపక్ష చర్చ శ్రేయస్కరం కాదు.



- యశ్వంత్‌సిన్హా
మాజీ ఆర్థిక మంత్రి

ప్రజావాక్కు

సామాన్యుల బాధలు

ప్రజారవాణాకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇవ్వకపోవడం వల్ల పండగ వేళల్లో రద్దీ సీజన్స్‌లో ప్రైవేట్ వాహనాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి సామాన్యులు, నిరుపేదలు విలవిలలాడుతున్నారు. పండగ రద్దీ సమయాల్లో ప్రజల డిమాండ్‌ను బట్టి ఆర్టీసీ బస్సుల రైళ్ల సంఖ్యను పెంచకపోవడం, ప్రైవేట్ వాహనాలు బాగా పెరిగి ఛార్జీలను ఇష్టం వచ్చినట్లు పెంచడం, విమాన ఛార్జీలు చుక్కలనంటడంతో సామాన్యులకు పండుగ ప్రయాణం నరకప్రాయమవుతుంది. సంపన్నులు కార్లు, ప్రైవేట్‌వాహనాలను ఆశ్రయించి సుఖంగా ప్రయాణిస్తున్నారు. ప్రభుత్వం ఇకముందైనా పండగ, రద్దీ సీజన్లలో డిమాండ్‌ను బట్టి రద్దీ రూట్లలో ఆర్టీసీ బస్సులను, రైళ్లను బాగా పెంచాలి. ఛార్జీలను తగ్గించాలి.

-ఎస్. శ్రీనివాసరాజు, హైదరాబాద్

కొత్త భవనాన్ని నిర్మించాలి

తెలంగాణ తెలంగాణలోని జగిత్యాల జిల్లా మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ఎప్పుడో స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో అనగా 70ఏళ్ల క్రితం నిర్మించారు. అది ఇప్పుడు శిథిలావస్థకు చేరుకుంది. ఆ భవనంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల రెండూ షిఫ్టుపద్ధతిలో నడుస్తున్నాయి. ఇంకా ఉర్దూ మీడియం హైస్కూల్ ఇందులోనే ఉంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉంది. అంబేద్కర్ దూర విద్యా కేంద్రాన్ని ఇందులోనే నిర్వహిస్తున్నారు. నవోదయ తదితరప్రవేశ పరీక్షలన్నీ ఇందులోనే జరుపుతున్నారు. కనుక అన్ని హంగులతో ప్రస్తుత అవసరాలకు తగినట్లు కొత్తభవనాన్ని నిర్మించాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

అదుపులోకి రాని డ్రంక్ అండ్ డ్రైవ్

పోలీసులు ఎన్ని తనిఖీలుచేస్తున్నప్పటికీ మద్యం మత్తులో డ్రైవింగ్‌లు ఆగడం లేదు. తాగిన మత్తులో వాహనాలు నడుపుతూ, అదుపుతప్పి జనం మీదినుండి నడపడం వల్ల అమాయకులు బలి అవుతున్నారు.మరెందరో వికలాంగులై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ముందు రోడ్లపైనున్న మద్యం దుకాణాలను తొలగించాలి. జనావాసాలకు దూరంగా వీటిని ఉంచాలి.మద్యం మత్తులో డ్రైవింగ్ చేసే వారికిసరైన శిక్షలులేకపోవడమే ముఖ్యకారణం.

-సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

ప్రజలలో అవగాహన కల్పించాలి

వైద్య, ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు సంభవిస్తున్నా దేశంలో హెచ్.ఐ.వి రోగుల సంఖ్య పెరుగుతూనే ఉందన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఎయిడ్స్ రోగుల సంఖ్యలో ప్రథమస్థానంలో ఉండటం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల వైఫల్యాన్ని సూచిస్తోంది. ప్రజలలో అవగాహన పెంచి వారిని చైతన్యపరిచే కార్యక్రమాలను విరివిగా చేపట్టాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

పునర్విభజన అవసరం

దేశవ్యాప్తంగా జనాభా పెరుగుతున్న నేపథ్యంలోఅసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన తద్వారావాటిసంఖ్య పెంపు అత్యావశ్యకం. రాజ్యాంగం ప్రకారం ప్రతీ 25 సంవత్సరాలకు ఒకసారి పునర్విభజన చేసుకోవాల్సి ఉండగా ఏవో కొన్ని రాష్ట్రాలలో మాత్రమే జరుగుతుంది. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూలంకుషంగా అధ్యయనం జరిపించాలన్న డిమాండ్ పట్ల కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. ప్రస్తుతం అసెంబ్లీకి మూడు లక్షలు, లోక్‌సభకు 15 లక్షల వరకు ఓటర్లు ఉన్నారు. ఇందువలన మెరుగైన పాలన అందించడం కష్టంగా ఉంటోంది.

-ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

ఇంధన పొదుపును పాటించాలి

ఆర్థికాభివృద్ధి పునర్‌నిర్మాణ రంగం ముఖ్యంగా ఇంధనంపైనే ఆధారపడి ఉన్నాయి. ఈ రంగానికి ప్రత్యేకత కల్పిస్తూ మొత్తం ప్రణాళికలో 30 శాతం దీనిపై కేటాయించబడింది. ఆర్థిక రంగంలో సరళీకరణ విధానాల ద్వారా ఇంధనం డిమాండ్ అధికమైంది. డిమాండ్,సప్లయిల మధ్య సమన్వయం కోసం తీసుకున్న వివిధ రకాల వ్యూహాలతో ఇంధనాన్ని పరిరక్షించడమే తక్షణ కర్తవ్యంగా మారింది.

-కె. శివసాయి, హైదరాబాద్


నాయకుల మాటలు నమ్మొద్దు

రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అధికారం కోసం పదవులకోసం రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఎన్నో మార్గాల ద్వారా ప్రచారం చేసుకుంటుంటారు. ప్రజలు తమను విశ్వసించేలా మాట్లాడుతుంటారు. అధికారంలోకి వచ్చాక తమ నిజ స్వరూపాన్ని బయటపెడుతుంటారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

హిందూ ధార్మిక సంస్థల్లో అన్యమతస్థులా?



ఐవైఆర్ కృష్ణారావు
ఎపి మాజీ చీఫ్ సెక్రటరీ

తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయ విభాగంవంటి హిందూ ధార్మిక సంస్థల్లో బాధ్యతాయుత పదవులు పొందిన అధికారులు, ప్రముఖులు హిందూధార్మిక సిద్ధాంతాలకు వ్యతిరేకంగా విభిన్న వైఖరితో ప్రవర్తించడం ఇటీవల చర్చనీయాంశంగా మారింది. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లలో ఒకరు తిరుమల తిరుపతి దేవస్థానం వాహనంలోనే చర్చికు వెళ్లగా, దేవాదాయ శాఖకు చెందిన మరో అధికారి ఎసిబి వలలో పట్టుబడ్డాడు. ఈ కేసు దర్యాప్తులో ఆ అధికారి హిందూమత సిద్ధాంతాలను ఆచరించని వ్యక్తిగా తేలింది. అనాది కాలం నుంచి ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక అనుబంధాల మేళవింపు కేంద్రాలుగా భారతదేశంలోని ఆలయాలు వర్ధిల్లుతున్నాయి. తిరుపతి, వారణాసి వంటి ఆలయాలు చాలా పురాతనమైనవి. హిందూమత వైభవంతో ఆ ఆలయాల ప్రాశస్త్యం అభివృద్ధి చెందుతూ వస్తోంది.రాజులు, పాలకులు, స్థానిక సామాజిక సంస్థలు ఈ ఆలయాలకు భూరి విరాళాలు, కానుకలు అందించి అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారు. చక్రవర్తులు,రాజులు తాము అందించిన కానుకల వివరాలను శాసనాల్లో పొందుపరిచి ఆలయాల్లో ప్రతిష్ఠించారు. ధార్మిక సిద్ధాంతాల ప్రకారం మనుగడ సాగించే ఈ ఆలయాలు స్థానిక స్వతంత్ర వ్యవస్థ నిర్వహణలో ఉండేవి. తరువాత బ్రిటిష్ వారి నియంత్రణలోకి వచ్చాయి. మొదట్లో బ్రిటిష్ పాలకులు ఈ ఆలయాల నిర్వహణలో జోక్యం చేసుకోడానికి ఇష్టపడేవారుకాదు. అయితే 20వ శతాబ్దంలో ఆలయాల నిర్వహణను క్రమబద్ధీకరించాలని భావించారు. అయితే ఇది దేశమంతా కాకపోయినప్పటికీ దక్షిణ భారతానికే చాలా వరకు పరిమితమయింది. ఈ సందర్భంగా బ్రిటిష్ వారు దేవాదాయ చట్టాన్ని అమలులోకి తెచ్చారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు అనేక సవరణలు ఈ చట్టానికి తీసుకొచ్చాయి.

బ్రిటిష్ వారి చట్టానికి బదులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1966లో కొత్తచట్టాన్ని అమలులోకి తెచ్చింది. అలాగే 1987లో మరోచట్టం అమలులోకి వచ్చింది. కాలానుగుణంగా ఆలయాల సేవానిబంధనల్లో మార్పులు వచ్చాయి. 1966,87 చట్టాల ప్రకారం హిందూ ధార్మిక సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవుల్లో హిందూధర్మంపై హిందూమతంపై పూర్తి విశ్వాసం కలిగి ఉండడమేకాక, ఆచరించే వారిని నియమించవలసి ఉంది. ఈ పదవుల్లో అన్యమత విశ్వాసపరులను ఆచరణపరులను నియమించడం నిబంధనలకు విరుద్ధమవుతుంది. హిందూమత ధార్మిక సంస్థల్లో సెక్యులర్ విధానాల సిబ్బందికి, మతపరమైన సిబ్బందికి కృత్రిమ విభేదాలను సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్యమత సిద్ధాంతాలపై నమ్మకం కలిగిన వారిని ఈ పదవుల్లో నియమిస్తున్నారు. అయితే ఈ వివాదం అంతగా నీరుకారిపోతుందని అనుకోరాదు. దీనికి రెండు కారణాలు ఉన్నాయి. ఇందులో ముఖ్యమైన అంశం ఏమిటంటే తిరుమల తిరుపతి దేవస్థానంతో సహా అన్ని ఆలయాల్లోనూ విధులు నిర్వహించే సిబ్బందికి వారి వేతనాలు, ఇతర రాయితీలు అన్నీ భక్తుల విరాళాల నుంచే లభిస్తుంటాయి తప్ప బడ్జెట్ మద్దతు ఉండడం లేదు. ఒక దశలో దేవాదాయ శాఖ సిబ్బందికి, ట్రజరీ ద్వారా వేతనాలు చెల్లించే విషయంలో గందరగోళం తలెత్తింది. ఆయా వేతనాలకు సంబంధించి దేవాదాయ



నిర్వహణ నిధి నుంచి ప్రభుత్వ ఖాతాలో జమచేసే విధానంపై గందరగోళం తలెత్తింది. ప్రభుత్వం దేవాదాయశాఖలోని సిబ్బందికి చెల్లించే వేతనాల కన్నా ప్రభుత్వం డిపాజిట్ చేసే మొత్తం ఎక్కువగా కనిపించింది. దాంతో ప్రభుత్వం ధార్మిక సంస్థల నిధుల నిర్వహణ బాధ్యతను చేపట్టింది. ఆ మొత్తాలు చట్టపరంగా ఆలయాల అభివృద్ధికే వినియోగించవలసి ఉంది. దేవాలయాల్లోని మొత్తం సిబ్బంది నిర్వహణ నిధులు దాతల విరాళాలు, కానుకల నుంచే వెచ్చించవలసి వచ్చినప్పుడు సెక్యులర్, మతపరమయిన సిబ్బంది మధ్య కృత్రిమ విచక్షణ తెరమీదకు వచ్చింది. ఏ ఇతర మతానికి సంబంధించిన వారినైనా సెక్యులర్ సిబ్బందిగా నియమించవచ్చునన్నది నైతికంగా, న్యాయపరంగా సరికాదు. అంతేకాకుండా సెక్యులర్ సిబ్బంది అనేక మతపరమయిన వేడుకలు, ముఖ్యమయిన సందర్భాల్లో సంప్రదాయ గౌరవ మర్యాదలను స్వీకరించవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో ఎలాంటి విశ్వాసం లేని వ్యక్తి కీలకమయిన పదవిలో ఉంటే అధికారిక సిబ్బంది కానీ, మతపరమయిన సిబ్బందికి కాని ఆలయాల వేడుకలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఇబ్బందిగా ఉంటుంది. అందు వల్ల ఇది సమంజసం కాదు. ఇటువంటి ధార్మిక సంస్థల్లో సిబ్బందిని నియమించేటప్పుడు హిందూమతంపై పూర్తి విశ్వాసం కలవారినే నియమించడం అత్యంత అవసరం. టిటిడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నేను పనిచేసినప్పుడు రిక్రూట్‌మెంట్ సందర్భంలో దానికి సంబంధించిన నియమనిబంధ నల ప్రకారం హిందూమతంపై విశ్వాసం కలిగిన వారికి, ఆచరించిన వారికి ప్రాధాన్యం కల్పించారు. హిందూ ధర్మంపై విశ్వాసం కలిగి ఉంటానని ఆ పద్ధతులు ఆచరిస్తానని ప్రమాణం చేసేలా ప్రతి ఉద్యోగి అఫిడవిట్ సమర్పించేలా చేశాను. ఆ అఫిడవిట్‌ను ధ్రువీకరించుకోవడం కోసం గ్రామ, వార్డుస్థాయిల్లో పంచానామా ద్వారా విచారణ జరిపించాను. ఈవిచారణ ద్వారానే క్రమబద్ధీకరణ జరిగింది. ఇటువంటి మత ధార్మిక సంస్థల్లో నియామకాలు ఇతర ప్రభుత్వ సంస్థల నియామకాలతో సమానంగా చూడలేం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ వంటి ఏజెన్సీ ద్వారా నియమించలేం. ఇవన్నీ వాస్తవాలను పరిశీలించి మతధార్మిక సంస్థల్లో సిబ్బంది నియామకం విషయంలో ప్రత్యామ్నాయ పద్ధతిని ప్రభుత్వం ఆలోచించాలి. దీనికోసం ప్రత్యేకంగా ఒకపాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలి. నియామకంలో ఆయా వ్యక్తుల మతప్రమేయ నేపథ్యం ఏమిటో పరిశీలించే బాధ్యత ఆ పాలకవర్గానికి అప్పగించాలి. ఈ మేరకు చట్టంలో ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేసుకోవచ్చన్న వెసులుబాటు ఉంది. అయితే ఈ విషయం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్కువగా ఉల్లంఘనలకు పాల్పడు తోందని అధ్యయనంలో బయటపడింది. ధార్మిక పరిషత్ ద్వారా నియమించే సిబ్బందికన్నా ప్రస్తుతం ఉన్న సెక్యులర్ సిబ్బంది ద్వారానే ఈ మతధార్మిక సంస్థలను సులువుగా నియంత్రించవచ్చని రాజకీయపెత్తనం చెలాయించవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది. ధార్మిక పరిషత్ ద్వారా మతవిశ్వాసాలు బలంగా ఉన్న సిబ్బందితో ప్రభుత్వ రాజకీయపెత్తనం గట్టిసంఘర్షణనే ఎదుర్కోవలసి వస్తుంది. ప్రభుత్వం ఈ ఆలోచనా ధోరణిని విడిచిపెట్టవలసిన సమయం ఇదే.బలమైన హిందూమత విశ్వాసాలతో, నిబంధనలతోఈ మతధార్మిక సంస్థలకు మార్గదర్శకం చేసే హిందూమత ధార్మిక విధానాలకు అంకితమయిన ప్రముఖులతో ధార్మిక పరిషత్‌ను నెలకొల్పవలసిన అవసరంఉంది. దేవాలయాలు, ధార్మిక సంస్థలపై అధికార పెత్తనం చెలాయించి దేవాదాయ భూములు, ఆస్తులు రాజకీయ భాగస్వాములకు వాటిని కేటాయించడం తదితర వ్యవహారాలను ప్రభుత్వం విడిచిపెట్టడం మంచిది. హిందూ ఆలయాల్లో ఇవన్నీ పర్యవేక్షించే తటస్థమతపరమైన పాలకవర్గాన్ని నియమించాలి. ప్రభుత్వ ఆలోచనాల విధానాల్లో మార్పురాకుంటే ఈ అస్తవ్యస్త విధానాలు ఇలాగే కొనసాగుతాయి.

గాంధీ మొదటి సత్యాగ్రహం చంపారన్ ఉద్యమం

సుధీర్‌చంద్ర

గాంధీ భారతదేశంలో చేసిన మొదటి సత్యాగ్రహమయిన చంపారన్ ఉద్యమానికి నూరేళ్లొచ్చాయి. దక్షిణాఫ్రికాలో ఈ వ్యక్తి సామర్థ్యాన్ని చూసిన దేశం మరింత దగ్గరగా ఇతని ఇంద్రజాలాన్ని, పనితనాన్ని అదే పనిగా ఆసక్తితో వీక్షిస్తోంది. ఈ ముఖ్యమయిన సందర్భాన్ని కచ్చితంగా స్మరించుకోవడంఅవసరం.దక్షిణాఫ్రికాలోగాంధీజీ సత్యాగ్రహానికి 2007లో శతాబ్దోత్సవాలు జరిగాయి. రెండు సంవత్సరాల తర్వాత 'హింద్ స్వరాజ్'కి వందసంవత్సరాల మహోత్సవాలు జరిగాయి. అలాగే 1915లో దక్షిణాఫ్రికా నుంచి గాంధీజీ దేశానికి వచ్చి 100 సంవత్సరాలయిన సందర్భంగా2015లో స్మరణోత్సవాలు జరిగాయి.10 సంవత్సరాల్లో గాంధీజీకి సంబంధించి నాలుగు ప్రధానమయిన ఉత్సవాల్ని దేశం జరుపుకుంది. అయితే మనకి కావలసింది విడివిడి భాగాలుగా వెల్లడైన గాంధీ కాదు. ఆయన మొత్తం జీవితం. అదే భావితరానికి ప్రేరణ.'నా జీవితమే నా సందేశం' అని ఆయనన్న పదాలకి అసలర్థమిదే. నిర్దిష్టమయిన సంఘటనలకి మాత్రమే ఆయన్ని పరిమితం చేసి చూపించడమంటే నిజమైన ఆయన జీవితపరమార్థాన్ని అసంపూర్ణం చేసి కుదించడమే.

అంతేకాక,గాంధీ స్వీయవిమర్శనాత్మక దృష్టితో తప్పనిసరిగా ఏకీభవించే వాడవడంచేత ఆ దృక్పథాన్ని మినహాయించరాదు. ఒక అమెరికన్ జర్నలిస్టు ఆశ్రమంలో ఉంటుండగా గాంధీతో ఎదురైన సంఘటనొకదాన్ని ఉదహరించింది. ఒకరోజు ఆమె తనుండవల్సిన చోటికి చీకటిపడటంతో దగ్గరి దారినెన్నుకునీ గాంధీజీ గదివైపు నుండి వెళుతూ గాంధీ మెలకువగా ఉన్నారేమో చూసింది. ఆయనప్పటికే పడుకున్నారని తెల్సి నడక వేగం తగ్గించి మెల్లగా వెళ్లిపోడానికి ప్రయత్నించింది. అయితే నిద్రపోని గాంధీ ఆమెను అక్కడేం చేస్తున్నావని అడిగి పరిస్థితి గ్రహించి 'గదిలోంచి సరేకానీ నా జ్ఞాపకాల్లో నుంచి జారు కోకండేం.' అన్నారట. (నాకు జ్ఞాపకమున్నంతవరకే రాస్తున్నాను. ఎందుకంటే నేనీ విషయాలకి సంబంధించి రాసుకున్న నోట్సుని పోగొట్టుకున్నాను) గాంధీని చాలా బాగా నా మనసులో ముద్రించిన సంఘటనిదే. చంపారన్ సత్యాగ్రహానికి సంబంధించి భారత్ స్వాతంత్ర్యోద్యమంతో ఎలా ముడిపెట్టాలి? ఒక్కసారి స్మరించుకుంటే, చంపారన్ సత్యాగ్రహంలో ప్రయోగించబడిన సరి కొత్తవైన గాంధీవాద పోరాట రూపాలన్నింటినీ దేశం బిత్తరయిపోయి చూసింది. విదేశీ గడ్డ నుంచొచ్చి నూతన ఉద్యమ ఉత్తేజాన్ని పరిచయం చేసిన గాంధీజీ నాయకత్వంలో అతి ప్రధానమయిన నిర్భయత్వాన్ని గురించి మొదటి పాఠం నేర్చుకుంది. బ్రిటిష్ ప్రభుత్వం ఇండియాలో పాతుకుపోడానికి ముఖ్య కారణం, వారిపై భారతీయుల మనసుల్లో గూడుకట్టుకున్న భయమేనన్నే విషయాన్ని గాంధీ గుర్తించాడు. చంపారన్ రైతులకైతే తెల్లవారిపైనున్న భయమేవార్ని బలవంత బానిసలుగా చేసిందని గ్రహించారు. కనుకనే బ్రిటిష్ వారి దోపిడీని అంతం చేయాలంటే ముందు అక్కడి ప్రజలకువారిపై కల భయాన్ని పోగొట్టాలని ఆయన తెలుసుకున్నాడు.

భారతదేశంలో 'కుదరదనీ' ఆచరణాత్మకంగా చెపుతూ, తెల్లవార్ని ఎదిరించడానికి కావలసిన ధైర్యాన్ని కూడగట్టుకోడానికి అనువయిన అవకాశం మొట్టమొదట చంపారన్ సత్యాగ్రహం అందించింది. గాంధీజీ చంపారన్ వెళ్లిన తర్వాత అక్కడి పోలీసు సూపరింటెండెంట్ జిల్లా వదిలి పోవాల్సిందిగా గాంధీకి తాఖీదిచ్చాడు. సాధారణ భారతీయుడ్ని ఆ నోటీసు కంగారుపెడుతుంది. కానీ గాంధీ ఆ అర్జీని ధిక్కరించతలిచాడు. అధికారవర్గాలు శిక్ష విధించినా సరే అటువంటి ధిక్కారం రైతుల్లో ధైర్యాన్ని నింపుతుందని ఆశించాడు. కానీ అంతటి శక్తివంతమయిన సామ్రాజ్యం అధికార ఆజ్ఞల్ని కిక్కురుమనకుండా ఉపసంహారించుకోవడమే గాక గాంధీజికి సహకరిస్తానని ప్రతిజ్ఞకూడా చేసింది. ఆ సంఘటన రైతులనే కాక మొత్తం భారతీయుల ఉత్సాహానికి కారణమైంది. తమస్థితి మరీ అంతనిరాశాజనకంగా లేదని తెలిసొచ్చింది. చంపారన్ సత్యాగ్రహం నొక్కి చెప్పిన మరో బలమయిన గాంధేయవాద అంశం లక్ష్యాలు, సాధనాల మధ్య స్పష్టమయిన ఏకీకృత సంబంధం.ఆ రెంటినీ ఒక్కటి చేయడం. గాంధీజీ మొట్టమొదట అక్కడ ఆరంభించిన పని ఆ పేద రైతుల వివరాల్ని నమోదు చేయడం. అర్ధసత్యాలకూ, అసత్యాలకూ తావులేకుండా తెల్లవాళ్ల దాష్టీకానికి బలౌతున్న నీలిమందు రైతుల నుండి నిజాల్ని రాబట్టి,సత్యం నుంచి ఏ కొంచెం వారు దూరమైనా వారికి న్యాయం జరగదనే నిజాన్ని తేటతెల్లం చేసాడు. అలాగే చంపారన్ సత్యాగ్రహం అందించిన మరో ప్రధానాంశం నూతన తరహా నాయకత్వం. స్థితిమంతులయిన రాజేంద్రప్రసాద్, బ్రజ్‌కిషోర్ ప్రసాద్ వంటి వారు చంపారన్‌కొచ్చిన కొత్తలో వారి వంటవార్ని, సేవకుల్నీ వెంటబెట్టుకొని వచ్చి గాంధీజీ నిరాడంబర జీవితంవైపు మొగ్గుచూపి ఆశ్రమ జీవన విధానానికి అలవాటు పడ్డారు. రాజేంద్రప్ర సాద్ జ్ఞప్తికి తెచ్చుకుని చెప్పినట్లు ఉదయం పూట కాలకృత్యాలు తీర్చుకోడానికని అడివిలోకి పోయేటప్పుడు గాంధీగారి బిహారి సేవకులు నీళ్లడబ్బా పట్టుకుని వెంట వచ్చేవారట.రాజ్‌కుమార్ శుక్లాని ప్రస్తావించుకోకుండా చంపారన్ సత్యాగ్రహాన్ని స్మరించుకోవడం సంపూర్ణం కాదు.గాంధీ మాటల్లో చెప్పాలనంటే 'జ్ఞానంలేని పెద్దగా అవగాహనలేని స్థిరాభిప్రాయాలు కల ఈ రైతు చేతుల్లో ఆయన చిక్కుకొని'పోయారు. అలాంటి వ్యక్తికి ఆదరంగా గౌరవంతో ధన్యవాదాలు తెల్పాల్సిందే.1916 కాంగ్రెస్ సభల్లో చంపారన్ ప్రస్తావన తెచ్చింది శుక్లాయే. బ్రజ్‌కిషోర్ ప్రసాద్‌తో ఈ అంశమై చర్చించాల్సిందిగా గాంధీని కోరింది కూడా శుక్లానే. అయితే 'సాధారణ వ్యవసాయదారుల్ని దోచే వకీలు'గా బ్రజ్‌కి షోర్‌ను ఊహించుకున్న గాంధీపై ఇదేమంత ప్రభావం చూపలేదు. బ్రజ్‌కిషోర్‌బాబు లక్నో కాంగ్రెస్‌లో రైతులకి సంబంధించి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమర్థించడం కూడా గాంధీని కదిలించ లేకపోయింది. రాజ్‌కుమార్ శుక్లా సూక్ష్మబుద్ధి, బ్రజ్‌కిషోర్‌వంటి బిహారీలు ప్రవేశపెట్టిన తీర్మానాలతో తృప్తి చెందలేదు. చంపారన్ లోని స్థితిగతులు ఏమాత్రం పరిచయం లేని, ఒక అసాధారణ, భిన్నభాష మాట్లాడుతున్న గాంధీని అందుకే అతడు విసుగనేది లేకుండా, విడవకుండా నీడలా వెంబడించాడు. సామాన్యుడిగా దక్షిణాఫ్రికానుంచొచ్చిన గాంధీని శుక్లా అంత కచ్చితంగా వెంటబడి రావడం,ప్రజలు విద్యావంతులయిన వారిపై పెట్టుకున్న విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది. నూతన తరహా నాయకుడిగా గాంధీని వారుగుర్తించారు. నాయకత్వం నాయకులనబడే వారు అనుకుంటే రాదు. ప్రజలు అనుకుని అభిమానిస్తే వస్తుంది. చంపారన్ అలా కొత్త నాయకుడికి పుట్టినిల్లయింది. తర్వాత గాంధీజీయే ఒకసందర్భంలో చెప్పినట్లు 'దేశం శాసనోల్లంఘనకు సంబంధించీ మొట్టమొదటిపాఠాన్ని తెలుసుకుంది'.

ఆధిపత్య ప్రతిఘటనకు ప్రతీక మేడారం జాతర



పూకె రామకృష్ణ దొర

ఏ పురాణాలు, ఏచరిత్ర కొనియాడినా త్యాగ మూర్తులు ఆదివాసీలు తమ గుండెల్లో గూడు కట్టి పూజిస్తున్న వీరవనితలు. కప్పం కట్టనూ అన్న ప్రతి వారికి ఓ జ్ఞాపకం. తన జాతి కోసం నమ్ముకున్న విలువల కోసం ఆదివాసీల స్వయంపాలన కోసం ప్రాణాలనూ త్యజించిన మరణం తరువాత కూడా జనం గుండెల్లో బతుకొచ్చు అని నిరూపించిన వీరవనితలు సమ్మక్కసారక్క. కాకతీయుల పాలనపై కత్తి దూసినా ఆదివాసీ బిడ్డలు సమ్మక్కసారక్కలు.పరాదీనత నుంచి స్వేచ్ఛాయుత పాలనకోసం సమ్మక్క సారమ్మలు కాకతీయుల సైన్యంతో పోరాడి ఆత్మ త్యాగాలు చేశారు. ఇంతటి చారిత్రక సాంస్కృతిక పోరాట చరిత్ర పట్ల నిర్లక్ష్యం. వక్రీకరణ జరిగింది.

12వ శతాబ్దంలో కాకతీయులు రాజ్యపాలన కొనసాగుతున్న కాలం. కాకతీయులకూ సామంతులుగా ఉన్న రాజులు ఆ రాజులు ఈ అడవి బిడ్డలనూ అన్నిరకాలుగా చిత్రహింసలు పాలు చేశారు. ఆ నేపథ్యంలోనే సమ్మక్కసారలమ్మలు దండయాత్రకొచ్చిన సైన్యాన్ని ఎదుర్కొన్నారు.పొద్దంతా చేసిన కష్టాన్ని రాజ్యం పేరుతో పన్నుల రూపంలో దోచుకునే తీరునూ నిరసించారు. కాకతీయ రాజు రుద్రదేవుడు రాజ్యకాంక్షతో మేడారంపై దండెత్తాడు.వీరిమధ్య జరిగిన భీకర పోరులో పగడిద్దరాజు (సమ్మక్కభర్త) సారలమ్మ నాగులమ్మ గోవింద రాజులు వీరమరణం పొందారు. జంపన్న సంపెంగ వాగులో దూకి చనిపోయాడు. సమ్మక్క వీరోచిత పోరాట ధాటికి తట్టుకోలేని శత్రువులు వెనకనుంచి బల్లెంతో పొడిచారు. శత్రువును హతమారుస్తూ మేడారానికి తూర్పుదిశగా నీలకలగుట్టవైపు సాగుతూ సమ్మక్క అదృశ్యమైంది. ఆమె జాడ తెలియదు. ఆ తరు వాత చిలకలగుట్ట వద్ద పసుపు కుంకుమ భరిణెలతో ప్రత్యక్షమై నదని ఒక నమ్మకం. వారి కుటుంబం అంతా యుద్ధంలో నేలకొరి గారు. అందుకే నీతి నిజాయితీ ఎలాంటి కల్మషం లేని ఆదివాసీలు తమ హక్కుల కోసం స్వయం పాలన కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గుర్తుంచుకున్నారు. ఒక తరంకాదు, రెండుతరాలు కాదు.దశాబ్దాలు గడుస్తున్న కొద్దీ సమ్మక్క సారలమ్మ పై మమకారం ఎక్కువైన కొద్దీ దైవాలుగా కొలుస్తున్నారు. యావత్ ప్రపంచం అంతా ఆశ్చర్యపోయేలా జరిగే మహత్తర జాతర ఈ ఆదివాసీ జాతర. మేడారం జాతరలో విగ్రహారాధన ఉండదు. ఎలాంటి బ్రాహ్మణాధిపత్య భావజాలం లేని ఆదివాసీ జాతర.

ఏదో ఒక పేరుతో ఆదివాసీల్ని అడవి నుంచి వెళ్లగొట్టాలనే కుట్రలు మన పాలకప్రభుత్వాలు విధానాలుగా ఉన్నాయి. ఇక్కడ జాతర విషయంలో ఆటంకాలు వస్తూనే ఉన్నాయి. పోరు బిడ్డలనూ ఆరాధించడం అంటే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవడమే అవుతుంది.




అందుకే ఆధ్యాత్మికతనూ జోడించి ప్రశ్నించే తత్వాన్ని పారదోలేందుకు కుట్రలు జరుగుతూనే ఉన్నాయి. భక్తి పేరుతో మన చట్రంలోకి ఆదివాసీల్ని నెట్టే ప్రయత్నాలు బ్రాహ్మణాధిపత్యం, లంబాడీలు చేస్తూనే ఉన్నారు. దీన్ని వ్యాపారం చేసేందుకు ఆదాయం పెంచుకునేందుకు పాలకుల ప్రయత్నాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది కోటి 20 లక్షల మంది రానున్నారు. మేడారం జాతరకు అంతర్జాతీయ ఖ్యాతి వస్తుండటంతో మేడారంపై కార్పొరేట్‌కంపెనీల దృష్టి పడింది. అసలు మేడారం జాతర నేపథ్యాన్ని సమగ్ర చరిత్రనూ వెలుగులోకి తేవాల్సిన బాధ్యతఆదివాసీ రచయితల సంఘంపై ఉంది. సంస్కృతి, సాంప్రదాయం భావనల్ని సరిగ్గా అర్థం చేసుకోగలిగినప్పుడే మేడారం జాతర అర్థం అవుతుంది. అడవిని నమ్ముకుని జీవించే ఆదివాసీల రాగాలాపన ఈ మేడారం జాతరలో కనిపిస్తుంది. ఆదివాసీల ప్రాకృతిక ఆరాధనకు, ఆధిపత్య ప్రతిఘటనకు ప్రతీకగా ఈ మేడారం జాతర నిలుస్తుంది. ఆధిపత్య సంస్కృతుల్ని సవాల్ చేస్తూ ప్రత్యామ్నాయ సంస్కృతుల్ని రూపొందించుకునే క్రమానికి స్థానికంగా ఆదివాసీ సమాజం ఎదిగింది. అందువల్లనే ప్రకృతి తప్ప మరోమనిషి ముందు సాగిలపడే సంస్కృతికి ఆదివాసీ సమాజంలో స్థానం లేదు. ఇదే అత్యంత రమణీయమైన ఆదివాసీ జాతర.బ్రాహ్మణఫ్యూడల్ మంత్రతంత్రాల ప్రసక్తిలేదు. నిరకర్త మైనా క్రతువులకు చోటులేదు.అంతటా ప్రకృతికి మానవ మాతృ స్వామ్యానికి పెద్దపీట వేయడం ఈ జాతరలో కనిపించే దృశ్యం. ప్రభుత్వం నేడు ఈఆదివాసీ జాతరపై కన్నేసి ఆధిపత్యంచేయాలని, గిరిజనేతరుల జోక్యం కల్పించాలని చూస్తున్నది. బ్రాహ్మణనైజ్ చేయాలని చూస్తున్నది. మరోవైపు మేడారం జాతరకు జాతీయ హోదా జాతీయ పండుగగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంను అధికారికంగా కోరింది.మరోరెండు సంవత్సరాలలో ఆ హోదా కూడా మేడారం జారతకు రాబోతుంది.అదేకనుక వస్తే ఆదివాసీల అస్థిత్వం అవుతుంది. మేడారం జాతరపై పాలకవర్గాల ఒతితడి, ఆధిపత్యం ఎక్కువుతుంది.ఆదివాసీలు జాతరకుదూరం అవుతారు. గిరిజనేతరుల చేతిలోకి, దేవాదాయ శాఖలోకిపోతుంది. ఆదివాసీల పోరాట చరిత్ర కనుమరుగువుతోంది.హిందు సామ్రాజ్య వాదాన్ని మేడారం జాతరపైరుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఆదివాసీ లకూ విగ్రహారాధన లేదు అంటూనే బంగారు విగ్రహాలు సమ్మక్క సారక్కలకు చేయించాలనే కుట్ర కనిపిస్తున్నది. మున్ముందు పెద్దపెద్ద దేవాలయాలను మేడారంలో నిర్మించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అదే జరిగితే ఆదివాసీలు మేడారం జాతరకూ దూరం అవుతారు. శ్రీశైలంలోఉన్న చెంచుమల్లన్న దేవాలయంలో ఆ సముదాయంలో ఇప్పుడు చెంచుపూజారులు ఎక్కడున్నారు.బ్రాహ్మణులు లింగాయుతులే అర్చకులుగా ఉన్నారు. మేడారం జాతరవల్ల అక్కడి ప్రాంతమంతా గొర్రెలు,కోళ్లు,మేకలు,వ్యర్థాలు ప్లాస్టిక్ సంచులు,పగిలిన సీసాలతో నిండిపోతాయి. జాతర అయిన రెండు నెలలు ఆ ప్రాంతమంతా దుర్వాసనతో భయంకరంగా ఉంటుంది.అక్కడ స్థానిక ఆదివాసీలు రోగాలబారిన పడుతారు.అందువల్ల జాతరముగిసిన వెంటనే ఆప్రాంతాన్ని అంతా శుభ్రం చేయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

నాయకుల మధ్య విభేదాలున్నా

టిడిపి, బిజెపి పొత్తుకు ఢోకాలేదా!

నందిగామ,జనవరి31,ప్రభాతవార్త:రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం,బిజెపి ప్రభుత్వంలోని భాగస్వామ్య పక్షాల నేతల మధ్య దూరం రోజు రోజుకు పెరుగుతోంది. ఈ రెండు పార్టీలు ఈ పర్యాయం ఎన్నికల్లో వేర్వేరుగా పోటీచేస్తాయనే రీతిలో ఈ వివాదం కొనసాగుతోంది.వచ్చే ఎన్నికల్లో అంటే 2019లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేసి రాష్ట్రంలో సునాయాసంగా విజయం సాధిస్తుందనే ఆశాభావాన్ని బిజెపి నాయకులు వ్యక్తం చేస్తున్నారు. తమ పార్టీ రాష్ట్రంలోని 175 స్థానాల్లోను పటిష్టమయిన స్థితిలో ఉందని, ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసే శక్తి తమకు ఉందని బిజెపి నాయకులు ధీమాగా చెబుతున్నారు.కొందరు నాయకులు ఇంకాస్త ముందుకు వెళ్ళి గత సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ కారణంగానే టిడిపి అధికారంలోకి వచ్చిందంటున్నారు.తాజా రాష్ట్ర రాజకీయాలు టిడిపి,బిజెపి పార్టీల పొత్తుకు కాలం చెల్లిందా. కొనసాగుతుందా అనే దిశలో సాగుతుంది. ఈ క్రమంలోనే రాష్ట్రానికి ప్రత్యేకహోదా, ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్ట్, రాజధాని నిర్మాణానికి నిధుల కేటాయింపు తదితరంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా బిజెపి పై అడపాదడపా పరోక్ష విమర్శలకు దిగుతున్నారు. ఇటీవల ముఖ్యమంత్రిచంద్రబాబు నేరుగానే బిజెపిపై మిత్రపార్టీ అంటూనే విమర్శలు చేశారు.అక్కడక్కడ బిజెపి రాష్ట్రస్థాయి నేతలు రాష్ట్రంలోని తమ భాగస్వామ్య టిడిపి ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు.బిజెపి మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి ఒక్కొక్క పర్యాయం టిడిపిపై నేరుగాను, వ్యంగ్యంగాను విమర్శలు చేస్తున్నారు.ఈ పరిణామాల నడుమ రాష్ట్రంలో తెలుగుదేశం బిజెపిల పొత్తుకొనసాగుతుందా అనే అనుమానాలు తలెత్తున్నాయి.ప్రత్యేకించి శాసనసభా ప్రాంగణంలో బిజెపి ఎంఎల్ఎ విష్ణుకుమార్‌రాజు, వైసిపి ఎంఎల్ఎ బుగ్గనతో కలిసి పార్టీ ఫి రాయించి మంత్రులయిన వారిపై చేసిన ఆరోపణలు సంచలనమయ్యాయి.బిజెపి,వైకాంగ్రెస్ మధ్య కొత్తకాపురానికి ఇవి సూచనలా అనే అంశంపై చర్చకు వచ్చింది.అయితేఈ వ్యాఖ్యలు చేయటానికి రాజు కారణాలు చెప్పినప్పటికి బిజెపి.టిడిపి నాయకులను ఇవి ఇరకాటంలోనే పడేసాయి.ఈ



సంచలనం సృష్టించిన విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యలు
ముఖ్యమంత్రి మాటల్లో అంతరార్థమేమిటో?
పొత్తుకు ఢోకాలేదంటున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు
సెంటిమెంటుకు అనుగుణంగా తెలుగుదేశం బిజెపితో దోస్తీ కొనసాగిస్తుందా?

రెండు పార్టీల నడుమ టీకప్పులో తుఫాను లాంటి వాతావరణం కొనసాగుతుందా, తప్పదన్నట్లుగా ఇష్టంలేని కాపురాన్ని ఈ పార్టీలు చక్క బెడుతున్నాయా అనేది ఇప్పుడు నోళ్ళలో నానుతున్న ప్రశ్న. బిజెపి ,తెలుగుదేశం ఎన్‌డిఎలోని ఇతర పక్షాల భాగస్వామ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎన్నికల వాగ్దానంగా విభజన చట్టాన్ని అనుసరించి ఇస్తానన్న ప్రత్యేకహోదా ఇవ్వలేదు. అందుకు బదులుగా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నట్లు ప్రకటించింది.ఇందుకు ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా,ప్రత్యేకహోదా కోసం జరుగుతున్న ఉద్యమాలను సైతం అణిచివేసి రాష్ట్ర ప్రభుత్వం ప్యాకేజీకి సై అందింది. ముఖ్యమంత్రి ఈ విషయంలోనే అనేక సమర్ధింపు వ్యాఖ్యానాలు చేసుకుని వచ్చారు.పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో కేంద్రం కొన్ని మార్పులు,నిర్మాణం తాత్కలిక నిలుపుదలను కోరినప్పుడు మాత్రం ముఖ్యమంత్రి కేంద్రంపై అలిగారు.కేంద్రమే పోలవరం నిర్మించుకుంటామంటే తమకు అభ్యంతరం లేదనేశారు.తరువాత సమస్య కొల్కి వచ్చినా,అనేక సందేహాలు ఈ ప్రాజెక్ట్‌పై నెలకుని వున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో తరచు తెలుగుదేశం పార్టీ విధానాలపై విరుచుకుని పడుతున్న బిజెపి నేతల్లో సోము వీర్రాజు ముందుంజన ఉంటున్నారు.ఆయన తరువాత విష్ణుకుమార్‌రాజు ఉంటున్నారు.ఈ నేతలు తరచు తెలుగుదేశం పార్టీ విధానాలపై విరుచుని పడుతూ వార్తల్లో వ్యక్తులుగా మారుతున్నారు.వీరికి ఎంఎల్‌సీ రాజేంద్రప్రసాద్‌లాంటి వాళ్ళు కౌంటర్లు ఇవ్వటం, మీడియాల్లో చర్చా వేదికల్లో రెండు పార్టీల నడుమ విభేదాలు తారస్థాయిలో వున్నాయనే ఆలోచనలకు ఆజ్యం పోస్తున్నారు. పార్టీ ప్రయోజనాలు ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని బిజెపిపై నోరు పారవేత వైఖరిని ఆపుకోవాలనే ముఖ్యమంత్రి తమ క్యాడర్‌కు హితవు చెబుతున్నారు.టిడిపితో బిజెపికి పొత్తు వున్నా ఆ పార్టీ రాష్ట్రంలో గుర్తించదగిన స్థాయిలో బలం వున్న నియోజకవర్గం కన్పించదు. మొత్తం అసెంబ్లీలో నాలుగు స్థానాలున్నాయి.ఒక రకంగా బిజెపి ఈ నాలుగు స్థానాలను తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతుతో సాధించుకున్నవే. రెండు పార్లమెంటరీ స్థానాలున్నాయి.కైకలూరు నుంచి గెలిచిన కామినేని శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం నుంచి గెలిచిన మాణిక్యాలరావులు ప్రభుత్వంలో మంత్రులుగా వున్నారు.ఒకరకంగా టిడిపి బిజెపికి ప్రభుత్వ భాగస్వామ్యంలో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చింది.శాసన మండలిలో బిజెపికి రెండు స్థానాలను తెలుగుదేశమే కల్పించింది.అయితే బిజెపి నేతలు మాత్రం టిడిపి తమకు ప్రభుత్వ అనుబంధ సంస్థలు,నామినేటేడ్ పోస్టుల్లో ప్రాధాన్యత నివ్వటంలేదనే ఆరోపణలు గత నాలుగేళ్ళుగా చేస్తున్నారు.ఆ పార్టీకి తాము ఇవ్వాల్సిన దానికి కన్నా ఎక్కువ ప్రాధాన్యత నిచ్చామని,పార్టీలో సుదీర్ఘకాలం నుంచి కొనసాగుతున్న వారికి, తాజా వచ్చిన వారికి తాము ప్రాధాన్యతను ఇవ్వాల్సిన పరిస్థితుల్లో బిజెపి తమపై వత్తిడి చేయటం సరికాదన్నది టిడిపి వాదన. బిజెపి నాయకులు టిడిపిపై విరుచుకుని పడుతున్నా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ హరిబాబు మాత్రం చాలా సమన్వయంతో వ్యవహరిస్తున్నారు.నర్సాపురం ఎంపీ గోకరాజుగంగరాజుది అదే వైఖరి. ఆరోగ్యశాఖా మంత్రి కామినేని శ్రీనివాస్‌సైతం పార్టీ నేతల వ్యాఖ్యలను పట్టించుకోవటంలేదు.అంటే బిజెపిలో రాష్ట్ర నాయకత్వం టిడిపికి వ్యతిరేకంగా లేదనే విషయం అర్థమవుతుంది. పురంద్రేశ్వరి చంద్రబాబుకు వదినగారు. బిజెపి తరపున పార్లమెంటు పోటీ చేసిన ఆమె ఓటమి పాలయ్యారు.కారణాలు ఎమయినా ఆమె అవకాశం చిక్కినప్పుడు చంద్రబాబుపై పరోక్షవిమర్శలు సాగిస్తున్నారు. అయితే పురంద్రేశ్వరి రాష్ట్రంలో బిజెపి,టిడిపిల ఐక్యతపై ఏలాంటి ప్రభావం చూపలేరనే దిశలో టిడిపి నాయకులున్నారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే టిడిపి, బిజెపిల నడుమ వివాదాలు తాత్కలికమేననే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఉమ్మడి ఎపిలో 1999 ఎన్నికల్లో బిజెపితో పొత్తుపెట్టుకుని విజయం సాధించిన చంద్రబాబు 2004 ఎన్నికల నాటికి బిజెపికి దూరంగా జరిగారు. ఓటమి పాలయ్యారు.ఈ నమ్మకం ఆధారంగానే 2019 ఎన్నికల్లోను టిడిపి బిజెపితో పొత్తు కొనసాగింపుకు ఇష్టపడుతుందంటున్నారు.ఆ పార్టీ అధిష్టానం బిజెపికి జగన్ దగ్గరవుతాడనే విషయాన్ని మైండ్ గేమ్‌గానే భావిస్తుంది.తెలివిగా ఆ ఆటకు ముగింపు చెప్పాలనుకుంటుంది. ఈ క్రమంలోనే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు చొరవతో టిడిపి, బిజెపి అధిష్టానాలు త్వరలోనే ఈ పరిస్థితికి తెరదించే ప్రయత్నంలో పడ్డాయంటున్నారు.హరిబాబు ఇప్పటికే ఈ విషయంలో పార్టీ రాష్ట్ర వైఖరిని స్పష్టం చేశారు.ఢిల్లీ అమితషా నిర్వహించే తెలుగురాష్ట్రాల బిజెపి అధ్యక్షుల సమావేశంలో ఎపిలో బిజెపి,టిడిపిల బంధంపై ఓ ఖచ్చితమయిన నిర్ణయం తీసుకుంటారంటున్నారు.

ఢిల్లీలో నేడు బిజెపి కీలక సమావేశం
హాజరుకానున్న హరిబాబు, విష్ణుకుమార్‌రాజు



హరిబాబు, విష్ణుకుమార్‌రాజు

ఉత్తరాంధ్ర ప్రతినిధి-ప్రభాతవార్త: రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై భారతీయ జనతా పార్టీ అధిష్టాన వర్గం దృష్టిసారించింది. రాష్ట్రంలోని పార్టీని పటిష్టం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను చర్చించడంతోపాటు రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న అంశాలను చర్చించడానికి భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా గురువారం ఢిల్లీలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దీనికి పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు, విశాఖ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు, శాసనసభలో బీజేపీ పక్ష నాయకులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్‌రాజును ఆహ్వానించారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అమిత్‌షా ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. విశాఖ రైల్వే జోన్‌తో పాటు నియోజకవర్గాల పెంపుదల తదితర అంశాలను వీరిద్దరితో అమిత్‌షా చర్చించే అవకాశాలున్నాయని తెలిసింది. సమావేశంలో పాల్గొనడానికి హరిబాబు బుధవారం సాయంత్రం ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. విష్ణుకుమార్‌రాజు గురువారం ఉదయం ఢిల్లీ వెళ్లనున్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో రాష్ట్రంలో శాసన సభా నియోజకవర్గా లను 175 నుంచి 225కి పెంచాలనే అంశాన్ని పొందుపరిచారు. ఇటీవలకాలంలో ఈ అంశంపై తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలు దృష్టిసారించాయి. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే, తమకు ప్రయోజనం కలుగుతోందని రెండు పార్టీలు భావిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీతో పొత్తు కొనసాగించాలా?లేదా? అనే అంశాన్ని పక్కనపెడితే, నియోజ కవర్గాల సంఖ్య పెరిగితే పార్టీ ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేయడానికి అవకాశం కలుగుతోందని పార్టీ నాయకులు అంటున్నారు. చంద్రబాబునాయుడు కూడా నియోజకవర్గాల సంఖ్యను పెంచాలని ఇప్పటికే కేంద్ర హోంశాఖ మంత్రి రాజనాథ్‌సింగ్‌కు ప్రతిపాదనలు పంపించారు. దీనిపై నిర్ణయం తీసుకొనే ముందు పార్టీకి చెందిన రాష్ట్రనాయకులతో చర్చలు జరపాలని అమిత్‌షా నిర్ణయించి, ఈమేరకు ఢిల్లీకి రమ్మని హరిబాబు, విష్ణుకుమార్ రాజులకు వర్తమానం పంపారు. ఊహించని విధంగా ఢిల్లీ సమావేశం ఏర్పాటు కావడంతో రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో వున్న అంశాలను అమిత్‌షా దృష్టికి తీసుకొ నివెళ్లాలని వీరిద్దరూ నిర్ణయించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఎంతోకా లం నుంచి పెండింగ్‌లో వున్న విశాఖ రైల్వేజోన్ అంశాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడి దృష్టికి తీసుకొ నివెళ్లాలని వీరు భావిస్తున్నారు. రాజకీయ పరమైన నిర్ణయం తీసుకుంటేనే రైల్వే జోన్ ఏర్పా టు అవుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. పార్టీ పరంగా రైల్వేజోన్ ఏర్పాటు నిర్ణయం తీసుకుంటే.. రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తరాంధ్రలో పార్టీని బలోపేతం చేసేందుకు అవకాశం కలుగుతుందని అభిప్రాయాన్ని పార్టీవర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

సీమ ప్యాకేజీపై ప్రజాప్రతినిధులు మాట్లాడరేమి?
స్పందించకపోతే సీమ ద్రోహులుగా మిగిలిపోతారు
జాడలేని కేంద్రీయ విశ్వవిద్యాలయం, కొత్త పరిశ్రమలు
కియా పరిశ్రమ ఉద్యోగాలకు శిక్షణ కేంద్రాలు నెలకొల్పాలి
నిలదీసిన రాయలసీమ అభివృద్ధి వేదిక



బుధవారం గోడ పత్రికలు విడుదల చేస్తున్న రాయలసీమ అభివృద్ధి వేదిక సభ్యులు

హిందూపురం, జనవరి 31 ప్రభాతవార్త: ఇష్టానుసారంగా ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన నేపథ్యంలో వెనుకబడిన ప్రాంతం రాయలసీమ ముఖ్యంగా అనంతపురం జిల్లాలో చేపడతామన్న హామీలు ఏమయ్యాయని దీనిపై కేంద్ర ప్రభుత్వాన్ని అనంత జిల్లా ఎంపిలు, ఎంఎల్ఎలు, ఎమ్మెల్సీలు ఎందుకు నోరు మెదపడం లేదని రాయలసీమ అభివృద్ధి వేదిక సూటిగా నిలదీసింది. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వేదిక ప్రతినిధులు డా.గేయానంద్, జన విజ్ఞానవేదిక జిల్లానాయకులు డా.ఇ.టి.రామ్మూర్తి, రామకృష్ణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ఎల్ఐసి డిఓ నరేంద్రనాథ్, కసాపురం రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ అనంత జిల్లాలో కేంద్ర విశ్వవిద్యాలయం, తూముకుంట చెక్‌పోస్టులో సెంట్రల్ కస్టమ్స్ ట్రైనింగ్ సెంటర్, కూడేరులో ఎనర్జీ యూనిట్, హిందూపురం ఇండస్ట్రియల్ టౌన్‌షిప్, ఫుడ్ పార్క్, పెనుకొండ వద్ద బెల్ పరిశ్రమలు మొదలగునవి అతీగతీ లేకుండా పడి ఉన్నాయని చెప్పారు. సీమ ప్రాంతానికి చెందిన సిఎం ఉన్నప్పటికీ అన్యాయం జరగడం బాధాకరం అన్నారు. ఎప్పుడూ అమరావతి జపం చేస్తూ జనాన్ని మభ్య పెట్టాలని చూస్తున్నారన్నారు. ఇటీవల ప్రధాని మోడిని కలిసినప్పుడు రాజధానికి నిధులు, పోలవరం, అసెంబ్లీ సీట్ల పెంపు, రైల్వే కొత్త డివిజన్ అంశాలు మాట్లాడారేకాని వెనుకబడిన రాయలసీమ, అనంతపురం జిల్లా ప్రత్యేక ప్యాకేజి ప్రస్తావించకపోవడం సిఎం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నందున ఎంపిలు పార్లమెంటులో మాట్లాడి నిధులు తేవాలన్నారు. ఇటీవలే సిఎం కుర్చిలో బాలయ్య కూర్చుని తన స్థాయి చెప్పారని ఆయన కూడా స్పందించి నిధులు మంజూరుకు ప్రయత్నించాలన్నారు.

కియా పరిశ్రమ కోసం భూ సేకరణలో రైతుకు ఎకరాకు సరాసరి రూ.12 లక్షలు ఇచ్చి అదే భూమిని కియా కంపెనీకి రూ.6 లక్షలకు ప్రభుత్వం కట్టబెట్టిందని, విద్యుత్ భారీ సబ్సిడీ ఇచ్చిందని ఇంత చేసినా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన ఎక్కడ జరుగుతోందని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హిందూపురం, మడకశిర, కదిరి, అనంతపురంలలో కియా ఉద్యోగాల శిక్షణ కేంద్రాలను నెలకొల్పాలని డిమాండు చేశారు. శ్రీభాగ్ ఒప్పందం మేరకు విజయవాడలో రాజధాని, సీమలో హైకోర్టును ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండు చేశారు. త్వరలో కియా ఉద్యోగాల కోసం హిందూపురం నుంచి కియా పరిశ్రమ వరకు పాదయాత్ర చేస్తామని ప్రకటించారు.

1యాడ్ నగరాల్లో వినోద కేంద్రాలు

-వివిధ ప్రాజెక్టుల ఏర్పాటుకు రూ.150 కోట్లు: మంత్రి భూమా అఖిలప్రియ -ప్రాజెక్టులు పూర్తి కాకపోతే భూములను స్వాధీనం చేసుకోవాలి: ఆర్థికమంత్రి యనమల

అమరావతి, జనవరి31 ప్రభాతవార్త: విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలలో భారీ స్థాయి కుటుంబ వినోద కేంద్రాలు ఏర్పాటుకు పర్యాటక శాఖ అధికారులు ప్రతిపాదించారు. సచివాలయం 2వ బ్లాక్ మొదటి అంతస్థులోని ఆర్థికశాఖ సమావేశ మందిరంలో బుధవారం ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అధ్యక్షతన పట్టణాభివృద్ధి విధానాల సంస్కరణపై మంత్రి మండలి ఉప సంఘం సమీక్షించింది.ఈ సందర్భంగా విశాఖ ఎఫ్‌ఈసీలో ఒక ఐమాక్స్ థియేటర్, 8వెండితెరల మల్టీప్లెక్స్, రెండు వేల సీట్ల సామర్థ్యం గల ఒక కాన్ఫరెన్స్ హాల్, 50వేల అడుగుల వాణిజ్య స్థలం, త్రీస్టార్ హోటల్ ఉంటాయని తెలిపారు. విజయవాడలోని ఎఫ్‌ఈసీలో ఒక ఐమాక్స్ థియేటర్, 8వెండితెరల మల్టీప్లెక్స్, రెండువేల సీట్ల సామర్థ్యం గల ఎంఐసీఈ, 50వేల అడుగుల వాణిజ్య స్థలం, త్రీస్టార్ హోటల్, తిరుపతిలోని ఎఫ్‌ఈసీలో ఒక ఐమాక్స్ థియేటర్, 6 వెండితెరల మల్టీఫెక్స్, రెండు వేల సీట్ల సామర్థ్యంగల ఎంఐసీఈ,



బుధవారంసచివాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి యనమల రామకృష్ణుడు చిత్రంలో మంత్రి భూమా అఖిల ప్రియ, అధికారులు తదితరులు

80వేల అడుగుల వాణిజ్య స్థలం, త్రీస్టార్ హోటల్ ఉంటాయని వివరించారు. కాకినాడలో మొత్తం పదిఎకరాల స్థలంలో ఓ రిస్టార్ ఏర్పాటు చేసి అక్కడ వినోద కార్యక్రమాలు నిర్వహిస్తాని తెలిపారు.ఈ మొత్తం ప్రాజెక్టులకు వంద నుంచి రూ.150కోట్ల పెట్టుబడులు వచ్చే అకాశం ఉందని చెప్పారు. పర్యాటకశాఖకు సంబంధించి మూడు కేటగిరీలుగా విభజించిన 9అంశాలను పర్యాటకశాఖ కమిషనర్ హిమాన్షు శుక్లా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి యనమల మాట్లాడుతూ ఏ ప్రాజెక్టులైన నిర్ణయించిన సమయానికి పూర్తి కాకపోతే వారికి ఇచ్చిన భూములను వెనక్కు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో ఏవైనా ప్రాజెక్టులు గిరిజనేతరులు చేపట్టడానికి నిబంధనలు అనుమతించనందువల్ల ప్రభుత్వం ఆధ్వర్యంలో సొసైటీలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించమని అధికారులకు చెప్పారు. ఏపీ టూరిజం బోర్డు ఏర్పాటు, మహేంద్ర సంస్థకు శ్రీకాకుళంలో స్థలం కేటాయింపు, తూర్పుగోదావరి జిల్లా మారేడుమిల్లిలో పర్యాటక ప్రాజెక్టు, అక్కడి ఐల్యాండ్, పలు పర్యాటక ప్రాజెక్టులు, ఏపీటీడీసీ ప్రాజెక్టులు, అరవసల్లి, కుప్పం, తోటకొండ, పలు పర్యాటక ప్రాజెక్టులు, ఏపీటీడీసీ ప్రాజెక్టులు, అరవసల్లి కుప్పం, తోటకొండ, ఎర్రకాలు భూముల కేటాయింపు తదితర అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో రవాణాశాఖ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు, కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ, పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిలప్రియ, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి కె.కరికాల వళవన్, పరిశ్రమలశాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోగ్యరాజ్,గృహనిర్మాణశాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి కాంతిలాల్ దండే తదితరులు పాల్గొన్నారు.

బాగా పనిచేస్తే అవార్డులు, లేకుంటే క్రమశిక్షణ చర్యలు: కలెక్టర్ వివేక్ యాదవ్

బొబ్బిలి జనవరి 31 ప్రభాతవార్త: స్థానిక శ్రీసూర్య రెసిడెన్సీలో జిల్లా కలెక్టరు వివేక్ యాదవ్ నిర్వహించిన బొబ్బిలి నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్షా సమావేశం ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, ఉద్యోగులు హాయిగా ఊపిరి పీల్చుకున్నారు. గత రెండు రోజులుగా పార్వతీపురం, కురుపాం, సాలూరు నియోజకవర్గాలలో నిర్వహించిన సమీక్షల్లో జిల్లా కలెక్టరు వివేక్‌యాదవ్ ఆగ్రహోదగ్రుడై అధికారులు, ఉద్యోగుల పనితీరును తీవ్రస్థాయిలో ఎండగట్టటడంతో బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో పనిచేసిన వారంతా బిక్కు బిక్కుమంటూ సమావేశంలో కూర్చొన్నారు. విచిత్రంగా కలెక్టరు ఏ ఒక్కరినీ పల్లెత్తు మాట్లాడకుండా సంతృప్తి వ్యక్తం చేసి వెళ్లిపోవడంతో అధికార యంత్రాంగం మనసులు కుదుటపడ్డాయి. ఉపాధి హామీ పథకం పనులు నత్తనడక నడుస్తుండడంతో తెర్లాం ఏపీఓకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించకపోతే ప్రగతి సాధ్యం కాదని ఆయన అన్నారు. గతంలో నిర్మించిన మరుగుదొడ్లకు బిల్లులు చెల్లింపులలో నెలకొన్న సంక్షోభానికి తెరదించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టరు హామీ ఇచ్చారు. పక్కి గ్రామ సర్పంచ్ శంబంగి వేణుగోపాలనాయుడు లేవనెత్తిన ఈ సమస్యపై కలెక్టరు సానుకూలంగా స్పందించారు. పక్కి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టరు వివేక్‌యాదవ్

గ్రామంలో ఉపాధి హామీ పథకంలో శ్మశానవాటికకు ప్రహరీగోడ ఏర్పాటు చేయాలని కోరగా, దీనికి అవకాశం లేదని, జనరల్ ఫండ్‌లో ఏర్పాటు చేసుకోవాలని లేకుంటే బయోఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జనరల్‌ఫండ్ నిధులు లేవని శంబంగి బదులిచ్చారు. గ్రామంలో 24 సీసీ రోడ్లను ఏర్పాటు చేసి తొమ్మిదినెలలు కావస్తున్నా బిల్లులు రాలేదన్నారు. మాజీ ఎంపీపీ తమ్మిరెడ్డి దామోదరరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పాత మరుగుదొడ్లకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. కూనా యవలస సర్పంచ్ బొమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2016లో రెండు కిలోమీటర్ల గ్రావెల్ రోడ్డు వేస్తే ఇప్పటికీ బిల్లులు లేవని, అప్పట్లో ఈ పనులు చాలా ఆదర్శంగా జరిగాయని అధికారులు పత్రికల్లో ప్రముఖంగా ప్రకటించిన సంగతిని గుర్తు చేశారు. ఈ తరహా బిల్లుల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు కలెక్టరు తెలిపారు. భీమవరం సర్పంచ్ చప్ప తిరుపతినాయుడు మా ట్లాడుతూ తమ గ్రామంలో లూజ్‌మట్టి అయి నందున కాలువలు లేకుండా రోడ్డు వేస్తే ప్రయో జనం లేదని, సిమెంట్ సమస్య ఉందని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో కవిరాయనివలస, లోచర్ల, గొలుగువలస, కృష్ణాపురం, వెలగవలస, వీరసాగరం, కృష్ణాపురం, కాశిందొరవలస గ్రామాల సర్పంచ్‌లు తమ గ్రామాల సమస్యలను ప్రధానంగా ప్రస్తావించారు. బొబ్బిలి ఏఎంసీ గొడౌన్‌లో సిమెంట్ నిల్వలను ఏర్పాటు చేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు.

సీఎం ప్రారంభించిన బహుళ అంతస్తు ఇళ్ల నిర్మాణం చేపట్టాలి: ఇటీవల బొబ్బిలి జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించిన జీప్లస్‌త్రీ ఇళ్ల నిర్మాణాలను తక్షణం చేపట్టాలని జిల్లా కలెక్టరు వివేక్‌యాదవ్ ఆదేశించారు. కాంట్రాక్టరు సిద్ధంగా ఉన్నందున తక్షణం పనులను ప్రారంభిస్తామని సంబంధిత అధికారి తెలిపారు.ఈ సమావేశంలో జేసీ-2 నాగేశ్వరరావు, జెడ్‌పీ సీఈఓ వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ రాజగో పాల్, డీఆర్‌డీఏ పీడీ సుబ్బారావు, పశుసంవర్ధ కశాఖ జేడీ సింహాచలం, డీపీఓ సత్యారావు, హౌసింగ్ పీడీమార్గరెట్,ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈఎన్‌విరమణమూర్తి,ఐసీడీఎస్ పీడీ రాబర్స్, మార్కెటింగ్ శాఖ ఏడీ శ్రీనివాసరావు, బొబ్బిలి, బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాలకు చెందిన తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరు చలోక్తి: గృహనిర్మాణ శాఖ ప్రగతిపై సమీక్ష జరుగుతున్న సమయంలో తెర్లాం మండలంలో ప్రగతి కుంటుపడడానికి కారణమేమిటని జిల్లా కలెక్టరు ప్రశ్నించగా కొంతమంది లబ్దిదారులు చనిపోవడంతో ప్రగతి మందగించిందని ఆ శాఖాధికారి చెప్పడంతో ఈ సమయంలో కలెక్టరు చలోక్తి విసిరారు. అదేమంటే గృహలబ్దిదారులు ఇంటికోసం తిరిగి తిరిగి చనిపోయారా? అని అనడంతో అందరూ నవ్వుకున్నారు. లబ్దిదారులు చనిపోతే వారి వారసుల చేత పూర్తి చేయించాలని ఆయన ఆదేశించారు.

జాబు ఉండాలంటే 'బాబు' పోవాలి: జగన్

నెల్లూరు(పొదలకూరు), జనవరి31ప్రభాతవార్త: యువ తకు జాబ్ ఉండాలంటే బాబు దిగిపోవాల్సిందేనని వైఎస్సార్సీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా పొదలకూరులో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో జాబ్ కావాలంటే బాబు రావాలని టిడిపి నాయకులు ఊదరగొట్టారని, ప్రస్తుత పరిస్థితుల్లో జాబ్ ఉండాలంటే బాబు దిగిపోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నేడు పట్టిన చంద్రగ్రహణం కొన్ని గంటల్లోనే పోతుందని, నాలుగేళ్ళ క్రితమే రాష్ట్రానికి 'చంద్ర'గ్రహణం పట్టిందన్నారు. ఈగ్రహణాన్ని ఇంకా ఏడాది పాటు భరించాల్సి ఉంటుందన్నారు. గోదావరి పుష్కరాల్లో చంద్రబాబు ప్రచార పిచ్చికి 27మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి పోయిన చంద్రబాబు తనపై కేసును ఎత్తివేయించుకునేందుకు ప్రత్యేక హాక్షదాను తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. ఉద్యోగస్థులకు 5వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాడని, రెండు డిఏలు ఇవ్వాల్సి ఉందన్నారు. చెడు రాజకీయ వ్యవస్థను రూపుమాపి విశ్వసనీయ, నిజాయితీ వ్యవస్థను తీసుకొస్తానని జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. రైతన్నలకు ఉచితంగా బోర్లు వేయిస్తానన్నారు. నవరత్నాల కార్యక్రమాన్ని అమలు చేయడంతో పాటు రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన అన్నీ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తామన్నారు. నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సర్వేపల్లి శాసనసభ్యుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి పాలనలో రాష్ట్రం వెలుగుతుండేదని, బాబు రాకతో వెలుగులు పోయి చీకటి అలుముకుందన్నారు. రాజన్న రాజ్యం మళ్ళీ రావాలంటే జగన్‌ను సిఎం చేయాలన్నారు. తిరుపతి, నెల్లూరు ఎంపిలు వరప్రసాద్, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు,నెల్లూరు శాసనస భ్యులు మేకపాటి గౌతంరెడ్డి, పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్ లతో పాటు స్థానిక నాయకులు కోనం బ్రహ్మయ్య, తెనాలి నిర్మల, పెద మల్లు రమణారెడ్డి, భోగిరెడ్డి గోపాల్‌రెడ్డి,సతీష్ కుమార్‌రెడ్డి, వాకాటి శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నిమ్మరైతుల గోడు వింటున్న జగన్

వాణిజ్యపన్నుల అధికారి బి.లక్ష్మీప్రసాద్ భార్య ఇంట్లో సోదాలు
రూ.3కోట్ల విలువగల బంగారు ఆభరణాలు, బ్యాంక్ బ్యాలెన్స్, నగదు స్వాధీనం
-గచ్చిబౌలిలో ఖరీదైన ప్లాట్లు, విలువైన పత్రాలు లభ్యం

హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 31 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపన్నుల శాఖ అధికారి బి. లక్ష్మీప్రసాద్ సమీప బంధువుల ఇంట్లో అక్కడి అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. బుధవారం హైదరాబాద్ నగరంలోని అశోక్‌నగర్ వారి నివాసంపై అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ రామకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. అశోక్‌నగర్ లోని లిజెండ్ అపార్ట్‌మెంట్స్‌లోని ఇంటిలో ఉదయం 5గంటల నుంచి సోదాలను అవినీతి నిరోధకశాఖ అధికారులు నిర్వహించారు. ఈ దాడులో కిలో బంగారు ఆభరణాలు, రూ.20 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ పత్రాలు, గచ్చిబౌలిలోని 2000 చదరపు అడుగులలో కమర్షియల్ ఫ్లాట్, హిమాయత్‌నగర్‌లో ఐదు ప్లాట్లు, అదే విధంగా పరిగిలో ఫోర్‌సైట్స్ ఫ్లాట్లు, వైజాగ్,గుంటూరు, సీఆర్‌డిఏలలో ఆరు సైట్లకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఆర్.పి.ఠాకూరు ఆదేశాల మేరకు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్న లక్ష్మీప్రసాద్ నివాసంతో పాటు అతడి బంధువుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు జరుపుతున్నామని తెలిపారు. అశోక్‌నగర్‌లోని ఫ్లాట్‌లో నిర్వహించిన సోదాల్లో ప్రభుత్వ విలువ ప్రకారం రూ.3కోట్లకు పైగా ఆస్తులను, నగదును, ఆభరణాలను విలువైన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కాగా ప్రత్యేక లాకర్‌కూడా తెరి చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. రామకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు గఫూర్,తిలక్,అప్పారావు, మరో 10మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో రాష్ట్రానికి గూగుల్ బృందం: మంత్రి లోకేష్

ప్రభాతవార్త, విశాఖపట్నం:రాష్ట్రంలో క్లౌడ్ సెంటర్లు ఏర్పాటయ్యేలా చూడడానికి క్లౌడ్ హబ్ పాలసీని రూపొందించామని రాష్ట్ర ఐటీశాఖమంత్రి నారా లోకేష్ తెలిపారు. బుధవారం గూగుల్ క్లౌడ్ కంపెనీ ప్రతినిధులు బియంట్ బ్రియాంట్, గూగుల్ భారతదేశ విధాన బృందంతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్లౌడ్ సెంటర్ల అభివృద్ధిపై ఆయన సుదీర్ఘంగా చర్చలు జరిపారు. విశాఖపట్నంలో ఇంటర్నెట్ లాండింగ్ పాయింట్‌ను ఏర్పాటుచేస్తున్నట్టు లోకేష్ వివరించారు. విశాఖపట్నం, అండమాన్ సింగపూర్‌ను కలుపుతూ ఈ-ఇంటర్నెట్ లాండింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేశామని లోకేష్ బృంద సభ్యులకు వివరించారు క్లౌడ్‌లో ఉంటే సమాచారానికి పూర్తి భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అవసరమైతే చట్టంలో మరిన్ని మార్పులు తీసుకురావడానికి కేంద్రంలో చర్చలు జరుపుతామని లోకేష్ హామీ ఇచ్చారు. క్లౌడ్ సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ వాటికి అంతరాయం లేకుండా విద్యుత్, నీటి వసతి కల్పిస్తామన్నారు. క్లౌడ్ సెంటర్ల ఏర్పాటుకు వీలుగా అందుకు అవసరమైన భూములను త్వరిత గతిన కేటాయిస్తామన్నారు. భవిష్యత్‌లో క్లౌడ సర్వీసులు, ఐఓటి లకు డిమాండ్ పెరగనున్నదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్‌ను క్లౌడ్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా వినియోగిస్తున్నామన్నారు. ఐఓటి సెన్సార్లు, డ్రోన్ల వినియోగం ద్వారా రియల్‌టైమ్ గవర్నెన్సును అమలు చేస్తున్నామన్నారు. ఐఓటి, సెన్సార్లు, డ్రోన్ల ద్వారా సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని దీనికి గూగుల్‌క్లౌడ్ సహకరించాలని ప్రతినిధి బృందాన్ని కోరారు.

ప్రజా సేవలో ఉద్యోగులు ముందుండాలి

ఫలితంగానే గుర్తింపు వస్తోంది: మండలి చైర్మన్ స్వామిగౌడ్

ప్రభాతవార్త ప్రతినిధి / సంగారెడ్డి

ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో ప్రభుత్వ ఉద్యోగులు ముందుండాలని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ ఉద్బోదించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో సంగారెడ్డి జిల్లా తెలంగాణా నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశము 2018 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి స్వామిగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బెవరేజెస్ కార్పోరేషన్ చైర్మేన్ దేవప్రసాద్, స్థానిక శాసన సభ్యులు చింతా ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లుతో కలిసి సంగారెడ్డి జిల్లా తెలంగాణా నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ 2018డైరీ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల పని ఫలితంగానే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ప్రజలకు అందించే సేవలలో ఏలాంటి లోపం జరుగకుండా వ్యవహారించాలన్నారు. తమ హక్కులకై పోరాడుతునే భాద్యతతో వ్యవహారించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సహకరించినప్పుడే బంగారు తెలంగాణ సాద్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఎందుకు పోరాటం చేశామో ఒక సారి గుర్తు చేసుకోవాలని, ప్రజలు మన నుండి ఏమి కోరుతున్నారో అది గమనించి వారు కోరుకున్న తెలంగాణను అందించాల్సిన బాద్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందన్నారు. ప్రభుత్వం బావి లాంటిదైతే ఉద్యోగులు పంపులాంటి వారని, బావిలో నీళ్ల ఉన్నప్పటికి పంపు పని చేయకపోతే ఉపయోగముండదని తెలిపారు. ఉద్యోగులు, ప్రజలు మమేకమై తెలంగాణను సిద్దించుకున్నామని, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ ఫలాలను ఇంటింటికి చేర్చాల్సిన భాద్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల శ్రమను గుర్తించి, ప్రభుత్వం వారికి కావల్సిన సౌకర్యాలన్నింటిని కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ,జిల్లా ఉద్యోగుల ప్రతి నిధులు కోరిన మేరకు జోగిపేటలోని తెలంగాణ ఎన్.జి.ఓ భవన పునర్ నిర్మాణానికి అవసరమైన 10 లక్షల రూపాయలను ఇస్తానని హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగిగా పనిచేసిన కాలన్ని గుర్తు చేసుకుంటు ఉద్యమమే ఊపిరిగా తెలంగాణ సాధనే లక్ష్యంగా బావించి లౌక్యంగా వ్యవహారించి సాధించుకున్నామన్నారు. తెలంగాణ సాదించుకుని ప్రభుత్వం అన్ని సమస్యలను తీరుస్తున్నప్పుడు ,ఉద్యోగుల సమస్యలను తీరుస్తారని, ఆశాభావం వ్యక్తం చేస్తున్నానన్నారు. జిల్లాలోని ఉద్యోగులు బాగా పని చేస్తున్నారని కితాబునిచ్చారు, ఉద్యోగులకు ఏ సమస్యలున్న సానుకూలంగా తీరుస్తామన్నారు. గతంలో లక్దారం గ్రామంలో ఉద్యోగులకు కేటాయించిన 15 ఎకరాల భూమికి సంబందించి ఉద్యోగులకు పోజిషన్ ఇవ్వాలని ఉద్యోగ నాయకులు కోరిన మేరకు అట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్, మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. తమ పరిధిలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. శాసన సభ్యులు చింతా ప్రభాకర్ మాటాల్డుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర అమోఘమని, అదే స్పూర్తితో బంగారు తెలంగాణ సాదనలో కూడ పని చేయాలన్నారు. సంగారెడ్డి ఎన్‌జిఓ నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులను ఇస్తానని హామీనిచ్చారు. బేవరేజస్ కార్పోరేషన్ చైర్మేన్ దేవిప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులు గతంలో తెలంగాణ సాదనకు పనిచేస్తే నేడు తెలంగాణ అభివృద్ధి కోసం పని చేస్తున్నారన్నారు. ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జిల్లాగా ఉమ్మడి మెదక్ జిల్లాను కొనియాడారు. తెలంగాణ ఉద్యోగులు అద్బుత ఫలితాలను సృష్టిస్తారని సమర్థవంమైన పాలకులుగా గుర్తింపు వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అద్యక్షులు కారం రవీం దర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్తున్నది ప్రభుత్వ ఉద్యోగులేనని అన్నారు. అన్ని సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ఎన్‌జిఓల నాయకత్వం ముందుంటుందన్నారు. సిపిఎస్ రద్దును కోరుతూ రాష్ట్ర ఉద్యోగులతో పాటు 27 రాష్ట్రాల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం ముందుకు వస్తున్నారని తెలిపారు. ఉద్యోగులు పనిభారంతో సతమతం అవుతున్నారని, కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో అవసరమైన సిబ్బందిని నియమించాల్సి న అవశ్యకత ఉందని, అట్టి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. అదే విధంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశాలను ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్‌నుకోరారు. తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర కార్యదర్శి మామిళ్ల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులు కష్టంతో కాకుండా ఇష్టంగా పని చేసేలా అదికారులుల సహకరించాలన్నారు. క్యాడర్ స్రెంత్ మేరకు ఉద్యోగులను కేటాయించాలని కోరారు. జోగిపేట ఎన్‌జిఓ భవన పునర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని శాసన సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్‌జిఓల రాష్ట్ర నాయకులు శివశంకర్ ,రేచల్, మనోహార, విజయలక్ష్మి, ఉపేందర్‌రెడ్డి , వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు సుశీలబాబు, కార్యదర్శి జావెద్ అలీ, నర్సింలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం సంగారెడ్డి జిల్లాలో నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మండలి చైర్మన్ స్వామిగౌడ్


బుధవారం సచివాలయంలో కొత్త సిఎస్ శైలేంద్రకుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న డిజిపి మహేందర్‌రెడ్డి

కొత్త చీఫ్ సెక్రటరీని కలిసిన డిజిపి

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేబట్టిన శైలేంద్ర కుమార్ జోషిని డిజిపి మహేందర్‌రెడ్డి బుధవారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్త చీఫ్ సెక్రటరీకి ఆయన పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. డిజిపి వెంట శాంతి భద్రతల చీఫ్ అంజనీ కుమార్ కూడా వున్నారు

మేడారం జాతరలో ట్రాఫిక్ జాం

ప్రత్యేక హెలికాప్టర్‌లో వెళ్లిన డిజిపి మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: తెలంగాణ కుంభమేళగా పిలువబడే మేడారం జాతరలో బుధవారం నాడు ట్రాఫిక్ జాం ఏర్పడి ప్రజలు అవస్తలు పడడంతో ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు డిజిపి మహేందర్ రెడ్డి హుటాహుటిన ప్రత్యేక హెలికాప్టర్‌లో అక్కడికి వెళ్లారు. మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి బయలుదేరిన డిజిపి నే రుగా మేడారం జాతర జరిగే ప్రాంతానికి వెళ్లి అక్కడ పోలీసు అధికారులతో సమీక్ష జరిపారు. ట్రాఫిక్ జాంకు దారితీసిన పరిస్థితులను డిజిపి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ ఇక్కట్లను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను వెంటనే చక్కదిద్దాలని, జాతరకు వ చ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేబట్టాలని ఆయన కోరారు. రాబోయే మూడు రోజుల్లో మేడారంకు వచ్చే ప్రజల సంఖ్య మరింత పెరిగే వీలుం డడంతో ఇందుకు తగినట్లుగా బందోబస్తు ఏర్పాటు చేయాలని డిజిపి కోరారు. మూడు గంటల పాటు మేడారం జాతర వద్ద వున్న డిజిపి సాయంత్రం హైదరాబా ద్‌కు తిరుగుపయనమయ్యారు.

తెలంగాణ కుంభమేళాకు సెలవు ఏదీ?

నిరాశలో ప్రభుత్వ ఉద్యోగులు, 50శాతానికి పైగా విద్యార్థులు పాఠశాలలకు డుమ్మా


విద్యార్థులు హాజరు కాకపోవడంతో వెలవెలపోతున్న తరగతి గది

భద్రాచలం,జనవరి 31,ప్రభాతవార్త: భారతదేశంలో జరిగే కుంభమేళా తర్వాత కోట్లాది మంది భక్తులు హాజరయ్యే జాతర మేడారం. వరంగల జిల్లా, తాడ్వాయి మండలంలోని మేడారం అటవి ప్రాంతంలో, 2 సంవత్సరాల ఒకసారి జరిగే ఈ జాతర ప్రపంచ ప్రసిద్ధి పొందింది. ఈ జాతరకు ఒక కోటి పాతిక లక్షల మందికి పైగా భక్తులు హాజరై సమ్మక్క,సారలమ్మలకు మొక్కుబడులు తీర్చుకుం టారు. ఈ జాతరను గిరిజన జాతరని, తెలంగాణ కుంభమేళా అని పిలుస్తారు. దేశ విదేశాల నుండే కాకుండా భారతదేశంలోని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛతీష్‌గడ్, జార్కండ్, రాష్ట్రాల నుండి సైతం లక్షలాది మంది భక్తుల ఈ జాతరకు వస్తారు. 1996లో ఈ జాతరను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలనే డిమాండ్ సైతం ఉంది. కాగా 3 రోజులు జరిగే ఈ పెద్ద జాతరను చూడటానికి గ్రామాలకుగ్రామాలే ఖాళీచేసి మేడారం చేరుకుంటారు. అయితే తెలంగాణ కుంభమేళగా అబివర్ణించే ఈ జాతరకు ప్రభుత్వం సెలవు ప్రకటి స్తుందని ఎంతో ఆశతో ఎదురుచూసిన ప్రభుత్వ ఉద్యోగులకు నిరాశే ఎదురైంది. 30వ తేది అర్ధరాత్రి వరకు చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు ఎదురు చూసినా, ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రకటన వెలు వడకపోవడంతో నిరాశతోనే బుధవారం విధులకు హాజరైయ్యారు. ముఖ్యంగా జనవరి 31, ఫిబ్రవరి 1,2 వ తేదిలలో జరిగే ఈ జాతరకు ప్రభుత్వం సెలవు ప్రకటిస్తే కుటుంబ సభ్యులతో జాతరకు వెళ్ళే అవకాశం ఉంటుందని, 31వ తేది గడిచిపోయినా, ఫిబ్రవరి 1,2వ తేదిలలోనైనా సెలవు ప్రకటిస్తే బాగుంటుందని ప్రభుత్వ ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వరంగల, జయశంకర్ భూపాల పల్లి జిల్లాల కలెక్టర్‌లు ఈ జాతర కోసం లోకల్ హాలిడేను ప్రకటించారు. దేశ వ్యాప్తంగా అన్ని దారులు మేడారం వైపు వెళుతుంటే తెలంగాణ ప్రభు త్వం సెలవు ప్రకటించక పోవడంపై కొందరు పెదవి విరుస్తున్నారు.


బుధవారం మేడారం సమక్క- సారలమ్మ జాతరలో జనసందోహం

పాఠశాలలు ఖాళీ: మేడారం సమ్మక్క-సారక్క జాతరను పురష్కరించుకుని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు హాజరు శాతం భారీగా తగ్గింది. 50 శాతానికి పైబడి విద్యార్థులు పాఠశాలకు రాకపోవడంతో గత కొన్ని రోజులుగా, ఉపాధ్యాయులు పాఠాలు చెప్పకుండా ఖాళీగా కూర్చోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా గిరిజనులు అధికంగా నివసించే జిల్లాలలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది.

మేడారం భక్తుల రవాణా సౌకర్యంకోసం

ఆర్టీసి ప్రత్యేక ఏర్పాటు: ఎండి జివి.రమణారావు

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరకు వచ్చే భక్త ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు టిఎస్ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టి ఈనెల 28 నుంచి బుధవారం సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి 5300 బస్సులలో 2 లక్షల 60 వేల ప్రయాణీకులను వారివారి గమ్యస్థానాలకు చేరవేశామని టిఎస్ ఆర్టీసీ ఎండి. జివి. రమణారావు వెల్లడించారు. దాదాపు 12 వేల సిబ్బందితో తెలంగాణ లోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపామన్నారు. ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడటపం జరుగుతుందన్నారు. బుధవారం 2250 బస్సులను లక్షాల 3 వేల మంది ప్రయాణీకులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడం జరిగిందని రమణరావు తెలిపారు. ఈడిలు, ఉన్నతాధికారులు బస్సు పాయింట్లు, తాత్కాలిక బస్సు స్టేషన్ల వద్ద రవాణా సౌకర్యాలను సమీక్షిస్తూ సిబ్బందిని, సూపర్‌వైజర్లను సమన్వయపరుస్తూ పూర్తి స్థాయిలో సేవలు అందిస్తున్నారని ఎండి. రమణారావు వివరించారు.

బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యపై సిబిఐ విచారణకు హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: నల్లగొండ మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి భర్త బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యపై సిబిఐ విచారణ జరపాలని కోరుతూ హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలైంది. శ్రీనివాస్ భార్య లక్ష్మి ఈ పిటిషన్ దాఖలు చేశారు. తన భర్త హత్య రాజకీయ కారణాలతోనే జరిగిందని ఆమె తన పిటిషన్‌లో తెలిపారు. పోలీసులు చెబుతున్నట్లుగా మిర్చి బండి వివాదంలో తన భర్త హత్యకు గురికాలేదని, రాజకీయ కారణాల వల్ల కొందరు ఈ దారుణానికి ఒడిగట్టారని ఆమె తన పిటిషన్‌లో తెలిపారు. కాగా ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు నల్లగొండ ఎస్‌పి శ్రీనివాస్‌కు నోటీసులు జారీ చేయడంతో పాటు దీనిపై మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణకు మూడు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

పోలీసుశాఖ ఆధునీకరణకు ప్రభుత్వం అనేక చర్యలు

మహిళా పోలీసు కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో హోంమంత్రి నాయిని

హైదరాబాద్,జనవరి 31 ప్రభాతవార్త: దేశంలోనే అత్యున్నతమైన అకాడమీలలో ఒక్కటైన తెలంగాణ పోలీసు అకాడమీలోని ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావడంతో ఎంతో ఆనందంగా ఉందని, ప్రభుత్వం పోలీసుశాఖ ఆధునీకరణకు అనేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్రం హోంశాఖ మంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం అంబర్‌పేట సిపిఎల్‌లో మహిళా కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో డిజిపి మహేందర్‌రెడ్డి,పోలీసు అకాడమీ డైరెక్టర్ జితేందర్‌లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు బిడ్డలు, శ్రామి కులు, చేతివృత్తుల కుటుంబాల నుండి వచ్చిన వారు దళిత, మైనార్టీల నేపథ్యం కలిగి కష్టపడి స్వయం కృషితో ఈఉద్యోగం సాధించిన వారేనని ప్రసంసించారు.,వీటిలో ఒకటి, పోలీసు నియమాకాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లుదీనికి ప్రత్యేక సాక్ష్యమన్నారు. పోలీసులు ప్రజల సహకారంతో శాంతిభద్రతల నిర్వహణ చేయాల్సిన అవసరం ఉందని, ఇప్పటికే కొన్ని చట్టాల్లో మార్పులు వచ్చాయని, మహిళల విషయంలో కొత్తగా వచ్చిన ఆర్డినెన్స్‌లో కఠిమైన శిక్షలు పొందుపరచబడ్డాయన్నారు. మహిళలు, పిల్లల భద్రత,వృద్దుల పట్ల గౌరవం, సేవా భావంతో మెలగాలి, అన్ని వ్యవస్థల కంటే పోలీసు వ్యవస్థ ప్రజలకు అనుక్షణం అవస రమైన సేవ. పోలీసు ఉద్యోగం. సేవా దృక్పథంతో చూసినప్పుడే పోలీసు ప్రజలకు దగ్గరవుతారని, నేడు ప్రతి వ్యక్తి తన హక్కుల గురించి ప్రశ్నిస్తునా న్డు,ప్రజలలో చైతన్యం వచ్చింది. పౌరుల పట్ల బాధ్యతగా, స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో మహిళలపై వేధింపుల నిరోదానికి, ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, షీటీంలను ప్రవేశపెట్టిన వారికి భద్రత చేకూర్చుస్తోందన్నారు. దీనిపై అనేక ప్రశంసలు రావడమే కాకుండా ఇతర రాష్ట్రాలు కూడా ఈవిధానాన్ని అమలు పరుస్తున్నారు. మహిళలపై నేరాల నిరోధానికి బాధిత పోలీసుగా మీపై బాద్యత ఉందన్నారు. అంతేగాక, నేడు పోలీసు ఉద్యోగం అనేక సవాళ్లతో కూడకున్నది. నేరస్తులు కొత్తకొత్త పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలు చేస్తున్నారు. ప్రభుత్వం పోలీసు శాఖకు అవసరమైన ఉపకరణాలు సమకూర్చుకోవడానికి సిబ్బందికి శిక్షణ కోసం నిధులు ఇస్తోందన్నారు. నిర్వహణకు అవసంమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ విధులు నిర్వహించాల్సి బాధ్యత ఉందని పేర్కొన్నారు. పారదర్శకత పాటించది నియమాకాలను సాఫీగా పూర్తి చేసిన రిక్రూట్‌మెంటు బోర్డును ప్రత్యేకంగా అబినందిసున్నాని, అదే విదంగా ఎంపికైన 730మంది మహిళలను సుశిక్షితులైన పోలీసు కానిస్టేబుల్‌గా తీర్చిదిద్ది విది నిర్వహణకు సిద్ధం చేసిన అకాడమీ డైరెక్టరు ఆయన బృందాన్ని ప్రసంసించారు. పోలీసు శాఖను సమర్ధవంతంగా నడిపిస్తూ పోలీసు శాఖలో సాంకేతికతను ప్రవేశపెట్టిన పోలీసులకు, ప్రజలకు మద్య ఉన్న అవినాభావ సంబందాలను మెరుగుపరుస్తున్న డిజిపి మహేందర్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

ముందస్తు ఎన్నికలు వచ్చినా సిద్ధం: పిసిసి చీఫ్ ఉత్తమ్


బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న జానారెడ్డి. చిత్రంలో పిసిసి చీఫ్ ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: ముందస్తు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉన్నామని టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియా చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలిమిటేషన్ జరగాలనేది మా అభిప్రాయం అన్నారు. డీలిమిటేషన్‌పై వాళ్లేం చేసినా మాకు అభ్యంతరం లేదని, సమయం, ఇతర పరిస్థితుల దృష్ట్యా సాధ్యం కాదనుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రయత్నం సహజంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆ ప్రయత్నం చేస్తుంది, దానిపై ఏదైనా క్లారిటీ వస్తే చెబుతామన్నారు. 102 గెలుస్తామని చెప్పడం, మా శ్రేణులను బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. మహాభారతంలో ఎక్కువ అస్త్రాలు, జనం కౌరవులు వద్దే ఉన్నాయని, అయినా పాండవులే గెలిచారన్నారు. ప్రజాభిప్రాయం మావైపే ఉందని మే విశ్వసిస్తున్నామని, రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో రెండు పంటలు వేస్తున్నారని, ఇందులో 62శాతం రైతులు 2.5ఎకరాలలోపే భూమి కలిగే ఉన్నారన్నారు. మెజారిటీ రైతులకు రూ.రెండు నుంచి మూడు వేల పెట్టుబడి సాయం అందుతుందన్నారు. అదే గిట్టుబాటు ధర, బోనస్ కల్పిస్తే రైతులు మేలు జరుగుతుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు క్వింటాలుకు రూ.వంద దగ్గినా ఇచ్చే పెట్టుబడి సాయం చెల్లుకుచెల్లవుతుందన్నారు. టిఆర్ఎస్‌లో రానందుకే బొడ్డుపల్లి శ్రీనివాస్‌ను హత్యచేశారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. ఇది ముమ్మాటికి రాజకీయ హత్యేనన్నారు. సిబిఐ విచారణ కోసం కోర్టును ఆశ్రయించామని తెలిపారు. కాల్ డేటా ఇవ్వబోమని సిఎం చెంచాలు చెబుతున్నారని, ఆ మాట హోం మంత్రిగానీ డిజిపిగానీ చెప్పారన్నారు. సిఎం హత్యరాజకీయాలకు ప్రణాళిక రచించుకుంటున్నారని తెలిపారు. మార్చిలోపు 50 శాతం అభ్యర్థులను ప్రకటించాలని కుంతియాకు చెప్పినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా బాధ్యతలు ఇస్తే తెలంగాణ మొత్తం తిరుగుతానని, టిఆర్ఎస్ మోసాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లడానికి పాదయాత్రలు చేయాలని చెప్పినట్లు తెలిపారు.

లక్షల కోట్ల బడ్జెట్ పేదలకు అందాలంటే టిడిపి అధికారంలోకి రావాలి

పవన్, కోదండరామ్‌ల పార్టీలను స్వాగతించిన టిఆర్ఎస్..టిడిపి విలీనం కావాలనటం దుర్మార్గం: టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ పేదలకు పూర్తిగా సక్రమంగా అందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని..సామాజిన న్యాయాన్ని అమలు చేసింది టిడిపి పార్టీయేనని టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ తెలిపారు. శిక్షణ తరగతుల ద్వారా 10 వేల మంది పార్టీ శ్రేణులు పొంది తమలాగా ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఎదిగి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురువేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. బుధవారం ఎన్టీఆర్‌భవన్‌లో 5వ బ్యాచ్ శిక్షణ తరగతులు ముగిశాయి. ఈశిక్షణ తరగతుల్లో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ తాజా రాజకీయాలను అవగాహన చేసుకుంటూ, రాజకీయాల్లో నిరంతర విద్యార్థులుగా పార్టీ శ్రేణులు కొనసాగాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ శిక్షణ తరగతులను ప్రారంభించారన్నారు. టిడిపి రాకముందు కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్య పాలనలో పేదలు, మహిళల జీవితాల్లో మార్పు రాలేదని, టిడిపి స్థాపించిన తర్వాతే అన్నివర్గాలకు రాజకీయాల్లో..పాలనలో పేదలకు, మహిళలకు అవకాశాలు వచ్చాయన్నారు. గత వారంరోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలను గమనిస్తే..పవన్‌కళ్యాణ్ కొండగట్టు అంజనేయ స్వామి దగ్గరికి వెళ్లి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందంటే టిఆర్ఎస్ వాళ్లు స్వాగతించారనీ.. కోదండరామ్ పార్టీ పెడతానంటే కూడా స్వాగతించిందని మంచిదేన న్నారు. కానీ టిఆర్ఎస్‌లో టిడిపి విలీనం చేయాలని ఒక నాయకుడు అంటే దీన్ని స్వాగతిస్తున్నామని టిఆర్ఎస్ వారు అనటం దుర్మార్గమని..ఇది లొట్టపిట్ట పేదవులను నక్క ఆశించినట్లుగా ఉందని రమణ ఉద్దేవా చేశారు. పేదలకు ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని, తమ పార్టీకి..టిఆర్ఎస్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని రమణ పేర్కొన్నారు. జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బక్కని నర్సింహులు మాట్లాడుతూ టిడిపి ఎస్సీల సంక్షేమాసనికి పున్నయ్య కమిషన్ వేసి ఆ కమిషన సూచించిన 46 అంశాలను ఆమోదించి, అమలు చేసిందన్నారు. మెదక్ జిల్లాలోని పెద్దరెడ్డిపేటలో అంటరానితనం నిర్మూలనకు కార్యక్రమం చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ దేశంలోనే మొదటిసారిగా 46 అశ్రమ పాఠశాలలను ప్రారంభించాని, దీన్ని చంద్రబాబు ప్రతి నియోజక వర్గానికి విస్తరించారన్నారు. జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇ. పెద్దిరెడ్డి మాట్లాడుతూ కూడు, గుడ ,డ గూడు అని హామిచ్చి వాటిని తుచ తప్పకుండా అమలుపర్చిన మహానీయుడు పెట్టిన పార్టీ తెలుగుదశం పార్టీ యన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అని అధికారంలోకి వచ్చిన కేసిఆర్ దళితుడిని సిఎం చేస్తామని చెప్పి మొదటి హామీ తప్పాడన్నారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ రమావత్ మాట్లాడుతూ కేసిఆర్ గిరిజనులకు ఇచ్చిన హామీపై టిడిపి హైకోర్టుకు వెళ్లిందని, 2011 జనాభా లెక్కల ప్రకారం గిరిజనలకు 9.08% రిజర్వేషన్లను అమలు చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి ఏడాదవుతున్నా ఇంకా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ కుట్రచేసి డబ్బులిచ్చి సమావేశం పెట్టించి గిరిజనుల మధ్య చిచ్చుపెట్టారన్నారు. ఖమ్మంలో గిరిజన రైతులకు ఈప్రభుత్వం బేడీలు వేసి జైలు పంపారన్నారు. ఈవిషయాలను ప్రజా కోర్టులో ఎండగట్టాలన్నారు. రాష్ట్రపార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ బలహీనవర్గాలకు అండగా ఉండాలని ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారని, అప్పటి వరకు నిరాదరణకు గురైన వర్గాలు వేదికపై కూర్చొని శాసనాలు చేసే స్థితికి వచ్చారన్నారు. బిసిలు ఏది చెబితే అది అమలు చేస్తామంటున్న కేసిఆర్‌ను మూడున్నరఏళ్ల తర్వాత వెనుకబడిన వర్గాలు గుర్తుకొచ్చరా? టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవిని బిసిలకు కేసిఆర్ ఇవ్వగలడా? సిఎంగా అవకాశం ఇవ్వగలరా? అని ఆయన ప్రశ్నించారు. చదువుకున్న బలహీనవర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా గొర్రెలు, మేకలు కాసుకోవాలని అనడం దుర్మార్గమని మల్లయ్యయాదవ్ ధ్వజమెత్తారు. ఇంకా ఈసమావేశంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కాశీనాథ్ చిలువేరు మాట్లాడగా పోలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజునాయక్, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు గంధం గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. కాగా యోగా గురువు అంజనేయులు శ్రేణులకు యోగా శిక్షణ ఇచ్చారు. సోషల్ మీడియాపై శ్రేణులకు టిఎన్ఎస్‌వి విభాగానికి చెందిన సుభాషిణి అవగాహన కల్పించారు.

రాజీనామాకు రేవంత్‌రెడ్డి సిద్ధం

శాసనసభ ప్రతిపక్ష నేత జానారెడ్డి

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: కొండగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి రాజీనామాకు సిద్ధంగా ఉన్నాడని కాంగ్రెస్ సీనియన్ నేత, శాసనసభ ప్రతిపక్షనేత నేత జానారెడ్డి అన్నారు. తన కంటే ముందు రాజీనామా చేసిన వాళ్లవి స్పీకర్ ఇంకా ఆమోదించలేదని, తనది కూడా పెండింగ్‌లో పెడతారేమోనని ఆగాడన్నారు. ముందుకు ఇచ్చిన వారివి ఆమోదిస్తే తక్షణం రాజీనామా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడని అన్నారు.

రాష్ట్రంలో హత్యలు, అశాంతి పెరిగిపోయింది: విహెచ్

రాష్ట్రంలో హత్యలు, అశాంతి పెరిగిపోయిందని సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు అన్నారు. దేశంలో హత్యల్లో తెలంగాణ నెంబర్‌వన్ ఉందన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రెండు రోజుల్లోనే ఏడు హత్యలు జరిగాయన్నారు. గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వానికి భజన చేయడానికి సరిపోతుందని, నల్గొండ జిల్లాల్లో మాజీ ఎమ్మెల్యేకే రక్షణ లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి హత్యలో, ఆరచకలో నెంబర్‌వన్‌గా కొనసాగుతున్నారు. శాంతి భద్రతలను కాపాడంలో, ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న హత్యారాజకీయాలపై కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖ రాయనున్నట్లు తెలిపారు.

రోగ నివారణకు ఇంటివైద్యం

ప్రతి చిన్న రోగానికి స్పెషలిస్టుల దగ్గరికి వెళ్లడం చాలా వ్యయప్రయాసలతో కూడిన పని. గతంలో అయితే వంటింటి చిట్కాలు, గృహవైద్యం, మూలికావైద్యం, ఇతర దేశీయ వైద్యవిధానాలు అమలులో ఉండేవి. తిరిగి వాటిని పునరుద్ధరిస్తే తొందరగా, శాశ్వతంగా తక్కువ వ్యయప్రయాసలతో ఆరోగ్యవంతులవవచ్చు. అందుకు నమ్మకం, ప్రాక్టికల్‌గా ఆలోచించి అమలుపరచడం ఆవశ్యకం. మన శరీరంలోని కొన్ని ముఖ్యమైన అవయవాలకు వచ్చే రుగ్మతలు, వాటి నివారణోపాయాలను పరిశీలిద్దాం.

ముఖారవిందం

ముఖం అందంగా ఉండడం అదృష్టంగా భావిస్తాం. మొటిమలు, గీతలు కళ్లక్రింద నల్లటి చారలు, కంటి నుండి నీరు కారడం కండ్లకలక వంటివి సౌందర్యానికి, ఆరోగ్యానికి అడ్డు తగుల్తాయి. వీటి నివారణకు గల కొన్ని నేచురల్ విధానాలు గురించి తెలుసుకుందాం.

మొటిమలు: కొన్ని తులసి ఆకులు తీసుకుని మెత్తగా రుబ్బి ముఖానికి పూసుకోవాలి.

♦ లేత వేప ఆకులు నూరి రాస్తే కూడా మొటిమలు తగ్గుతాయి.

♦ తాజా దానిమ్మ పూల రసం క్రమం తప్పకుండా ముఖానికి రాస్తూ ఉంటే మొటిమలు తగ్గుతాయి.

♦ పుదీనా ఆకులు ముద్దగా నూరి మొటిమలపై పట్టించి తెల్లవారేక సబ్బుతో ముఖం కడుక్కోవాలి.

♦ లేత నిమ్మ ఆకుల ముద్దకు, చిటికెడు పసుపు కలిపి ముఖానికి పట్టించాలి. కొద్దిసేపటి తరువాత గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కోవాలి. ఇలా కొన్ని రోజులు చేస్తే మొటిమలు పోతాయి.

♦ కాకరకాయ ముక్కలు రోజుకొకసారి చొప్పున 4,5 రోజులు రాస్తే మొటిమలు పోతాయి.

♦ నిద్రకుపక్రమించే ముందు పచ్చిపాలతో ముఖాన్ని కడుక్కుంటే కూడా ఉపయోగపడుతుంది.

♦ వెల్లుల్లి రసం కొద్దికాలం పాటు రాస్తే కూడా మొటిమలు తగ్గుతాయి.

♦ పండిన బొప్పాయి గుజ్జురాస్తే మొటిమలు రావు.



పులిపిరికాయలు

♦ పులిచింతాకు ముద్దగా నూరి పులిపిరికాయలపై రాస్తే అవి తగ్గుతాయి.

♦ ఉల్లిపాయ ముక్కగా తరిగి రాస్తే కూడా గుణం కన్పిస్తుంది.

♦ బొప్పాయి పాలు రాస్తే కొన్నాళ్లకు పులిపిరికాయలు ఎండి రాలిపోతాయి. తిరిగి రావు.

♦ కాబేజీఆకుల రసం రాస్తే అవి రాలిపోతాయి.

మృదువైన ముఖచర్మం

♦ గ్లిజరిన్, క్రీమ్, తేనె 1:1:1 నిష్పత్తిలో కలిపి రాస్తే పగిలిన పొడి చర్మం మెత్తబడి నున్నగా తయారవుతుంది. సూర్యరశ్మి వల్ల చర్మం నల్లగా మారితే ఒక టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ ఒక టేబుల్‌స్పూన్ నిమ్మరసం కలిపి నల్లగా మారిన ముఖచర్మంపై రాత్రిపూట రాయాలి. ఉదయం శుభ్రంగా నీళ్లతో కడుక్కుంటే కాంతులిచ్చే చర్మం మీ స్వంతమవుతుంది.

♦ నారింజ, దోసతొక్కలు బాగా గ్రైండ్ చేసి ముఖంపై రాయాలి. 20నిమిషాల తర్వాత శుభ్రంగా కడుక్కోవాలి. వారం రోజుల ఇలా ఒక్కోసారి చొప్పున చేస్తే చర్మ కాంతివంతంగా తయారవుతుంది. మంచిగంధం, పచ్చిపాలు 1:3 నిష్పత్తిలో కలిపి ముఖానికి రాయాలి. పదిహేను నిముషాల తర్వాత శుభ్రంగా కడగాలి. అప్పుడు కాంతులీనే సుగంధభరిత చర్మంమీదవుతుంది. ఆపిల్ ముక్కలు ముఖం మీద రుద్దుకుంటే రంధ్రాలు మూతపడి చర్మం మృదువుగా తయారవుతుంది. ❐

జుట్టుకి రంగు వేయడానికి ముందు

రంగు వేస్తే జుట్టు ఆకర్షణీయంగా కన్పిస్తుంది. కానీ ఈ కలరింగ్ చేయడానికి ముందు కొన్ని జాగ్రత్తలు కూడా తప్పనిసరి. రంగు వేయడానికి జుట్టును తగు రీతిలో సన్నద్ధం చేయాలి. తగిన జాగ్రత్తలు పాటించకపోతే జుట్టు చెడిపోతుంది. వెంట్రుకలు రాలిపోతుంటాయి.

కలరింగ్ చేయడానికి ముందు...

◆ జుట్టును శుభ్రంగా కడిగిన తర్వాతే కలరింగ్ చేయాలి. మురికిగా, జిడ్డుగా ఉంటే వెంట్రుకలకు రంగు సరిగా అంటుకోదు. పైగా ఇలా వేసిన రంగు ఎక్కువ కాలం నిలవదు.

◆ హెయిర్ డైలో కొత్త బ్రాండ్‌ను వాడే ముందు మీ మోచేయి దగ్గర ఆ రంగును అద్ది 15-20 నిమిషాలు ఉంచి కడిగేయండి. ఈ పరీక్ష తర్వాత అక్కడ ఎలాంటి దురద, మంట, రియాక్షన్ లేనట్లయితేనే జుట్టుకు వాడండి.

◆ కలరింగ్‌తో జుట్టు కుదుళ్ల బలహీనపడటం, వెంట్రుకలు చిట్లడం జరుగుతుంది. అందుకే రంగు వేసే ముందు జుట్టును కాస్త ట్రిమ్ చేయించండి.

◆ వెంట్రుకలు స్ట్రయిటనింగ్, పర్మింగ్‌లాంటివి కలరింగ్‌కు రెండు వారాల ముందే చేయించండి. ఇవన్నీ కెమికల్స్‌తో కూడినవి. కాబట్టి ఒకదాని తర్వాత ఒకటి వెనువెంటనే చేయిస్తే వెంట్రుకలు తమ సహజత్వాన్ని కోల్పోతాయి.

◆ జుట్టుకు హెన్నా పెడితే కలరింగ్ చేయించకండి. హెన్నా ప్రభావం ఉన్నంత వరకు కలర్ అంటుకోదు. కాబట్టి హెన్నా తీసేశాకే కలరింగ్ చేయాలి.

◆ తలపై ఎక్కడైనా గాయం, పుండు, దురద లాంటివి ఉన్నట్ల యితే కలరింగ్ చేయకండి. సమస్య పెరిగే ప్రమాదం ఉంది.

◆ హెయిర్ ఎక్స్‌పర్ట్‌ను సంప్రదించి జుట్టు స్వభావం తెలుసుకోండి. ఆ తర్వాతే అవసరమైన ఉత్పత్తులు వాడండి.

కలరింగ్ చేసిన తర్వాత...

◆ హెయిర్ కలరింగ్ తర్వాత జుట్టును



జాగ్రత్తగా చూసుకోవాలి. కాస్త శ్రద్ధ పెడితే జుట్టు చెడిపోకుండా కలర్ ఎక్కువకాలం నిలచి ఉంటుంది.

◆ కలరింగ్ చేసాక జుట్టుకు హార్డ్ షాంపూ, యాంటీ డేండ్రఫ్ షాంపూలను వాడకండి.

◆ జుట్టు రంగు ఎక్కువకాలం నిలవాలంటే కలర్ ప్రొటెక్టివ్ షాంపూ వాడాలి.

◆ కలరింగ్ తర్వాత వెంట్రుకలను శుభ్రపరిచినప్పుడు జుట్టు ఆరడానికి బ్లో డ్రై వాడొద్దు. దీంతో జుట్టు పొడిబారుతుంది.

◆ వారానికొకసారి హెయిర్ స్పా ట్రీట్‌మెంట్ తీసుకుంటే కలర్ ఎక్కువకాలం నిలచి ఉంటుంది. జుట్టు కూడా ఆరోగ్యంగా ఉంటుంది.


◆ కలరింగ్ చేసేటప్పుడు రంగును చర్మంపై పడనీయకండి. వారంలో ఒకటి రెండుసార్లు నూనె రాస్తే జుట్టు మృదువుగా మారుతుంది. ఊడిపోయే ప్రమాదం తగ్గుతుంది.

◆ జుట్టుకు షాంపూ చేయించిన తర్వాత కండీషనర్ తప్పక వాడండి. దీంతో జుట్టు మృదువుగా మారి మెరుస్తుంటుంది.

◆ మీ జుట్టు పొడిబారి, చిట్లిపోయినట్లు ఉంటే హెయిర్ సీరమ్ వాడితే ఉపయోగం ఉంటుంది.

◆ స్విమ్మింగ్‌కు వెళ్లే ముందు జుట్టు విషయంలో జాగ్రత్త తీసు కోవాలి. స్విమ్మింగ్‌పూల్ వాటర్‌తో క్లోరైడ్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి హెయిర్ కలర్ చెడిపోతుంది. కాబట్టి స్విమ్మింగ్‌కు వెళ్లే ముందు జుట్టును గట్టిగా కట్టి, క్యాప్ వేసుకోండి. ❐

కౌన్సెలింగే తగిన చికిత్స



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్ట్

నా వ్యథ

వయసు 61 సంవత్సరాలు. 20 ఏళ్లక్రితమే నా భర్త చనిపోయాడు. ఉన్న ఒక అబ్బాయిని కంటికి రెప్పలా కాపాడుకున్నాను. ఇంటి అద్దెలపై ఆధారపడి అబ్బాయిని చదివించాను. అతను ఎం.ఎ జ్యోతిష్యం చదివి, జాతకాలు, వాస్తు సలహాలివ్వడం వృత్తిగా పెట్టుకున్నాడు. మాది కొంత సనాతన ఆచారాలున్న కుటుంబం. దీనివల్ల అబ్బాయికి ఆలస్యంగా పెళ్లి చేయాల్సి వచ్చింది. ఆరు మాసాల క్రితం మంచి సంబంధం అనుకుని పెళ్లి చేశాం. అమ్మాయి బి.టెక్ చదివింది. చూసేందుకు చక్కగా ఉంటుంది. వారిదీ సాంప్రదాయ కుటుంబమే. ఇద్దరి జాతకాలు బహుచక్కగా కలిశాయి. వున్నంతలో అంగ, రంగ వైభవంగా పెళ్లి చేశాం. అబ్బాయికి ఇప్పుడు 38 ఏళ్లు. అమ్మాయికి 32 సంవత్సరాలు. అయితే పెళ్లయిన మొదటి రోజు నుంచే నా కోడలు పరిత్యాగిలాగా ప్రవర్తించడం ప్రారంభించింది. తనకు సంసార జీవితం పట్ల ఆసక్తి లేదని తేల్చి చెప్పింది. నచ్చ చెప్పే ప్రయత్నం చేయబోతే తిరగబడి రెచ్చిపోయి మాట్లాడింది. పెళ్లయిన కొత్తలో ఇలా వుంటుందేమో అనుకుని సరిపెట్టుకున్నాం. కొన్నాళ్లకు అదే సర్దుకుంటుందని భావించాం. అయితే మూడోరోజుకంతా ఆమె ప్రవర్తన మరింత దిగజారిపోయింది. భర్తను బూతులు తిట్టడం ప్రారంభించింది. అర్థం లేని మాటలు మాట్లాడటం, చీటికిమాటికి గొడవకు దిగడం చేసింది. మాకు కొంత బాధేసి బంధువులను పిలిచి మందలించే ప్రయత్నం చేశాం. దీంతో ఆమె గదిలోకి వెళ్లి తలుపు వేసుకుని చిన్న కత్తితో చేయి కోసుకున్నది. చాలా సేపటి తర్వాత తలుపు తెరచింది. తన జోలికి వస్తే గొంతు కోసుకుని చస్తానని హెచ్చరించింది. ఇక చేసేది లేక ఆమె తల్లిదండ్రులను పిలిపించి జరిగిన విషయాలు చెప్పాం. దానికి వారు మాదే తప్పన్నట్టు మాట్లాడారు. అమ్మాయిని వేధించి, బాధించి వుంటామని మాపైనే నిందలు వేశారు. మాపై కోపంతో అమ్మాయిని వారి వెంట తీసుకెళ్లిపోయారు. కొద్ది రోజులు పుట్టింట్లో వుంటే మనసు కుదుటపడుతుందని భావించాం. వారం తరువాత సమాచారం కోసం ఫోన్ చేస్తే అమ్మాయి తండ్రి తీసి, మాపైనే లేనిపోని నిందలు వేశారు. పైగా అతను బూతులు మాట్లాడారు. అతని మాట తీరు చూస్తే తాగి వున్నట్టు అర్థమయ్యింది. ఆ తరువాత తెలిసిన వారి ద్వారా ఆరా తీస్తే, తండ్రి తాగుబోతు, తల్లి చాదస్తురాలు, కూతురు మానసిక రోగి అని తెలిసింది. అన్ని దాచిపెట్టి పెళ్లి చేశారని అర్థమయ్యింది. చేసేదిలేక ఏదోవిధంగా అమ్మాయిని తీసుకొచ్చే ప్రయత్నం చేశాం. దానికి వారు పలు కండిషన్లు పెట్టారు. అబ్బాయి వేరే కాపురం పెట్టాలని, ఉన్న ఇల్లు ఆమె పేరుపై రాయాలని కోరారు. దీనికి మా అబ్బాయి సమ్మతించలేదు. తండ్రి లేని తనను పెంచి పెద్దవాన్ని చేసిన తల్లిని విడిచిపెట్టడం కుదరదని చెప్పాడు. అలాగే ఆస్తి, ఇల్లు లాంటివి భార్య పేరుతో రాయనని తేల్చి చెప్పారు. ఇలా మాట్లాడుకుంటూనే నాలుగు నెలలు గడిచిపోయాయి. రెండు నెలల క్రితం వారు కోర్టులో కేసు వేశారు. అందులో నన్ను, మా అక్కను కూడా ఇరికించారు. కోర్టులో వున్న కుటుంబ సంక్షేమ కమిటి సభ్యులు రెండు కుటుంబాలను పిలిచి కౌన్సెలింగ్ చేశారు. అయినా వారి మొండితనం అలానే వుంది. మూడుసార్లు కౌన్సెలింగ్ చేసి రాజీపడకపోతే కేసు కొనసాగిస్తామని చెప్పారు. ఈ దశలో మోసపోయి పెళ్లి చేసుకున్న మేము బయటపడే మార్గం చూపించండి. - ప్రభావతమ్మ, విశాఖపట్నం



అమ్మా, మీ కోడలు 'బార్డర్‌లైన్ పర్స నాలిటి డిజార్డర్'తో బాధపడుతున్నదని భావించాల్సి వుంది. మీరు చెప్పిన లక్షణాలు, ఆమె ప్రవర్తించే తీరునుబట్టి అలా అనుకుంటున్నాను. ఈ రుగ్మతతో బాధపడేవారిలో అసహజ ప్రవృత్తి కనిపిస్తుంది. అనిశ్చిత అభిప్రాయాలు, నిలకడలేని ఆలోచనలు తలెత్తుతుంటాయి. ఒక్కోసారి తీవ్రపదజాలంతో తిట్టడం, అసభ్యంగా మాట్లాడటం చేస్తుంటారు. కొన్నిసార్లు ప్రమాదకరంగా ప్రవర్తిస్తుంటారు. ఎదుటివారిని గాయపరచడం లేదా తమను తాము గాయపరచుకోవడం చేస్తుంటారు. కోసం, ఆవేశం, ఆందోళన ప్రదర్శిస్తుంటారు. ప్రతిదానిని విమర్శించడం, అన్నింటికీ అసంతృప్తి వ్యక్తం చేయడం అలవాటుగా మార్చుకుంటారు. ఈ రుగ్మతతోపాటు కొందరిలో ఆహారలోపాలు (ఈటింగ్ డిజార్డర్), డిప్రెషన్ ఉంటే అవకాశాలు వుంటాయి. సహజంగా వీరు ఎవరితోను కలవడానికి ఇష్టపడరు. ఒంటరిగా వుం టారు. మన సమాజంలో ఇలాంటి వారు 1.6 శాతం వుంటారని కొన్ని సర్వేలు చెప్తున్నాయి. ఈ రుగ్మత పురుషులకంటే స్త్రీలలో మూడురెట్లు అధికంగా వుంటుందని నిపుణులు తెలిపారు. కాబట్టి మీరు కోర్టులోని కుటుంబ సంక్షేమ కమిటి సభ్యులకు అన్ని విషయాలు వివరంగా చెప్పండి. ఆమెకు వైద్యచికిత్సలు అందించి బాగుచేసి ఇంటికి తీసుకెళతామని హామీ ఇవ్వండి. ఆ కమిటి సభ్యుల్లో తప్పకుండా ఒకరు సైకాలజిస్టు అయివుంటారు. మీరు చెప్పినదానిని వారు పరిశీలించి, మీ కోడలి తల్లిదండ్రులతో మాట్లాడి ఒక అభిప్రాయానికి వస్తారు. అవసరమైతే నిపుణుల ద్వారా పరీక్షించి ధృవీకరణ పత్రం తీసుకురమ్మని కోరుతారు. ఒకవేళ మీ వియ్యపువారు సమ్మతించకపోతే కోర్టులో కేసును కొనసాగించాల్సి వుంటుంది. ఇటీవలనే సుప్రీంకోర్టు ఆదేశాలతో 'ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ'లను ఏర్పాటు చేశారు. అందులో సామాజికవేత్తలు, సైకాలజిస్టులు సభ్యులుగా వుంటారు. ప్రతి కమిటీలోను ముగ్గురు సభ్యులు ఉంటారు. వీరు మూడుసార్లు కౌన్సెలింగ్ చేసి రాజీ కుదిర్చే ప్రయత్నాలు చేస్తారు. కుదరకపోతే మామూలు పద్ధతి ప్రకారం కోర్టులో విచారణ చేస్తారు. కాబట్టి మీరు భయపడవలసిన పనిలేదు. నాకున్న అనుభవం ప్రకారం మీ వియ్య పువారు రాజీకిరారు. మిమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేసి బెదిరించే ప్రయత్నం చేస్తారు. మీరు రెచ్చిపోవడం, భయపడటం చేయ కుండా మంచి న్యాయనిపుణుల చేత పరీక్షించమని న్యాయవాది ద్వారా కోర్టులో న్యాయపోరాటం చేయండి. ఆమెను నిపుణుల చేత పరీక్షించమని న్యాయస్థానాన్ని కోరండి. మానసిక రుగ్మతల్ని దాచిపెట్టి పెళ్లి చేసినందుకు వియ్యపు వారిని శిక్షించమని కోరండి. తప్పకుండా కోర్టులో న్యాయం జరుగుతుంది. ఒకవేళ మీ వియ్యపువారు రాజీకొస్తే చికిత్స చేయించి కాపురానికి తీసుకెళ్లండి. ❐

నవచైతన్యం కోసం...

రోజంతా పనితో మునిగితేలిన తరువాత ఉదయమున్న ఉత్సాహం సాయంత్రానికి ఉండదు. దీనితోపాటు మనసుకు నచ్చని విషయాలు అదేపనిగా జరుగుతున్నపుడు మానసికాం దోళన మొదలవుతుంది. ఎంతగా అందులో నుండి బయటపడదామన్నా కొన్నిసార్లు వీలుకాదు. అలాంటపుడు ఇలా ప్రయత్నించి చూడండి.

◆ ప్రతిరోజు ఉదయాన్నే లేచి కాసేపు ధ్యానం చేయండి.

◆ మీ మనసులో కదలాడే ఆలోచనలన్నింటినీ ఒక డైరీలో రాసుకోండి. దీనివల్ల మానసిక ఒత్తిడి తగ్గి మనసు తేలికవుతుంది.

◆ ప్రాణాయామం చేయడానికి ప్రయత్నించండి. ఇది మీకు చక్కటి ఏకాగ్రతను అంది స్తుంది. పైగా దీనికి ప్రత్యేక సమయం, ప్రదేశం అవసరం లేదు. ఉన్నచోటే కాస్త సౌకర్యవంతంగా కూర్చుని, కళ్లు మూసుకొని మీ శ్వాసపై ధ్యాసపెడితే చాలు.

కాసేపటికి ఆ ఉచ్ఛ్వాసనిశ్వాసల శబ్దం తప్ప ఏమీ వినిపించనంత ఏకాగ్రతలోకి వెళతారు. ఇది మానసికంగా ఎంతో ప్రశాంతతను అందిస్తుంది.

◆ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి. లేదంటే అవి మీకు అసహనాన్ని కలిగించి కాస్త సమయం గడపాలన్నా ఎంతో ఇబ్బందిగా తోస్తుంది.

◆ బాగా నవ్వండి, ఆనందాన్ని పంచుకోండి. అందుకు సంబంధించిన జ్ఞాపకాలను నెమరు వేసుకోండి. అలాంటి నవ్వులు మీ మూడ్‌ను మారుస్తాయి. నిరాశను తరిమికొట్టి పనిలో పనిగా ఒత్తిడిని కూడా దూరం చేస్తాయి.

◆ అప్పుడప్పుడూ కాస్త ప్రదేశం మారడానికి ప్రయత్నించండి. అంటే మొత్తం మకాం మార్చమని కాదు.

◆ కాస్త మార్పుకోసం ఎక్కడికైనా కొత్త ప్రదేశాలకు వెళ్లడం, పాత మిత్రులను కలవడం, బంధువులు, శ్రేయోభిలాషులను కలుసుకోవడం, అందమైన ప్రదేశాలు సందర్శించి ఆ అను భూతులను అనుభవించడం లాంటివి.

ఇవికూడా మీ మూడ్‌ను మార్చి మీలో కొత్త చైతన్యానికి నాంది పలుకుతాయి. ఎన్నో తీపి జ్ఞాపకాలను మీ ఖాతాలో జమచేస్తాయి.

◆ మీరు చేసే పనిలో పూర్తిగా మునిగిపోండి. అంటే దాన్ని ఎంజాయ్ చేస్తూ చేయండి. అలాంటి పద్ధతి మీకు అలవడితే ఇక మిమ్మల్ని చికాకు పెట్టే ఆలోచనలు అస్తమాను రావు.

ఇలా చేయడం వల్ల చేసే పనిలో కూడా మంచి ఫలితాలు సాధించే అవకాశం మెండుగా ఉంటుంది.

◆ జాగింగ్, వ్యాయామం వంటి అలవాట్లకు ఎప్పుడూ దగ్గరగా ఉండండి. అవి కూడా ఒత్తిడిని తగ్గించి ఉత్సాహాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తాయి. ఆ ఉత్సాహం మీలో కొత్త చైతన్యాన్ని తెస్తుంది. ❐



నియమబద్ధ యోగాతోనే ఫలితం

నేడు ఎక్కువ మంది స్త్రీలు పలురకాల మానసిక ఒత్తిడులు, శారీరక రుగ్మతలకు గురవుతున్నారు. థైరాయిడ్, అధికబరువు, బిపి, మోకాళ్ల నొప్పులు, మెడ, వెన్నెముక నొప్పులు, రుతు క్రమంలో అపసవ్యతలు లాంటి అనేక సమస్యలకు తరచుగా గురవుతున్నారు. యోగసాధనతో వీటి నుంచి బయటపడి సంపూర్ణారోగ్యాన్ని మన సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అదెలాగో తెలుసుకుందాం.



యోగాభ్యాసం మొదలుపెట్టే ముందు ముఖ్యంగా పాటించాల్సిన నియమాలు కొన్ని ఉన్నాయి.

◆ యోగసాధన చేసే ముందు మలమూత్ర విసర్జన తప్పనిసరి.

◆ యోగసాధనకు 20నుంచి 30 నిముషాల ముందు మంచినీరు తాగటం అలవాటు చేసుకోవాలి. స్త్రీలు బహిష్టు సమయంలో యోగాభ్యాసం చేయకూడదు.

◆ ముఖ్యంగా ప్రశాంతమైన మనసుతో చేయాలి. మనసులో ఒత్తిడులు- కోపం, భయం, అయిష్టత, మొదలైనవి ఉన్నపుడు యోగసాధన చేయకూడదు.

◆ యోగా చేయడానికి ముందు కాఫీ, టీల లాంటివి తీసుకోకూడదు.

◆ శరీరాన్ని పట్టి ఉండే బిగుతైన దుస్తులు ధరించకూడదు. సాధ్యమైనంత వరకు వదులుగా ఉండేలా కాటన్ దుస్తులు వేసుకోవాలి.

◆ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు అనుభవజ్ఞులైన యోగ శిక్షకుల సమక్షంలో యోగా భ్యాసం చేయటం మంచిది.

◆ శబ్దకాలుష్యం, వాయుకాలుష్యంలేని ప్రదేశాన్ని ఎంపిక చేసుకోవాలి.

◆ గాలి, వెలుతురు ఉండే విశాలమైన గదిలోగాని, ఆరుబయటగాని మేడపైనగాని యోగాభ్యాసం చేయాలి.

◆ ఉదయం, సాయంత్ర సమయాల్లో రెండు సార్లు యోగసాధన చేయాలి.

◆ బ్రహ్మీ ముహూర్త సమయంలో ధ్యానం చేయటం చాలా మంచిది.

◆ యోగాచేసేవారు చలికాలంలో గోరువెచ్చని నీటిని తాగాలి.

◆ యోగసాధనకు భోజనానికి మధ్య ఐదునుంచి ఆరుగంటల వరకు కాలవ్యవధి ఉండాలి. అంటే భోంచేసిన ఐదు లేదా ఆరుగంటలలోపు యోగా చేయకూడదు.

◆ అనుభవజ్ఞులైన శిక్షకుల సమక్షంలో యోగా భ్యాసం నేర్చుకున్న తరువాతే స్వయం సాధన చేయటం చాలా మంచిది.

◆ నేలమీద యోగసాధన చేయకూడదు. మెత్తని బెడ్‌షీట్ గాని కార్పెట్‌గాని వేసుకోవాలి.

◆ గర్భిణులు ప్రాణాయామం, సూక్ష్మవ్యాయామం మాత్రమే చేయవచ్చు. ఆసనాలు వేయకూడదు. వీరికి నడక చాలామంచిది.

యోగసాధన సమయంలో మధ్యలో నీళ్లు తాగకూడదు. యోగసాధనకు 20నిముషాల ముందు గాని లేదా పూర్తయిన 20 నిముషాలకు తరువాత గాని తాగాలి.

◆ యోగాసనాలు క్రమపద్ధతిలో వేయాలి. ముందుగా సూక్ష్మవ్యాయామంతో ప్రారంభించి ఆస నాలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయా మం తదుపరి ధ్యానంతో ముగించాలి. ❐

ఏకనాథుడు

ఆధ్యాత్మికం

సాయిబాబా ఒకసారి 'ఆ పైఠాన్ బ్రాహ్మణుడు నాకు బాగా తెలుసు. అంతటి శ్రేష్టమైన బ్రాహ్మణుడు ఈ రోజులలో ఎవరు కనిపిస్తున్నారు? అన్నాడు. సాయిబాబా ఉద్దేశించి పలికినది ఏకనాథుని గూర్చియే. ఏకనాథుడు పైఠాన్‌లో పుట్టినా, ఆయన రచనలు మరాఠీ భాషలో ఉన్నా, భారతదేశమంతా ఆయనను కొనియాడింది. 'మా అమ్మ పుట్టిల్లు భీమానదీతీరంలో పండరీపురం రుక్మిణీ విఠలులు మా తల్లితండ్రులు పుండరీకుడు నా సోదరుడు అతని కీర్తిని ఏమని కొనియాడను? చంద్రభాగానది నాతోబుట్టువు ఆమె పాప పరిహారం చేసే పుణ్యస్వరూపిణి జనార్దనుని శిష్యుణ్ణయిన నేను పండరిని శరణుచొచ్చాను' అని ఆయన తన ఒక అభంగంలో పేర్కొన్నాడు. ఏకనాథుడు దైవభక్తికి ప్రతిబింబమే.

'హృదయంలో నిరంతరం
భగవద్ధ్యానమే ఉండుగాక!
పెదవులు అతడి నామాన్నే
పలుకుగాక!
చెవులు అతని కథలనే వినుగాక!
చేతులు అతనినే పూజించుగాక!
పాదాలు ఆయన ఆలయానికే
పరుగుతీయుగాక!
నాలుక స్వామి తీర్థాన్నే రుచి
చూడుగాక!

అంటారు ఆయన. ఆయన రాసిన ఏకనాథ భాగవతమును, భావార్థరామాయణమును సాయిబాబా తన భక్తులచే పఠింపచేశాడు. సాయినాథుని జీవితచరిత్ర అయిన సాయిసచ్చరితలో ఏకనాథ భాగవత పోకడలు కనిపిస్తాయి. ఏకనాథుడు దైవభక్తి పరుడేగాదు, గృహస్తుడయిన యోగి. కవి, భక్తుడేగాదు, మానవతావాది. ఒకసారి ఆయన కాశీ నుండి పైఠాన్ బయలుదేరాడు. ఒక కమండలంలో గంగా జలాన్ని తీసుకున్నాడు. ఆ జలాలతో రామేశ్వరంలోని శివుణ్ణి అభిషేకించాలనే ఉద్దేశ్యంతో. మార్గమధ్యంలో ఎండలు మండిపోతున్నాయి. ఎడారిని తలపిస్తోంది అప్పటి ఎండ తీవ్రత. ఆ దారిలో పచ్చని చెట్టుగాని, చల్లని నీడగాని లేదు. అక్కడ ఒక గాడిద నేలమీద పడి వుండటం ఏకనాథుడు, ఆయన బృందం చూశారు. అది మూలుగుతోంది. ఏకనాథుడు చలించిపోయారు. ఆ దయనీయస్థితికి. వెంటనే రామేశ్వరానికై తాను తెచ్చుకుంటున్న గంగాజలాన్ని ఆ గాడిద నోట్లో పోశాడు. 'ఇదేమి స్వామి, గంగాజలాన్ని ఎంతో కష్టపడి మనం తీసుకుపోతున్నాముకదా, ఆ జలాన్ని రామేశ్వరం నీటిలో కలపాలిగదా? ఇలా చేశారెందుకు' అని ఎవరో ప్రశ్నించారు. ఏకనాథుడిని. 'ఈ గాడిదయే నాకు రామేశ్వరము' అని సంతోషంగా జవాబు ఇచ్చాడు ఏకనాథుడు. సాయిబాబా కూడా అంతే! ఆకలిగా ఉన్నదంటే, లక్ష్మీ బాయి షిండే అప్పటికప్పుడు ఇంటికి వెళ్లి రొట్టెలు కూర తయారు చేసుకు వచ్చి సాయికి నివేదించింది. సాయి బాబా ఆ రొట్టెలను, కూరను అక్కడ ఉన్న కుక్కకు వేశాడు' అలా చేసేరేమిటి?' అని అడిగితే 'కుక్క ఆకలి తీరితే నా ఆకలి తీరినట్లే' అన్నాడు సాయి. చల్లని జలంతో గాడిదకు స్వస్థత చేకూరితే, రామేశ్వరుడు సంత సించడా? ఆ పైఠాన్ బ్రాహ్మడు వంద నీయుడే! - యం.పి.సాయినాథ్



మెగాస్టార్ అల్లుడు కళ్యాణ్ దేవ్ హీరోగా

మెగాస్టార్ చిరంజీవి అల్లుడు కళ్యాణ్ దేవ్ వెండితెర అరంగేట్రం ప్రముఖ నిర్మాణ సంస్థ వారాహి చలనచిత్రం నిర్మిసుత్నఆ్నరు.. ఈచిత్రం ప్రారంభోత్సవం బుధవారం ఉదయం సంస్థ కార్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది.. రాకేష్ శశి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రంలో కల్యాణ్ దేవ్‌కు జోడీగా ఎవడే సు బ్రహ్మణ్యం ఫేంమాళవిక నాయర్ నటించనుంది.. ముఖ్ యఅతిథులుగా మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ దర్శకుడు రాజమౌళి, ఎంఎం కీరవాణి, ఎన్వీ ప్రాసద్, గుణ్ణం గంగరాజు, కళ్యాణ్ కోడూరి , అవసరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. దేవుని చిత్రపటాలపై తొలిసన్నివేశానికి చిరంజీవి క్లాప్ ఇచ్చారు.. రాజమౌళి గౌరవ దర్శకత్వం వహించారు.. చిత్ర నిర్మాత సాయి కొర్రపాటి మాట్లాడుతూ, చిరంజీవిగారి అల్లుడైన కళ్యాణ్ దేవ్ పరిచయ చిత్రాన్నిప్రొడ్యూస్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. రాకేష్ శశి ప్రిపేర్ చేసిన కాన్సెప్ట్‌ను ఎక్కడా రాజీపడకుండా భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కించనున్నామన్నారు..

సాయిధరమ్‌తేజ్ కెరీర్‌లో గొప్పగా చెప్పుకునేలా

‘ఇంటిలిజెంట్’

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్, లావణ్యత్రిపాఠి జంటగా సికె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ నిరి ్మంచిన చిత్రం ‘ఇంటిలిజెంట్’. రీసెంట్‌గా విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన లభించిన విషయం విదితమే.. ఖైదీ నెంబర్ 150 తర్వాత వివి వినాయక్ దర్శకత్వం వహించిన చిత్రం కావటంతో ఈసినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. అలాగే సికెఎంటర్‌టైన్‌మేన్స్ బ్యానర్‌లో సి.కల్యాణ్ నిర్మించి జైసి ంహా చిత్రం ఈ సంక్రాంతికి రిలీజై సూపర్‌హిట్‌గా నిలిచింది.. ఈసందర్భంగా నిర్మాత సి.కల్యాణ్ మీడి యాతో మాట్లాడారు..



టీజర్‌కు మంచి రెస్పాన్స్

జనవరి 12న సంక్రాంతికి మా బ్యానర్‌లో నిర్మించిన జైసింహా చిత్రాన్ని సూపర్‌హిట్ చేసి మా బ్యానర్‌కు 2018లో గొప్ప శుభారంగాన్ని ఇచ్చారు ప్రేక్షకులు.. అలాగే ఇంటిలిజెంట్ సినిమా ప్రారంభం రోజునే ఫిబ్రవరి 9న రిలీజ్ అని చెప్పటం జరిగింది. అనుకున్నట్లుగానే ఈచిత్రాన్ని ఫిబ్రవరి 9న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం..

ఫిబ్రవరి 4న రాజమండ్రిలో ప్రీ రిలీజ్ వేడుక

ఈచిత్రం ప్రీరిలీజ్ వేడుకను ఈనెల 4న రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల మైదానంలో భారీ ఎత్తున జరుపుతున్నాం.. ఈ వేడుకు అందరు అభిమానులు విచ్చేసి సక్సెస్ చేయాలని కోరుకుం టున్నాం.. చలో ప్రీరిలీజ్ వేడుకలో మెగాస్టార్ చిరంజీవిగారు, ఇంటిలిజెంట్ టైటిల్ బాగుందని ఆయన ఉన్నంత సేపు మా సినిమా గురించే మాట్లాడారు.. దర్శకుడు వివి వినాయక్ కథ విషయంలో ఫుల్ శాటిస్‌ఫై అయ్యాకే సినిమా స్టార్ చేశారని అన్నారు.. హీరో సాయి ధరమ్‌తేజ్ తన కెరీర్‌లో గొప్పగా చెప్పుకునే చిత్రంగా నిలుస్తుందని అన్నారు.. ఈ చిత్రంలో కళామందిర్ అనే పాటను భాస్కరభట్ల అద్భుంగా రాశారని అన్నారు..



ఫుల్ బిజీ

తెలుగు స్టార్ హీరోయిన్ల జాబితాలో రకుల్ ప్రీత్‌సింగ్ ఎప్పుడూ ముందే ఉంటుంది.. ఏ తెలుగు స్టార్ హీరో సినిమాకైనా ఆమె పేరునుపరిశీలిస్తూ ఉంటారు.. ఏటా ఆమె నటించిన రెండు పెద్దసినిమాలు ఉండేవి. కానీ ఈ ఏడాది ఇంకా ఏ ఒక్క తెలుగుసినిమాకు సైన్ చేయలేదు.. అయితే ఇతర భాషల్లో ఆఫర్లతో బిజీగా ఉంది. హిందీలో ఆమె చేసిన ‘అయ్యారే’ చిత్రం వచ్చేనెలలో రిలీజ్‌కానుంది.. అంతేకాక స్టార్ హీరో అజయ్ దేవగన్ సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది.. అలాగే తమిళంలో స్టార్‌హీరో సూర్య, సెల్వ రాఘవన్ కలిసి చేస్తున్న సినిమాలోని ఇద్దరు హీరోయిన్లలో ఈమె కూడ ఒకరు.. ఇలా ఇతర భాషల్లో మూడు పెద్ద సినిమాలతో అమ్మడు బిజీగా ఉంది..



నాగశౌర్య రష్మి మండన్నా హీరోహీరోయిన ్లగా నటించిన చ్త్రిరం ఛలో.. వై ్ర ఉకుడుముల దర్శకుడు. ఉషా ముల్పూరి నిర్మాత.. ఈసినిమా ఫిబ్రవరి 2న విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో నాగశౌర్యతో ఇంటర్వూ.

అనుకున్న దానికంటే బాగా తీయగలిగాం..

ఐరా క్రియేషన్స్ ఎలా పుట్టింది?

నాకు ఏనుగులంటే చాలా ఇష్టం.. అలాగే ఇష్టదైవం వినాయకుడు.. కాబట్టి ఇంద్రుడు వాహనం పేరుతో ఐరా క్రియేషన్స్ అనే బ్యానర్‌ను పెట్టి సినిమా చేశాను.. బుజ్జి అంకుల్, శ్రీనివాసరెడ్డిగారు మాకు బ్యాక్ బోన్‌లా నిలిచారు.. వారులేకుంటే ఛలో మూవీ ఉండేది కాదు. నాపై వారికున్న అంచనాలను ఎప్పటికీ తగ్గనీయను.. మొదటిసినిమానే అయినా చాలా బాగా వచ్చింది. ఇదొక మర్చిపోలేని అనుభవం.

ఛలో సినిమా గురించి?

సాధారణంగా ఎవరైనా అనుకున్న సినిమా కంటే బాగా అయినా డైరెక్టు చేస్తారు లేదా తక్కువగా అన్నా డైరెక్టుచేస్తారు.. ఇక ఛలో విషయానికొస్తే ఇదొక మ్యాజిక్‌లా జరిగింది.. సాయిశ్రీరామ్‌ంగారు ఉండటం వల్ల సినిమాను అనుకున్న దానికంటే బాగా తీయగలిగాం.. రేపుసినిమా చూస్తే ఆయనెంతో ముఖ్యభూమిక పోషించారో తెలుస్తుంది.

ఛలో అనే టైటిల్ పెట్టటానికి కారణం?

ముందు ఎలాంటి టైటిల్ పెట్టాలో అస్సలు తోచలేదు.. మా నాన్నగారేమో..రోజు టైలిల్ విషయంలో తెగ తొందరపెట్టారు . దాంతో నేను, వెంకీ ఆలోచించాం.. ఓసారి రామ్‌చరణ్ బ్రూస్‌లీ సినిమాలో లేచలో..సాంగ్ చూసిన తర్వాత లేచలో అనే టైటిల్ అనుకున్నాం. కానీ అది బాగోదనిపించి చలో అని టైటిల్ ఫిక్స్ చేశాం.

దర్శకుడు వెంకీ కుడుముల , రష్మికలతో వర్కింగ్...

ఈసినిమాతో దర్శకుడు వెంకీ కుడుముల మంచి డైరెక్టర్‌గా పేరు తెచ్చుకుంటాడు.. వెంకీ నాకు మంచి మిత్రుడు.. జాదూగాడు సమయంలో నాకు పరిచయం ఏర్పడింది.. ఆ పరిచయం కాస్త స్నేహంగా మారింది.. స్నేహం కారణంగా నాతోసినిమా చేయాల నుందని అడగలేకపోయేవాడు.. ఆ విషయం తెలిసిన నేను తనకు ఫోన్ చేసి కథ తయారు చేసుకో సినిమా చేద్దాం అన్నాను.. అపుడు చలో కథను సిద్ధం చేశాడు.. హీరోయిన్ రష్మిక కూడ మంచి సపోర్టివ్ ఆర్టిస్ట్.. అందరికీ నచ్చే ఎలిమెంట్స్‌తో సినిమా ఉంటుంది.

సినిమాలో ఎంతవరకు ఇన్వాల్వ్ అయ్యారు?

గతంలో నా సినిమాల విషయంలో నేను ఇన్‌వాల్వ్ అయ్యేవాడిని కాను. అయితే సినిమా పోతే మాత్రం ముందు నన్నే క్వశ్చన్ చేస్తున్నారు.. ఫలితంగా దెబ్బలు కూడ తిన్నాను. అందుకే కొంచెం ఎక్కువ బాధ్యత తీసుకుని ఈ కథ కోసం వెంకీ కలిసి 7-9 నెలల పాటు కష్టపడ్డాం.. ఏదైనా నచ్చకపోతే వెంకీ చెప్పి మార్పించుకునేవాడిని.. బాధ్యత నాదే అయినపుడు సినిమాలో నేను ఇన్‌వాల్వ్ కావాలని నిర్ణయించుకున్నాను..

సినిమా కథేంటి?

ఆంధ్ర, తమిళనాడు సరిహద్దులోని ఒక ఊరు కొన్ని కారణాల వలన తెలుగు, తమిళం అని రెండుగా విడిపోతుంది.. రెండు ఊళ్లకు మధ్య కంచె ఉంటుంది.. ఎవరైనా దాటితే సంప్రదాయం ప్రకారం చంపేసుకుంటారు.. అలాంటి ఊళ్లోకి నేను ఎందుకు వెళతాననేదేకథ..

తదుపరి చిత్రాలు?

సినిమాటోగ్రాఫర్ సాయిశ్రీరామ్‌తో సినిమా చేయబోతున్నాను.. ఇది ఫిబ్రవరి నెలాఖరులో ప్రారంభం అవుతుంది.. ఇదిలవ్‌స్టోరీ . రెండున్నర ఏళ్ల క్రితమే ఆ సినిమా చేయాల్సింది. కానీ ఇప్పటికి కుదిరింది.. దాన తర్వాత శ్రీనివాస్ అనే కొత్త దర్శకుడితో నర్తనశాల అనే సినిమా చేస్తాను.

10న వరుణ్‌తేజ్ తొలిప్రేమ



వరుణ్‌తేజ్ హీరోగా బివి ఎస్ఎన్ ప్రసాద్ నిరి ్మంచిన చిత్రం తొలి ప్రేమ..ఫిబ్రవరి 10న విడుదల చేయటానికి నిర్ణయించు కున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు.. దిల్‌రాజు మాట్లాడుతూ, ఇంటిలిజెంట్, తొలిప్రేమ సినిమాలు ఒకే రోజున విడుదలకానున్నాయని తెలియగానే అందరిలో చిన్నపాటి కన్ఫ్యూజన్ క్రియేట్ అయ్యింది.. ఇంటిలిజెంట్ ముందుగా ఫిబ్రవరి 9న అనుకున్నారు కానీ ఎలాంటి కమ్యూనికేషన్ లేదు. నన్నడిగితే తొలిప్రేమను ఫిబ్రవరి 9న విడుదల చేద్దామని అనటంతో బివిఎస్ఎన్‌ప్రసాద్‌గారు తొలి ప్రేమను విడుదల చేయటానికి రెడీ అయ్యారన్నారు. కమ్యూనికేషన్ గ్యాప్‌తోనే ఇదంతా జరిగిందన్నారు. ఈచిత్రాన్ని 10నవిడుదల చేద్దామని చెప్పాను. విష యాన్ని కళ్యాణ్‌గారికి చెప్పామన్నారు.. ఇంటిలిజెంట్ ఫిబ్రవరి 9న వస్తుంది.. ఈ సినిమాను తాను డిస్ట్రిబ్యూట్ చేస్తున్నట్టుతెలిపారు.. బివిఎస్ఎన్‌ప్రసాద్‌మాట్లాడుతూ, తొలిప్రేమ ఫిబ్రవరి 9న విడుదల చేద్దామని ముందుగా అనుకుని అనౌన్స్ చేశామన్నారు. అందుకు కారణం ఫిబ్రవరి 14న వాలెంటైన్స్‌డే అన్నారు.. ఈచిత్రం గ్యారెంటీగా మంచి హిట్ అవుతుందన్న నమ్మకం ఉందన్నారు.

‘కిర్రాక్ పార్టీ ’ టీజింగ్ ట్రైలర్

నిఖిల్ సిద్ధార్థ తాజాగా ఎటివి సమర్పణలోఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఇండియా ప్రై.లి. సంస్థ నిర్మంచిన కిర్రాక్ పార్టీ చిత్రంలో నటిస్తు న్నారు.. ఈచిత్రానికి నిర్మాత రామబ్రహ్మం. సుంకర, దర్శకుడు శరన్ కొప్పిశెట్టి.. నిఖిల్‌కు జంటగా సిమ్రాన్ పరీన్జా, సంయుక్త హెగ్డే నటిస్తు న్నారు.. టీజింగ్ ట్రైలర్‌ను బుధవారం సాయంత్రం ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు.. దర్శకుడు తేజ ముఖ్య అతిథిగా విచ్చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, టీజర్ మళ్లీ మళ్లీ చూడాలని అన్పిస్తోందన్నారు.. నిఖిల్‌కు స్నేహితులుగా నటించినవారందరూ నాచురల్‌గా ఫ్రెష్‌లుక్‌తో ఉన్నారన్నారు.. తప్పకుండా ఈసినిమా బాగుంటుందని ఆశిస్తున్నానని అన్నారు. హీరోయిన్లు సిమ్రాన్ పరీన్జా, సంయుక్త హెగ్డే, రాజా రవీంద్ర, సుధీర్‌వర్మ, అభిషేక్ అగర్వాల్, అజనీష్, కిషోర్ గరికపాటి తదితరులు పాల్గొన్నారు.



మరోసారి సాధ్యమైంది



అనుష్క టైటిల్ పాత్రలో నటించిన చిత్రం భాగమతి.. యువి క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ , ప్రమోద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. అశోక్ దర్శకుడు.. ఈసినిమా జనవరి 26న విడుదల అయ్యింది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటుచేశారు.. అనుష్క, దిల్‌రాజు, అశోక్, రవీందర్, తమన్, వంశీ , ప్రమోద్ , విక్కీ , జాషువా, ప్రభాస్ శ్రీను , ధన్‌రాజ్ ,రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.. అనుష్క మాట్లాడుతూ, భాగమతి విడుదలైన రోజు నుంచి ఇప్పటి వరకు పాజిటివ్ టాక్‌తో రన్ అవుతోంద న్నారు. చాలా మంది లేడీ ఓరియెంటెడ్ సినిమాలు బాగా చేసు_న్నానని అంటున్నారు. ఒక మంచి బ్యానర్, టీం కుదిరినపుడే అది కుదురుతుందన్నారు. మరోసారి భాగమతితో అది సాధ్యమైందన్నారు. దిల్‌రాజుమాట్లాడుతూ, ఈ సినిమా పాయింట్‌ను నమ్మి అశోక్ ఇన్నేళ్లు ట్రావెల్ చేశాడని, అది ఈ రోజు నిజమైందన్నారు. తెలుగులోనేకాకుండా తమిళ, మలయాళంలో సినిమా మ్యాజిక్ చేసిందన్నారు. యువి క్రియేషన్స్ ఆరేళ్లలో అయిదు హిట్స్ సాధించిందన్నారు. దర్శకుడు అశోక్ మాట్లాడుతూ, ఇది సక్సెస్‌మీట్ కాదని, సక్సెస్‌ఫుల్ ప్రయాణమని అన్నారు. 2012లో స్టార్ట్ చేసిన జర్నీఇది. అపుడు తీసుకున్న నిర్ణయం సరైనదని ఇవాళ రుజువైందన్నారు.

హ్యాక్‌డ్ బై డెవిల్ (హెచ్‌బిడి)



లాగిన్ మీడియా పతాకంపై మేఘన, సంతోషి, సల్మాన్‌ఖాన్ ప్రధానపాత్రల్లో కృష్ణ కార్తీక్ దర్శకత్వంలో ఉదయ్‌భాస్కర్ వై. నిర్మించిన హారర్ మూవీ హ్యాక్‌డ్ బై డెవిల్,. ఈచిత్రం ఫిబ్రవరి 2న విడుదల కాబోతోంది.. చిత్రం ప్రమోషన్‌లోభాగంఆ యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. కార్యక్రమంలో ఆర్‌పి పట్నాయక్, రాజ్ కందుకూరి, సెంట్రల్ ఎక్స్ మినిస్టర్ సర్వే సత్యనారాయణ, ఎమ్మెల్యే ఎస్‌విఎస్ఎన్ ప్రభాకర్, ఎంఐఎం జూబ్లీహిల్స్ కంటెస్ట్ ఎమ్మెల్యే నవీన యాదవ్, వేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, సాయివెంకట్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. టీజర్‌ను నవీన్ యావ్ , ట్రైల ర్‌ను సర్వే సత్య నారాయణ విడుదల చేశ్వారు.. పాటలను ఆర్‌పి పట్నాయక్, రాజ్ కందుకూరి , రామసత్యనారాయణ, సాయివెంకట్‌లు విడుదల చేశారు. దర్శకుడు మాట్లా డుతూ తన తొలి చిత్రం ఫిబ్రవరి 2న విడుదల కానున్న సందర్భంగా చాలా ఉద్వేగంతో ఉన్నానని అన్నారు..

రూ.80వేల కోట్ల బాండ్లజారీకి వడ్డీరేట్లు



న్యూఢిల్లీ,జనవరి 31: బ్యాంకింగ్‌రంగ మూలధనవనరులకోసం ప్రభుత్వం జారీచేయనున్న బాండ్లకు కూపన్‌రేట్‌ను 7.68శాతంగా నిర్ణయించింది. రూ.80వేల కోట్లకుపైబడిన బాండ్లను జారీచేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దేశంలోని 20 ప్రభుత్వరంగ బ్యాంకులకు ఈ ఆర్థిక సంవత్సరంలో మూలధన బాండ్లు జారీచేయడంద్వారా నిధులు సమీకరించి వాటికి మూలధన పరిపుష్టిని కలిగిస్తోంది. బాండ్లను ఆరు విభిన్న కేటగిరీల మెచూరిటీలతో జారీచేస్తోంది. ప్రభుత్వరంగ బ్యాంకులకు మూలధన పరిపుష్టిని కల్పించేందుకు ఈ బాండ్లు జారీ చేస్తున్నట్లు ప్రభుత్వం గజిట్‌నోటిఫికేషన్ వెలువరించింది. 2028 సంవత్సరంతో మెచూరిటీ తీరిన బాండ్లకు కూపన్‌రేటు 7.35శాతంగా ఉంది. 2029నాటికి కాలపరిమితి తీరని బాండ్లకు 7.42 శాతం, 2030 జనవరి 9వ తేదీతో కాలపరిమితి ముగిసే బాండ్లకు 7.48శాతంగా కూపన్‌రేట్లను నిర్ణయించింది. ఇక 2031 జనవరి 29వ తేదీ మెచూరిటీ తేదీ ఉన్న బాండ్లకు 7.55శాతంగాను, 2032 జనవరి 29వ తేదీతోముగిసే బాండ్లకు వడ్డీరేటు 7.61శాతంగాను ప్రభుత్వం నిర్ణయించింది. ఇక చివరిగా 2033 జనవరి 29వ తేదీతో ముగిసే బాండ్లకుగాను 7.68శాతంగా నిర్ణయించింది. బ్యాంకులు ప్రకటించిన నిధుల అవసరానికి అనుగుణంగా ఈ బాండ్ల జారీ ఉంటుంది. ఈ స్పెషల్ సెక్యూరిటీ బాండ్ల జారీ తేదీని బ్యాంకుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల ఆధారంగా ఉంటుంది. మొత్తం ప్రభుత్వరంగ బ్యాంకులకు ఈఏడాదే రూ.80 వేల కోట్లనిధులను అందించనున్నది. కాలపరిమితి తీరేంతవరకూ బాండ్లు అమలులో ఉంటాయి. చట్టబద్ధమైన ద్రవ్యనిష్పత్తి శాతం చేరుకునేంత వరకూ ఈ బాండ్లు జారీ అవుతుంటాయి. ప్రభుత్వరంగ బ్యాంకులకు ఎలాంటి పరిమితులు లేకుండా మెచూరిటీ కేటగిరిలో భాగంగానే పెట్టుబడులకోసం జారీచేస్తున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వరంగ బ్యాంకులకు ప్రభుత్వం ఇటీవలే సంస్కరణల అజెండాను ప్రకటించింది. ప్రభుత్వం రూ.52,311కోట్ల నిధులను 12 బ్యాంకులకు ప్రకటించింది. తక్షణ సవరణ కార్యాచరణ కింద బ్యాంకులు 2018 మార్చి 31నాటికల్లా 35,828 కోట్ల బకాయిలను రికవరీ చేయాల్సి ఉంటుంది. ఈ ఆర్థికసంవత్సరంలో ఐడిబిఐ బ్యాంకుకు 10,610 కోట్ల భారీ మొత్తం అందుతుంటే బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 9232కోట్లు అందుతున్నాయి. యుకో బ్యాంకుకు 6507 కోట్లు అందుతాయి. ఇతరప్రభుత్వరంగ బ్యాంకుల్లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 5158 కోట్లు, ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకు 4694 కోట్లు, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ 3571 కోట్లు, దీనా బ్యాంకు 3045కోట్లు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు 3173కోట్లు, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2634 కోట్లు, కార్పొరేషన్ బ్యాంకు 2187 కోట్లు, అలహాబాద్ బ్యాంకు 1500 కోట్ల రూపాయల నిధులు అందుకుంటాయి. ఆర్‌బిఐ జారీచేసిన తక్షణ సవరణ కార్యాచరణ మార్గదర్శకాల ప్రకారంచూస్తే ఐడిబిఐ బ్యాంకుపై ఆర్‌బిఐ నిఘా పెంచింది. అంతకుముందు అలహాబాద్ బ్యాంకును సైతం ఈ కేటగిరిలో చేర్చింది. పిసిఎ కేటగిరిలో భారతీయ స్టేట్‌బ్యాంకు 8800 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకు 5473 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడాకు రూ.5375 కోట్లనిధులు అందుతా యని అంచనా. బ్యాంకుల్లో నిరర్ధక ఆస్తులు పేరుకుని పోయి సుమారు ఎనిమిది లక్షలకోట్ల వరకూ పెరిగిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థల అంచనాలప్రకారం డాలర్లలో ఈ బకాయిలు 60 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అంతేకాకుండా మొత్తం ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనే ఈ మొండి బకాయిలు భారీగా పెరుగుతున్నాయి. ప్రైవేటు బ్యాంకుల్లో మొండిబకాయిలు తగ్గుముఖంలోనే ఉన్నప్పటికీ బ్యాంకుల ఆర్థిక పరిపుష్టికి ముందుగా ఈ బకాయిల రికవరీయే కీలకమని ప్రభుత్వం వెల్లడించింది. రిజర్వుబ్యాంకు కార్యా చరణ కింద ఇప్పటికే 25శాతం బకాయిలపై కేంద్ర ఎన్‌సిఎల్‌టి ట్రిబ్యునల్‌కు వెళ్లాయి. దివాలా చట్టం పరిధిలో వీటిని పరిష్కరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ లోపు బ్యాంకుల పరిపుష్టికి ప్రభుత్వం బాండ్లను జారీచేయడం ద్వారా రూ. 80వేల కోట్ల నిధులను అందిస్తోంది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
కోరమండల్	552.50	4.57
ఇన్‌ఫ్రాటెల్	351.00	2.26
టాటామోటార్స్	399.25	0.77
ప్రెస్టీజ్	322.95	2.12
హిండాల్కో	255.85	0.75
జెఅండ్‌కెబ్యాంకు	74.45	0.61
గ్లాస్కో	2459.00	0.57
సైయింట్	638.00	1.70
టెక్‌మహీంద్రా	610.85	1.58
ఐటిసి	417.75	0.52
మదర్‌సన్‌సుమి	366.50	1.30

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

హావెల్స్	522.05	-5.62
బయోకాన్	614.45	-2.35
కోల్‌ఇండియా	298.60	-2.32
ఎన్‌ఎండిసి	140.60	-2.12
టాటాస్టీల్	705.05	-3.49
టైటాన్	869.05	-1.75
హెచ్‌సిఎల్	983.60	-1.67
టాటాపవర్	89.10	-1.66
టివిఎస్‌మోటార్స్	692.40	-2.88
డిసిబిబ్యాంకు	174.85	-1.99
సిప్లా	587.45	-3.15

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	74
డ్రెస్డ్	(Dressed)	96
విత్ స్కిన్	(with skin)	139
స్కిన్‌లెస్	(Skinless)	158

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (1 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60		(Retail Price Rs.4.60)
విజయవాడ	412	Vijayawada
గోదావరి	412	Godavari
విశాఖపట్నం	412	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	447	Mumbai
న్యూఢిల్లీ	425	New Delhi
కోల్‌కతా	464	Kolkata
బెంగళూరు	408	Bangalore
నమక్కల్	390	Namakkal

బులియన్ ధరలు

	31 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30820	30690
22 క్యారెట్లు (10గ్రా)99.5	28940	28810
వెండి .999 (కేజి)	42645	41977
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30810	30670
22 క్యారెట్లు (10గ్రా)99.5	28930	28790
వెండి .999 (కేజి)	42626	41969
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	30830	30700
22 క్యారెట్లు	28950	28820
వెండి బార్ (కేజి)	42655	41985
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30870	30750
22 క్యారెట్లు (10గ్రా)	28990	28870
వెండి (కేజి)	42669	41992
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30830	30700
22 క్యారెట్లు (10గ్రా)99.5	28950	28820
వెండి .999 (కేజి)	42645	41911
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	30830	30700
22 క్యారెట్లు	28950	28820
వెండి బార్ (కేజి)	42645	41977

బడ్జెట్ నేపథ్యంలో మార్కెట్ల వెనకడుగు

ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్ల అప్రమత్తం

ముంబయి, జనవరి 31: కేంద్రబడ్జెట్ ప్రవేశపెడుతున్న తరుణంలో బుధవారం స్టాక్ మార్కెట్లు తిరోగమించాయి. సెన్సెక్స్ 36వేల మార్కు దిగువకు చేరింది. 124 పాయింట్లు క్షీణించింది. విదేశీ ఫండ్స్ పెట్టుబడులున్న స్టాక్స్‌లో అమ్మకాలు పెరగడంతో సూచీలు దిగజారాయి. 30 షేర్ సూచి సెన్సెక్స్ 124.28 పాయింట్లవద్ద స్థిరపడితే ఇంట్రాడేలో 35,909.45 పాయింట్లవద్ద నిలిచింది. వినియోగరంగ ఉత్పత్తులు, కేపిటల్ గూడ్స్, ఐటి, హెల్త్‌కేర్, టెక్ సూచీల స్టాక్స్ దిగజారాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ అంతకుముందురోజు 249.52 పాయింట్లు దిగజారిన సంగతి తెలిసిందే. ఎన్‌ఎస్‌ఇ 50షేర్ సూచి నిఫ్టీ కూడా 38.95 పాయింట్లు క్షీణించిన సంగతి తెలిసిందే. 11,010.70 పాయింట్లవద్ద స్థిరపడింది. ఇన్వెస్టర్లు తమతమ పొజిషన్లు తగ్గించుకునేందుకే ప్రాధాన్యతనిచ్చారు. విదేశీ నిధులపరంగా ఫండ్స్‌సంస్థలు 105.56కోట్ల వాటాలను విక్రయించారు. దేశీయ ఇన్వెస్టర్లు కూడా రూ.281.65 కోట్ల విలువైన వాటాలను విక్రయించినట్లు తేలింది. ఆసియా మార్కెట్లలో సైతం నీరసించిన ధోరణులు కనిపించాయి. ఆసియా ప్రాంతంలో జపాన్‌నిక్కి 0.11 శాతం దిగజారితే షాంఘై కాంపోజిట్ 0.10శాతం హాంకాంగ్ హ్యాంగ్‌సెంగ్ 0.03శాతం క్షీణించాయి. అమెరికా డౌజోన్స్ పారిశ్రామిక సగటు 1.37శాతం దిగజారింది. ప్రధాని మోడీ అధ్యక్షతన ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ లోక్‌సభలో సార్వత్రిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు వెనకడుగు వేశా



యి. రోజుమొత్తం ట్రేడర్లు అమ్మకాలకే ప్రాధాన్యమివ్వడంతో మార్కెట్లు నష్టాలతోనే కదిలాయి. చివరి అర్ధగంటలో అమ్మకాలు తగ్గడంతో కాస్త రికవరీ అయ్యాయి. ట్రేడింగ్ ముగిసే సరికి సెన్సెక్స్ 69పాయింట్ల క్షీణతతో 35,965వద్ద నిలిచింది. ఇక నిఫ్టీ ఒక దశలో 11,000 పాయింట్ల మార్కును పోగొట్టుకున్నప్పటికీ 22 పాయింట్ల నష్టంతో 11,028వద్ద స్థిరపడింది. ఎన్‌ఎస్‌ఇలో ఫార్మా అత్యధికంగా దాదాపు 2శాతం పతనంకాగా, ఎఫ్‌ఎంసిజి, మెటల్ 1.4శాతం చొప్పున క్షీణించాయి. పిఎస్‌యుబ్యాంక్స్ 0.5 శాతం బలపడగా, ప్రైవేట్ బ్యాంక్స్ అదేస్థాయిలో బలహీనపడింది. నిఫ్టీ దిగ్గజాలలో డాక్టర్ రెడ్డీస్, టాటాస్టీల్, యుపిఎల్, హెచ్‌యుఎల్, సిప్లా, లూపిన్, ఐటిహౌసింగ్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, కోల్‌ఇండియా 3.6-2శాతం మధ్య తిరోగమించాయి. అయితే మరోవైపు ఇన్‌ఫ్రాటెల్,కొటక్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఆర్‌ఐఎల్, టాటామోటార్స్, హిండాల్కో, హెచ్‌డిఎఫ్‌సి, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ 2.2-08శాతం మధ్య బలపడ్డాయి. మార్కెట్ల బాటలో చిన్న షేర్లలోనూ అమ్మకాలు తలెత్తడం తో బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ సూచి1.3శాతం, స్మాల్‌క్యాప్ 0.8శాతం చొప్పున క్షీణించాయి. ట్రేడైన మొత్తం షేర్లలో 1731నష్టపోగా, 1091 లాభపడ్డాయి. గడచిన రెండురోజుల్లో ఎఫ్‌పిలు రూ.125 కోట్లను ఇన్వెస్ట్ చేయగా, దేశీయఫండ్స్ దాదాపు రూ.875 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నాయి.

మౌలికరంగానికి బడ్జెట్‌లో పెంపు

మోడీ ప్రణాళికలకు అనుగుణంగా కొత్త బడ్జెట్

ముంబై, జనవరి 31: రోడ్లు, రైల్, ఎనర్జీ, మెటల్స్, మైనింగ్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు జరగాలని మౌలిక రంగం కోరుకుంటోంది. ఇప్పటికే అమలులో ఉన్న ప్రాజెక్టులు, పథకాలకు పెట్టుబడులు సమకూర్చడంలో కూడా తగిన చర్యలు చేపట్టాలన్నది ఈ పరిశ్రమ చేస్తున్న విజ్ఞప్తి. ప్రణాళిక బడ్జెట్‌లో వాటా ప్రకారం చూసుకుంటే ఈ రంగానికి చేస్తున్న కేటాయింపులు ఏటేటా తగ్గుతున్నాయని ఫీడ్‌బ్యాక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ వినాయక్ కోరుతున్నారు. అసెట్ మానిటైజేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాండ్స్, పబ్లిక్ - ప్రైవేట్ పార్ట్నర్‌షిప్, బౌలేటరల్- మల్టీలేటరల్ ఫండింగ్ వంటి వాటిని ప్రోత్సహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.కొత్త ప్రాజెక్టులు చేపట్టడంతో ప్రైవేట్ సెక్టార్ గత కొంతకాలంగా వెనుకంజ వేస్తోంది. ఈ పరిస్థితిలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రత్యేక ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సబ్ సెక్టార్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ శుభమ్ జైన్ అంటున్నారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు టాక్స్ హాలిడేలను పొడిగించడం వంటి ప్రోత్సాహకులను ప్రకటించవచ్చని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులకు పెండింగ్‌లో ఉన్న ట్యాక్సేషన్ సమస్యలను పరిష్కరాలు చూపడం వంటివి చేయవచ్చు. ఈ ఏడాది బడ్జెట్‌లో జిఎస్‌టి ఫ్రేమ్‌వర్క్‌పై కూడా స్పష్టత రావచ్చని సెంబ్‌కార్ప్ సిఇఓ విపుల్ తులి చెబుతున్నారు. విద్యుత్ రంగాన్ని జిఎస్‌టిలోకి తీసుకురావడం ద్వారా పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్లలో ఈ రంగంలో ఉన్న కంపెనీలకు టాక్స్ క్రెడిట్ సదుపాయం కల్పించే అవకాశం ఉన్నాయి. ఈ చర్య చేపడితే బొగ్గుతో పాటు స్పేర్స్ అండ్ సర్వీసెస్ విభాగాలలో పోటీతత్వం మరింతగా పెరుగుతుంది. సోలార్ పవర్ విభాగంలో యాక్సిలరేటెడ్ డిప్రిసియేషన్ అంశాన్ని తిరిగి ప్రవేశపెట్టడం, 25మెగావాట్లలోపు సామర్థ్యంగా ప్రాజెక్టులకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలన ప్రకటించడం వంటివి చేయాలని సుజ్లాన్ ఎనర్జీ ఫౌండర్ తుల్సి తంతి కోరుకున్నాయి. తయారీ ఒగంలో టార్గెట్ అందుకున్న వారికి ఎక్స్‌పోర్ట్ ఆధారిత, ఇంపోర్ట్ ఆధారిత ఇన్సెంటివ్స్ ఇవ్వాలని కోరుతున్నారు. తవ్వకాలు మరింతగా పెరిగేందుకుగాను బడ్జెట్ 2018లో పాలసీ విధానాలు ప్రకటించాలని మెటల్స్ అండ్ మైనింగ్ పరిశ్రమ కోరుతోంది. దేశీయంగా పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేం



దుకు నూతన పాలసీ అవసరమని వారు చెబుతున్నారు. ఇన్‌ఫ్రారంగంలో కేటాయింపులు పెరగనుండడంతో మెటల్స్‌అండ్ మినరల్ రంగంలో డిమాండ్ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం విధిస్తున్న దిగుమతి సుంకం తొలిగిస్తారని అల్యూమినియం పరిశ్రమ ఆశిస్తోంది. కోకింక్ కోల్‌పై విధిస్తున్న 2.5శాతం ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించాలని మెస్కో స్టీల్ చైర్మన్ రీతాసింగ్ అంటున్నారు. భారతీయ స్టీల్ కంపెనీలను ఎన్విరాన్‌మెంటల్ సెస్ నుంచి తొలగించాలని, స్టెయిన్‌లెస్ స్టీల్ స్క్రాప్‌పై విధిస్తున్న ఇంపోర్ట్ డ్యూటీ రద్దు చేయాలని, 62శాతం ఫెర్రస్ కంటెంట్ ఉన్న ఐరన్ ఓర్‌పై ఎక్స్‌పోర్ట్ డ్యూటీ తగ్గించాలని కోరుతున్నారు.

ఫ్లిప్‌కార్ట్‌లో అమెజాన్ వాటా?

బెంగళూరు, జనవరి 31: అంతర్జాతీయ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇప్పటికే భారత్‌లో పెట్టుబడులతో తీవ్ర నష్టాల్లో కూరుకుపోయింది. దీన్ని మరింత హడలెత్తిస్తూ, అమెరికన్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ స్టోర్లు, దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో మెనార్టీ వాటా కొనుగోలు చేయబోతున్నట్లు తెలిసింది. ఫ్లిప్‌కార్ట్‌లో వాల్‌మార్ట్ స్టోర్లు మైనార్టీ వాటా కొనుగోలు చేసేందుకు జరుపుతున్న చర్యలు తుది దశలో ఉన్నాయని ఒక ఆంగ్ల పత్రిక రిపోర్టు చేసింది. 15శాతం నుంచి 20శాతం వాటాను వాల్‌మార్ట్ కొనుగోలు చేయబోతున్నట్లు తెలిసింది. మార్చి వరకు ఈ డీల్ తుది రూపం దాల్చుతుందని రిపోర్టు తెలిపింది. ఈ డీల్‌లో భాగంగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డమెక్‌మిల్లన్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఫ్లిప్‌కార్ట్ బెంగళూరు ఆఫీసును కూడా ఈ వారంలో ప్రారంభంలో సందర్శించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రూమర్లు, ఊహాగానాలపై తాము ఎలాంటి కామెంట్ చేయమని వాల్‌మార్ట్ స్టోర్స్ అధికార ప్రతినిధి రాండీ హార్‌గ్రోవే అన్నారు. మెక్‌మిల్లన్ దేశంలో మూడ యూనిట్లపై సమీక్షించేందుకు వచ్చారని, నగదు, వ్యాపారాల నిర్వహణ, గ్లోబల్ టెక్నాలజీ సెంటర్, గ్లోబల్ సోర్సింగ్ వంటి వాటిపై ఆయన రివ్యూ



చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఫ్లిప్‌కార్ట్ కంపెనీ సైతం దీనిపై స్పందించలేదు. కొంతమంది దీర్ఘకాలిక పెట్టుబడిదారుల ద్వారానిర్వహించే ప్రైమరీ, సెకండరీ సేల్స్ ఈ డీల్‌లో భాగమై ఉండొచ్చని తెలుస్తోంది. గతేడాది ఫ్లిప్‌కార్ట్ పోటీదారి అమెజాన్, హోల్ ఫుడ్స్‌లో 400స్టోర్‌నెట్‌వర్క్‌ను కొనుగోలు చేసింది. భారత్‌లో అమెజాన్‌కు ఫ్లిప్‌కార్ట్ నుంచి తీవ్ర పోటీ ఎదురవుతోంది. వాల్‌మార్ట్‌తో డీల్‌తో ఈ పోటీ మరింత తీవ్రతరం కానుంది.

తెలంగాణలో మోహన్ డయాబెటిక్స్ విస్తరణ

హైదరాబాద్,జనవరి 31: తమిళనాడుకు చెందిన మోహన్ డయాబెటిక్స్ దేశవ్యాప్తంగా తన విస్తరణ ప్రణాళికలను అమలుచేస్తోంది. తెలంగాణలో ఆరవ శాఖగానగరంలోని టోలిచౌకి వద్ద ప్రారంభించింది. దేశంలో ప్రస్తుతం తమకు 37 కేంద్రాలున్నాయని, వీటిలోదక్షిణభారత్‌లోనే 23 శాఖలున్నట్లు మోహన్ డయాబెటిక్స్ వెల్లడించింది. ప్రస్తుతం ఈకేంద్రాల్లో నాలుగులక్షల మందికిపైగా రోగులు చికిత్సకు వచ్చారని, అత్యాధునిక సదుపాయాలున్న ల్యాబ్‌లతో మంచి గుర్తింపుపొందినట్లు వ్యవస్థాపకులు డా.విమోహన్ వెల్లడించారు. ఒక్క తెలంగాణలోనే ఆరుశాఖలను ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. భారత్‌లోని ఆరు మెట్రోపాలిటన్ నగరాల్లో డయాబెటిస్ వ్యాధి ఎక్కువ ఉన్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి అని అందువల్లనే హైదరాబాద్‌కు అత్యంత ప్రాధాన్యతనిచ్చామని డాక్టర్ మోహన్ వెల్లడించారు. టోలిచౌకి అరవింద్‌నగర్ శాఖను సీనియర్ కన్సల్టెంట్ డా.జిఎన్‌శాస్త్రి ప్రారంభించారు.

శాంసంగ్‌లో భారీసంఖ్యలో కొలువులు

బెంగళూరు, జనవరి 31: ప్రముఖ ఎలక్ట్రానిక్ దిగ్గజం శాంసంగ్ భారతీయ ఇంజినీర్లకు శుభవార్త అందించింది. దాదాపు వెయ్యిమంది ఇంజినీర్లను ఏడాది ఎంపిక చేయనున్నామని ప్రకటించింది. టాప్ ఇంజినీరింగ్ కాలేజీల నుంచి వీరిని సెలెక్ట్ చేస్తామని, ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఉన్నతమ ఆర్అండ్‌డి సెంటర్ల కోసం ఈ ఇంజినీర్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపింది. ఆర్టిఫిషియల్



ఇంటిలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మెషీన్ లెర్నింగ్, బయో మెట్రిక్స్, అగ్‌మెంటెడ్ రియాల్టీ, సహజ భాషా సంవిధానం, సిగ్నల్ ప్రాసెసింగ్, కంప్యూటర్ విజన్, మొబైల్ భద్రత, 5జి నెట్‌వర్క్ లాంటి డొమైన్లలో వీరిని నియమించుకుంటుంది. దేశంలో ఉన్న మూడు పరిశోధన, అభివృద్ధి కేంద్రాల కోసం ఈ ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నామని సౌత్ కొరియన్ టెక్ దిగ్గజం బుధవారం ప్రకటించింది. వీరిలో 300 మందిని ఐఐటిల నుంచి నియమించుకుంటామని వెల్లడించింది. అలాగే ఐఐటి, ఎన్‌ఐటి, ఢిల్లీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, పిట్స్ పిలానీ, మణిపాల్ టెక్నాలజీల నుంచి వీరిని ఎంపిక చేసుకుంటామని శాంసంగ్ గ్లోబల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఎండీ బెంగళూరు దీపేష్ షా వెల్లడించారు. ప్రతిభకు పెద్ద పీట వేస్తామన్నారాయన. సాంప్రదాయికంగా కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్, మాథమెటిక్స్ అండ్‌కంప్యూటింగ్, అప్లైడ్ మెషీన్స్ అండ్ స్టాటస్టిక్స్‌లాంటి ఇరతకోర్సుల వారిని కూడా పరిశీలిస్తామని చెప్పింది. కాగా శాంసంగ్‌కు బెంగళూరు, నోయిడా, ఢిల్లీలో ఆర్అండ్‌డి సెంటర్లు ఉన్నాయి.

ఆటోఎక్స్‌పోలో హుండై 18 కొత్త కార్లు

న్యూఢిల్లీ, జనవరి 31: హుండై మోటార్స్ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఎకోఫ్రెండ్లీ వాహనాలను ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శించనున్నట్లు ప్రకటించింది. మొత్తం 15ట్రెండ్‌సెట్టర్ ఉత్పత్తులు తొమ్మిది జోన్లలో ప్రదర్శిస్తామని వెల్లడించింది. మొత్తం 15 కొత్త మోడల్ కార్లను కొత్త టెక్నాలజీలతో కూడిన ఎక్స్‌పీరియన్స్ హుండై పెవిలియన్‌ను ప్రారంభిస్తుంది. ఆటోఎక్స్‌పోలోని మూడవ నంబరు హాలులో కొత్త అధునాతన ఉత్పత్తులను తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించింది. ఎండిసిఇఒ వైకె కూ మాట్లాడుతూ ఈసారి ఆటోఎక్స్‌పోలో తాము ఎక్స్‌పీరియర్స్ హుండై థీమ్‌తోముందుకు వస్తున్న ట్లు తెలిపారు. ఎకోఫ్రెండ్లీజోన్, మొబిలిటీజోన్, రోబోటిక్స్‌జోన్, కోనాజోన్, అవార్డుజోన్, స్పోర్ట్స్ జోన్, కిడ్స్‌జోన్,



రోడ్‌సేఫ్టీజోన్,జైహో జోన్ వంటి ఎక్స్‌పీరియన్స్‌జోన్లు ఏర్పాటుచేసినట్లు వెల్లడించింది. హుండైమోటార్‌కంపెనీకి పూర్తి అనుబంధంగా ఉన్న హుండైమోటార్ ఇండియా దేశంలోనే రెండో తిపెద్ద కార్ల ఉత్పత్తి సంస్థగా నిలిచింది. మొత్తం 12 ఉత్పత్తులను మార్కెట్ చేస్తున్న హుండై కొత్తగా మరో 15 ఉత్పత్తులను అప్‌గ్రేడ్ వెర్షన్లను ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శిస్తున్నది. చెన్నై ప్లాంట్‌లో ఉత్పత్తి మరింత ముందుకు వెళుతోందని వైకెకూ వెల్లడించారు.

ఫోర్డు ఇండియా నుంచి 'ఫ్రీస్టైల్'

న్యూఢిల్లీ,జనవరి 31: ఫోర్డ్ ఇండియా నుంచి అత్యాధునిక ఫీచర్లతో కూడిన కొత్త ఫ్రీస్టైల్ వాహనాన్ని విడుదలచేసింది. ఎస్‌యువి తరహాలో ఉన్న ఈ చిన్నకారు ఫ్రీస్టైల్ 2018 రెండో త్రైమాసికం నుంచి భారత్‌మార్కెట్‌లో విక్రయించనున్నట్లు వెల్లడించింది. ప్రపంచ మార్కెట్ల అన్నింటికంటే ముందుభారత్‌లోనే విడుదలచేస్తామని



ఎస్‌యువి మంచిమార్కెట్ సాధించగలదని అన్నారు. 2013నుంచి 2017 వరకూ మూడురెట్లు అమ్మకాలు పెరిగాయని, కంపాక్ట్ ఎస్‌యువి అమ్మకాల్లో భారత్‌లో 37శాతం పెరిగిందని, మొత్తం వాహనవిక్రయాలు 9శాతం ఉంటే ఫోర్డుకంపాక్ట్ ఎస్‌యువి అధిగమించిందని అన్నారు. వెల్లడించింది. ఫోర్డ్ ఇండియా ప్రెసిడెంట్ ఎండి అనురాగ్ మెహరోత్రా మాట్లాడుతూ తమ విభిన్న పోర్టుఫోలియోలకు అదనంగా ఈకొత్త ఫ్రీస్టైల్ వాహనాన్ని జోడించామని వెల్లడించారు. ఫోర్డ్ ఎకోస్పోర్ట్‌తోపాటు ఫ్రీస్టైల్ కంపాక్ట్ మొదటిసారి కొనుగోలుచేసేవారు ఎక్కువగా యువతమాత్రమే ఉంటారని ఆయన అంచనావేసారు. తమ చిన్నకార్లను అప్‌గ్రేడ్ చేసుకునేవారు ఫోర్డు ఫ్రీస్టైల్‌కు మొగ్గుచూపిస్తారని మెహరోత్రా వెల్లడించారు.

ఎల్అండ్‌టి నికరలాభం 1490 కోట్లు

న్యూఢిల్లీ,జనవరి 31: భారత్‌పారిశ్రామిక దిగ్గజంలార్సెన్ అండ్‌టూబ్రో నికరలాభాల్లో 53శాతం వృద్ధినిసాధించింది. మార్కెట్‌నిపుణుల అంచనాలనుసైతం అధిగమించింది.కొత్త ఆర్డర్లు రావడంతో మౌలికవనరులరంగం, హైడ్రోకార్బన్ విభాగాల్లో మంచి వృద్ధిని నమోదుచేసింది. నికరలాభం మూడోత్రైమాసికంలో 972 కోట్లనుంచి 1490 కోట్ల రూపాయలకు పెరిగింది. మార్కెట్‌నిపుణులు 1463కోట్లుగా అంచనాలువేసారు. రాబడులు సైతం 9.4శాతం వృద్ధిని సాధించి 28,747 కోట్లుగా ఉన్నాయి. అంతర్జాతీయ రాబడులేమొత్తం రాబడుల్లో 35శాతంగా ఉన్నాయి. గ్రూప్‌కు మూడోత్రైమాసికంలో కొత్తగా48,130కోట్ల విలువైన ఆర్డర్లు లభించాయి. గతఏడాదితోపోలిస్తే 38శాతం పెరిగాయి.

నష్టాల్లో జిహెచ్‌సిఎల్

ముంబై, జనవరి 31: హోమ్ టెక్స్‌టైల్స్, ఇన్‌ఆర్గానిక్ కెమికల్‌స తయారీ సంస్థ జిహెచ్‌సిఎల్ ఈ ఏడాది మూడో త్రైమాసికంలో ప్రకటించిన ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశ పరచడంతో ఈ కౌంటర్ బలహీనపడింది. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో ఈషేరు 6శాతం వెనకడుగుతో రూ.304 దిగువకు చేరింది. ఇంట్రాడే కనిష్టాన్నితాకింది. మూడవ త్రైమాసికం అక్టోబర్- డిసెంబరులో జిహెచ్‌సిఎల్ నికర లాభం 12శాతం క్షీణించి



రూ.71కోట్లకు పరిమితమైంది. మొత్తం ఆదాయం మాత్రం 1శాతం పుంజుకుని రూ.718కోట్లకు చేరింది.

4శాతానికి పడిపోయిన మౌలికరంగ వృద్ధి

న్యూఢిల్లీ,జనవరి 31: మౌలికవనరులరంగంలో వృద్ధినాలుగుశాతం తగ్గిందనిప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి. ఏడాదికాలం నాటివృద్ధితో పోలిస్తే డిసెంబరునెలలో తగ్గుముఖం పట్టింది. నవంబరులో వృద్ధి 7.4శాతంగా ఉంది. గత ఏడాది డిసెంబరు నెలలో వృద్ధి 5.6శాతంగా ఉందని కేంద్రం ప్రకటించింది. ఏప్రిల్,డిసెంబరు నెలలమధ్యకాలంలో వార్షిక ఉత్పత్తి వృద్ధి నాలుగుశాతంగా ఉందని వెల్లడించింది. మౌలికవనరుల రంగపరంగా చూస్తే ఎనిమిదిరంగాలున్నాయి. వాటిలో బొగ్గు, ముడిచమురు, విద్యుత్ వాటాలే 40శాతం వరకూ ఉన్నాయి. ఇదిలా ఉండగా దేశఆర్థికవృద్ధి మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 7.1శాతం వృద్ధి ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది అంటే 2016 ఆర్థికసంవత్సరంలో 8.2శాతం



వృద్ధిని సాధించింది. 2017 ఆర్థిక సంవత్సరంలో స్థూల విలువలజోడింపు 6.6శాతం నుంచి 7.1 శాతానికి పెరిగిందని ప్రభుత్వం వెల్లడించింది.

వైద్యనిపుణులకోసం ఇమెడికోస్ యాప్

న్యూఢిల్లీ, జనవరి 31: వైద్యవిద్యార్థులు, వైద్యులు, ఆరోగ్య సంరక్షణ వృత్తినిపుణులు తమవృత్తిపరమైన నెట్‌వర్క్‌ను పెంచుకునేందుకు, తమ విజ్ఞానాన్ని పంచుకునేందుకు వీలు కల్పించేలా ఇమెడికోస్ యాప్ రూపుదిద్దుకుంది. యాపిల్, ఆండ్రాయిడ్ కస్టమర్లకు ఇది అందుబాటులో ఉంటుంది. డిజిటల్ మెడికల్ కమ్యూనిటీని రూపొందించాలన్న కలను నిజం చేసేలా ఇది రూపొందింది. వైద్య విద్య కేంద్రితంగా దేశంల రూపొందిన మొట్టమొదటి మొబైల్ ఆధారిత వేదికఇది. దీని ద్వారా వైద్యులు, వైద్య విద్యార్థులు ఒకరితో ఒకరు ఇంటకార్ట్ కావచ్చు. వైద్య రంగానికి సంబంధించి వివిధ అంశాలపై ఇందులోడిస్కషన్‌ఫోరమ్స్ ఉంటాయి. ఈసందర్భంగా యాప్ రూపకర్త, ఎడ్యుప్రెన్యూనర్, ప్రాక్టీసింగ్ రేడియాలజిస్ట్ సుమేర్ సేథి మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు వైద్య విద్య ఆధారిత కంటెంట్‌ను ఉపయోగించుకునే తీరు తెన్నులను మార్చడం తమ లక్ష్యమన్నారు. తాము సమ్మిళిత అభ్యాసాన్ని అందిస్తున్నామన్నారు. తాము అందిస్తున్న కోర్సులు ఇబుక్స్, మాక్స్ ఎగ్జామ్స్‌కు యాక్సెస్ కల్పించేవిగా ఉంటాయని, నీట్‌సూపర్ స్పెషాలిటీ, యుఎస్‌ఎంఎల్‌ఈ, పిఎల్ఎబి, ఎంఆర్‌సిపి, ఆస్ట్రేలియా, కెనడియన్ పరీక్షలకు సన్నద్ధమయ్యే వైద్య విద్యార్థులకు ఈ యాప్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

మ్యాజిక్‌బ్రిక్స్ రాబడుల్లో వృద్ధి

హైదరాబాద్, జనవరి 31: భారతదేశపు నం.1ప్రాపర్టీ సైట్ మ్యాజిక్‌బ్రిక్స్ 36శాతం క్రమానుగత రెవిన్యూ వృద్ధిని నెలకొల్పడం ద్వారా మూడవ త్రైమాసికంలో పురోగమన ఫలితాన్ని అందించింది. తద్వారా రియల్ఎస్టేట్ పరిశ్రమలో తన ఆధిపత్య స్థానాన్ని సంపాదించుకుంది. త్రైమాసిక రెవిన్యూ రూ.41.1కోట్లతో ఆశ్చర్యపరిచే 11శాతం వృద్ధి నమోదయ్యింది. అన్నిగ్రూపు కంపెనీఆదాయాలను మినహాయించి కేవలం ఆన్‌లైన్ కార్యకలాపాల ద్వారా లభించిన ఆదాయాన్ని మాత్రమే ఈగణాంకాలు సూచిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి త్రైమాసికం సవాళ్లతో కూడుకున్నప్పటికీ, గత రెండు త్రైమాసికాల్లో వ్యాపారంలో గణనీయమైన పురోగతి కనబడడంఎంతోగర్వకారణమని, ట్రాఫిక్‌లిస్టింగ్స్, క్రియాశీలక కస్టమర్లు, సృజనాత్మక కొత్తరెవిన్యూ మార్గాల వంటి బలమైన అంశాల్లో ఈసంవత్సరం జరిపిన సమిష్టి కృషి ఫలితంగా మూడవత్రైమాసికపు రెవిన్యూలలో ఆశావహ అభివృద్ధి నెలకొన్నదని మ్యాజిక్ బ్రిక్స్ సిఇఒ సుధీర్ పాయ్ తెలిపారు.

కొత్త బడ్జెట్‌లో రక్షణ రంగానికి కేటాయింపుల పెంపు!



న్యూఢిల్లీ, జనవరి 31: రక్షణరంగానికి ఈసారి బడ్జెట్‌లో కేటాయింపులు పెరుగుతున్నాయి. దేశ మిలిటరీ సామర్థ్యంపెంపు, ఉత్తరసరిహద్దుల్లో చైనాతో మరింతగా ఎదుర్కొనేందుకు వీలుగా నైపుణ్యాలు, సామగ్రిని పెంచుకోవడంతోపాటు హిందూ మహాసముద్రంలో నదీ జలాల భద్రతపై కూడా దృష్టిసారిస్తోంది. భారత్‌ను ద్రవ్యోల్బణం, కరెన్సీ హెచ్చుతగ్గులు సతాయిస్తున్నా దేశ రక్షణరంగంలో అత్యాధునిక ఆయుధ సంపత్తిని సమకూర్చుకునేందుకు నిధుల కేటాయింపు పెరుగుతుందని అధికారులు కొందరు చెపుతున్నారు. రక్షణరంగ బడ్జెట్ మొత్తంగాచూస్తే దేశ మిలిటరీ సామర్థ్యంపైనే దృష్టిసారిస్తుంది. అలాగే చైనాతో ఉన్న ఉత్తర సరిహద్దుల్లో శక్తిసామర్థ్యాలు పెంపు, హిందూ మహాసముద్రం, అండమాన్ నికోబార్ దీవుల్లో రక్షణ సామర్థ్యం పెంపువంటి వాటిపై దృష్టిపెడుతోంది. ప్రభుత్వ మొత్తం వ్యయంలో రక్షణరంగ మూలధన వ్యయం 28 శాతంగా ఉంటుంది. రక్షణమంత్రిత్వశాఖ ఈసారి బడ్జెట్‌లో మిలిటరీ హార్డ్‌వేర్ పెంపుదలకే ప్రాధాన్యతనిచ్చి రక్షణ కేటాయింపులను పెంచుకోవాలని నిర్ణయించింది. గత బడ్జెట్‌లో చేసిన కేటాయింపుల్లో 90శాతం వరకూ నిధులను వినియోగించుకుంది. 2017-18 బడ్జెట్‌లోకూడా 82.6శాతం నిధులు వినియోగించింది. 1.72 లక్షల కోట్లలో సుమారు 1.42 లక్షల కోట్లను ఖర్చుచేసినట్లు రక్షణ రంగం చెపుతోంది. ఒఆర్ఒపి మంజూరువల్ల మరి కొంత పెరుగుతుందని అంచనా వేసింది. రూ. 78 వేల కోట్లు నుంచి 86 వేల కోట్లకు ఎయిర్‌ఫోర్సుకు కేటాయింపులున్నాయి. కొత్త కొనుగోళ్లకు ఈ కేటాయింపులు వినియోగిస్తారు. 2016-17 బడ్జెట్‌లో కేటాయింపులను ఎయిర్‌ఫోర్స్ పూర్తిస్థాయిలో వినియోగించుకుంది. ఇక భారత నావికాదళంలో యుద్ధ నౌకలను 200కు పెంచాలని చూస్తోంది. కొత్తగా యుద్ధ విమానాల క్యారియర్ నౌకను కూడా కొనుగోలుచేస్తోంది. ఈ నౌక విలువ సుమారు లక్ష కోట్లకు పైగా ఉంటుంది. అయితే కొనుగోళ్లపరంగా రక్షణరంగానికి మొత్తం కేటాయింపుల్లో 29-30 శాతానికి మించి ఖర్చుకు ప్రభుత్వం అంగీకరించే అవకాశంలేదు. అలాగే చైనాతో ఉన్న 3488 కిలోమీటర్ల వాస్తవాధీనరేఖను పటిష్టంచేసే లక్ష్యంతో ఉంది. పాకిస్తాన్ నుంచి ఎలాంటి ముప్పులేకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నది. అలాగే అండమాన్ నికోబార్ దీవుల్లో మిలిటరీ బేస్‌ను పెంచుకునే వ్యూహంతో ఉంది.

మలక్కా దీవులనుంచి నేరుగా దక్షిణచైనా సముద్రంలోకి కలుసుకునే వీలున్నందున అండమాన్‌లో పటిష్టతకు ఎక్కువ ఖర్చు చేస్తోంది. డోక్లామ్ ప్రతిష్టంభనపరంగా చైనా దూకుడును గమనించిన భారత్ ముందు ఉత్తర భారత్ సరిహద్దులపై దృష్టి పెట్టింది. భారత మిలిటరీ ప్రణాళిక వ్యూహకర్తల అంచనాలకుసైతం అందకుండా చైనా డోక్లామ్‌లో దూకుడు ప్రదర్శించిన సంగతి తెలిసిందే.

డబ్బుతో మేఘాలయ ప్రజలను కొనలేరు!

మేఘాలయలో రాహుల్ ఎన్నికల ప్రచారం షురూ



షిల్లాంగ్, జనవరి 31: మేఘాలయ పర్యటనతో ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ తన ఎన్నికల ప్రచారాన్ని షురూచేసినట్లయింది. తమ పార్టీ భిన్న సంస్కృతుల సమ్మేళనమని దేశంలోని అన్ని సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తుందని ఆయన అన్నారు. 27న పోలింగ్ జరగనున్న మేఘాలయలో పార్టీ అధికారాన్ని చేజారకుండా రాహుల్ పటిష్టమైన వ్యూహంతో వస్తున్నారు. మన భాష, గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు గౌరవించుకోవాలని, సంస్కృతి, సాంప్రదాయాలు లేనిదే భాంతీయ జీవనశైలి క్షీణిస్తుందని షిల్లాంగ్‌కు 66 కిలోమీటర్ల దూరంలో జోవాయి పర్యటనలో రాహుల్ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం షిల్లాంగ్‌కు వచ్చిన రాహుల్ పార్టీ నాయకులు కార్యకర్తలతో నేరుగా ముఖాముఖీ నిర్వహించారు. రాష్ట్ర విభిన్న సంస్కృతులకు అనుగుణంగా నిర్వహించిన శాంతికచేరి వేడుకలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం విధించిన గోవధ నిషేధం, మార్కెట్ల నుంచి పశువుల కొనుగోళ్లు, వధించడంపై నిషేధం విధించిన నేపథ్యంలో మేఘాలయ మొత్తంగా గత ఏడాది భారీ చర్చనీయాంశమైంది. బిజెపికి చెందిన ఇద్దరు జిల్లా అధ్యక్షులుసైతం ఈ అంశంపైనే రాజీనామా చేయాల్సి వచ్చింది. బిజెపి హైకమాండ్ నుంచి వచ్చిన హామీల మేరకు కొంతమేర శాంతించారు. మేఘాలయ ప్రజల అలవాట్లు, అభిరుచులపై ఎలాంటి ఆంక్షలు విధించబోమని ప్రకటించింది. ఐతే ఇప్పటికీ ఓ వర్గం ఓటర్లు కేంద్రం హామీపై అనుమానాలనే వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గొడ్డు మాంసం వినియోగంపై నిషేధం విధించే ప్రమాదముందని చెపుతున్నారు. 2011 జనాభా ప్రకారం 86 శాతం మేఘాలయ మొత్తం జనాభా గిరిజన జాతులకు చెందినవారు. వారి ఆహార అలవాట్లలో గొడ్డుమాంసం కీలకంగా ఉంటుంది. కనీసం 75 శాతం వారిలో క్రిస్టియన్లున్నారు. ఎన్నికల వరాలుగా బిజెపిని రాష్ట్రంలోని చర్చిలు, ఇతర ప్రార్ధనా మందిరాలకు రూ.70కోట్లు విడుదల చేయడాన్ని ఎన్నికల జిమ్మిక్కుగా అభివర్ణించారు. 60మంది సభ్యులున్న అసెంబ్లీని బిజెపి ఈ పర్యాయం ఎలాగైనా చేజిక్కించుకోవాలని చూస్తోంది. రాహుల్‌గాంధీ ఇదే అంశంపై మాట్లాడుతూ మేఘాలయ ప్రజలను ఎవరూ డబ్బుతో కొనలేరని అన్నారు. చర్చిలకు నిధులు ఆఫర్ చేయడంపట్ల విస్మయం కలిగిస్తోందని, మేఘాలయ ప్రజలకు, చర్చిలకు భారీనిధులు ముట్టజెప్పి అడ్డదారిలో అధికారంలోనికి రావాలని చూస్తోందని విమర్శించారు. మేఘాలయ ప్రజలను కొనేందుకు ఎంత సొమ్మయినా సరిపోదని, వారికి వెలకట్టలేమని బిజెపి గుర్తుంచుకోవాలని అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఒకటి. మరొక క్రిస్టియన్ రాష్ట్రం మిజోరామ్ కూడా ఈ ఏడాదే ఎన్నికలకు వస్తోంది. ఈశాన్య ప్రాంతంలో రెండు రాష్ట్రాలు అధికారంకోసం కొట్టుమిట్టాడుతున్నాయి.

ఇటీవలే కాంగ్రెస్ ఏడుగురు ఎమ్మెల్యే లను చేజార్చుకున్నది. వీరిలో ఐదుగురు నేషనల్ పీపుల్స్ పార్టీకి వెళ్లిపోయారు. మరొకరు బిజెపికి మరొకరు ప్రాంతీయ కూటమికి వెళ్లారు. కొందరు నాయకులు, ఎమ్మెల్యేలను బిజెపి, ఎన్‌పిపి ప్రలోభాలకు గురిచేస్తోందని, ఈ ప్రభావం ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుపై ఎలాంటి ఛాయలు చూపించబోదని అన్నారు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగస్వామి పార్టీగా ఉన్న బిజెపికి మణిపూర్‌లో మిత్రపక్షంగా కూడా కొనసాగుతోంది. ఎన్‌పిపి కూడా మేఘాలయ ఎన్నికల్లో పోటీచేయాలని ఒంటరి పోరుకే తాము సిద్ధమని కూడా ప్రకటించింది. అయితే ఎన్నికల్లో కాషాయం పార్టీపరంగా పొత్తు కుదర్చుకునేందుకు తలుపులు తెరిచే ఉంచింది.

ఒకే కార్యక్రమంలో సుప్రీం చీఫ్‌తో ఇద్దరు సీనియర్ జడ్జిలు

నిరసన తెలిపిన నలుగురిలో ఇద్దరు హాజరు



న్యూఢిల్లీ, జనవరి 31: సుప్రీం ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రాపై నలుగురు సీనియర్ జడ్జిలు తమ నిరసనను బహిరంగంగా వ్యక్తం చేసిన పక్షంరోజుల తర్వాత నలుగురిలో ఇద్దరు న్యాయమూర్తులు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో కలుసుకున్నారు. జస్టిస్ మదన్ బి లోకూర్, జస్టిస్ కురియన్ జోసెఫ్‌లు మొదటిసారిగాప్రజల్లోనికివచ్చారు. జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్‌యుయు లలిత్‌లు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ టైమ్స్ ఒక నెలవారి జర్నల్ ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. అయితే జాస్తి చలమేశ్వర్,జస్టిస్ రంజన్‌గగోయ్‌లుమాత్రం ఈ కార్యక్రమానికిరాలేదు. సుప్రీంకోర్టుబార్ అసోసియేషన్ జర్నల్ వెలువరించడం ముదావహమని అన్నారు. నాగరికత ఉన్నంతకాలం ప్రపంచంలో పుస్తకాలేమనకు మంచి మిత్రులని అన్నారు. పుస్తకపరిజ్ఞానం పెంచుకునేందుకు తాను ఎంతో ఇష్టపడతానని చీఫ్‌జస్టిస్ వెల్లడించారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి రవిశంకర్‌ప్రసాద్ మాట్లాడుతూ లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంపై జాతీయస్థాయిలో చర్చజరగాలని కోరారు. ఖర్చును ఆదాచేసేందుకు రక్షణ రంగ సిబ్బందిపై ఒత్తిడిని తగ్గించేందుకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడమేమేలని అన్నారు. సుప్రీంకోర్టు బార్‌అసోసియేషన్ వంటి సంఘాలుఇలాంటి మౌలిక అంశాలపైచర్చజరపాలనికోరారు. బహుళవిధాల ఎన్నికలు పరిపాలనకు అవరోధాలు తెస్తాయని అన్నారు. సంక్షేమ పథకాలపరంగా నియమావళి అమలువల్ల ప్రజలకు చేరువ కాకుండాపోతున్నాయన్నారు. తాను ఏరాజకీయ పార్టీనుద్దేశించి వ్యాఖ్యానించబోనని ఇపుడే రెండు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుపుకున్నామని, నెలన్నరరోజులలోపే త్రిపుర, మేఘాలయలో జరుగుతున్నాయని, ఆ తర్వాత కర్నాటకలో జరుగుతాయని అన్నారు. ఈ అంశంపై జాతీయ స్థాయిలో చర్చ నిర్వహించేందుకు అన్ని పార్టీలు, అన్ని సంఘాల ఎముందుకురావాలని అన్నారు.

మానవతా దృక్పథంతో రోహింగ్యా సమస్య పరిశీలించండి

- మార్చి7వ తేదీలోపు కేంద్రం స్పందించాలి - రోహింగ్యాలపై న్యాయవాదుల విజ్ఞప్తిపై సుప్రీం వెల్లడి



న్యూఢిల్లీ, జనవరి 31: భారత్ శరణార్థులకు రాజధానిగా మారాలని ప్రభుత్వం కోరుకోవడంలేదని కేంద్రం సుప్రీం కోర్టుకు స్పష్టంచేసింది. రోహింగ్యా శరణార్థులను దేశంలోకి రానీయకుండా సరిహద్దు భద్రతాదళాలు మిర్చి పౌడర్, నట్‌గ్రేనేడ్‌లతో అడ్డుకుంటున్నాయని వచ్చిన పిటిషన్‌పై సుప్రీం కేంద్రాన్ని వివరణ కోరింది. దీనిపై కేంద్రం స్పందిస్తూ మైన్మార్‌నుంచి వస్తున్న రోహింగ్యాలతోపాటే కాదు ఇకపై ఇతరదేశాలనుంచి కూడా శరణార్థులు లెక్కకు మించిన సంఖ్యలో వస్తారని, భారత్ శరణార్థుల రాజధానిగా మారాలని కోరుకోవడంలేదని కేంద్రం స్పందించింది. మైన్మార్‌లో నెలకొన్న కల్లోలంతో రోహింగ్యా ముస్లింలు బంగ్లా సరిహద్దుల్లోకి జొరబడుతున్న ముస్లింలపై మిర్చిస్ప్రే, స్టన్‌గ్రేనేడ్‌లతో దాడులుచేస్తూ అడ్డుకుంటున్నారని, దీనివల్ల వారికి జీవించే హక్కునుకోల్పోతున్నారని ముస్లింలన్యాయవాదులు వాదించారు. చీఫ్‌జస్టిస్ దీపక్‌మిశ్రా అధ్యక్షతన ఉన్న బెంచ్‌కు అదనపు సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా ప్రభుత్వ నిర్ణయాన్ని నివేదించారు. అయితేప్రభుత్వం వీరిని అనుమతించేక్రమంలో చర్చలు జరిపి నిర్ణయం ప్రకటిస్తుందని, అయితే ఇప్పటికిప్పుడు ప్రకటించలేదని అన్నారు. అలాగే ఈ విషయంలో కోర్టు జోక్యంచేసుకోవాల్సిన అవసరంలేదని అన్నారు. శరణార్థులు లేవనెత్తిన అంశాలపై మెహతా స్పందించేందుకు వ్యవధి అవసరమని అన్నారు. న్యాయవాదిప్రశాంత్‌భూషన్ శరణార్థుల తరపున వాదించారు. మార్చి 7లోపు ప్రభుత్వం తన స్పందన తెలియజేయాలని సుప్రీం స్పష్టం చేసింది. సొలిసిటర్ జనరల్ మెహతా మాటాడుతూ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగానే రోహింగ్యాల సమస్యకు నిర్ణయం ప్రకటిస్తుందని, ఇందులో ఎలాంటి వివక్ష లేదన్నారు. భారత్‌కు ఉన్న అంతర్జాతీయ, మానవతా దృక్పథవైఖరిపరంగా రోహింగ్యాలను భారత్‌లోకి అనుమతించాలని కోరారు. భారత్‌లోని శరణార్థిశిబిరాల్లో ఉన్న రోహింగ్యాలు అత్యంత దయనీయపరిస్థితుల్లో దుర్భర దారిద్ర్యంలో మగ్గుతున్నారన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలకు అనుమతిలేదని అన్నారు. భూషణ్ విజ్ఞప్తిని పురస్కరించుకుని జస్టిస్ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ కోర్టు ఇదే విషయమై స్పందిస్తుందని, ఐతే భారత్‌లోని న్యాయప్రామాణాలను పరిగణనలోనికి తీసుకుని పనిచేస్తుందన్నారు. ఇప్పటికే భారత్ గడ్డపై నివసిస్తున్న శరణార్థులతోపాటు భారత్‌లోనికి రావాలనుకుంటున్న వారిపై కూడా హేతుబద్ధమైన ప్రకటనచేస్తుందని అన్నారు. శరణార్థినని సరిహద్దులోకి వచ్చినవెంటనే అనుమతించలేమని, వారిని పూర్తిస్థాయిలో విచారణచేయాల్సి ఉంటుందని, ఇప్పటికే అనేక హైకోర్టులు శరణార్థినిర్వచనంపై తమ వాదనలను స్తంభింపచేశాయని అన్నారు. ప్రభుత్వం దౌత్యపరంగాముందుకు వెళ్లనివ్వాలని సుప్రీం కోర్టు కూడా తనపరిధిలో తానుచేస్తుందని అన్నారు. సీనియర్ న్యాయవాది అశ్వనీకుమార్ మాట్లాడుతూ శరణార్థులను తిరిగి మృత్యుకోరల్లోకి పంపించలేమని, సరిహద్దులో వారిని అనుమతించాలని అన్నారు. వారికి జీవించే హక్కులను హరించివేయకూడదని సుప్రీంకోర్టు కూడా వెంటనే జోక్యంచేసుకుని వారికి జీవించే అవకాశం కల్పించాలని కోరారు.సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణియన్ జాతీయ మానవహక్కులసంస్థ తరపున మాట్లాడుతూ ఈ అంశాన్ని దౌత్యపరంగా మాత్రమే పరిష్కరించగలమని అన్నారు. దేశశ్రేయస్సు, మానవతా దృక్పథాలు రెండింటినీ సమన్వయం చేస్తూ శరణార్థులకు న్యాయంచేయాల్సి ఉంటుందని సుప్రీం పేర్కొన్నది. రోహింగ్యా ముస్లింలలో కొందరు దాఖలుచేసిన పిటిషన్లపై సుప్రీం విచారణ చేపట్టింది. 40వేల మంది రోహింగ్యాలను వెనక్కు పంపించడంపై వారంతా పిటిషన్లు దాఖలుచేసారు.

తొగాడియా మరో 38మందిపై హత్యాయత్నం కేసు కొట్టివేత

అహ్మదాబాద్, జనవరి 31: విహెచ్‌పినేత ప్రవీణ్ తొగాడియా మరో 38మందిపై నమోదు చేసిన హత్యా ప్రయత్నం కేసులో అందరికీ విముక్తి లభించింది. గుజరాత్ ప్రభుత్వం ఈకేసును ఉపసంహరించుకుంటున్నట్లు తెలపడంతో స్థానిక కోర్టు విహెచ్‌పినేతతోపాటు మొత్తం 38 మందిని కూడా విడుదలచేసింది. 1996లో ఈ కేసు నమోదైంది. సర్దార్‌పటేల్ స్టేడియంలో 1996 మే 20న జరిగిన సంఘటనకు సంబంధించి నమోదైంది. అప్పటి బిజెపిసభ్యులు శంకర్‌సింగ్ వాఘేలా అప్పటి సిఎం కేశూభాయ్ పటేల్‌పై ధ్వజమెత్తారు. కేశూభాయ్ విధేయులు సీనియర్ బిజెపినేత ఆత్మారామ్ పటేల్‌పైదాడిచేసారు. ఆత్మారామ్ వాస్తవానికి వాఘేలాకు అత్యంత విధేయునిగా కొనసాగారు. దాడిలో దుండగులు ఆత్మారామ్‌దుస్తులనుసైతం చింపివేసారు. ఈసంఘటనతో బిజెపిలో ఉన్న అంతఃకలహాలు ఒక్కసారిగా బైటపడ్డాయి. తదనంతరం వాఘేలా బిజెపినుంచిబైటికి వచ్చి తన సొంత రాష్ట్రీయ జనతాపార్టీని స్థాపించారు. అదేకేసులో అహ్మదాబాద్ మెట్రోపాలిటన్‌కోర్టు తొగాడియా మరో 38మందికి నాన్‌బెయిలబుల్ వారంట్లు జారీచేసింది. బిజెపిఎమ్మెల్యే దాస్‌క్రోయ్‌బాబు జమ్నాన దాస్ పటేల్‌కుసైతం సమన్లు జారీచేసింది. వీరంతా కోర్టుకు హాజరుకావడంలేదన్నఅభియోగాలుఎదురయ్యాయి. ఐతే తొగాడియా మాట్లాడుతూ పోలీసులు తనకు ఎప్పుడూ సమన్లుజారీచేయాలేదన్నారు. ఇక అహ్మదాబాద్ కేసుకు సంబంధించి ప్రభుత్వ ప్లీడరు ఈకేసును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని నిర్ణయించిందని, కేసును విచారించేందుకు సుముఖంగాలేదన్నారు. మేజిస్ట్రేట్ ఈకేసును ఉపసంహరించాలన్న విజ్ఞప్తిపై మొత్తం 39మంది నిందితులపై కేసు కొట్టివేసారు.

పాలస్తీనా దౌత్య అధికారులకు

భారత్ శిక్షణ



న్యూఢిల్లీ, జనవరి 31: పాలస్తీనా దౌత్యవేత్తలకు భారతీయ నిధులు, అధికారుల సౌజన్యంతో శిక్షణనిచ్చేందుకు భారత్‌పరంగా ఒక శిక్షణా కేంద్రాన్ని పాలస్తీనాలో ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరి 9న నిర్వహించనున్న మొదటి పర్యటనలో ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తారని అంచనా. ఈకేంద్రం శిక్షణ కార్యక్రమాలకు భారత్ 4.5 మిలియన్ డాలర్లనుసైతం అందించింది. వృత్తి నైపుణ్యం, సామర్థ్యం పెంపుపరంగా భారత్ పాలస్తీనాకు సంపూర్ణ సహకారం అందిస్తుందని, భారత్ పాలస్తీనా పరస్పర సహకారానికి ఇదొక నిదర్శనమని విదేశాంగ అధికారులు చెపుతున్నారు. ఇజ్రాయెల్‌లో మోడీ పర్యటించిన ఆరునెలల తర్వాత పాలస్తీన పర్యటకు మొదటిసారిగా వెళుతున్నారు. అలాగే వ్యవసాయరంగంలో సహకారం, నైపుణ్యం సామర్థ్యం పెంపువంటి వాటితోపాటు కొన్ని ఉపకార వేతనాలనుసైతం ప్రకటించనున్నది. మోడీ తన పర్యటనలో వీటిని ప్రకటిస్తారని అంచనా. ప్రధాని మోడీ ఫిబ్రవరి 9 నుంచి 12 వరకూ పాలస్తీనా, యుఎఇ, ఒమన్ దేశాల్లో పర్యటించనున్నారు. పాలస్తీనా పర్యటనలో ప్రధాన మంత్రి ఆ దేశ అధ్యక్షుడు మొహ్మద్ అబ్బాస్‌తో చర్చలు జరుపుతారు. గడచిన మే నెలలోనే అబ్బాస్ భారత్ పర్యటించారు. పాలస్తీనా విముక్తిపోరాటం తర్వాత ఏర్పడినప్రత్యేకదేశం ప్రత్యేకప్రతిపత్తిపరంగా భారత్ అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత్ పర్యటన జరిగిన తర్వాత నెల రోజులలోపే మోడీ పాలస్తీనాలో పర్యటనకు వెళ్లి అక్కడ కొన్ని గంటలపాటు చర్చలు జరుపుతారని తేలింది. ఐక్యరాజ్యసమితిలో జెరూసలెం హోదాపై ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా భారత్ ఓటువేసింది. విజయ్ నెతన్యాహు చర్చల తర్వాత విదేశాంగశాఖ కార్యదర్శి విజయ్ గోఖలే మాట్లాడుతూ రెండు వైపులా అంగీకరిస్తే ఒక్క అంశంపైనే కాకుండా అనేక రంగాలపరంగా రెండు దేశాలమధ్య సంబంధాలు మరింత పెరుగుతాయన్నారు. పరస్పరం చర్చలద్వారానే మైత్రీబంధం మరింతపెంచుకోవాలని ఆయన అన్నారు. మోడీ పర్యటనలో ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా భారత్ ఓటుపై పాలస్తీనా పర్యటనల్లో చర్చకు వస్తుందా అన్న అంశంపై ఆయన సమాధానం దాటవేసారు.

రెండు నెలల్లోపు హైకోర్టు నిర్ణయం ప్రకటించాలి

కార్తి చిదంబరానికి లుక్‌ఔట్ నోటీసులపై సుప్రీం



న్యూఢిల్లీ, జనవరి 31: అవినీతి కేసులో కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం తనయుడు కార్తి చిదంబరానికి జారీచేసిన రెండు లుక్‌ఔట్ సర్క్యులర్లపై తీసుకున్నచర్యల వివరాలను వెల్లడించాలని సుప్రీంకోర్టు చెన్నై హైకోర్టును కోరింది. ఈ రెండు పిటిషన్లపై హైకోర్టు నిర్ణయం తీసుకోవాలని వెల్లడించింది. చీఫ్‌జస్టిస్ దీపక్ మిశ్రా అధ్యక్షతన ఉన్న బెంచ్ ఈ లుక్ ఔట్ సర్క్యులర్లపై మాట్లాడుతూ జూన్ 16, జులై 28న గత ఏడాదిలోనే జారీ అయ్యాయని అందరు నిందితులుగా పేర్కొన్న వారికి ఈ సర్క్యులర్లు జారీ అయ్యాయని ఇప్పటికీ అవి అమలులోనే ఉన్నాయని మద్రాస్ హైకోర్టు వీటిపై తన నిర్ణయం ప్రకటించాలని సూచించింది. జస్టిస్ ఎఎం ఖాన్విల్కర్, డివై చంద్రచూడ్‌తో కూడిన ఈ బెంచ్ తన ఉత్తర్వులు వెల్లడిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన ఉన్న డివిజన్ బెంచ్ వీటిపై నిర్ణయం ప్రకటించాలని జనవరి 31 నుంచి రెండు నెలల్లోపు తన నిర్ణయం వెలువరించాలని కోరింది. అదనపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇబిఐ తరపున వాదిస్తున్నారు. సిబిఐపరంగా మద్రాసు హైకోర్టుకు లుక్‌ఔట్ సర్క్యులర్లపై విచారణ చేసే అధికారాల పరిధి లేదని వెల్లడించారు. అయితే సుప్రీం బెంచ్ హైకోర్టుకు అధికారాలున్నాయని స్పష్టంచేసింది. హైకోర్టులు డివిజన్‌బెంచ్‌లు విదేశాలకు వెళ్లాలన్న నిందితుల అభ్యర్ధనలను పరిశీలించే అధికారం ఉందని వెల్లడించింది. ఈకేసుకు సంబంధించి ఎంతవరకూ వాస్తవం ఉన్నదన్న అంశంపై స్పందించబోమని అయితే మద్రాసు హైకోర్టు స్వతంత్రంగా విచారించాలని సూచించింది. అంతకుముందు సింగిల్‌బెంచ్ జడ్జి లుక్‌ఔట్ సర్క్యులర్ జారీపై స్టేఉత్తర్వులు జారీచేసారు. ఐఎన్‌ఎక్స్ మీడియా కేసులో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మంజూరుకుసంబంధించి ముడుపులు అందుకున్నారన్న అభియోగాలు వెల్లడయ్యాయి. ఐఎన్‌ఎక్స్ మీడియాకు విదేశ నిధుల రాకకు సంబంధించి ముడుపులు అందాయని కార్తీ తండ్రి చిదంబరం కేంద్ర మంత్రిగా ఉన్న కాలంలోనే 2007లో రూ.305 కోట్లు పెట్టుబడులకు సంబంధించి కార్తీకి ముడుపులు అందాయన్న అభియోగాలను సిబిఐ నమోదచేసింది. సిబిఐ అప్పీలును సుప్రీంకోర్టు అనుమతించి హైకోర్టు స్టేఉత్తర్వులపై ఆంక్షలు విధించింది. సుప్రీంకోర్టు ఆ తర్వాత ఎఫ్ఐఆర్ రిజిస్టరు చేయడానికి సంబంధించి దాఖలైన రెండు పిటిషన్లపై తన నిర్ణయాన్ని వాయిదా వేసింది.

తమిళనాడులో కొనసాగుతున్న

బహిష్కరణల పర్వం

123 మంది పార్టీ నేతల బహిష్కరణ



చెన్నై, జనవరి 31: రాష్ట్రంలోని అధికారపార్టీ ఎఐఎడిఎంకె పరంగా కొనసాగుతున్న బహిష్కరణల పర్వం బుధవారం కూడా కొనసాగింది. తిరుచిరాపల్లి, ఈరోడ్, వెల్లూరు, రామనాధపురం పార్టీ యూనిట్లనుంచి మొత్తం 123 మంది పార్టీ కార్యకర్తలు, నాయకులను బహిష్కరించారు. పార్టీని అగౌరవపరిచేవిధంగా పార్టీ ప్రాథమిక సూత్రాలను సైతం ఉల్లంఘించారని పార్టీ సమన్వయకులు ఒపిఎస్, కెపిఎస్ వెల్లడించారు. ఈ జాబితాలో తిరచిరాపల్లి గ్రామీణయూనిట్ 106 మంది బహిష్కరణకు గురై అత్యధిక సంఖ్యలో ఉన్నారు. మిగిలినవారు వెల్లురు వెస్ట్, ఈరోడ్ గ్రామీణం, రామనాధపురం జిల్లాలకు చెందినవారున్నారు. పార్టీ విధానాలకు వ్యతిరేకంగాను, సిద్ధాంతాలకు ప్రతికూలంగా పనిచేసారని, దీనివల్ల పార్టీకి అప్రదిష్టను ఆపాదించారని పన్నీర్‌సెల్వం, పళనిస్వామిలు వెల్లడించారు. అన్ని ప్రస్తుత పోస్టులనుంచి వారిని బహిష్కరించామని ఇరువురుప్రకటించారు. పార్టీ నాయకులు ఎవ్వరూ వీరితో సన్నిహితసంబంధాలు పెట్టుకోవద్దని వెల్లడించారు. గత ఏడాది ఆగస్టులో రెండువర్గాలు విలీనం అయిన తర్వాత శశికళ మేనల్లుడు టిటివి దినకరన్‌ను పార్టీనుంచి తొలగించడం, ఆపై డిసెంబరు 21వ తేదీ జరిగిన ఆర్‌కెనగర్ ఉప ఎన్నికలో దినకరన్ గెలవడంతో పార్టీ సమీకరణలు శరవేగంగా మారాయి. అప్పటినుంచి ఉపఎన్నికల ఫలితాల ఆధారంగా పార్టీకివ్యతిరేకంగా పనిచేసినవారు, పార్టీలో ఉంటూనే ప్రత్యర్థి దినకరన్‌కు మద్దతునిచ్చినవారిపై అధికారపక్షం చర్యలు తీసుకుంటూవస్తోంది. మంగళవారం కోయంబత్తూరు లోక్‌సభ ఎంపి నాగరాజన్‌ను పార్టీ కీలకపదవి నుంచి తప్పించింది. మరో 150 మంది క్రియాశీలక నేతలు,కార్యకర్తలను కాంచీపురం జిల్లాలో బహిష్కరించింది.

ఉపాధిహామీ పథకం ప్రపంచంలోనే గొప్పది

తెలంగాణ రాష్ట్రానికి రూ. 2,233 కోట్ల కేటాయింపు

ఉపాధిహామీ పథకం జాతీయ సంయుక్త కార్యదర్శి అప్రజిత్ సారంగి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31,ప్రభాతవార్త : జాతీయ ఉపాధిహామీ పథకం దేశంలోనే గొప్ప పథకమని ఈ పథకం ద్వారా అన్ని రాష్ట్రాల్లో ఎంతో మంది లాభపడుతున్నారని వివిధ శాఖల అధికారులు ఉపాధిహామీ పథకం ద్వార పనుల కల్పిస్తే మంచిఫలితాలు వస్తాయని ఉపాధిహామీ పథకం జాయింట్ సెకరెటరీ అప్రజిత సారంగి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట, మోమిన్‌పేట మండలాల్లో పర్యాటించి ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించారు. ఉపాధిహామీ పథకాన్ని పరిశీలించేందుకు విదేశాల నుంచి ప్రతినిధులు వచ్చి పరిశీలించి వెలుతుంటారు. ఇప్పటి వరకు నేను 24 రాష్ట్రాల్లో ఉపాధిహామీ పనుల పనితీరును పరిశీలించానని తెలిపారు. తెలంగాణలోని నవాబుపే, మోమిన్‌పేలలో పరిశీలంచామని వాటర్‌షెడ్ ద్వారా నిర్వహించిన పనులు చాల బాగున్నాయన్నారు. ఉపాధిహామీద్వారా పాంవ్ ఫండ్, రాతికట్టల నిర్మాణాలు, పొలాలు లేవలింగ్ పనులు చాలబాగున్నాయన్నారు. తెలంగాణలో ఉపాధిహామీలో పనిచేసే ప్రతి జాబ్‌కోర్డు ధారులని అకౌంట్‌కు అధార్‌లింక్ చేయడం చాలబా గుందన్నారు. పనులు జరిగిన వెంటనే మెజర్మెంట్ చేస్తే కూలీలను డబ్బు త్వరగా వస్తుందని ప్రతి వారంలో జరిగిన పనిని మెజర్మెంట్‌చేసేల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



వికారాబాద్ హరితరిసోర్ట్స్‌లో ఉపాధిహామీ పథకం సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ సెక్రెటరీ అప్రజిత్ సారంగి

దేశంలోని రాష్ట్రాల 5వేలకోట్ల వాటతో కలిసి మొత్తం 60 వేలకోట్లతో ఉపాధిహామీ పథకం కొనసాగుతుందని తెలిపారు. ఆర్టికల్చర్, వ్యవసాయ, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులు ఉపాధిహామతో కలిసి పనిచేయం ద్వారా కూలీలకు మంచి లాభం వస్తుందని వారి పనిదినాలు కూడా ఎక్కువ చేసుకొని అభివృద్ది చెందేందుకు వీలుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 2,223 కోట్లు కేటాయించామని తెలిపారు. దేశంలోని రాజస్థాన్ రాష్ట్రంలో ఉపాధిహామీ పథకం ద్వారా ఒక కుటుంబం సంవత్సరానికి రూ. 3 లక్షలు సంపాదిస్తున్నారని ఈ పథకానికి అన్ని రాష్ట్రాల నుంచి మంచి సమన్వయం ఉందన్నారు. పథకాన్ని మరింత అభివృద్ది చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తుందని గ్రామీణ ప్రాతాల్లో రైతులు, కూలీలు అభివృద్ది చెందుకు ఉపాధిహామీ పథకంల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉపాదిహామి బోర్డులు అందరికి కనిపించేల గ్రామాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధిహామీ పథకంతో నిరుపేదలకు ఎంతో లాభం చేకూతుందని దేశంలోని ఏ రాష్ట్రంలో చూసి మంచి ఫలితాలు వస్తున్నాయని ఉపాధిహామద్వారా మరిన్ని అవకాశాలు కల్పించి కూలీలు ఆర్థికంగ ఎదిగేందుకు అవకాశాలు కల్పిస్తా మన్నారు. కూలీలు పనులు చేసిన వెంటనే ప్రతి వారం రికార్డులు పనులు పూర్తిచేసి పంపిస్తే వారికి సకాలంలో కూలీడబ్బులు అందు తాయన్నారు.

గురువారం సిద్దిపేట, కామారెడ్డిల్లో పర్యటన అనంతరం హైద్రాబాద్‌లో సమీక్షసమావేశం నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీఆర్డీ కమీషనర్ నీతకుమారి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సయ్యద్ ఒమర్‌జలీల్, ఉపాధిహామీ పథకం డైరెక్టర్ ఆర్.పి సింగ్, అసిస్టెంట్ కమీషనర్ మోటి రామ్, ఆర్థికశాఖ అధికారి అన్వేష్‌కుమార్, ప్రో గ్రామ్ అధికారులు జితెందర్ ఆనంద్, అనిల్ కుమార్, రాహుల్ దేష్‌పతి, సైదులు, జిల్లా అధికారులు, జిల్లాలోని మండలాల ఎంపీడీఓలు, మండల అధికారులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలను ఓడిద్దాం

శక్తిశ్రీ జగద్గురు భగవతి మహారాజ్ స్వామీజీ



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న శక్తి శ్రీ జగద్గురు భగవతీ మహారాజ్ స్వామీజీ

జనవరి 31,ప్రభాతవార్త : ఖగోళంలో జరిగే కమనీయమైన దృశ్యాలను నిర్భయంగా వీక్షించవచ్చని,గ్రహణ సమయంలో మానవ జీవికి ఎలాంటి దోషాలు ఉండవని,ఇలాంటి మూఢనమ్మకాలను ఓడిద్దాం అని, మనుషులను గెలి పిద్దాం అంటూ శక్తిశ్రీ జగద్గురు భగవతి మహా రాజ్ స్వామీజీ పిలుపు నిచ్చారు. బుధవారం సికింద్రాబాద్ యాత్రి నివాస్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గ్రహణాల వల్ల ప్రజలకు ఎలాంటి దోషాలు ఉండవని వాటిని మధురమైన అనుభూతిగా వీక్షించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి విషయాలను ప్రజలకు నేరుగా వివరించి వారిలో అవగాహన కల్పించేందుకు స్వామీజీలు ముందుకు రావాలంటూ భగవతి మహారాజ్ స్వామీజీ పిలుపు నిచ్చారు.గ్రహణాలు అనేవి విజ్ఞాన వింతలని, ఇలాంటి వింతలను భావి తరాలకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. రాత్రి పగలు ఎలాగో, ఏగ్రహణమైనా అంతేనని ఆయన వెల్లడించారు.జంబూ ద్వీప శక్తి పీఠం ఆధ్యాత్మిక సమానత్వం సబ్బండ వర్గాల సంప్రదాయ వేదిక అని ఆయన అన్నారు. గ్రహణాల పేరిట కొందరు భయాందోళణలకు గురిచేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టి స్తున్నారని, దోషాలు తొలగి పోవాలంటే దాన ధర్మాలు చేయాలని, అవి కూడా బంగారు, వెండి వాటిని దానం చేయాలంటూ మభ్యపెడుతూ వారినుంచి అందినంత దండు కునేందుకేనని, ఇలాంటి చర్యలను తాము వ్యతిరే కిస్తున్నామని ఆయన ఆక్షేపించారు.భావి తరాల వారికి మూఢ నమ్మకాలనుంచి దూరంగా ఉంచాలని వారికి విజ్ఞానాన్ని పంచాలని ఆయన సూచించారు.తాము తమ తల్లి దండ్రులను పూజిస్తామని, తమ ఆలయాలు అన్ని తెరచే ఉంటాయని ఆయన వెల్ల డించారు.కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం కొన్ని భయాలను ప్రజలకు బూచిగా చూపి ఆ ముసుగులో వారికి కావాల్సినవి పొందుతు న్నారంటూ ఆయన ఆరోపించారు.ఖగోళ శాస్త్రంలో విశ్వంలో జరిగే వింతల వలన మానవ జాతికి ఎప్పుడూ ప్రమాదం వాటిల్లదని అన్నారు. సూర్య, చంద్ర గ్రహణాల వలన ఎవరికి ఎలాంటి నష్టం వాటిల్లదని చెప్పారు.భూమిపైన మానవ జాతి అంతా సమానమని, కేవలం నాలుగు రాశుల వారికే దోషాలు ఎలా వస్తాయని, స్వామీజీ ప్రశ్నించారు.గ్రహణాల సమయంలో దేవాలయాలను మూసివేయాల్సిన అవసరం లేదన్నారు. విద్వేషాలు పెంచే వారితోనే సమాజంలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఈ విషయాన్ని విద్యా వంతులు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మూఢ నమ్మకాలనుంచి భావితరాలను విముక్తులను చేయడంలో విజ్ఞానులు, మేధావులు పాలు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్వామీజీ అభిప్రాయపడ్డారు.

బ్రిటన్ లోనూ కఠినంగా వీసా నిబంధనలు?

600 మంది భారతీయులు డౌన్‌స్ట్రీట్‌లో నిరసన



లండన్,జనవరి31,ప్రభాతవార్త ఇటీవల అమెరికా వీసా నిబంధనలను కఠినతరం చేసి భారతీలయ టెక్కీలకు ఇబ్బందులను సృష్టించింది. వేలమంది ఇప్పటికే ఇంటి బాట పట్టారు. వేలాది మంది అమెరికా వెళ్లేందుకు ఇప్పుడు వెనకాడుతున్నారు. తాజాగా బ్రిటన్ కూడా వీసా నిబంధనల పేరుతో భారతీయులను వెనక్కి పంపిస్తోంది. గత కొన్ని ఏళ్లుగా బ్రిటన్‌లో ఉంటూ పర్మెనెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకున్న భారతీయ డాక్టర్లను, ఇంజనీర్లను,ఐటి నిపుణలను ఆదాయపన్ను రిటుర్నులో తప్పులు ఉన్నాయంటూ పర్మెనెంట్ వీసా ఇచ్చేందుకు బ్రిటన్ ప్రభుత్వ అధికారులు నిరాకరిస్తున్నారు. దీంతో వారందరూ భారత్‌కు వెనక్కి రావాల్సి వస్తోంది. ప్రభుత్వ అధికారుల తీరుకు నిరసనగా బుధవారం సుమారు 600 భారతీయ నిపుణులు లండన్‌లోని డౌన్‌స్ట్రీట్‌లో నిరసన ప్రదర్శన చేసారు. తమను కావాలని హింసించేందుకే ఇలా చేస్తోందని.. ఆదాయపు పన్ను రిటర్నులో చేసిన చిన్న చిన్న తప్పులను సాకుగా చేసి వీసా గడువును లేదా వీసా మజూరీని నిరారించటం హీనమైన చర్చ అని నిరసన కారులు ఆరోపించారు. బ్రిటన్‌లో పనిచేసేందుకు ముందుగా టైర్1 వీసాను ఇస్తారు. ఆ తర్వాత ఐదేళ్లకు ఇన్‌డెఫెనెట్ లీవ్ టు రిటన్(ఐఎల్ఆర్)కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత ఇచ్చే వీసా దాదాపుగా పర్మెనెంటు వీసాగా భావించవచ్చు. ఈ వీసా జారీ చేసేందుకు వసూలు చేసే రసుమును కూడా భారీగా పెంచింది. యుకె ఇమిగ్రేషన్ చట్టం పరిధిలో పన్ను ఎగవేతదారులను తక్షణం వెనక్కి పంపించే ప్రావిజన్లు ఉన్నాయి. అయితే భారతీయులు టాక్స్ రిట ర్నలలో చేసిన చిన్న చిన్న పొరపాట్లను చట్ట పరి ధిలో భూతద్దంలో నుంచి చూసి వీసా ఇచ్చేందుకు నిరాకరిస్తోందని భారతీయ టెక్కీలు ఆరో పి స్తున్నారు. ఇది ఆసియన్ల పట్ల ద్వంద నీతి అని ఆగ్రహం వ్యక్తం చేసారు.

ముగిసిన 'కణజీవ శాస్త్రం' అంతర్జాతీయ సదస్సు

తార్నాక, జనవరి 31 ప్రభాతవార్త ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ సెల్ బయాలజీ(ఐఎఫ్‌సీబీ) ఏషియన్ ఫసిఫిక్ ఆర్గనైజేషన్ ఫర్ సెల్ బయాలజీ (ఏపీఐసీబీ),ఇండియన్ సైన్స్ ఆఫ్ సెల్ బయాలజీ (ఐఎస్‌సీబీ) సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు బుధవారం సాయంత్రం ముగిసింది. శామీర్‌పేట్‌లోని లియానియా హాలిస్టిక్ డెస్టినేషన్ సమావేశ మందిరంలో ఈనెల 27 నుంచి 31 వరకు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో వివిద ప్రాంతాల నుంచి శాస్త్రవెత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కణజీవ శాస్త్రంలో వస్తున్న మార్పులు, ఆధునిక పద్దతులు అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ నిర్వహాణ భాద్యత తార్నాకలోని సెంటర్ సెల్యూలార్ ఆండ్ మాలిక్యూలార్ బయాలజీ(సీసీఎంబీ)తీసుకొంది. దేశంలోనే మొట్ట మొదటి సారి నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 1100 మంది సైన్స్ విద్యార్థులు, 30 దేశాల నుంచి కణజీవన శాస్త్రం మొక్క విద్యార్థులతో పాటు జంటనగరాల నుంచి వివిద పాఠశాలల నుంచి విద్యార్థులు కూడ పాల్గొన్నారు. ప్రపంచంలోని కణ జీవన శాస్త్రజ్ఞుల యొక్క పరిశోధనలకు ఈ సదస్సు వేదిక అయ్యింది.


ఎగ్జిబిట్స్‌లో స్టాళ్లను తిలకిస్తున్న విద్యార్థులు

ఈ సమావేశం ద్వార కొత్త అలోచనలకు నాంది పలి కిందని శాస్త్రవెత్తలు పేర్కొన్నారు. కణ జీవ శాస్త్ర వేత్తలు చేసిన ప్రయోగాలు, వాటి ఫలితాలు ప్రపంచానికి తెలియ జేసేందుకు వేదిక అయ్యిందని సైంటిస్టులు పేర్కొన్నారు. పరిశోధనాత్మకంగా చేపట్టిన పరిశోధన ప్రక్రియ లు ఇటు ఉపాధ్యాయులకు, అటు విద్యా ర్థులకు ఎంతో ఉప యోగకరంగా ఈ సదస్సు నిలి చింది. సైంటిస్టులు వారి వారి పరిశోధనలపై ప్రత్యేక ప్రసంగాలు చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా సెల్ బయాలజీపై సైంటిస్టులు చేసిన పరిశోధనా ఫలితాల పత్రాలను సమర్పించి, వాటిపై ప్రసంగించడం జరిగింది. ఈ సమావేశంలో సీసీ ఎంబి డైరెక్టర్ డా. రాఖే ష్‌మిశ్రా, ఏషియా పసిఫిక్ ఆర్గనైజేషన్ ప్రసిడెంట్ అండ్ డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఆఫ్ ఫర్ బయా లజీ సైన్స్ (ఎన్‌సిబిఎస్) డా. స త్యజిత్ మేయర్, ఇండియన్ సొసైటీ సెల్ బయాలజీ ప్రసిడెంట్ డా. జగత్ కె. రాయ్‌తో పాటు వివిద దేశాల నుంచి సైంటిస్టులు, రిసర్చ్ స్కాలర్స్, నోబెల్ గ్రహితలు కూడ పాల్గొన్నారు. ఈ సందర్బంగా సైంటిస్టులు ఎగ్జిబిట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

న్యాయవాదుల సేవలు గుర్తించాలి : టీఏయుఎఫ్


న్యాయవాదుల సమస్యలను మీడియాకు తెలుపుతున్న తెలంగాణ న్యాయవాదులు యునైటెడ్ ఫెడరేషన్

హైదరాబాద్,జనవరి 31 ప్రభాతవార్త : కొన్ని దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలో న్యాయవాదులు పలు రకాల వివక్ష ఎదుర్కొన్నారని తెలంగాణ అడ్వేకేట్స్ యునైటెడ్ ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అందరికన్నా ఎక్కువగా నష్టపోయామని, అర్హత ఉన్న న్యాయవాదులు తమకు లభించాల్సిన అవకాశాలను, పరిపాలన, న్యాయ సంబంధ ఉద్యోగాలలో తమ వాటాను దక్కించు కోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేస్తారు. ఈ సందర్భంగా ఈసంఘం నాయకులు గుండ్రేటి శారదాగౌడ్ మాట్లాడుతూ న్యాయవాద వృతి స్వీకరించిన నాటి నుంచి ఆరోగ్యం సహా కరించే వరకు వృతి విరమణ, పెన్షన్,ఆరోగ్య భద్రత లేదని, పిల్లల స్కూలు ఫీజులు, ఇళ్ల కిరాయిలు, బ్యాంకుల్లో రుణాలు లభించడం లేదన్నారు. ఇంజ నీర్లు, మెడిసిన్ సీట్లు వచ్చిన పిల్లలను చది వించు కొలేని పరిస్దితి ఉందన్నారు.

న్యాయ వాదుల సేవలు గుర్తించి ప్రభుత్వం సహాయం అందించా లని కోరారు. అనంతరం నాగులవంచ శ్రీనివాస్‌యాదవ్ ప్రసంగిస్తూ హైకోర్టు విభజన జరిగేవరకు ఎలాంటి న్యాయ సంబంధ భర్తీలు జరపవద్దని, న్యాయ మూర్తుల నియమాకాల్లో వివిధ కోర్టు నియా మాకాల్లో రూల్ ఆప్ రిజర్వేషన్లు పాటించాలన్నారు. ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వివిధ నామి నేటెడ్ పోస్టుల్లో సీట్లను ప్రత్యేకంగా కేటా యించాలని, వైట్‌రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీ, హెల్త్‌కార్డు వర్తింజేయాలని, బ్యాంకుల్లో వ్యక్తిగత పూచీకత్తుపై రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ డ్రామాలకు నాయకులు తెరదించాలి

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: దళితులను రాజ్యాధికారంలోకి రానివ్వకుండా అడ్డుకోవడమే ఎస్సీ వర్గీకరణ రాజకీయ డ్రామాలకి తెరదించారని దళితబహుజన పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దోపిడీ,వివక్షత, అణిచివేతలకు గురైన దళితులు నేడు రాజ్యాధికార దిశగా పోరాటాలను నడుపుతున్న నేపథ్యంలో వారి ఐక్యతను దెబ్బతీసి-రాజ్యాధికారాన్ని సాధించకుండా ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరపైకి తీసుకోచ్చి సామాజిక ద్రోహానికి అగ్రకుల మనువాద, పాసిస్టు పాలకులు యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు మందకృష్ణమాదిగకు మద్దతునిచ్చి తమ రాజకీయ డ్రామాలకు తెరలేపారన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను సిద్దాంతాలను ధ్వంసం చేసే లక్ష్యమే వర్గీకరణ అని ఆయన ధ్వజమెత్తారు. వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకుపోయి సాధించేది శూన్యమన్నారు. రాజ్యాంగ లక్షాలను, రిజర్వేషన్ల స్ఫూర్తిని దెబ్బతినే చర్యలను పెద్దఎత్తున ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శులు చేపూరి రాజు,షేక్‌భాషా, వడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే రోహింగ్యాలను వెనక్కి పంపుతోంది-సుప్రీం ధర్మాసనం ఎదుట కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ,జనవరి31,ప్రభాతవార్తఈశాన్య రాష్ట్రాల అంతర్జాతీయ సరిహద్దులలో మయన్మార్ నుంచి భారత్‌లోకి చొచ్చుకు వచ్చిన రోహింగ్యాలను వెనక్కి పంపేందుకు ప్రభుత్వ అధి కారులను వినియోగిస్తామని బుధవారం కేంద్రం సుప్రీంకు స్పష్టం చేసింది. భారత్- మయ న్మార్-బంగ్లాదేశ్ సరిహద్దులలో పహర కాస్తున్న బియస్ఎఫ్ జవాన్లు రోహింగ్యాలను ఎదు ర్కొనేందుకు ఎల్కక్ట్రిక్ గన్, కారంపొడిని వాడటం మానవీయ చర్యకాదని, అక్రమ వలసదారుల పట్ల కేంద్రం దారుణంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు చేస్తూ దాఖలైన పిటీషన్‌ను బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. రోహింగ్యాలను వెనక్కి పంపకపోతే భారత భద్ర తకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉనందని అయితే మానవ హక్కులకు ఎలాంటి ఉల్లంఘన జరగ కుండా వారినందరినీ వెనక్కి పంపేందుకు ప్రభు త్వం చర్యలు చేపడుతుందని కేంద్రం ధర్మాసనానికి తెలియజేసింది. మయన్మార్ సైన్యం అక్కడ ఉంటున్న రోహింగ్యా ముస్లింల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ.. వారిని చంపటం,ఆస్థులు తగుల పెట్టటంతో గత ఏడాది ఆగష్టులో పెద్దపెట్టున రోహింగ్యాలు మయన్మార్‌ను వదిలి భారత-బంగ్లాదేశ్‌లలో చొరబడే ప్రయత్నం చేసారు. వారభారత్‌లోకి చొరబడకుండా సరిహద్దు భద్రతా దళాలు అడ్డుకున్నాయి. లక్షలాది మంది రోహిం గ్యాలు బంగ్లాదేశ్‌లోకి చొరబడినారు. అయితే భారత సరిహద్దులలో చొరబడిన,చొరబడే ప్రయత్నం చేస్తున్న రోహింగ్యాలపై మన సైన్యం వ్యవహరించే తీరుపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బుధవారం కేంద్రం రోహింగ్యాలను వెనక్కి పంపించే విషయంలో మానవీయకోణంలో స్పందించి ప్రభుత్వ అధికారులనే వినియోగిచనున్నదని తెలుపటం గమనార్హం.


మయన్మార్‌నుండి వలస వెళుతున్న రోహింగ్యాలు (ఫైల్ ఫోటో)

కోరమాండల్ రాబడులు రూ.2707కోట్లు

చెన్నై,జనవరి 31: కోరమాండల్ ఇంటర్నేషనల్ కంపెనీ రాబడులు మూడోత్రైమాసికంలో గణనీయంగాపెరిగాయి. మొత్తం రాబడులు 2707 కోట్లకు పెరిగాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 2283 కోట్లుగా నమోదయింది. ఇక పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు 318 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.237 కోట్లుగా రాబట్టింది. ఇక నికర లాభాల పరంగా చూస్తే 112కోట్లనుంచి 172 కోట్లకు పెంచుకోగలిగింది. ఇక డిసెంబరుతోముగిసిన తొమ్మిది నెలల కాలానికిగాను కంపెనీ మొత్తం రాబడులు 8662కోట్లుగా నిలిచాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రాబడులు రూ.7948 కోట్లుగా ఉన్నాయి. నికరలాభం కూడా రూ.333కోట్లనుంచి రూ.590 కోట్లకుపెరిగింది. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సమీర్‌గోయల్ మాట్లాడుతూ తమ కీలక మార్కెట్లలో అగ్రిమార్కెట్ సానుకూలంగా నిలిచిందన్నారు. బ్రాండింగ్‌కార్యాచరణతో మొత్తం పనితీరును మెరుగుపరుచు కోగలిగామన్నారు. ప్రభుత్వం వ్యవసాయరంగంపై ఎక్కువ శ్రద్ధ చూపడం, సాధా రణ రుతుపవనాలు మార్కెట్‌కు సాను కూలంగా నిలిచాయి. వచ్చేసీజన్‌కుసైతం సానుకూల వాతా వరణం నెలకొంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోనే కోరమాండల్ అత్యధిక మెగా టర్నోవర్ ఉన్న కంపెనీగా నిలిచిందని, వ్యవసాయ రంగపరంగా రైతులకు మరింతచేరువ అయ్యేందుకే ప్రాధాన్యతనిస్తామని వెల్లడించారు. అంతేకాకుండా బోర్డు సమావేశంలో ఛైర్మన్ ఎం వెల్లాయన్ తాను ఛైర్మన్‌పదవినుంచి రిటైర్ అవు తున్నట్లు వెల్లడించారు. 65 ఏళ్లు వచ్చినందున తాను ఇకపై కొనసాగలేనని వెల్లడించారు. దీనితో ఆయన్ను కంపెనీ సీనియర్ మార్గదర్శిగానే కొన సాగాలని బోర్డు డైరెక్టర్లు కోరారు. బోర్డులో డైరె క్టర్‌గా కొనసాగుతున్న ఎంఎం మురుగప్పన్‌ను బోర్డు ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు.

మెట్రో ప్రయాణం ఇక మరింత సులభం

మియాపూర్ స్టేషన్‌లో మొదలైన మెట్రో బైక్స్ ❖ ప్రయాణికుల సౌలభ్యానికి అన్నిరకాల చర్యలు:ఎన్‌విఎస్‌రెడ్డి


మెట్రో బైకుపై ఎన్‌విఎస్‌రెడ్డి తొలి ప్రయాణం

సైబరాబాద్ ప్రతినిధి, జనవరి 31 ప్రభాతవార్త నగరంలో మెట్రో రైలు ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు తాజాగా మెట్రో బైకులు అందుబాటులోకి వచ్చాయి. మెట్రో స్టేషన్ల వరకు ప్రజా రవాణా వ్యవస్థ సరిగా లేదన్న సమస్యను దూరం చేస్తూ అందరికీ అందుబాటు ధరలో మెట్రో బైకులు ప్రారంభమయ్యాయి. బుధవారం మియాపూర్ మెట్రో స్టేషన్‌లో మెట్రోరైలు ఎండి ఎన్‌విఎస్ రెడ్డి ఈ మెట్రో బైకులను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా వివిధ నగరాల్లో అందుబాటులోవున్న అధునాతన విధానాలను ఇక్కడ ప్రవేశపెడుతున్నామన్నారు. ఇప్పటికే బెంగళూరు మెట్రో స్టేషన్లలో పరుగులు పెడుతున్న మెట్రో బైకులను తాజాగా హైదరాబాద్ మెట్రో స్టేషన్లవద్దకు తీసుకువచ్చామన్నారు. కిలోమీటరకు కేవలం నాలుగు రూపాయల ఖర్చుతో మెట్రో బైకును వినియోగించుకోవచ్చని కాలపరిమితి లేకుండా అద్దె చెల్లించి మెట్రో బైకు సదుపాయాన్ని వినియోగించుకునే సదుపాయాన్ని మెట్రోబైకు సర్వీసును అందుబాటులోకి తెచ్చిన కంపెనీ అందిస్తుందన్నారు. ఉద్యోగాలకు వెళ్లేవారు, ఇతరత్రా పనులకోసం మెట్రోరైలులో ప్రయాణించేవారికి ఈ మెట్రో బైకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం మియాపూర్ స్టేషన్‌లో 20 మెట్రో బైకులు అందుబాటులో ఉన్నాయని, ఫిబ్ర వరి నెలాఖరుకు మరో 12 మెట్రో స్టేషన్లలో ఈ బైకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కుంటున్నామన్నారు. ప్రజలంతా ఈదసుపాయాన్ని ఉపయోగించుకొని సుఖమయమైన మెట్రోరైలు ప్రయాణాన్ని ఆస్వాదించాలని కోరారు.

డిపాజిట్ లేకుండా బైకు సదుపాయం

తాము ప్రయాణికుల నుంచి ఎటువంటి డిపాజిట్ లేకుండా మెట్రోబైకును వారికి అందజేస్తున్నామని మెట్రోబైక్స్ కంపెనీ ఉపాధ్యక్షుడు శమంత్ తెలిపాడు. బెంగళూరులో గత రెండేళ్లుగా 34 మెట్రో స్టేషన్లలో మెట్రో బైకులు నడుపుతున్నామని, అదే విధానాన్ని ఇక్కడ అమలుచేయనున్నామన్నారు. మెట్రోబైక్ యాప్ ద్వారా దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రయాణికులు తెలుసుకోవచ్చని తెలిపారు. మెట్రో రైలు దిగినవారు స్టేషన్ ఆవరణలో ఉండే తమ ఎగ్జిక్యూటివ్ వద్దకు వచ్చి వారి డ్రైవింగ్ లైసెన్సుతోపాటు ఏదైనా గుర్తింపు కార్డును తమకు చూపినట్లయితే వారికి బైకును అప్ప గిస్తామని తెలిపారు. 24 గంటల లోపు తాము కేవలం కిలోమీటరుకు నాలుగు రూపాయలు మా త్రమే ఛార్జి చేస్తామని, పెట్రోలు ఖర్చుకూడా అందు లోనే ఉంటుందన్నారు. ఒక్కరోజు దాటి వాడు కుంటే రోజుకు అద్దెను 350 వరకు చెల్లించా ల్సివుంటుందని, పెట్రోలు ఖర్చుసైతం ప్రయాణికుడు చెల్లించాల్సివుంటుందన్నారు. నైటు ప్లాన్ల తోపాటు రోజువారిగా, వారం, నెలవారిగా తమ అద్దె ప్లాన్లు ఉన్నాయన్నారు. తమ బైకులు జిపిఎస్ సాంకేతిక పరిజ్ఞానంతో ఉంటాయని, వీటిని ఎవరూ దొంగలించే అవకాశం ఉండదన్నారు. అయితే గత ఆరు నెలలుగా తాము గచ్చిబౌలి ఐటి క్యారిడార్ ప్రాంతంలో ఈ బైకులను విజయవంతంగా నడుపుతున్నామని, అయితే మెట్రో స్టేషన్లతో పోలిస్తే అక్కడ అద్దె కాస్త ఎక్కువగా ఉంటుంద న్నారు. హైదరాబాద్ నగరంలోని మెట్రో స్టేషన్ల వద్ద తమ బైకులకు మంచిఆదరణ లభిస్తుందన్నారు.

యువ నటుడు సామ్రాట్ రెడ్డికి బెయిల్ మంజూరు

హైదరాబాద్, 31 జనవరి,ప్రభాతవార్త: యువనటుడు సామ్రాట్ రెడ్డిపై అతని భార్య హర్షిత హైదరాబాద్ మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈకేసులో అరెస్టయిన సామ్రాట్ రెడ్డికి కోర్టు 14రోజుల రిమాండ్ విధించడంతో ఆయనను పోలీసులు మంగళవారం చర్లపల్లి జైలుకు తరలించారు. కాగా బుధవారం ఆయనకు బెయిల్ లభించింది.

తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని సామ్రాట్‌రెడ్డి భార్య హర్షిత ఫిర్యాదు చేసింది. తన పేరిట ఉన్న ఆస్తులను రాయించుకోవాలని చూస్తున్నాడని ఆమె ఆరోపించింది.

చెక్‌బౌన్స్ కేసులో రెండేళ్ల జైలుశిక్ష

హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త: చెక్‌బౌన్స్ కేసులో ఓకాంగ్రెస్ నాయకురాలిని కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించింది. సుమతి మోహన్ అనే కాంగ్రెస్ నాయకురాలిని 32లక్షల చెక్‌ను బౌన్స్‌చేసిన కేసులో జైలుశిక్ష విధించినట్లు సిఐ జగదీశ్ చందర్ తెలిపారు.

ప్రమాద మలుపుల్లో కానరాని హెచ్చరికలు

అనధికార పార్కింగ్, ఫుట్‌పాత్ ఆక్రమణలపై చర్యలు శూన్యం

రహదారుల విస్తరణకు మీనమేషాలు లెక్కిస్తున్న సర్కార్

హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త: నగరంలోని రద్దీ మార్గాల్లో ఒకటైన జూబ్లీహిల్స్‌లోని ఓ ప్రమాదకర మలుపు వద్ద నాలుగు రోజుల పట్టపగలు ఓ కారు డివైడర్‌ను ఢీకొని మూడు పల్టీలు కొట్టడంతో అందులో వున్న ఓ యువకుడు తీవ్రంగా గాయపడడం కలకలం రేపింది. ఈ ఘటనలో కారును నడిపిన వ్యక్తి తృటిలో ప్రాణాలు దక్కించుకోవడం సంచలనం అని చెప్పాలి. అంతకు ముందు ఏడు నెలల క్రితం కేర్ ఆసుపత్రి ఎదుట మరో కారు ప్రమాదకర మలుపు వద్ద ఒక్కసారిగా పల్టీ కొట్టడంతో కారు నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అందరు చూస్తుండగానే జరిగిన ఈ ఘటన ప్రత్యక్ష సాక్షులను షాక్‌కు గురి చేసింది. ఇక ఏడా దిన్నర క్రితం కామారెడ్డి జిల్లా టెక్రియాల్ వద్ద ఇలాంటి ప్రమాదకర మలుపు వద్ద ఓ కారు రెండు లారీల మధ్య నలిగిపోయి నుజ్జునుజ్జవగా అందులోని ఆ రుగురు ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. కేర్ ఆసుపత్రి వద్ద జరిగిన ఘటన, టెక్రియాల్ దుర ్ఘటన చాలా రోజుల పాటు సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. ఒక్క బం జారాహిల్స్, జూబ్లీహిల్స్, ట్యాంక్‌బండ్ అంబేద్కర్ చౌరస్తా, టెక్రియాల్ మాత్రమే కాదు, జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని ముఖ్యమైన రహదారులపై వేల సంఖ్యలో వున్న ప్రమాదకర మలు పులు వాహనదారుల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. నిబంధనల మేరకు ప్రమాదకర మలుపుల వద్ద రోడ్ల విస్తీరణను చేబట్టాల్సి వుండడంతో పాటు బద్రతా ప్రమాణాలను పెంచి, వాహనదారులను హెచ్చరించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాల్సి వుండడం, అనధికార పార్కింగ్‌లను, ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వ్యాపారులపై చర్యలు తీసుకోవడంలో సర్కారీ విభాగాలు శ్రద్ద వహించకపోవడంతో వాహనదారులు ఒట్టి పుణ్యానికి ప్రాణాలు కోల్పోతున్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని ఓవైపు సర్కారు నివేదికలు చెబుతున్నా ఇందుకు వాహనదారులు నిబంధనలు పాటించడమేనని నిపుణులు అంటున్నారు. ఇదే సమయంలో ప్రమాదకర మలు పుల వద్ద భద్రతా ప్రమాణాలను పెంచితే ప్రమాదాల సంఖ్య మరింత తగ్గడంతో పాటు మృతులు, క్షతగాత్రుల సంఖ్య కూడా భా రీగా తగ్గే వీలుందని వారంటున్నారు.

బంజారాహిల్స్ కేర్ ఆసుపత్రి ఎదుట గత ఆగస్టు నెలలో మధ్యాహ్నం ఓ కారు వేగంగా వస్తూ డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టిన ఘటన నగర వా సులను కలచి వేసింది. ఈ ఘటనలో ఫర్హత్ అలి అనే యువకుడు మరణించగా మరో యువకుడు గాయపడ్డాడు. ఈ ప్రమాదానికి కారు వేగంగా రావడం ఒక కారణమే అయినా ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతుండడం గమనార్హం. కేర్ ఆసుపత్రి ఎదుట రోడ్డు మలుపు తిరిగి వుండడం తెలిసిందే. ఈ మార్గంలో రోడ్డును వెడల్పు చేయాలని స్థానికులు చాలా కాలంగా కోరుతున్నా ఈ విషయంలో బల్దియా కానీ ఇతర సర్కారీ విభాగాలు కానీ ఎందుకో అయిష్టంగా వున్నాయి. ఈ మార్గంలో రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేబట్టడంతో పాటు వాహనదారులను హెచ్చరించే విధంగా రెండు వైపుల బోర్డులను ఏర్పాటు చేస్తే మంగళవారం నాటి తరహాలో మరో దుర్ఘటన జరిగే అవకాశాలు లేవని చెప్పాలి. కానీ ఇది ఎప్పుడు జరుగుతుందో...? అధికారులకే తెలియాలి. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1 విషయం అలా వుంచితే నాలుగు రోజుల క్రితం జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 1లో ఇదే తరహాలో మరో కారు పల్టీ కొట్టినా ఈ కారు నడుపుతున్న వ్యకిత అదృష్టవశాత్తూ తీవ్రంగా గాయపడినా ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ రెండు ప్రాంతాలే కాదు నగరంలోని అనేక ప్రాంతాలలో ఇటువంటి మలుపులు అనేకం వున్నాయని చెప్పాలి. ఇవి ఎక్కువగా వివిఐపిలు నివసించే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్ ప్రాంతాలలోనే వుండడం మరో ముఖ్యమైన విషయం. ఇందులో ముఖ్యమైనది తెరాస పార్టీ కార్యాలయం వున్న తెలంగాణ భవన్ మార్గం కూడా ఒకటి. ఈ మార్గంలో జగన్నాథ దేవాలయం నుంచి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి మీదుగా అటు ఎన్టీఆర్ భవన్, ఇటు బంజారాహిల్స్ వెళ్లే మార్గంలో వున్న ట్రై జంక్షన్ ప్రమాదకర మలుపుగా పోలీసు అధికారులు సైతం గుర్తించారు. ఈ మార్గంలో అనేక ప్రమాదాలు జరిగి పలువురు మరణించినా ఇప్పటి వరకు అధికారులు దిద్దుబాటు చర్యలు తీసుకోక పోవడం మరో ముఖ్యాంశం. ఇక మాసాబ్‌ట్యాంక్ వద్ద గల పింఛన్ ఆఫీస్ నుంచి మినిస్టర్ క్వార్టర్స్ వైపు వెళ్లే మార్గంలో వున్న మలుపు సైతం ప్రమాదకరంగా వుంది. ఈ మార్గంలో రోడ్డు వెడల్పుకు సంబంధించిన ప్రతిపాదనలు ఏళ్ల తరబడి వున్నా ఇవి కాగితాలకే పరి మితం అయ్యాయి. ఈ మార్గంలో రోడ్లపై అనధికార పార్కింగ్‌లతో పాటు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేసే వారు చాలా మంది వున్నా ఈ విషయంలో బ ల్దియా, పోలీసు అధికారులు మౌనంగా వుండడం ప్రమాదాల పెరుగుదలకు దోహదం చేస్తుందని చెప్పాలి. ఇక దీని తరువాత మొహదీపట్నం నుంచి శంషాబాద్ విమా నాశ్రయానికి వెళ్లే మార్గంలో రేతిబౌలి వద్ద వున్న మలుపు సైతం ప్రమాద కరంగానే వుంది. ఈ మలుపును వెడల్పు చేసే అవకాశం వున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పాటు ఇదే ప్రాంతంలో బస్టాప్ వుండడం, ఆటోలు, క్యాబ్‌లు ఆగుతుండడం, ఫుట్‌పాత్ వ్యాపారులు రోడ్డును ఆక్రమించడంతో వాహనదారులకు నిత్యం నరక ప్రాయంగా మారుతోంది. ఈ విషయమై వాహనదారులు అ నేకసార్లు పోలీసులకు, బల్దియా అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు లేక పోవడం గమనార్హం. ఇక అన్నింటికంటే ప్రమాదకర మలుపు ట్యాంక్‌బ ండ్ అంబేద్కర్ చౌరస్తాగా చెప్పాలి. సచివాలయం నుంచి అప్పర్ ట్యాంక్‌బండ్ వైపు వెళ్లే మార్గంలో అంబే ద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద వున్న మలుపు అత్యంత ప్రమాదకరంగా వుందని చెప్పాలి. ఈ మలుపు ప్రమాదకరంగా ఎందుకు వుందంటే ఓవైపు దిగువన హుస్సే న్ సాగర్ నాలా వుండగా పై భాగంలో రహదారి వుంది. సరిగ్గా ఇదే ప్రాంతంలోనే వున్న మలుపు వద్ద రక్షణ వ్యవస్థ అత్యంత దుర్భరంగా వుందని చెప్పాలి. ప్రతీ గంటకు వందలాది వాహనాలు వెళ్లే ఈ మలుపు వద్ద చిన్నపాటి సిమెంట్ స్తంభాలను వుంచి వాటికి ఇనువ ఫెన్సింగ్ వేశారు. వాహనాలు ఢీకొనడం వల్ల ఇక్కడ వున్న స్తంభా లకు బీటలు వారి ఎప్పుడైనా హుస్సేన్‌సాగర్ నాలాలో పడి పోయేందుకు సిద్దంగా వున్నాయి. అదృష్టం బాగుంది కాబట్టి ఇప్పటి వరకు ఇక్కడ ఎలాంటి ప్రమాదం సం భవించలేదు. ఒకవేళ ఏదైనా ఆర్టీసీ బస్సు లేదా ఎక్కువ మందితో వున్న మరేదైనా వాహనం ఇక్కడ కూలిపోయేందుకు సిద్దంగా వున్న స్తంభాలను, ఫెన్సింగ్‌ను ఢీకొం టే అంతే సంగతులు. ఆ వాహనాలు నేరుగా పది మీటర్ల లోతున వున్న హుస్సేన్‌సాగర్ నాలాలో పడడం ఖాయంగా చెప్పాలి. అప్పుడు జరిగే ఘోరానికి బాధ్యులెవరన్నదీ సర్కారీ విభాగాల అధికారులకే తెలియాలి. నగరంలోని అత్యంత ప్రమాదకర మలుపుల్లో అంబేద్కర్ విగ్రహం చౌరస్తా మొదటి పది స్థానాల్లో వుందని చెప్పాలి. ఇక్కడ వున్న మలుపును విస్తరించ అవకాశం వుందని నిపుణులు గతంలోనే చెప్పారు. హుస్సేన్‌సాగర్‌లో రెండు లేదా మూడు వరుసల పిల్లర్లు నిర్మించి వాటిని అంబే ద్కర్ చౌరస్తా వరకు పైకి తీసుకువచ్చి అనంతరం వాటిని రోడ్డుకు సరిపోయేలా చేయడం ద్వారా మలుపును విస్తరించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ విషయం లో సర్కారీ విభాగాల అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. ఇంతకు ముందు ట్యాంక్‌బండ్‌లో పలుమార్లు ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలు దూసుకు పోయి అనేక మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రమాదకరంగా వున్న మలుపును వెంటనే విస్తరించాలిన అవసరం ఎం తైనా వుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక జాతీయ రహదారుల విషయానికి వస్తే బెంగుళూరు, విజయవాడ, నిజామాబాద్, ముంబాయి రహదారులు, అవుటర్ రింగు రోడ్డుపై ప్రమాదకర మలుపులు పెద్ద సంఖ్యలో వున్నాయి. ప్రమాదకర మలుపుల వద్ద ఎక్కడా హెచ్చరికల బోర్డులు లేక పోవడం ఒక ఎత్తుకాగా ఈ మార్గాలలో రోడ్ల వెడల్పు అంతంత మాత్రంగానే వుండడం మరో ఎత్తు. కామారెడ్డి జిల్లా టెక్రియాల్ వద్ద ఏడాదిన్నర క్రితం జరిగిన ఘోర ప్రమాదంలో రెండు లారీల మధ్య ఓ కారు నలిగిపోయి అందులోని ఆరు గురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదం జరగడానికి కారణం ఎవరనే దానిపై పలు విభాగాలు చాలా కాలం పాటు పరిశీలించినా చివరకు ఏ విషయాన్ని తేల్చకుండా పోవడం గమనార్హం. ఒకే ప్రాంతంలో నాలుగు వైపులా వాహనాలు వెళ్లేందుకు వీలున్న ఈ చౌరస్తా వద్ద ఎలాంటి భద్రతా ప్రమాణాలు లేక పోవడం పెద్ద వెలితిగా చెపా ్పలి. ఈ కారణంగానే ఇక్కడ జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు అసువులుబాశారు. ఇక చాలా వరకు ప్రాంతాలలో రోడ్లపై చాలా చోట్ల విద్యుత్ సబ్ స్టేషన్లు, ట్రా న్స్‌ఫార్మర్లు, హై టెన్షన్ విద్యుత్తు తీగలున్న స్తంభాలు, టవర్లు వుండడం ఇంకో ఎత్తుగా చెప్పాలి. జాతీయ రహదారులపై ఇది పెద్ద సమస్యగా మారింది. అనేక మలుపుల వద్ద కచ్చితంగా విద్యుత్ స్తంభాలతో పాటు టవర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, అక్రమంగా వాహనాల పార్కింగ్ వుంటుండడంతో ఈ మార్గాలలో ప్రయాణిస్తున్న వాహనదారులు ఏ మాత్రం ఏమరపాటుగా వున్నా ప్రమాదాలకు లోనవుతున్నారు. కార్లు తదితర వాహనాలు ప్రమాదాలకు లోనయితే చిన్నపాటి ఇబ్బందులు తలెత్తుతున్నా భారీ లోడ్‌తో వెళుతున్న భారీ లారీలు ప్రమాదాలకు లోనయినపుడు జరిగే ప్రమాదం మరింత తీవ్రంగా వుంటోంది. కొన్నిసార్లు పెద్ద సంఖ్యలో అమాయకులు బలవుతున్నారు. ఇక జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర స్థాయి రహదారుల పక్కన ఫుట్‌పాత్‌ల ఆక్రమణ యధేచ్చగా జరుగుతున్నా ఏ విభాగం అధికారులు పట్టించుకోవడం లే దు. ఇదే సమయంలో ఫుట్‌పాత్‌లు అక్రమ పారి ్కంగ్ కేంద్రాలుగా మారుతున్నా అన్ని విభాగాల అధికారులు ఆఖరుకు పోలీసులు కూడా చోద్యం చూస్తున్నారు. ఈ కార ణంగా ప్రమాదకర మలుపుల వద్ద ప్రమాదాలు జరగడానికి ఆస్కారం మరింతగా పెరుగుతోంది. ఓవైపు రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గుతున్నాయని సర్కారీ గణాం కాలు చెబుతున్న మాట వాస్తవమే అయినా ఇందుకు కారణం మాత్రం ప్రభుత్వ విభాగాల పనితీరు కొంత మేరకే వుందని నిపుణులు అంటున్నారు. ప్రమాదాల విష యంలో ఇటీవల కాలంలో వాహనదారులు నిబంధనలను పాటించడంతో పాటు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఈ క్రమంలోనే ప్రమాదాలు తగ్గాయని వారంటున్నారు. అయితే ప్రమాదకర మలుపుల వద్ద ప్రమాదాలు తగ్గడం లేదని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రాంతాలలో జరిగే ప్రమాదాలలో మృతుల సంఖ్య ఎక్కువగా వుంటుండడం ఆందోళన కలిగించే అంశమని వారంటున్నారు. కొన్నిసార్లు ఒకే కుటుంబాలకు చెందిన అందరు మరణిస్తుండడం వల్ల చాలా మంది పిల్లలు అనాధలవు తున్నారని నిపుణులు చెబుతున్నారు. ప్రమాదాకర మలుపుల వద్ద భద్రతా చర్యలను మరింత పటిష్టం చేస్తే ఇక్కడ జరిగే ప్రమాదాల సంఖ్య చాలా వరకు తగ్గడంతో పాటు సర్కారీ గణాంకాల సంఖ్య మరింతగా పెరిగే వీలుందని వారంటున్నారు. ఈ ప్రాంతాలలో భద్రతా ప్రమాణాల విషయంలో కచ్చితంగా వ్యవహరించాలని నిపుణులు చెబుతు న్నారు. హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయా లని, రోడ్లను వెడల్పు చేయాలని, వాహనాల వేగాన్ని నియంత్రించే విధంగా చిన్నపాటి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అక్రమ పార్కింగ్‌లను తొలగించాలని, ఫుట్‌పాత్‌ల ఆక్రమణల దారులపై చర్యలు తీసుకోవాలని వారు చెబుతున్నారు.

హిందూకుష్ పర్వత ప్రాంతంలో భూకంపం



భూకంపం ప్రభావం వల్ల శ్రీనగర్‌లోని నిర్మాణంలో ఉన్న బ్రిడ్జీ వద్ద ధ్వంసమైన వాహనం

న్యూఢిల్లీ,జనవరి31,ప్రభాతవార్త ఆఫ్ఘనిస్తాన్ – తజకిస్తాన్ సరిహద్దులలో హిందూకుష్ పర్వత సానువల వద్ద బుధవారం భూకంపం సంభవించింది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.37 నిమిషాలకు సంభవించిన భూకంపం తీవ్రత 6.1గా నమోదైంది. అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపిన వివరాల ప్రకారం హిందూకుష్ పర్వత ప్రాంతంలో 191 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్న ట్లు తెలపింది. భూకంప ప్రభావం భారత్ పాకి స్థాన్‌లలోనూ కనిపించింది. న్యూఢిల్లీ, నోయిడా, ఘాజియాబాదు, గురుగాంలలో భూ ప్రకంపనలు వచ్చాయి. జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్ పరిసర ప్రాంతాలలో భూప్రకంపనలను స్థానికులు స్ప ష్టంగా పసిగట్టినట్లు భారత అధికారులు తెలిపారు. భారత్‌లోనూ భూప్రకంపనల తీవ్రత 6.2గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మోనాలజీ డైరెక్టరు వి.కె.గెహాలాట్ తెలిపారు. జమ్ము కాశ్మీంలోని శ్రీనగర్‌లో స్వల్పంగా ఆస్థినష్టం సంభవించగా.. పాకిస్థాన్‌లో ఒకరు మృతి చెందారు. 19 మంది గామపడినారు. ఆఫ్ఘనిస్తాన్ తజకిస్తాన్‌లలో భూకంప నష్టం వివరాలు అందాల్సి ఉంది.

చైనాలో కొత్త క్లోనింగ్ కోతులు

కొత్త పద్ధతులలో క్లోనింగ్!!



వార్త సైన్స్‌డెస్క్: విశ్వామిత్రుడి లాగా మనిషి కూడా సృష్టికి ప్రతి సృష్టి ప్రారంభించాడు. ఆ విశ్వామిత్రుడి సృష్టి మధ్యలోనే ఆగింది కానీ మనిషి ప్రయత్నం మాత్రం కొనసాగుతోంది.

ఇటీవల చైనాలో జీవ శాస్త్రవేత్తలు కోతిని క్లోనింగ్ చేసి అద్భుతాన్నే సాధించారు. 1996లో స్కాట్‌లాండ్ జీవశాస్త్రవేత్తలు డాలీ అని గొర్రె పిల్లను క్లోనింగ్ ద్వారా పుట్టించారు. దాని కన్నా చైనా క్లోనింగ్ కోతి పద్ధతి చాలా ఆధునికంట. డాలీ పద్ధతిని ఉప యోగించి ఆ తర్వాత క్లోనింగ్ కుక్కలు, పిల్లులు, పందులను పుట్టించారు. అయితే ఒక్కొక్కసారి ఒక్కొక్క పద్ధతిని వాడి అవస్థలు పడి మరీ పు ట్టించారు. కానీ చైనా జంట క్లోనింగ్ కోతులను డాలీ పద్ధతిలోనే.. కాకపోతే కొంచెం అడ్వాన్స్ పద్ధతులలో పుట్టించారట. ఒక చిన్న కోతి పిల్లనుండి సేకరించిన కణాన్ని దానికన్నా పెద్దదైన కోతి అండంలోని కణంలోకి చొప్పించి దానంతట అదే చక్కగా వృద్ధి చెందేలా కాపాడారట. ఆ అండి అభివృద్ధిదశలో రిప్లికేషన్ పద్ధతిని పొంది జంట కోతి పిల్లలుగా మారింది. అదే డాలీని పుట్టించేటప్పుడు.. డోనర్ సెల్, గర్భందాల్చే గొర్రె దాదాపు ఒకే వయసువిట. ఇప్పుడు ఈ కొత్త చైనా పద్ధతిపైనే ప్రపంచం అంతటా చర్చ. ఇదే తరహాలో మనిషిని కూడా పుట్టించేస్తారని భారీ అంచనాలు. అయితే చైనా శాస్త్రవేత్తలు మాత్రం తమకు మనిషి క్లోనింగ్ మీద దృష్టిలేదని అంటున్నారు. చైనా వస్తువుల లాగా ఈ క్లోనింగ్ పద్ధతి కూడా ఏ మాత్రం నిలుస్తుందో?... మనిషి క్లోనింగ్‌కు ఏ తరహాలో దారి చూపిస్తుందో వేచి చూడాలి.

టిడిపిలోని ముఖ్య నేతలకు కాంగ్రెస్..టిఆర్ఎస్ గాలం ?!

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ తెలంగాణలోని కొందరు ముఖ్య నేతలకు అటు అధికార పార్టీ..ఇటు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు గాలం వేస్తున్నట్లు జోరుగా ప్రచారం 'సాగు'తోంది. ఇటీవల టిడిపిని టిఆర్ఎస్‌లో విలీనం చేయాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు మోత్కుపల్లి నర్సింహులు చేసిన వ్యాఖ్యలు ఆపార్టీలో కలకలం సృష్టించాయి. దీనికితోడు గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన బిసి ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్యను కాంగ్రెస్‌లోకి రావాలనే ప్రయత్నాలను ఆపార్టీ అధిష్టానం నేరుగా ఢిల్లీ నుంచి పంపిన దూతల ద్వారా ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. మోత్కుపల్లి చూపు ప్రస్తుతం టిఆర్ఎస్ వైపుగా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇన్నాళ్లు గవర్నర్ పదవి వస్తుందని ఆశించిన రాకపోవడం..కనీసం రాజ్యసభ సీటుపై గురిపెట్టిన అది కూడా టిడిపితో సాధ్యం కాదని తెలిపోవడంతో ఇక తన రాజకీయ భవిష్యత్తుకు భరోసా కల్పించే అవకాశమున్న టిఆర్ఎస్‌లో చేరేందుకు ఆయన సిద్దపడుతున్నట్లు టిడిపి వర్గాల్లో గుసగసలు వినిపిస్తున్నాయి.

ఇక ఇప్పుడు బిసిల జపం చేస్తున్న టిఆర్ఎస్ అధినాయకత్వం ఆవర్గాల్లో మంచి ఆదరణ..పేరు ఉన్న ఆర్.కృష్ణయ్యకు త్వరలో జరిగే మూడు రాజ్యసభ సీట్లలో ఒకటి కేటాయిస్తారనే ప్రచారం కూడా ప్రస్తుతం జోరుగా రాజకీయవర్గాల్లో జరుగుతోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా ప్రస్తుతం ఒక సామాజికవర్గం పార్టీగా ముద్ర పడిందనే ఆపవాదుతో..రాష్ట్రంలో సగా నికిపైగా జనాభా ఉన్న బడుగు, బలహీన వర్గాలను కూడా పార్టీకి అండగా ఉంచు కోవాలనీ ..ఆవర్గాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఆర్.కృష్ణయ్యను పార్టీలోకి ఆహ్వానిస్తూ మంతనాలు సాగిస్తోంది. ఇప్పటికే కా ంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ కుంతియా ఒకట్రేండు సార్లు ఓ కాంగ్రెస్ మాజీ సిఎం ఇంట్లో సమావేశమై కృష్ణయ్యతో చర్చలు జరిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా మిమ్ముల్ని కలిసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించమని తనను ఆదేశించినట్లు కుంతియా ఈసందర్భంగా కృష్ణయ్యకు తెలిపినట్లు తెలిసింది. ప్రస్తుతం తమ పార్టీకి బలమైన బిసి నాయకుడు కావాలని అధినేత ఉద్దేశ్యమని అందువల్ల మీరు కాంగ్రెస్‌లో చేరితే.కర్ణాటక నుంచి రాజ్య సభ పంపిస్తామని..లేకపోతే రాష్ట్రంలో సిఎం పదవి బిసికి ఇవ్వాలనుకుంటే మీమ్ముల్నే ప్రథమంగా పరిశీలిస్తామని అధిష్టానం చెప్పమందని చెప్పారు. అయితే తనకు ఇప్పుడే పార్టీ మారే ఆలోచన లేదని కృష్ణయ్య సున్నితంగా తిరస్కరించినట్లు చెబుతున్నారు. అయితే రాష్ట్రంలో ముందస్తు కాకుండా షెడ్యూల్ ప్రకారమైతే మరో ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నందున ఇప్పడే పార్టీలోకి వస్తేనే ప్రయోజనం ఉంటుందని.. లేకపోతే గుజరాత్‌లో పటీదార్ ఉద్యమ నేత హార్దిక్‌పాటేల్‌ను ఎన్నికలకు ముందు పార్టీలో చేర్చుకోవడం వల్ల కొద్దిలో అధికారానికి రాలేకపోయామని అధిష్టానం భావిస్తుందని ఆయన చెప్పినట్లు సమాచారం. తాజాగా కూడా మరోసారి కుంతియా..కృష్ణయ్యను కలిసేందుకు సిద్దపడు తున్నట్లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ నుంచి కూడా ఆయనకు రాజ్యసభకు పంపిస్తామని..పార్టీలోకి రమ్మనే సంకేతాలు ఆపార్టీ నాయకత్వం అందిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్ర రాజకీయాల్లోనే కృష్ణయ్య ఉంటేనే టిఆం ఎస్‌కు ఎక్కువ ప్రయోజనమనే వాదన కూడా వినిపిస్తోంది. టిడిపి బిసి సిఎంగా ఆయనను ప్రకటించినందున సెంటిమెంట్ బలంగా ఉన్నా..15 అసెంబ్లీ..ఎంపీ సీటును గెలుచుకుందని..అలాగే ఏపిలో అధికారంలోకి వచ్చిందని రాజకీయ పరిశీ లకులు అంచనా వేస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో సగానికిపైగా ఉన్న బిసిలు మెజారిటీగా టిడిపికి మద్దతుగా నిలవటంలో కృష్ణయ్యను సిఎం అభ్యర్థిగా వ్యూహాత్మకంగా ఆపార్టీ అగ్రనాయకత్వం ప్రకటించడం సత్ఫలితాలను ఇచ్చిందని వారు గుర్తు చేస్తున్నారు. అదేమాదరిగా రానున్న 2019 ఎన్నికల్లోను టిఆర్ఎస్..కాంగ్రెస్‌లకు బిసి ఓటు బ్యాంకుగా మళ్లించుకునేందుకు కృష్ణయ్యను తమ పార్టీల్లో చేర్చుకోవాలని ముమ్మర ప్రయత్నాలను చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కాగా తెలంగాణలో టిడిపికి ఇంకా కొందరు బలమైన నాయకులు ఉన్నారు. ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడిగా ఉన్న ఎల్. రమణ, సిఎం అభ్యర్థి, పార్టీ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య, పోలిట్‌బ్యూరో సభ్యులు మోత్కుపల్లి నర్సింహులు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, నామా నాగేశ్వరరావు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, సీనియర్ నేతలు ఇ. పెద్దిరెడ్డి, కొత్తకోట దయాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, తదితరులు ఉన్నారు. వీరికితోడు ప్రతి నియోజకవర్గంలో ప్రజల ఓటుబ్యాంకు, పార్టీ క్యాడర్ ఉన్నారు.

.పార్టీ పెద్దలు తెలంగాణ పార్టీని పట్టించుకోవటం లేదని దీంతో కొంత నిరుత్సాహంలో పార్టీ నాయకులు ఉన్నారనే అభి ప్రాయం వ్యక్తం అవుతోంది.

నకిలీ వజ్రంతో మోసగించిన నిందితుల అరెస్టు

కోటి 15లక్షల 20వేల రూపాయలు స్వాధీనం

నాంపల్లి, జనవరి 31 ప్రభాతవార్త : ఒక గాజుముక్కను వజ్రమని ఎంతగానో నమ్మించి కోటి 20లక్షల రూపాయలకు అమ్మి మోసానికి పాల్పడ్డ ఇద్దరు నిందితులను సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం వారిని అరెస్టు చేశారు. తమకందిన విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి నిందితుల వద్దనుండి కోటి 15లక్షల 20 వేల రూపాయలతోపాటు ఒక నకిలీ వజ్రాన్ని, వజ్రాన్ని పరీక్షించే డైమండ్ సెలెక్టర్-2, ఒక డిక్స్మిత్ ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్, ఒక అల్ట్రావా యిలెట్‌రేస్ మిషన్, ఒక టేబుల్ డెమండ్ సెలెక్టర్ లైట్, ఒక కెనాన్ జ్యువలరీ లోప్స్ 28ఎంఎం లెన్స్, ఒక డైమండ్ క్లిప్పర్, ఒక క్రౌన్ జెమ్ క్లీనర్, 2 సెల్‌ఫోన్లను వారివద్దనుండి స్వాధీనం చేసుకున్నట్లు బుధవారం మధ్యాహ్నం బషీర్‌బాగ్‌లోని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర పోలీసు కమిషనర్ వి.వి.సత్యనారాయణ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసానికి గురైన సనత్‌నగర్ నివాసి, వ్యాపారి అయిన 41 ఏళ్ల షేక్‌హాజి అలియాస్ షేక్ దావూద్ 30న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆసిఫ్‌నగర్ నివాసి,



ముత్యాలు, పగడాల వ్యాపారి అయిన 52 ఏళ్ల మహ్మద్ అతర్ సిద్ధిఖీ, బిహెచ్ఇఎల్, రామచంద్రాపురం నివాసి, ముత్యాలు, పగడాల వ్యాపారి అయిన 39 ఏళ్ల మహ్మద్ సలామ్‌ఖాన్ అలియాస్ సలామ్‌లు షేక్‌దావూద్‌ను స్వచ్ఛమైన 26 క్యారెట్ల వజ్రమని, దీని విలువ మార్కెట్‌లో పెద్దమొత్తంలో ఉంటుందని నమ్మించినట్లు, వారి మాటలను నమ్మిన దావూద్ ఈ నెల 18న నాంపల్లి స్టేషన్‌రోడ్‌లోని కామత్ హోటల్ ఎదురుగా ఉన్న స్వదేశ్ లాడ్జిముందు కోటి 20 లక్షల రూపాయలకు ఆ నకిలీ వజ్రాన్ని కొన్నట్లు తెలిపారు. వారం రోజుల తర్వాత ఎక్కువ రేటుకు కొనే కస్టమర్‌ను చూపించుమని అమ్మినవారిని కోరగా, ప్రతీసారి వారు దాటవేస్తూ వాయిదావేస్తూ రావడం, ఆ వజ్రాన్ని కొనడానికి తనకు అప్పిచ్చిన్న వాళ్ల డబ్బుకోసం ఒత్తిడి తేవడంతో బయట మార్కెట్‌లో అమ్ముదామని నిశ్చయించుకొని పోగా అది నకిలీ వజ్రమని, తొడుక్కొనే కోట్/షర్టులకు గుండీ అని తేలడంతో షాక్‌కు గురై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిందితులిద్దరూ 1996-2000 సంవత్సరం వరకు నాంపల్లిలోని మహ్మద్‌ఖాన్ జ్యువెలర్లీ షాపులో సేల్స్‌మెన్‌గా పనిచేసారని తెలిపారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులకు గురైన వీరు డబ్బు సంపాదించడానికి ఈ ఎత్తును రచించి, ఈ నెల 14న చార్మినార్ వద్ద ఆదివార మార్కెట్‌లోని ఆ నకిలీ వజ్రాన్ని 3,500 రూపా యలకు కొని, ఈ మోసానికి పాల్పడినట్లు వివరించారు.


నిందితుల వద్దనుండి స్వాధీనం చేసుకొన్న వాటిని అబిడ్స్ రోడ్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు తదుపరి విచారణ నిమిత్తం అప్పగించడం జరిగినట్లు ఆయన తెలిపారు.

ఈ అరెస్టులు హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ కమిషనర్ల నీతినిజాయితీ, అంకితభావం, చాకచక్యంతో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.రాధాకిషన్‌రావు నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ సాయిని శ్రీనివాసరావు, ఎస్ఐలు జి.తిమ్మప్ప, బి.కాంతారెడ్డి, సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సహకారంతో జరిపినట్లు నగర కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు.

హోంగార్డుల వేతనాల పెంపుదల,

పోలీసులతో సమానంగా అలవెన్సుల సాధనపై జిఓ జారీ

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: హోంగార్డులు ఎట్టకేలకు అనుకున్నది సాధించారు. వేతనాల పెంపుదలతో పాటు పోలీసులతో సమానంగా అలవెన్సుల విష యమై సుదీర్ఘ కాలంగా పోరాటం చేస్తున్న హోంగార్డులపై సిఎం కెసిఆర్ ఇటీవలే వరాల వర్షం కురిపించడం తెలిసిందే. ఈ వరాలకు సంబంధించిన అధికారిక జిఓను ప్రభుత్వం బుధవారం జారీ చేసింది. ఈ జిఓ ప్రకారం ప్రతి హోంగార్డుకు ఇక ముందు రోజుకు 675 రూపాయల వేతనం లభిస్తుంది. ఇదే సమయంలో ప్రతీ ఏడాది వెయ్యి రూపాయల ఇంక్రిమెంట్ లభిస్తుంది. ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న 2500 మంది హోంగార్డులకు పోలీసు కానిస్టేబుళ్లతో సమానంగా 30 శాతం అలవెన్సులు ఇస్తారు. పోలీసు కానిస్టేబుళ్లకు ఇస్తున్నట్లు యూనిఫాం అలవెన్సులు ప్రతీ ఏడాది ఇస్తారు. మహిళా హోంగార్డులకు ఇద్దరు సంతానం వరకు ఆరు నెలల ప్రసూతి సెలవులు ఇస్తారు. పురుష హోంగార్డులకు 15 రోజుల పాటు పితృత్వ సెలవులు ఇస్తారు. ముఖ్యమైన బందోబస్తులకు హాజరయ్యే హోంగార్డులకు పోలీసు కానిస్టేబుళ్ల కు ఇస్తున్నట్లుగా అలవెన్సులు ఇస్తారు. వైద్య సౌకర్యం కోసం పోలీసు ఆసుపత్రులను ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించారు. విధి నిర్వహణలో చనిపోయే హోం గార్డుల అంత్య క్రియల



అలవెన్సులను ఐదు వేల రూపాయల నుంచి 10 వేల రూపాయలకు పెంచారు. హోంగార్డులకు ఆరోగ్య బీమా సౌకర్యంతో పాటు రెండు పడగ ల ఇళ్లు ఇస్తారు. దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది, డిజిపి మహేందర్ రెడ్డిని ఆదేశించారు.

సర్కారుకు హోంగార్డుల సంఘం నేతల కృతజ్ఞతలు

హోంగార్డుల వేతనం పెంపుదల, ఇతరత్రా అలవెన్సుల విషయంలో సర్కారు జిఓ జారీ చేయడం పట్ల హోంగార్డుల సంఘం నేతలు రాజేందర్, అశోక్ సంతోషం వ్యక్తం చేశారు. సర్కారు ఖజానాకు భారమైనా ఈ విషయమై ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు సిఎం కెసిఆర్, కార్మిక, హోం మంత్రి నాయిని నరసింహా రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. హోంగార్డుల వేతనాల పెంపుదల విషయంలో తనవంతుగా కృషి చేసిన డిజిపి మహేందర్ రెడ్డికి కూడా సంఘం నేతలు కృతజ్ఞతలు చె ప్పారు. సర్కారు జారీ చేసిన జిఓతో హోంగార్డుల జీవితాల్లో వెలుగులు పండాయనివ వారు పేర్కొన్నారు.

హైకోర్టు భవనాలు అక్టోబర్‌కు సిద్ధం

అమరావతి, జనవరి31 ప్రభాతవార్త: ఈ ఏడాది అక్టోబర్ నాటికి అమరావతిలో హైకోర్టు భవ నాలు అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర మున్సిపల్ మంత్రి పి. నారాయణ తెలిపారు. రూ.110కోట్లతో హైకోర్టు భవన నిర్మాణ పనులు మార్చి మొదటివారంలో ప్రారంభమవుతాయని తెలిపారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ విజయవాడలో ఏప్రిల్ 12,13 తేదీల్లో సిటీ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పలు దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటారని తెలిపారు. శాంతి భద్రతలు, రవాణా సదుపాయాల దృష్ట్యా భవానీ ఐల్యాండ్‌లో సిటీ సమ్మిట్ నిర్వహణపై ప్రభుత్వం మొగ్గు చూపుతోందన్నారు. అమరా వతిలో ఐటీ టవర్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఐటీ పరిశ్రమలు స్థాపనకు అమరావతిలో వసతి సౌకర్యం కల్పిస్తే అమెరికాకు చెందిన ఐటీ పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబునాయుడు 10లక్షల చదరపు అడుగుల నిర్మాణంలో రెండు భవనాలు నిర్మించాలని నిర్ణయించారన్నారు. ఎన్టీఆర్ భారీ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు సిద్ధం అయినట్లు మంత్రితెలిపారు.

సహకార సంఘాలలో పర్సన్‌ఇన్‌చార్జీల నియామకం

కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో నిర్ణయం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి31: పదవీకాలం ముగుస్తున్న ప్రాథమిక సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, జిల్లా కేంద్రం మార్కెటింగ్ సంఘాలు,రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్(టిఎస్‌క్యాబ్) పాలకవర్గ కమిటీ సభ్యులను ఆరు నెలల పాటు పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా నియమించాలని నిర్ణయించామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం సచివాలయంలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమవేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని మొత్తం సహకార సంఘాలతో 456 సంఘాల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియగా, 427 సంఘాల పదవీకాలం ఫిబ్రవరి3తో ముగిస్తుంది. మిగతా సహకార సంస్థల పదవీకాలాలు కూడా ముగుస్తున్నాయి.

ఈ అంశంపై చర్చించడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి టి.హారీశ్‌రావు, ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజ శేఖర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్ర కరణ్‌రెడ్డిలతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సచి వాలయంలోని డి బ్లాక్‌లో సమావేశమైంది. ఆరు నెలలోగా మరోసారి సమావేశమై తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో టిఎస్‌క్యాబ్ ఛైర్మన్ రవీందర్‌రావు, వ్యవసాయ శాఖ సెక్రటరీ పార్థసారధి, మరో అధికారి వీరబ్రహ్మం, టిఎస్‌క్యాబ్ ఎండి నేత మురళి తదితరులు పాల్గొన్నారు.

సువర్ణముఖి పుష్కరాలు - భక్తుల సంబరాలు

విశేష సంఖ్యలో మహిళా భక్తుల హాజరు

శ్రీకాళహస్తి, జనవరి 31 ప్రభాతవార్త: నిత్యాగురుజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మాఘమాస పౌర్ణమి సందర్భంగా జరిగించే 'సువర్ణముఖి పుష్కరాలు' ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సాధారణంగా నదులకు 12 సంవత్సరాలకొక మారు పుష్కరాలుంటాయి. అయితే శ్రీకాళహస్తిలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న సువర్ణముఖి నదికి ప్రతి ఏటా పుష్కరమే. ప్రతి ఏడాది మాఘ పౌర్ణమి సందర్భంగా త్రిశూల స్నానం చేయించడం ఆనవాయితీ. బుధవారం త్రిశూల స్నానంతో ఈ పాడువిడి పోటు చేసుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు నిర్వహించే ఉత్సవాన్ని సద్యోముక్తి వ్రతం అని, ఏటి ఉత్సవం,చక్రస్నానం, త్రిశూలస్నానం అని చెబుతారు. ఈ సందర్భంగా త్రిశూలాన్ని స్నానమాచరిస్తారు కాబట్టి త్రిశూల స్నానం అని ప్రఖ్యాతి చెందింది. ఈ ఉత్సవం ఆలయ సంప్రదాయాలు, ఆచారాల మేరకు ఆలయార్చకులు నిర్వహించారు. ఉత్సవర్ల విగ్రహాలైన సోమాస్కందమూర్తి, జ్ఞానప్రసూనాంబదేవి, వళ్ళి సుబ్రమణ్యం స్వామి, వినాయకుడు, భక్తకన్నప్ప, చండికేశ్వరుల విగ్రహాల్ని అలంకార మండపంలో అలంకార గురుకుల్ రాజేష్ చక్కగా ముస్తాబు చేసి బోయిలు మోసుకొస్తుండగా మేళతాళాలు మంగళవాయిద్యాలతో సన్నిధివీధి గుండా జలవినాయకుని ఆలయం నుంచి సువర్ణముఖి నదిలోకి తీసుకొచ్చారు. ఆలయ ప్రధానార్చకులు స్వామినాథన్‌గురుకుల్ సంకల్పంతో పండమార్చకులు పూజలు అభిషేకాలు, హోమాలు ప్రారంభించారు. ఆలయ వేద పండితులు, సద్యోముక్తి ఉత్సవానికి సంబంధించి స్థలపురాణంలోని కథను చదివి భక్తులకు వినిపించారు. తరువాత త్రిశూలాన్ని నది స్నానానికి తీసుకెళ్ళారు, త్రిశూలాన్ని వెంట వేదపండితులు మంత్రాల్ని ఘోషిస్తూ నదిలో స్నానమాచరింపజేశారు.



బుధవారం మఘ పౌర్ణమి సందర్భంగా సద్యోముక్తి వ్రతానికి సువర్ణముఖి నదిలో త్రిశూల స్నానం

అధికసంఖ్యలో హాజరైన మహిళలు

ప్రతి ఏడాది చోటు చేసుకున్నట్లే త్రిశూలంతో పాటు స్నానమాచరించడానికి మహిళా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలయాధికారులు, పోలీసులు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాలు చుట్టుపక్కల గ్రామాలకు పండగ వాతావరణాన్ని కల్పిస్తుంది. కార్యక్రమాల్లో ఆలయ ఇఒడి.బ్రమరాంబతో పాటు ఎఇఒ శ్రీనివాసులురెడ్డి, ఇఇ వెంకటనారాయణ,తదితరులు పల్గోన్నార

శ్రీవారి ఆలయంలో పూర్తిస్థాయిలో కదిలే పైకప్పు

తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు

తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతిథి: తిరుమలకు విచ్చేసే భక్తులకు శ్రీవారి ఆలయం లోపల మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. ఆలయం లోపల భక్తులు ఎండకు,వర్షానికి ఇబ్బంది పడకుండా అవసరమైన చోట్ల కదిలేపైకప్పులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కదిలేపైకప్పులను ఏర్పాటుచేయడానికి పలువురు దాతలు ముందుకు వచ్చారని తెలిపారు. రానున్న మూడునెలల్లో తిరుమలలో శ్రీవారి ఆలయంలో పూర్తిస్థాయిలో అవసరమైన చోట్ల కదిలేపైకప్పులను ఏర్పాటు చేస్తామన్నారు. బుధవారం ఉదయం జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, ఆలయ డిప్యూటీ ఇవో కోదండ రామారావుతో కలసి శ్రీవారి ఆలయంలో ఏర్పాటు చేస్తున్న కదిలేకప్పులను పరిశీలించారు. శ్రీవారి ఆలయంలో రానున్న మూడునెలల్లో పూర్తిస్థాయిలో కదిలేకప్పులను ఏర్పాటుచేస్తామన్నారు. హైదరాబాద్ బ్యాడింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీక్రికెటర్ చాముండీశ్వరినాథ్ 50,14 ,400లక్షల రూపాయలు విరాళామిచ్చినట్లు తెలిపారు. ఈ మొత్తంతో ఆలయంలో తిరుమల



రాయమండపం తరువాత కల్యాణమండపానికి వెళ్ళే మార్గంలో కదిలే పైకప్పును ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మైహోమ్‌గ్రూప్‌ఛైర్మన్ రామేశ్వరరావు 1.01లక్షల రూపాయలు విరాళం ఇచ్చారని తెలిపారు. ఇందులో 74లక్షలు రూపాయలు వెచ్చించి పడికావలినుంచి ధ్వజస్తంభంవరకు కదిలేపైకప్పును ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆలయ ప్రదక్షిణ మార్గంలో వకుళమాత పోటు,పరకామణి, సబేరా ప్రాంతాల్లో కదిలే పైకప్పు ఏర్పాటుకు దాతలు ముందుకు వచ్చారని, కొంత మొత్తం విరాళమిచ్చారని చెప్పారు.

కర్ణాటక ఇనుపఖనిజం కేసుల దర్యాప్తునకు మళ్లీ రెక్కలు

ఎస్‌ఐటికి ఏడాది గడువు కేబినెట్ తీర్మానం

బెంగళూరు,జనవరి 31,(ప్రభాతవార్త): కర్ణాటకలో గతంలో సంకీర్ణప్రభుత్వం కాలం నుంచి యడ్యూరప్ప హయాం వరకు వివిధ బందర్ల ద్వారా విదేశాలకు అక్రమంగా రవాణాజరిగిన కోట్లాది టన్నుల ఇనుపఖనిజం వ్యవహారాన్ని వెలికితీసేందుకు ఏర్పాటైన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం గడువును మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ రాష్ట్ర మంత్రివర్గం బుధవారం తీర్మానం చేసింది.బెంగళూరులో బుధవారం ముఖ్యమంత్రి సిద్దరామయ్య అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను న్యాయశాఖమంత్రి టిబి.జయచంద్ర విలేకరులకు తెలియజేశారు.గనుల ఇనుపఖనిజం అక్రమరవాణా గురించి జస్టీస్ ఎన్.సంతోష్‌హెగ్డే రూపొందించిన లోకాయుక్త నివేదికల ఆధారంగా సిబిఐ చేత దర్యాప్తు జరపాలని సెంట్రల్ ఎన్‌పవర్‌మెంట్ కమిటి సుప్రీంకోర్టుకు సిఫార్సు చేసింది.దీనిపై సిబిఐ నాలుగు సంవత్సరాల పాటు దర్యాప్తు జరిపి సదరు కేసుల్లో ఎలాంటి అక్రమాలు జరగలేదని చేతులెత్తేసింది.కర్ణాటకలోని నవమంగళూరు, బెలకెరి బందర్లు, గోవాలోని మార్మ్‌గోవా,పనాజి బందర్ల నుంచి 1085షిప్‌మెంట్లలో 2కోట్ల 85లక్షల మెట్రిక్‌టన్నుల ఇనుపఖనిజం తరలిపోయింది. మొత్తం 76 కంపెనీలు ఈ పాపానికి పాల్పడి రాష్ట్ర ఖజనాకు 15వేలకోట్ల రూపాయలకు పైగా పన్నులను వంచించారు. ఈకేసుల పట్ల సిబిఐ క్లీన్‌చిట్ ఇచ్చిన నేపథ్యంలో కర్ణాటక నుంచే వీటి దర్యాప్తును ముమ్మరం చేయాలని సిద్దరామయ్య ప్రభుత్వం సంకల్పించింది. సిబిఐ కేంద్ర ప్రభుత్వం కీలు బొమ్మగా మారిందనే అభిప్రాయానికి వచ్చిన కర్ణాటక ప్రభుత్వం స్వతంత్ర దర్యాప్తు సంస్థ చేత మళ్లీ కేసులను తిరగదోడించేందుకు వేదికను సిద్దం చేసింది.త్వరలో రాష్ట్ర విధానసభ ఎన్నికలు జరగనుండటం,ఇనుపఖనిజం అక్రమాల కేసుల్లో కీలకపాత్రదారులు బళ్లారి రెడ్డిబ్రదర్స్‌ను కట్టడి చేసేందుకు సదరు కేసులను ఎస్‌ఐటికు బదలాయింపు చేస్తూ తీర్మానించింది.ఎస్‌ఐటిను బలోపేతం చేయటం ద్వారా ఇనుపఖనిజం అక్రమాల్లో పాలుపంచుకున్న వ్యక్తులు సంస్థలు కంపెనీలు,మధ్యదళారులు,ఉన్నతాధికారులు,బడాబాబుల భరతం పట్టనుందని మంత్రి చెప్పారు. లోకాయుక్త సమర్పించిన రెండు నివేదికలను ఈనెల 6నుంచి ప్రారంభం అయ్యే శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టి అనుమతులు తీసుకుంటామని తెలిపారు.

బెంగళూరు ఉపనగర రైలు పథకానికి పచ్చజెండా

రాజధాని నగరం బెంగళూరు చుట్టుపక్కల ప్రాంతాలకు నిరంతరం సర్క్యూట్ రైళ్లను తిప్పేందుకు ప్రభుత్వం ఉపనగర రైలుపథకానికి పచ్చజెండా ఊపింది.బెంగళూరు నుంచి చుట్టుపక్కల ఉన్న 100కిలోమీటర్ల పరిధిలోని ప్రముఖ పట్టణాలకు సుమారు 58రైళ్లను తిప్పేలా ఈపథకానికి రూపకల్పన చేశారు.మొత్తం 1945కోట్ల రూపాయలు వీటికి వ్యయం చేయనున్నారు.ఇందుకోసం స్పెషల్‌పర్పస్ వెహికల్‌ను ఏర్పాటుచేయనున్నారు. తొలివిడతగా కర్ణాటక ప్రభుత్వం తనవాటాగా 349కోట్ల రూపాయలను విడుదల చేయాలని తీర్మానించారు.

బెంగళూరునుంచి మండ్య 92కిలోమీటర్లు,యలహంకనుంచి చిక్కబళ్లాపుర 44కిలోమీటర్లు,యలహంక నుంచి దొడ్డబళ్లాపురకు, బెంగళూరు నుంచి బంగారుపేటకు,యశ్వంతపుర నుంచి నెలమంగల,సోలదేవనహళ్లి నుంచి కుణిగల్ వరకు ఈ సర్క్యులర్ రైళ్లు సంచరిస్తాయి. బెళగావి తాలూకా సూళెబావి గ్రామంలో 250 ఎకరాల భూమిను నూతనంగా రాడార్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు భారతీయవాయుసేనకు ఉచితంగా మంజూరు చేస్తూ తీర్మానించారు.చామరాజనగర జిల్లా కొళ్లేగాల తాలూకాలోని సరగూరు గ్రామానికి కావేరి నది నుంచి జలాలను ఎత్తిపోతల ద్వారా తరలించి చెరువులను నింపే 129కోట్ల రూపాయల పనులకు అనుమతితనిచ్చింది.

తిరుమల శ్రీవారి ఆలయం మూత



బుధవారం శ్రీవారి ఆలయం మూసివేసిన తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, తదితరులు

చంద్రగ్రహణం ప్రభావంతో కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని బుధవారం ఉదయం 11గంటలకు మూసివేశారు. మాఘపౌర్ణమి రోజు సాయంత్రం సంభవించిన సంపూర్ణ చంద్రగ్రహణంతో గ్రహణం ప్రభావానికి ముందు 11గంటలు ఆలయం మూసివేయడం ఆనవాయితీ. చంద్రగ్రహణం కారణంగా బుధవారం ఉదయం తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు, ఆలయ ఓఎస్‌డి డాలరుశేషాద్రి పర్యవేక్షణలో అర్చకులు ఆలయం తలుపులు మూసివేశారు. ఉదయం మూతబడిన శ్రీవారి ఆలయం తలుపులు గ్రహణం వీడిన తరువాత రాత్రి 9.30గంటలకు ఆలయ తలుపులు తెరిచి శుద్ధి,పుణ్యాహవచనం,రాత్రి కైంకర్యాలు అనంతరం సర్వదర్శనం భక్తులను అనుతించారు. చంద్రగ్రహణం కారణంగా బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు టిటిడి అన్ని దర్శనాలను రద్దుచేసింది. రాత్రి 10గంటలనుంచి సర్వదర్శనం భక్తులను శ్రీవారి దర్శనానికి అనుమతించారు.

తిtfOfలలో రేపు డయల్ యువర్ ఇఒ

తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో టిటిడి "డయల్ యువర్ ఇవో"కార్యక్రమానికి భక్తులు 0877-2263261 ఈ ఫోన్‌నంబర్‌కు కాల్‌చేయాల్సి వుంటుంది. ప్రతినెలా మొదటిశుక్రవారం డయల్ యువర్ టిటిడి ఇవో నిర్వహిస్తారు. ఫిబ్రవరి 2వతేదీ శుక్రవారం సందర్భంగా ఈ కార్యక్రమానికి భక్తులు ఫోన్‌చేసి తమ సమస్యలు,సూచనలు,ఫిర్యాదులు తెలియజేయవచ్చు.

వాణిజ్య పన్నుల శాఖ అధికారి ఇంట్లో ఎసిబి సోదాలు

ఒకేసారి ప్రధాన నగరాల్లో సోదాలు

ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని అనుమానం

శ్రీకాకుళం, జనవరి 31,(ప్రభాతవార్త): రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో అడిషనల్ కమీషనర్‌గా పనిచేస్తున్న నగరానికి చెందిన గెడ్డాపు లక్ష్మీప్రసాద్ కుటుంబ సభ్యుల నివాసాలలో ఏసీబి అధికారులు ఏక కాలంలో సోదాలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయి అధికారి కావడంతో నగరంలో అవినీతి శాఖ అధికారులు చేస్తున్న సోదాలు పెద్ద ఎత్తున కలకలం రేపాయి. బుధవారం స్థానిక విశాఖ ఏ కాలనీలో నివాసముంటున్న లక్ష్మీప్రసాద్ సోదరులు రాజేంద్రప్రసాద్, శ్రీకృష్ణప్రసాద్‌ల నివాసాలను అధికారులు ఉదయం 7 గంటల ప్రాంతంలో సోదాలు జరిపి పలు కీలక డాక్యుమెంట్‌లు స్వాదీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో గెడ్డాపు సత్యం, ఇతర సోదరుల ఆస్తుల వివరాలను ఏసీబి అధికారులు నిశితంగా పరిశీలించారు. ఇదే సమయంలో పోలాకిలో గల లక్ష్మీప్రసాద్ బంధువుల ఇళ్లలో కూడా సోదాలు చేసినట్లు ఏసిబి అధికారులు చెప్పారు. విశాఖ ఏ కాలనీలో గల మూడంతస్తుల భవనం కూడా లక్ష్మీప్రసాద్ పేరున ఉందని వారి పరిశీలనలో తేలింది. విశాఖపట్నం, శ్రీకాకుళం ఏసీబి డిఎస్పీలు రాజేంద్రప్రసాద్, కరణం రాజేంద్ర పర్యవేక్షణలో ఈ దాడుల్లో సిఐ రమేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో అడిషనల్ కమీషర్‌గా పనిచేస్తున్న లక్ష్మీప్రసాద్ ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి 20 ప్రాంతాలు ప్రత్యేక బృందాలు తనిఖీలు జరుపుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి యనమల రామకృష్ణుడు వెంట ఓఎస్‌డిగా కొన్నాళ్ళ క్రితం వరకు విధులు నిర్వహించిన లక్ష్మీప్రసాద్ ఆదాయానకి మించిన ఆస్తులు కలిగిఉన్నారని అవినీతి నిరోదక శాఖ సోదాలు నిర్వహిస్తున్నారు. లక్ష్మీప్రసాద్ నివాసంతో పాటు విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, హైదరాబాదులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర అవినీతి నిరోదక శాఖ డైరెక్టర్ జనరల్ ఆర్పీ ఠాకూర్ పర్యవేక్షణలో అనిసా బృందాలతో పాటు, సీఐడి విభాగానికి చెందిన బృందాలు సోదాలలో పాల్గొన్నాయి. ఇదిలా ఉండగా ఆయన సోదరుడు న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవలజరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి వీరి కుటుంబంపై ప్రభుత్వం కొంచెం ప్రతికూలంగా ఉందన్న గుసగుసలున్నాయ. లక్ష్మీప్రసాద్ తండ్రి గెడ్డాపు సత్యం మాస్టారుకు జిల్లాలో మంచి పేరు ప్రతిష్టలున్నాయి. ఇటువంటి కుటుంబం నుంచి వచ్చిన లక్ష్మీ ప్రసాద్ అవినీతి చేసేందుకు సాహసించడమనేది నగరంలో ప్రధానంగా చర్చ జరుగుతుంది.

లక్ష్మీప్రసాద్‌కు క్యాన్సర్ సోకడంతో ప్రస్తుతం సెలవులో ఉంటూ చికిత్స పొందుతున్నారు. ఆయన భార్య ప్రమాదంలో గాయపడి దాదాపు రెండేళ్ళ నుంచి కోమాలో ఉన్నట్లు తెలుస్తుంది. కుటుంబం మొత్తం ఉమ్మడిగా ఉండడంతో సోదరుల ఆస్తులు కూడా ఏసీబి అధికారులు లక్ష్మీప్రసాద్ ఖాతాలో జమచేస్తున్నట్లు విమర్శలు కూడా ఉన్నాయి. ఏదేమైనా పెద్ద ఎత్తున ఏసీబి, అనీసా అధికారులు లక్ష్మీప్రసాద్ ఇంటిపై సోదాలు నిర్వహించడంపై చర్చ జరుగుతుంది.



రామకృష్ణతీర్థముక్కోటి సందర్భంగా బుధవారం ఉదయం రామకృష్ణతీర్థంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తిరుమలలో వైభవంగా రామకృష్ణతీర్థముక్కోటి

తిరుమల,జనవరి 31 ప్రభాతవార్తప్రతినిధి: మాఘ మాసంలో పుష్యమినక్షత్రంతో కూడిన పౌర్ణమి కావడంతో తిరుమలలోని రామకృష్ణతీర్థంలో ముక్కోటితో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. రామకృష్ణతీర్థముక్కోటి సందర్భంగా బుధవారం ఉదయం రామకృష్ణతీర్థంలో వైభవంగా శ్రీరాముడు, శ్రీకృష్ణుని విగ్రహాలకు విశేష అభిషేకం చేశారు. ఉదయం శ్రీవారి ఆలయంనుంచి వైదికులు మంత్రోచ్చరణలతో ఊరేగింపుగా బయలుదేరి రామకృష్ణ తీర్థానికి చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదం వితరణచేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్‌వో ఆకెరవికృష్ణ ,విజివో రవీంద్రారెడ్డి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఈ ఏడాది చివరికి పేరూరు డ్యాంకు నీరు

మంత్రులు పరిటాల సునీత, దేవినేని

చెన్నేకొత్తపల్లి,జనవరి 31 ,ప్రభాతవార్త: ఈ ఏడాది చివరి నాటికి రామగిరి మండలంలోని పేరూరు డ్యాంను కృష్ణా జలాలలో నింపడం జరుగుతుందని జిల్లా మంత్రి పరిటాల సునీత, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావులు అన్నారు. మండల పరిధిలోని నాగసముద్రం పెద్ద చెరువులో బుధవారం జలహారతి మహోత్సవానికి మంత్రులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చెరువు వద్దకు చేరుకున్న మంత్రులకు వేద బ్రాహ్మణులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. చెరువును కృష్ణా జలాలతో నింపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన కేక్‌ను మంత్రులు కట్‌చేశారు. ఈ సంధర్భంగా చెరువులో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రులు విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమను రతనాల సీమగా చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. అతి తక్కువ వర్షపాతం నమోదు అయ్యే జిల్లాలో అనంతపురము జిల్లా రెండవదని ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలన్నదే సీఎం లక్ష్యం అన్నారు. వందల కిలోమీటర్ల దూరంలోని కృష్ణాజలాలను అనంతపురము జిల్లాకు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు మూడు దశాబ్దాల క్రితం హంద్రీనీవా సుజల స్రవంతికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కాలువ ద్వారా ఈ ప్రాంతాలకు కృష్ణానీటిని తీసుకువచ్చారన్నారు. చంద్రబాబునాయుడు పాదయాత్రగా పేరూరుకు వచ్చినపుడు వర్షాలు లేక రైతుల పడుతున్న కష్టాలను కళ్ళారా చేసిన ఆయన ఈ డ్యాంకు కృష్ణా జలాలతో నింపు తానని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన వాగ్దానం మేర కు డ్యాంకు నీటితో నింపడం జరుగుతుం దన్నారు. ఈ ఏడాది చివరికి పేరూరు,బీటీపీ డ్యాం లను నీటితో నింపడం జరుగుతుందన్నారు. వీటికి నీరు చేరితే రెండు డ్యాంల కింద దాదాపు 50 వేల ఎకరాలు సాగుకు అనువుగా ఉంటుందన్నారు.. చెరువు లకు నీరు చేరడం ద్వారా చుట్టు పక్కల భూగర్బ జలాలు అభివృద్ధి చెందడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తునా న్నరన్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని కాంగ్రెస్, వైఎస్సార్ సీపీ పార్టీలు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు వైఎస్సారేసీపీకి అభ్యర్థులు కరువు అవుతారన్నారు.



బుధవారం బెజవాడ బార్ అసోసియేషన్ హాలో లాయర్స్ మాస ప్రతిక 2018 సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు, సోము కృష్ణమూర్తి, తదితరులు

మహిళా సమస్యలపై నినదించిన నల్లాని

ఢిల్లీలో ఆకట్టుకున్న ప్రసంగం

అనంతపురం కల్చరల్, జనవరి 31 ప్రభాతవార్త: దేశ రాజధాని ఢిల్లీలో తెలుగు మహిళ మహిళా సమస్యలపై తన ప్రసంగంలో పలు అంశాలపై నినదించి పలువురిని ఆలోచింపచేసింది నల్లాని రాజేశ్వరి. జాతీయ మహిళా కమిషన్ రజతోత్సవ వేడుకలు బుధవారం ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి కేంద్ర మహిళ, శిశు అభివృద్ధి శాఖ మంత్రి మేనకాగాంధీ, జాతీయ మహిళా కమిషన్ ఇంఛార్జి ఛైర్మన్ రేఖాశర్మ, ఏపీ, తెలంగాణా మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్లు నన్నపనేని రాజకుమారి, త్రిపురాన వెంకటరత్నం, దేశవ్యాప్తంగా 7వేల మంది మహిళా ప్రతినిధులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా నుంచి భారత ప్రభుత్వ రాజ్య మహిళా సమ్మాన్ అవార్డు గ్రహీత, సామాజిక కార్యకర్త నల్లాని రాజేశ్వరి, ఏపీ మహిళా కమిషన్ మెంబరు ఫర్వీన్‌బాను, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు, అనంతపురం నగర మేయర్ మదమంచి స్వరూప, ఏపీ మహిళా ఆర్థిక సహకార సంస్థ డైరెక్టర్, గార్లదిన్నె జడ్పీటీసీ విశాలాక్షిలు హాజరయ్యారు. రజోత్సవ వేడుకల్లో నల్లాని రాజేశ్వరి మాట్లాడుతూ జాతీయస్థాయి వేదికపై మాట్లాడే అవకాశం రావడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. విద్య, ఉపాధి ద్వారా మహిళలు సాధికారత సాధించినపుడే వారికి ఆత్మగౌరవ, స్వావలంబన సాధ్యమన్నారు. దేశంలో లింగ సమానత్వం, స్త్రీ విద్య, వితంతు వివాహాలపై 19, 20వ శతాబ్దాల్లోనే వరుసగా మహిళలు తమ పోరాటాలను విస్తృతం చేశారన్నారు. స్వయం ప్రతిపత్తి గల చట్టబద్ధమైన సంస్థగా జాతీయ మహిళా కమిషన్ 1992 జనవరి 31వ తేదీ ఏర్పడిందని, పాతికేళ్లలో 5 మంది మహిళా ప్రతినిధులు విశేష సేవలందించడం హర్షణీయమన్నారు.

ఎస్‌సి,ఎస్‌టి న్యాయవాదుల స్టైపెండ్ పెంచేందుకు కృషి చేస్తా

కమీషన్ సభ్యులు నరహరి వరప్రసాద్

విజయవాడ క్రైం,జనవరి 31,ప్రభాతవార్త: ఎస్‌సి,ఎస్‌టి న్యాయవాదులకు,లా పట్టభద్రులకు స్టైఫండ్ పెంచేందుకు కృషి చేస్తానని ఎస్‌సి,ఎస్‌టి రాష్ట్ర కమీషన్ సభ్యులు నరహరి వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం బెజవాడ బార్ అసోసియేషన్ హాఉలో లాయర్స్ మాస ప్రతిక 2018 సంవత్సరపు క్యాలెండర్‌ను ముఖ్య అతిథిగా హాజరైన ఆయనతో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సోము కృష్ణమూర్తి,కార్యదర్శి కందుల శ్రీనివాసరావు,ఎస్‌సి,ఎస్‌టి న్యాయవాదులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సోము కృష్ణమూర్తి,ఎస్‌సి,ఎస్‌టి న్యాయవాదులు ఆయనను కలిసి ఎస్‌సి,ఎస్‌టి న్యాయవాదులకు సబ్సిడీతో కూడిన లాప్‌ట్యాప్‌లు కావాలని, స్టైఫండ్‌ను పెంచాలని కోరారు. దానికి స్పందించిన ఆన మాట్లాడుతూ స్టైఫండ్‌తో పాటు, సబ్సిడీతో కూడిన లాప్‌ట్యాప్‌లు,హెల్త్ కార్డులు ఇచ్చే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. అంతేకాక రాష్ట్రం లోని దళిత గిరిజనులకు ఉపాధి లేని నిరుద్యోగులకు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని,విదేశాలకు అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యావిధానంలో, ప్రంచ స్థాయిలో ఉన్న యూనివర్శిటీల్లో అత్యున్నతమైన విద్యా నైపుణ్యత పొందడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల రూపాయలు, సబ్సిడీ రూ.10 లక్షలు రాయితీని రుణ రూపంలో,ఉచిత విమాన ఛార్జీలు ఇవ్వడం జరుతోందన్నారు. బెజవాడ బార్ అధ్యక్షులు సోము కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాసరావులు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయింది కాబట్టి హైకోర్టును విభజించి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో లాయర్స్ వాయిస్ ఎడిటర్ ఎస్.రాజారెడ్డి,విజయవాడ తదితరులు పల్గోన్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాల కేసులో తమిళ పోలీసుల సహాయం

తిరుపతి, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి సమీపంలో లభించిన ఎలక్ట్రానిక్ పరికరాల కేసులో తమిళనాడు పోలీసుల సహాయం తీసుకుంటున్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులు ఉన్న బ్యాగుపై తమిళనాడు నగరం తిరుచ్చి పేరు ఉండటంతో, ఆ వస్తువులు అక్కడ నుంచి వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. దీనిపై టాస్క్ ఫోర్సు ఐజి కాంతారావు మాట్లాడుతూ చెన్నైలోని 'క్యూ' బ్రాంచి పోలీసులకు కూడా సమాచారం అందజేసినట్లు తెలిపారు. వారి ద్వారా కూడా వివరాలు సేకరించి, దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు. స్థానికంగా ఈ కేసుకు సంబంధించిన వివరాలు తెలియజేసిన వారికి పది వేల రూపాయల బహుమతిని అందజేయనున్నట్లు తెలిపారు. కేసును పురోగతి వేగంగా ఉందని, త్వరలోనే పలు కీలకమైన విషయాలు వెలుగుచూసే అవకాశం ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా, ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్న బ్యాగు అక్కడకు ఎలా వెళ్లిందనే విషయంపై తిరుపతి అర్బన్ పోలీసులు కూడా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. శ్రీవారి మెట్టుకు వెళ్లడానికి ముందు శ్రీనివాస మంగాపురం వద్ద చెక్ పోస్టు ఉన్నప్పటికీ, అక్కడ పెద్ద తనిఖీలు ఉండవు. దీంతో నిందితులు ఈ మార్గాన్ని ఎంపిక చేసుకుని ఉండవచ్చునని భావిస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై దాడి కేసులో కూడా ఇదే విధంగా సంఘ విద్రోహ శక్తులకు సంబంధించిన టెక్నికల్ టీమ్ మూడు నాలుగు నెలల ముందు నుంచి అక్కడ మకాం వేసి ఒకొక్క వస్తువు అక్కడకు చేర్చుకుంటూ బాంబు పేలుడు చేపట్టింది.

కనువిందు చేసిన సంపూర్ణ చంద్రగ్రహణం

నందిగామ,జనవరి31,ప్రభాతవార్త: ఆకాశంలో అద్భుతం చోటుచేసుకుంది. ఆలస్యంగా దర్శనమిచ్చిన బుధవారం రాత్రి కృష్ణాజిల్లాలో సంపూర్ణ చంద్రగ్రహణం ప్రజలకు కనువిందు చేసింది.ప్రజలకు సింధూర శశాంకుడు, నీలిచందమామ,అసాధారణ చంద్రులను చూసే అవకాశం లభించింది.నాగాయలంక,మచిలీపట్టణం తదితర సముద్ర తీర ప్రాంతాల్లోను, విజయవాడ,నందిగామ,చందర్లపాడు తదితర ప్రాంతాల్లో చంద్రుని దర్శనం గ్రహణం సమయంలో వింతగా ఉండి అందరిని ఆకట్టుకుంది.సంప్రదాయక నమ్మకాలకు భిన్నంగా ప్రజలందరు బయటకు వచ్చి అరుదయిన చంద్రగ్రహణాన్ని దర్శనం చేసుకున్నారు.గ్రహణం సాయంత్రం అయిదున్నర గంటలకు మొదలవుతుందని శాస్త్రవేత్తలు వెల్లడించినా జిల్లాలో మాత్రం అనేక ప్రాంతాల్లో 6.40 ప్రాంతంలో దర్శనమిచ్చింది.

తెనాలిలో పట్టపగలు రూ.5.30 లక్షలు చోరీ

తెనాలిటౌన్, జనవరి31, ప్రభాతవార్త: బ్యాంకు నుండి డబ్బు డ్రా చేశాడు... అక్కడ నుండి ఎండీవో ఆఫీసులో కాగితాలు తీసుకునేందుకు తన కారును కార్యాలయం వద్ద నిలిపి లోపలికి వెళ్ళాడు... పట్టుమని నాలుగురోజులు క్రితం పెదరావూరులో జరిగిన దారిదోపిడి సంఘటన మరువక ముందే తెనాలి నడిబొడ్డున, పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో నడిరోడ్డుపై ప్రభుత్వ కార్యాలయం ఎదుట దొంగతనం జరగటం చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్ళితే జగ్గడిగుంటపాలెంకు చెందిన సర్పంచ్ రామసుబ్బారావు ప్రతినెలా ఇచ్చే పింఛన్ డబ్బు డ్రాచేసేందుకు బుధవారం మారీసుపేటలోని ఆంధ్రాబ్యాంకు వెళ్ళి రూ.6.40 లక్షలు డ్రాచేసి తన కారులో పింఛన్ ఫారాలు తీసుకునేందుకు ఎండీవో కార్యాలయం వద్ద కారు నిలిపి లోపలకి వెళ్ళారు. ఫారావాటిలో రూ.5. 30లక్షలు చోరీకి గురైనట్లు గుర్తించి స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. డిఎస్‌పి స్నేహిత హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వృద్ధ దంపతుల ఆత్మహత్య

విజయవాడ క్రైం,జనవరి 31,ప్రభాతవార్త: ఏం కష్టమొచ్చిందో ఏమో కాని విజయవాడలో ఒక వృద్ధ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.అయిన వారి ఆదరణ కరువై వీరు చూసే దిక్కు లేక వీరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరు కొంత కాలం వృద్ధాశ్రమంలో ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. భవానీపురం,బ్యాంక్ సెంటర్ నివాసితులైన తుమ్మలపల్లి రామకృష్ణ,నాగసత్యరాణిలు భార్యభర్తలు. కొంత కాలంగా నాగరాణి పక్షవాతం జబ్బుతో భాధపడుతున్నారు.మంచానికి పరిమితమైన అయిన వారిని ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక భార్యభర్తలు విజయవాడ,నక్కల రోడ్డు లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేరి,ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే తమ ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని,తన భార్యకు పక్షవాతం తగ్గదనే మన స్తాపంతో ఆత్మహత్య చేసుకుంటున్నా మని,తమ మరణానికి ఎవరినీ భాధ్యులను చేయవద్దని ఎంతో ఆవేదనతో భర్త రామకృష్ణ రాసిన స్యూసైడ్ లెటర్ చూపరులను కంటతడి పెట్టించిం ది. వీరు కొంత కాలం పాటు వృధ్ధాశ్ర మంలో ఎందుకున్నారు,వీరికి ఎంతమంది పిల్లలు, పిల్లల ఆదరణ కరువై మనస్తాపానికి గురయ్యారా అని పోలీసులు దర్యాప్తుజరుపుతున్నట్లు సమాచారం.

సముద్రంలో మునిగిపోతున్న సుందర్‌బన్ దీవులు

భూతాపం పసిఫిక్ ద్వీపాలకే పరిమితం కాదు. సుందర్‌బన్ దీవులకు కూడా ప్రమాదకరంగా పరిణ మిస్తోంది. అయినా ఏ ప్రభుత్వం దీన్ని తెలుసు కోవడం లేదు. సుంద ర్‌బన్ నది ముఖ ద్వారంలో కోస్తా గ్రామాల న్నీ సముద్ర ఉప్పెనకు కొట్టుకుని పోతున్నాయి. బంగాళా ఖాతం లో గంగా నదీ సంగమం దగ్గర 1. 60.000 మంది నివసిస్తున్న పెద్ద దీవి సగర్‌లోని ప్రజలకు సముద్రం ఉప్పొంగుతుండడం దినదిన గండంగా మారింది. తీరప్రాంతం కోతకు గురికావడం సముద్ర మట్టాలు అమాంతంగా పెరిగిపోవడం,అనుకోలేని విధంగా కెరటాలు ఉవ్వెత్తున విరుచుకు పడడం, నేలంతా ఉప్పుబారడం, భయంకర తుపాన్లు ఈ దీవుల్లో నిత్య అనుభవాలు అవుతున్నాయి.100 కు పైగా ఉన్న సుందర్‌బన్ దీవుల సముదాయంలో 54 దీవుల్లో జనం ఎవరూ నివాసం ఉండడం లేదు. వీటిలో బెడ్ ఫోర్టు, లోహ్‌చెర, కబస్‌గడి, సుపారిభంగ దీవులు సముద్రంలో ఎప్పుడోమునిగాయి.ఘోరమర, మౌసుని,వంటి దీవుల్లో జనం ఎక్కువ నివాసం ఉంటున్నారు. అయితే ఈ దీవులు భూములను కోల్పోతున్నాయి.ఇవి కూడా త్వరలో మాయమవుతాయి. ప్రపంచంలో ఇటువంటి విషాద పరిస్థితి పసిఫిక్ దీవుల్లోనూ కనిపిస్తోంది. తువలు, కిరిబటి,ఫిజి, దీవులు ముప్పునకు గురవు తున్నాయి. పసిఫిక్‌లో జాతీయ దీవి కిరిబటి.దాదాపు 1.10. 000 మంది ఇక్కడ నివసిస్తున్నారు. చుట్టూ ఉన్న 30 పగడాల దిబ్బలు, రెమ్మల దీవుల్లో చాలా మంది బతుకుతున్నారు. భూ మధ్య రేఖపై ఈ ప్రాంతం ఉండడంతో ప్రపంచం మొత్తం మీద ఇక్కడ సముద్ర మట్టం రెట్టింపు ఉంటుంది. మా ప్రజల మాతృ భూమి, మాజీవన సంస్కృతి, అపాయంలో పడింది.దేశం అంతా సముద్ర గర్భంలో గుంకి పోతోంది" అని కిరిబటి మాజి అధ్యక్షుడు అనోట్ టాంగ్ గత నవంబర్ లో జరిగిన బాన్ పర్యావరణ సదస్సులో ఆవేదన వెలిబు చ్చారు. 2014 లో ఫిజి దీవుల్లోని వనుయలెవు ప్రాంతంలో20 చదరపు కిలోమీటర్ల పరిధి గల ప్రాంతాన్ని కొనుగోలు చేశారు. ఇది కిరిబటికి 2000 కి. మీ దూరంలో ఉంది. ఆ ప్రాంతానికి ప్రతి ఒక్కరిని చేర్చలేం. కానీ ఇది తప్పనిసరి అవుతుంది. వాతావరణ మార్పు ఫలితంగా పల్లపు ప్రాంతాల దీవుల కష్ట నష్టాలు చెప్పడానికి వీలు లేదు. ఈ దుస్థితి ప్రపంచ స్థాయిలో అన్ని దేశాల దృష్టికి వచ్చింది. అప్రమత్తం కావలసిన హెచ్చరిక కూడా వచ్చింది. 2017 నవంబరులో ప్రపంచ పర్యావరణ శీతోష్ణస్థితి పై వార్షిక సదస్సు ఫిజిదీవి ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగింది. పారిస్ ఒప్పందం నాటి పరిస్థితితో పోల్చి చూస్తే భూతాపాన్ని 2 డిగ్రీలు సెల్సియన్ తక్కువగా ఉంచేలా అత్యవసర చర్యలు తీసుకోవాలని సదస్సు తీర్మానించింది. అయితే పసిఫిక్ ద్వీపాల దేశాలు శీతోష్ణస్థితి మార్పు నకు ఏం చేయలేక పోతున్నాయి. మరోతరం, రెండు తరాల్లో నాప్రజలు మాతృభూమి అన్నది లేని వారవుతారని తువలు క్రిస్టియన్ చర్చి జనరల్ సెక్రటరీ తపులుసమా ఆవేదన వెలిబుచ్చారు. తువలు ఆరు పగడాల దిబ్బలు మూడు పగడల రెమ్మల దీవులు కలిగిన చిన్నదేశం.ఇక్కడ నివసించే 10 వేల మంది శీతోష్ణస్థితి పరమయిన న్యాయం కోసం డిమాండ్ చేస్తున్నారు.

> 100 కు పైగా ఉన్న సుందర్‌బన్ దీవుల సముదాయంలో 54 దీవుల్లో జనం ఎవరూ నివాసం ఉండడం లేదు. వీటిలో బెడ్ ఫోర్టు, లోహ్‌చెర, కబస్‌గడి, సుపారిభంగ దీవులు సముద్రంలో ఎప్పుడోమునిగాయి.ఘోరమర, మౌసుని,వంటి దీవుల్లో జనం ఎక్కువ నివాసం ఉంటున్నారు. అయితే ఈ దీవులు భూములను కోల్పోతున్నాయి.ఇవి కూడా త్వరలో మాయ మవుతాయి.



గత45 ఏళ్లుగా దక్షిణ దిశ సముద్ర ముఖంగా ఉన్న దీవుల్లో 250 చదరపు కిలో మీటర్ల భూమి కోల్పోవడమయిందని కోలోకతా లోని జాదవ్‌పూర్ యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ ఓషియనోగ్రఫీ స్టడీస్ డైరక్టర్ సుగతాహజ్రా పేర్కొన్నారు. సుందర్‌బన్ లో అకస్మాత్తుగా శీతోష్ణస్థితి మారుతుండడంతో దాని ప్రభావం వల్ల భయంకర మయిన తుఫాన్లు సంభవించి కొన్ని వేలమంది దిక్కు లేని వారవుతున్నారు. సుందర్‌బన్ రీజియ న్‌లో ఇది ముఖ్యంగా ఎదురవుతున్న ప్రమాదం. ఈ సుందర్‌బన్ రీజియన్ బంగ్లాదేశ్, భారత్‌దేశాల మధ్య విస్తరించి ఉంది. ఇక్కడ శీతోష్ణస్థితి మార్పులకు ఎదురయ్యే ముప్పు వల్ల నిర్వాసితు లయిన వారిని ఆదుకోవడంలో ఈ రెండు దేశాలతో పాటు ప్రపంచదేశాల సహకారం తప్పని సరని హేక్ అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్ లోని కోస్టల్ అసోసియేషన్ ఫర సోషల్ ట్రాన్‌ఫర్మేషన్ ట్రస్ట్ (సిఒఎస్‌టి) ప్రతినిధిగా హేక్ ఉంటున్నారు. అబ్జర్వర్ రీసెర్చి ఫౌండేషన్ (ఒఆర్ ఎఫ్) కు చెందిన నిలంజన్ ఘోష్ అధ్యయనం ప్రకారం సుందర్‌బన్ నుంచి 1.5 మిలియన్ మందిని శాశ్వతంగా మరో చోటికి తరలించారు. సముద్రం వేగంగా ఉప్పొంగుతుండడమే దీనికి కారణం . సుందర్‌బన్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి భారతదేశం కూడా సహకార ధోరణితో ముందడుగు వేయాలని అంతర్జాతీయ వేదికల పై ఈ సదస్సు ను లేవనెత్తాలని హర్‌జీత్‌సింగ్ అభిప్రాయ పడ్డారు. శీతోష్ణ స్థితి మార్పుకు ఎదురయ్యే కష్ట నష్టాలలో బాధితులను ఆదుకోవాలన్న ధ్యేయంతో అయిన అంతర్జాతీయ స్థాయి సంస్థ తరుపున పనిచేస్తున్నారు. ఈ విధంగా నిర్వాసితులయిన, లేదా వలస పోయిన వారికి యునైటెడ్ నేషన్స్ వార్సా ఇంటర్నెట్ ద్వారా న్యాయపరమయిన రక్షణ కల్పించాలని ఆయన కోరారు. అయితే క్షేత్రస్థాయిలో భారత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోక పోతే అంతర్జాతీయ వేదికపై ఈ సమస్యను లేవనెత్తడం సాధ్యం కాదని పర్యావరణ పరిరక్షణ మేధావులు అభిప్రాయ పడ్డారు. భారీఎత్తున జరిగిన కష్ట నష్టాలు ఆస్తుల విధ్వంసాల గురించి చర్చిస్తున్నా అభివృద్ధికి నిధులు సేకరిస్తున్నా సుదీర్ఘకాలం ఇవి చాలవని వీరు చెబుతున్నారు.

–వార్త రీసెర్చ్ డెస్క్

చట్ట సభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి: ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: చట్ట సభలలో బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించాలని, కేంద్రానికి అఖిలపక్ష బృందాన్ని తీసుకువెళ్ళాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని బిసి శాసన సభ కమిటి చైర్మన్ గంగాధర్‌గౌడ్‌కు పలు బిసి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.క ృష్ణయ్య తదితరులు చైర్మన్‌కు వినతి పత్రాన్ని సమర్పించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లా డుతూ దేశ జనాభాలో 50 శాతం ఉన్న బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించకపోతే యుద్ధమే కొనసాగుతుందని హెచ్చరించారు. దేశంలో బిసిలను పాలకులు దిక్కులేని వారిగా చేశారని, పేరుకే ఇది ప్రజాస్వామ్య దేశమని చెప్పుకుంటున్నామని, కాని మేజారిటి ప్రజలకు ఏ రంగంలో వాటా ఇవ్వకుండా పాలకులు అన్యాయం చేశారని, చివరికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జాతీ య బిసి కమిషన్‌కు చట్ట బద్ధత కల్పిస్తే ప్రతిపక్షాలు రాజ్యసభలో అడ్డు కోవడం దారుణమన్నారు. ఇంత చిన్న విష యానికే ప్రతిపక్షాలు ఓర్వలేక పోతే ఇక భవి ష్యత్తు లో బిసి లకు చట్టసభలలో రిజర్వేషన్‌లు కల్పిస్తే భరిస్తారా?, అందువల్ల బిసిలు తెగించి పోరాటం చేయాలని, రాజస్తాన్‌లో గుజ్జర్లు, గుజరాత్‌లో పటేళ్ళు, హార్యానాలో జాట్‌లు ఉద్యమం చేసిన విధంగా బిసిలు ఉద్యమించకపోతే బిసిలకు, వారి పిల్లలకు భవిష్యత్తు ఉండదని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమం త్రులు అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసు టకువెళ్ళి ప్రధాన మంత్రిని కలిసి పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టించేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాలు బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్‌లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేశాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్‌లో 36 రాజకీయ పార్టీలు ఉన్నాయని ఏఒక్క రాజకీయ పార్టీ కూడా పార్లమెం ట్‌లో బిసిల పక్షాన నోరు విప్పిన పాపాన పోలేదని, కనీసం బిసిల సమ స్యలపై కూడా మాట్లా డలేదని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజ్యా ధికారంలో వాటా కల్పించడం లేదని విదేశీ యులకు ఉన్న గౌరవం బిసిలకు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలకు రావలసిన వాటా కోసం మరొకసారి అధ్య యనం జరగాలని, 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో సగం జనాభా ఉన్న బిసిలు ఇంకా విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎం తో వెనుకబడి ఉన్నారని, వీరు అభివృద్ధి చెంది నప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నాయకులు రాంబాబు, భూపేష్‌సాగర్ రామకృష్ణ,మహేందర్‌గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.

నకిలీ నోట్లతో ప్లాటు రిజిస్ట్రేషన్



నకిలి నోట్లను చూపిస్తున్న బాధితుడు

శంకర్‌పల్లి, జనవరి 31, ప్రభాతవార్త: నకిలి నోట్లతో ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న సంఘటన శంకర్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. బంటారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు కడుచర్ల అంజిలయ్య తండ్రి లక్ష్మయ్య తెలిపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. అంజిలయ్య తనకు శంకర్‌పల్లి మండలం మహాలింగపురం గ్రామంలో విస్తీర్ణం 300 గజాల ప్లాటు ఉందని తెలిపారు. ఆ ప్లాటును హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తికి బంటారం మండలం నూర్లంపల్లి గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి మధ్యవర్తిగా ఉండి ఈప్లాటును విక్రయించడం జరిగింది. కాగా బుధవారం స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్లాటు రిజిస్ట్రేషన్ అయ్యిందని తెలిపారు. అనంతరం రూ.3లక్షలకు ప్లాటును విక్రయించగా అందులో రూ.1.5లక్షలు తనకు ఇవ్వగా ఆ నోట్లను లెక్కిస్తుండగా అవి నకిలివి అని గుర్తించడం జరిగింది. వెంటనే నేను శ్రీనివాస్‌ను నిలదీయగా అతను నాకు ఇచ్చిన లక్షన్నర రూపాయలలో లక్ష రూపాయలు రెండు వేల నోట్ల కట్టను లాక్కొని కారులో పారారయ్యడని, అలాగే తనకు సంబంధించి కొన్ని ముఖ్యమైన పత్రాలున్న బ్యాగును కూడా లాక్కొని వెళ్లాడని తెలిపారు. వెంటనే తన బామమరిది నరింలు, తాను అతన్ని వెంబండిచినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కాగా ఈవిషయమై పీఎస్‌లో ఫిర్యాదు చేస్తానని తెలిపాడు. కాగా శ్రీనివాస్ ఇచ్చిన రూ.500ల బిండల్ చిన్న పిల్లలు ఆడుకునే నోట్లు ఉన్నాయని వాటిపై మహేష్ బ్యాంక్ లేబుల్ ఉందని, అలాగే ఆ నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బదులుగా భారతీయ మనోరంజన్ బ్యాంక్ అని దాని పక్కనే పాంచ్ సౌ కూపన్ అని నోట్ల క్రింది భాగంలో ఫుల్ ఆఫ్ ఫన్ అని ముద్రించి తెలిపాడు.

రైతు సహకార సంఘాల పదవీ కాలం ఆరు నెలల పాటు పొడిగింపు

ఐదేళ్ల పదవి జనవరి 31తో ముగింపు

పొడిగింపునకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

మేడ్చల్ జిల్లా ప్రతినిధిజనవరి 31, ప్రభాతవార్త: రైతు వ్యవసాయ సేవా సహకార సంఘాల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గం కమిటీలను మరో ఆరు నెలల పాటు ప్రభుత్వం పొడిగించటంతో మేడ్చల్ జిల్లాలో ఉన్న ఆయా సంఘాల చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, డైరక్టర్లు ఊపిరిపీల్చుకున్నారు. అయితే 2013లో ఎన్నికలు జరిగి జనవరి 31వ తేదీతో 2018తో ఐదేళ్ల పదవి కాలం ముగింపు కావటంతో రాష్ట్ర ప్రభుత్వం ఇదే పాలకవర్గాలు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉత్త ర్వులు బుధవా రం సాయంత్రం జారీ చేయటం తో ఆయా సొసైటీ ల చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, డైరక్టర్లు, సంబంధిత అధికారులు,సిబ్బంది కూడ అంద రు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ జిల్లాలో 4 రైతు వ్యవ సాయ సేవా సహకార సంఘాలు, 5 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండి పనిచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర ప్రభుత్వం భూముల రికార్డుల ప్రక్షాళన, భూములు ఆన్‌లైన్‌లో నమోదుకు శ్రీకారం చుట్టటం, అదే విధంగా మార్చి 11న కొత్త పట్టాదారు పాసుపు స్తకాలు పట్టాదారులకు అందజేయటానికి ప్రభుత్వం స్వీకారం చుడుతున్నందున ఇంతలో సొసైటీలకు ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి ఉన్నందున సహకార సంఘాలకు ఉన్న పాలకవర్గంలనే మరో ఆరు నెలల పాటు కొనసాగించాలని ప్రభుత్వం భావించి ఉత్తర్వులు కూడ జారీ చేసినట్లు సంబంధి త అధికారులు పేర్కొనటం జరిగింది.

అయితే సహకార సంఘాల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ముందుగా ఎన్నికలకు సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టక పోవటం తోనే ఈ సంఘాల పాలకవరా ్గలను పొడిగిస్తారా.. లేక.. సొసైటీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తారా అనేది సందిగ్దంగా ఉండి సంఘాల చైర్మన్లు ఎదురుచూపుల్లో పడిన సంగతి కూడ తెలిసిందే. ఈ విషయం జిల్లాలో కూడ చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ పాలకవర్గాల కమిటీల చివరి పదవీకాల రోజున జనవరి 31వ తేదీన ప్రభుత్వం అత్యవసరంగా స్పందించి ఎట్టకేలకు సహకార సంఘాలకు ఎన్ని కలు తక్షణం నిర్వహించే పరిస్థితి లేదని పొడిగింపే మేలు అని భావించి ఆరు నెలల పాటు ఈ పాలకవ ర్గాల పదవీ కాలాన్ని పొడిగించింది.

అయితే ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహకార సంఘాల ఎన్ని కలు 2013 జనవరిలో ఎన్నికలు జరిగి ఆ నెల 31న పాలక వర్గంలు బాధ్యతలు చేపట్టటం జరిగిం ది. మరో ఏడాదిన్నరలో 2014 సంవత్సరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం జూన్ 2న ఆవిర్భవిం చటం, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు విడిపోవటం జరిగిం ది. ఇక ఆ తరువాత 2016సంవత్సరం అక్టోబరు 11న తెలంగాణలో ఉన్న ఉమ్మడి 10జిల్లా లను రాష్ట్ర ప్రభుత్వం 31జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అయితే కొత్త జిల్లాల వారీగ జిల్లా సేవా సహకార సంఘం బ్యాంకులను కూడ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉంది. మేడ్చల్ జిల్లాకు ప్రత్యేకంగా డిసిసిబి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కూడ చెప్పవచ్చు. ఇప్పటి వరకు మాత్రం ఉమ్మడి జిల్లాల్లోనే డిసిసిబి బ్యాంకులు సొసైటీలు కొనసాగుతూ వస్తున్నాయి. వచ్చే ఎన్ని కల నాటికి కొత్త జిల్లాల్లో మరీ డిసిసిబి సొసైటీలను ఏర్పాటు చేస్తుందా లేదా అనేది వేచి చూడాల్సిందే మరీ..ఈ నేపథ్యంలో సహకార శాఖలో పలు ప్రక్షాళనలు చేయాల్సిన అవసరం ఉందని దీంతోనే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి దాపురించిందని చెప్పవచ్చు. సహకార శాఖలో కూడ పలు సవరణలు తెచ్చిన తరువాతనే సహ కార సంఘా లకు ఎన్నికలు నిర్వహించవచ్చని కూడ ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా రైతు సహకార సంఘాల పదవీ కాలం పొడిగింపుతో ఆయా సంఘాల పాలకవర్గం వారికి ఊరటనిచ్చిందని చెప్పవచ్చు.

చనాకా-కొరాటా,తుమ్మిడి హాట్టి ప్రాజెక్టులకు మహారాష్ట్ర వన్యప్రాణి బోర్డు అనుమతి

నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు హర్షం

ప్రభాతవార్తప్రధానప్రతినిధిహైదరాబాద్,జనవరి31: ఉమ్మడి ఆదిలా బాద్ తూర్పు,పశ్చిమ ప్రాంతాలకు సంబంధించిన రెండు సాగునీటి ప్రాజెక్టులకు బుధవారం వన్య ప్రాణి బోర్డు అనుమతి లభించింది.నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు గత కొన్ని మాసాలుగా మహా రాష్ట్రతో జరుపుతున్న సంప్రదింపులు కొలిక్కి వచ్చాయి. చనాకా-కొరాటా, తుమ్మిడి హాట్టి ప్రాజెక్టులపై మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు బ్యారేజీల వల్ల వన్య ప్రాణులకు ఎలాంటి హానీ లేదని మహారాష్ట్ర తెలిపింది. చనాకా-కొరాటా బ్యారేజీని పెనుగంగ నదిపై నిర్మిస్తున్నారు. 51వేల ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్టుకు తిప్పేశ్వర్ వన్య ప్రాణి కేంద్రం నుంచి అనుమతి లభించింది. అలాగే ప్రాణహిత నదిపై 2లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో నిర్మిస్తున్న తుమ్మిడి హాట్టి ప్రాజెక్టుకు చాప్రాల్ వన్యప్రాణి కేంద్రం అనుమతినిచ్చింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అధ్యక్షతన బుధవారం ముంబై సహ్యాద్రి గెస్ట్‌హౌజ్‌లో ఆ రాష్ట్ర వన్యప్రాణి బోర్డు సమావేశమైంది. ఈ సమావేశంలో మహారాష్ట్ర ఆర్థిక మంత్రి సుధీర్ మునిగంటివార్,వికాస్ ఖర్కే, రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ భగవాన్, తెలంగాణకు చెందిన ఆదిలాబాద్ సి.ఈ. భగవంతరావు,డిప్యూటీ ఫారెస్ట్ కన్జర్వేటర్ శ్రీనివాస్, పెనుగంగ ఎస్ఈ అంజద్ హుస్సేన్ పాల్గొన్నారు.

చనాకా-కోరా టా, తుమ్మిడి హాట్టి ప్రాజెక్టులపై సి.ఈ. భాగవంత రావు ఇచ్చిన ప్రజెంటేషన్ పట్ల మహారాష్ట్ర వన ్య ప్రాణి మండలి సమావేశం సంతృప్తి వ్యక్తం చేసిం ది. చనాకా-కొరటా,తుమ్మిడి హాట్టి బ్యారేజీల నిర్మా ణం ఈ రెండు వన్యప్రాణి కేంద్రాలపై ప్రభా వం ఉండదని తేల్చిన మహారాష్ట్ర వన్యప్రాణి మండలి జాతీయ వన్యప్రాణి బోర్డుకు సిఫార్సు చేసింది. మహారాష్ట్ర వన్యప్రాణి బోర్డు నిర్ణయం పట్ల మంత్రి హరీష్‌రావు ఒక ప్రకటనలో హర్షం తెలిపారు.

కెరియర్‌ను కాటేస్తున్న ఖాకీల కోరికలు!

మహిళలపై మోజుతో భవిష్యత్‌నపాడుచేసుకుంటున్న యువ అధికారులు

వరుస సంఘటనలతో కలవరపడుతున్న పోలీస్ శాఖ

అక్రమ సంబంధాలతో రోడ్డున పడుతున్న వైనం

తీరుమార్చుకోవాలని అధికారులకు ఆదేశాలు?

పంజాగుట్ట, జనవరి 31 ప్రభాతవార్త: వారంతా యువ పోలీస్ అధికారులు... వారు భవిష్యత్‌లో అవార్డు, రివార్డులతో పాటూ ప్రమోషన్‌లు పొంది ఉన్నత స్థానంలో కూర్చునే అవకాశాలు పుష్కలంగా ఉన్నవారు. కానీ కెరియర్ ప్రారంభంలోనే తాత్కాలిక ఆనందాలు, కోరికలను తీర్చుకునేందుకు తమ కెరియర్‌ను పణంగా పెడుతున్నారు. విధి నిర్వహణలు పక్కన పెట్టి వివాహేతర సంబందాలకు ఎగబడటంతో రోడ్డుపాలు అవడంతో పాటూ తమ భవిష్యత్‌ను స్వయంగా పాడుచేసుకుంటున్నారు. ఒక్కసారి గత సంఘటనలను పరిశీలిస్తే వివాహేతర సంబందాలతో రచ్చకెక్కిన పోలీస్ అధికారులందరూ దాదాపు యువకులే కావడం గమనార్హం. మొన్నటికి మొన్న భర్త చేత రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఏసీబీ డీఎస్పీ సునితారెడ్డికి కెరియర్ పరంగా మంచి అవకాశాలు పేరు దక్కించుకుందని చెప్పవచు. కొన్ని కీలక కేసులలో ఆమె దర్యాప్తు అధికారిణిగా కొనసాగడంతో పాటు వృత్తి పరంగా ఎలాంటి మచ్చలేకుండా కొనసాగారు. కానీ వ్యక్తిగత అంశాలలో రచ్చకెక్కి సస్పెండ్‌కు గురయ్యారు. ఇక ఆమెతో పాటూ సస్పెండ్‌కు గురైన కల్వకుర్తి ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున్‌రెడ్డి తన భవిష్యత్‌ను పాడుచేసుకున్నట్లే.

అంతకు ముందు సంచలనం సృష్టించిన బ్యూటిషియన్ శృతి వ్యవహారంలో కూడా ఒక యువ ఎస్సై జరగబోయే సంఘటనలకు భయపడి ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం విదితమే. గత కొద్ది రోజుల క్రితం చాదర్‌ఘట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక ఇన్‌స్పెక్టర్ లీలలు, రాచకొండ పరిధిలో మరో ఇన్‌స్పెక్టర్ తోటి మహిళా సిబ్బందిని వేదించి అడ్డంగా దొరికిపోయారు. ఇక తాజాగా ఒక ఎస్సై జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే ఎస్సై ఒక వివాహితతో అక్రమ సంబందం పెట్టుకొని భర్త ఫిర్యాదుతో సస్పెండ్‌కు గురయ్యాడు. ఇలా చెప్పుకుంటూ పోతే సంవత్సరానికి పదుల సంఖ్యలో ఈ ఖాకీల శృంగార కథలు వెలుగులోకి రావడం పోలీస్ శాఖను సైతం ఆవేదనకు గురిచేస్తున్నాయి.

తమ వద్దకు ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళలతో ఈ అధికారులు వ్యక్తిగత సంబందాలకు కోసం కుతూహలం చూపడం వల్ల వారి పచ్చని సంసారంతో పాటూ కెరియర్ కూడా పాడవుతున్న విషయాన్ని గ్రహించలేక పోవడం బాధాకరం. అయితే నగరంలోని మరికొన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో కూడా ఇలాంటి వ్యవహారాలు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పశ్చిమమండల పరిధిలోని కొన్ని పోలీస్‌స్టేషన్‌లలో పనిచేసే కొందరు యువ ఎస్సైలు అమ్మాయిలపై మోజు పడుతూ తెరచాటున వ్యవహారాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాంతం వీఐపీ జోన్ కావడంతో అయా పోలీస్‌స్టేషన్‌లకు వచ్చే మోడ్రన్ యువతులను చూసి చొంగ కారుస్తున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే పశ్చిమ మండలంలోని అతి పెద్ద పరిధి గల పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే ఒక యువ ఎస్సై ఏకంగా కొంత మంది యువతులతో రాత్రి పూట పబ్‌లకు, పార్టీలకు జోరుగా తిరుగుతున్నట్లు తెలుస్తుంది. కొందరు యువతులతో గడిపేందుకు ఈ ఎస్సై తన పరిధిలోని ఓ లాడ్జిలో ఒక గదిని పర్మినెంట్‌గా కేటాయించుకున్నట్లు కిందిస్థాయి సిబ్బంది చెబుతున్నారు. ఈ ఎస్సై తన పరిధిలో ఉమెన్స్ హాస్టల్స్ ఎక్కువగా ఉండటంతో హాస్టల్‌లలో ఉండే అమ్మాయిలతో తనకున్న మంచి ఫిజిక్‌ను చూపించి వలలో వేసుకుంటున్నట్లు స్టేషన్ సిబ్బంది గుసగుసలాడుతున్నారు. గత కొంతకాలంగా ఆ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కాస్త కట్టడి చేయడంతో జీన్స్ ప్యాంట్‌లు వేయడం తగ్గించి ఎక్కువ శాతం యూనిఫాంలోనే తిరుగుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా మరికొన్ని పోలీస్‌స్టేషన్‌లలో కూడా కొంతమంది యువ పోలీస్ అధికారులు స్టేషన్‌కు వచ్చే మహిళలతో వ్యక్తిగత సంబందాలను పెంచుకుంటున్నట్లు తెలుస్తుంది. ఫిర్యాదు తీసుకోని మీ పనిచేసి పెడతాం రేపు రండి అంటూ వరుసగా స్టేషన్‌కు పిలిపించుకొని పరిచయాలను పెంచుకోవడం అలవాటుగా మారినట్లు తెలుస్తుంది. మొన్నటికి మొన్న ఎస్సై నుంచి ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన ఓ అధికారికి గతంలో మంచి రసికుడిగా పేరుంది. ఆ ఇన్‌స్పెక్టర్ ప్రస్తుతం పశ్చిమ మండలంలోని ఓ కీలక పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈయనగారు గతంలో ఎస్సైగా పనిచేసినప్పుడు సాయంత్రం కాగానే ఉమెన్స్ హాస్టల్ ముందు ఎక్కువ సమయం గడిపేవారన్న విమర్శలు ఉన్నాయి. కేవలం పశ్చిమ మండలం పరిధే కాకుండా నగరంలోని పలు ప్రాంతాలలో కొంతమంది యువ ఎస్సైలు, ఇన్‌స్పెక్టర్‌లు ఇలా మహిళలతో వ్యక్తిగత సంబందాలు పెట్టుకోవడం పోలీస్ శాఖకు మచ్చ అని చెప్పవచ్చు. వెలుగులోకి వస్తున్న వరుస సంఘటనలు చూసైనా ఈ అధికారులు తమ తీరు మార్చుకొని కెరియర్ పాడుచేసుకోకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది.

2019లక్ష్యంగా అమరావతి నిర్మాణ పనులు

అమరావతి, జనవరి31 ప్రభాతవార్త: నవ్యాంధ్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులు 2019 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెటుకుంది.ఈ మేరకు మార్చి నాటికి టెండర్లు పిలిచి వెంటనే పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులకు ఆదేశించారు. రాజధానిలోని పాలనా నగరంలో తొలుత సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, ప్రభుత్వ అవాసాలను త్వరితగిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురానున్నారు. పరిపాలన నగరంలో చేపట్ట అన్ని నిర్మాణాలలో మొట్టమొదటి ప్రాధాన్యంగా ఈ మూడు ప్రాజెక్టులను పూర్తి చేసి వచ్చే ఏడాదిలోనే వినియోగంలోకి తీసుకువస్తామని అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలియజేశారు. సచివాలయంలో బుధవారం జరిగిన సీఆర్డీఏ సమావేశంలో రాజధానిలో చేపట్టిన రహదారులు, పరిపాలన నగర శాశ్వత భవంతుల నిర్మాణాలు తదితర అంశాలతో పాటు, మెరీనా, ఐటీ టవర్లు, హెల్త్ స్ట్రీట్, కంటైనర్ హోటళ్లు వంటి ఎకనమిక్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. అమరావతిలో వచ్చే ఏప్రిల్‌లో జరగనున్న సంతోష నగరాల సదస్సు, 9మాసాలలో పూర్తి చేయాల్సి వున్న ఇంటెరిమ్ హైకోర్టు నిర్మాణ ప్రణాళికపై కూడా ఈ సమావేశంలో చర్చించి కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. సచివాలయం, శాఖాధిపతుల భవంతుల నిర్మాణ ప్రణాళికలను నార్మన్ ఫోస్టర్ సంస్థ ఈ రాత్రిలోగా తమకు పంపుతున్నట్టు తెలియజేసిందని, వీటికి మార్చి లోగా టెండర్లను పిలిచి పనులు ప్రారంభి స్తున్నట్టు తెలియ జేసిందని, వీటికి మార్చిలోగా టెండర్లను పిలిచి పనులు ప్రారంభిస్తున్నట్టు సీఆర్డీఏ కమిషన్ శ్రీధర్ ముఖ్యమంత్రికి వివరించారు. హైకోర్టు భవంతి ఆకృతులు, నిర్మాణ ప్రణాళికలు ఫిబ్రవరి 4లేదా 5వ తేదీలోగా రానున్నాయని తెలిపారు. శాసనసభ భవంతి ఆకృతులు మరో రెండు వారాల్లో వస్తాయని చెప్పారు. వచ్చే అక్టోబర్ నాటికి ప్రభుత్వ అవాసాలు మొత్తం సిద్ధం కానున్నాయని కమిషనర్ చెప్పారు.

తెలంగాణ బ్యాంకులో ఇంటి దొంగలు



బుధవారం అజీజ్‌గనర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు ఆందోళనతో ఖాతాదారులు బారులు తీరిన దృశ్యం

మొయినాబాద్,జనవరి31,ప్రభాతవార్త: తెలంగాణ గ్రామీణ బ్యాంకులో సిబ్బంది సుమారు రూ10 కోటను తారుమారు చేసినట్లు తెలుస్తుంది. మండలంలోని అజీజ్‌నగర్ గ్రామంలో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కోట్లల్లో సిబ్బంది వారికి ఇష్టం వచ్చిన రీతిలోచేతులు మార్చారు. అజీజ్‌నగర్ గ్రామానికి చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు,రైతులు వారి సొమ్మును వారు డిపాజిట్ చేసుకొన్నారు.గత 6నెలలుగా క్యాషియర్ లేక పోవడంతో కొత్తగా వచ్చిన క్యాషర్ ఈఅవకతవకలను బయటపెట్టడడంతో వినియోగదారులకు తెలియడంతో అంతా బయట పడింది.పిక్సిడ్ డిపాసిట్లు పూర్తిగా గల్లంతు కావడంతో ఖాతాదారులు లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీగా డిపాట్లు గల్లంతు అయినట్లు తెలుస్తుంది. ఈబ్యాంకులో 52 మంది రైతులు రూ,8కోట్ల రూపాయాలు డిపాజిట్ చేసినారు.విశ్వనాథ్ అనే రైతు బ్యాంకు వెల్లి తన ఫిక్స్‌డ్ మిత్తిని తీసుకొందామని వెల్లితే అందులో డబ్బులు లేని చెప్పడంతో ఆశ్చర్యానికి గురియై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు.

బ్యాంకు సిబ్బంది కూడా మావల్లా జరిగిన తప్పిదానికి మేమే పై అధికారులతో మాట్లా డి వాటిని సమకూరుస్తామని ఖాతాదారులకు హామీ ఇస్తున్నారు.పోలీసులు సుమోటోగా పోలీసులు తీసుకొని కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ప్రధానంగా క్యాషియర్ జైపాల్‌రెడ్డి పై,మరో ఇద్దరిపై చేయడం జరిగిందని పోలీసులు వివరణ ఇచ్చారు.ఖాతాదారులందరు బ్యాంకు ముందు ఆందోళనకు దిగుతూన్నరు.బ్యాంకు సిబ ్బంది ద్వారానే నిల్వలు జరిగియాని దాన్ని పూర్తి స్థాయిలో చెల్లించేందుకు సిబ్బందే బాత్యతవా హాస్తారని ఎవరు అధైర్యపడొద్దని రాజేంద్రనగర్ ఏసీపి ఆశోక్‌కుమార్ తెలిపారు.

ఎపి సచివాలయంలో స్మార్ట్ సైకిళ్ల సందడి

సైకిల్ తొక్కిన సిఎం చంద్రబాబు

అమరావతిలో స్మార్ట్ బైకల తయారీ యూనిట్ ప్రతిపాదన

అమరావతి, జనవరి31 ప్రభాతవార్త: కాలుష్యాన్ని తగ్గించడమేలక్ష్యంగా స్మార్ట్ సైకిళ్ల వ్యవస్థను ప్రభుత్వం తొలిసారిగా అమరావతిలో ప్రవేశ పెట్టింది. వెలగపూడి సచివాలయంలో స్మార్ట్ సైకిళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సచివాలయం రెండవబ్లాక్ నుంచి తనకార్యాలయంవరకు చంద్ర బాబు సైకిల్ తొక్కుకుంటూ వెళ్లారు. జర్మనీ నుంచి ఇప్పటికే సచివాలయానికి 30సైకిళ్లు చేరాయి. వెలగపూడి సచివాలయంలో ప్రయోగ త్మాకంగా వీటిని అమలు చేస్తుండగా, మాస్టర్ ప్లాన్ ప్రకారం సీఆర్డీఏ పరిధిలో సైకిల్ సవారీకి ప్రత్యేకంగా ట్రాక్‌లను కూడా ఏర్పాటు చేశారు. అంతేకాగా సచివాలయం ఆవరణ లోపల రెండు స్మార్ట్ సైకిల్ స్టాండ్‌లు ఏర్పాటు చేశారు. అలాగే ఆవరణం బయట వాహనాల పార్కింగ్ వద్ద మరో స్టాండ్‌ను ఏరా ్పటు చేశారు. ప్రతి స్టేషన్‌లో 10సైకిళ్ళను అందుబాటులో ఉంచారు. సైకిల్ తీసుకునే వారికి ప్రత్యేకంగా స్వైపింగ్ కార్డు, పాస్‌వర్డ్ కేటాయిస్తారు. ఈ పాస్‌వర్డ్‌తోనే సైకిళ్ల తెరుచుకుంటాయి. సచివాలయం లోపల, బయట సందర్శకుల అవసరార్థం సైకిళ్లు అందు బాటులో ఉంటాయి. అయితే పని ముగించుకున్న తరువాత తీసుకున్న సైకిల్‌ను మూడు స్టేషన్లలో ఎక్కడైనా అప్పజెప్పి వెళ్ళే అవకాశం కల్పించారు. ఎల్లాయిడ్, అల్యూమినియంతో తయారు చేయబడిన ఈ కొత్త సైకిళ్లు వర్షంలో తడిసినా తుప్పు బట్టే అవకాశం లేదు. అలాగే ఈ సైకిళ్లకు మూడు గేర్లు ఉంటా యి. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలలో కూడా స్మార్ట్ బైకులు ప్రవేశపెట్టాలని ఆలిండియా బైసైకిలింగ్ ఫెడరేషన్ వారికి సిఎం చంద్రబాబు సూచించారు. అలాగే విజయవాడ-గుంటూరు జాతీయ రహదారి వెంబడి కూడా సైకిళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఆంధ్రాబ్యాంకు సహకారంతో ఈ సైకిళ్ల కొనుగోలు చేసినట్లు సీఆర్డీఏ కమిషనర్ శ్రీధర్ సీఎంకు చెప్పారు.



బుధవారం సైకిల్ తొక్కుతూ తన కార్యాలయానికి వెళ్తున్న ఎపి సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయ◆లో వి◆న్ భగీరథ పనులపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రశాంత్‌రెడ్డి

5 నుంచి దశల వారీగా భగీరథ నీరు

మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఫిబ్రవరి 5 నుంచి దశల వారీగా మిషన్ భగీరథ నీటిని బల్క్‌గా సరఫరా చేయాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఈ వేసవి నుంచి నీటి సరఫరాకు ఎలాంటి నిధులు విడుదల చేయవద్దని, ప్రతి గ్రామానికి భగీరథ నీరు చేరాలని ఆదేశించారు. సచివాలయంలో మిషన్ భగీరథ సివిల్, ఎలక్ట్రో మెకానికల్ పనులపై ప్రశాంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. 300 పంపింగ్ స్టేషన్లు, 1124 పంపుసెంట్ల వారీగా పనుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. సుమారు ఎనిమిది గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ఎలక్ట్రో మెకానికల్ పనుల ప్రస్తుత స్థితి, పనులు పూర్తయ్యే తేదీలపై చర్చించారు. పనులు స్లోగా అవుతున్న వద్ద గ్యాంగులను పెంచడంతో పాటు కావాల్సిన ఇతర సౌకర్యాలను కలిపించేలా అధికారులను ప్రశాంత్‌రెడ్డి ఆదేశించారు. పలు సెగ్మెంట్‌లలో చిన్నచిన్న పనులు పూర్తి చేస్తే వందల గ్రామాలను మంచినీరు సరఫరా అయ్యే అవకాశం ఉందని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఒక్కరికి శుద్ధి చేసిన మంచినీటిని అందిస్తానన్న సిఎం కెసిఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఏజెన్సీలను కోరారు. పనుల్లో నిర్లక్ష్యంగా ఉంటే బ్లాక్ లిస్టు చేయడానికి వెనకాడేది లేదన్నారు. ఫ్లోరైడ్ ప్రభావిత నియోజకవర్గాలపై మునుగోడు, దేవరకొండిలోని గ్రామాలకు తాగునీటిని అందించే బాట్లపల్లి డబ్లుటిపిలో ఫిబ్రవరి 12న ట్రయల్ రన్ నిర్వహిం చాలని ప్రశాంత్‌రెడ్డి ఆదేశించారు. పది రోజుల్లో ఆయా నియోజక వర్గాల్లోని అన్ని గ్రామాలకు శుద్ధి చేసిన తాగునీరు అందించాలన్నారు. అందుకు అనుగుణంగా పనులు జరిగేలా క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షిం చాలని సంబంధిత చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు. త్వరగా పనులు పూర్తిచేసి పంపింగ్ స్టేషన్‌లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాల న్నారు. సిఎంఓ కార్యదర్శి స్మితసభర్వాల్ మాట్లా డుతూ ఎలక్ట్రో మెకానికల్ పనులు చేస్తున్న ఏజెన్సీ గ్యాంగులను పెంచడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నాయ న్నారు. పనులు సకాలంలో పూర్తిచేయని ఏజెన్సీల బిల్లులను ఆపేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏజెనీ ్సలు చెప్పిన వివరాలను కలెక్టర్లతో ధృవపర చుకోనున్నట్లు పేర్కొన్నారు. ఎలక్ట్రో పనులకు అవసరమైన గ్యాంగులను రప్పించడంలో ఆర్‌డబ్ల్యుఎస్ విభాగం నుంచి అన్ని రకాల సహకారం అందిస్తామని ఈఎన్‌సి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు కృపాకర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, విజయప్రకాష్, ఓఎస్‌డి సత్యపాల్‌రెడ్డి, కన్సల్టెంట్లు సురేష్‌కుమార్, మనోహర్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌లు పాల్గొన్నారు.

జిహెచ్‌ఎంసి భవనాల్లో గ్రీన్ బిల్డింగ్ నిబంధనలు అమలు

భారీగా తగ్గనున్న విద్యుత్, ఇంధన వినియోగం

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్, డిప్యూటీ కార్యాలయ భవనాల్లో గ్రీన్ బిల్డింగ్ నిబంధనలను అమలు చేయాలని జిహెచ్‌ఎంసి నిర్ణయించింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నిబంధనలుగా పిలిచే వీటిని అమలు చేయడం ద్వారా కార్యాలయ భవనాలన్ని పర్యావరణ హితంగా మారడంతో పాటు ప్రస్తుతం వినియోగిస్తున్న విద్యుత్‌లో 30శాతం ఆదా కావడం, నీటి వినియోగం కూడా కనీసం 20శాతం తగ్గడం ఉపయోగించిన నీటిని కూడా రీ సైకిల్ చేయడం ద్వారా ప్రస్తుతం ఉన్న గార్డెనింగ్‌కు ఉపయోగించడం ద్వారా గణనీయ పరిమాణంలో నీటిని అదాచేయడానికి మార్గం ఏర్పడనుంది. మొదటి దశలో జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయం, నార్త్ జోన్, కాప్రా, రాజేంద్ర నగర్, కుకట్‌పల్లి, శేరిలింగంపల్లి కార్యాలయాల్లో గ్రీన్ బిల్డింగ్ నిబంధనలు అమలు చేయడానికి ప్రాథమికంగా ప్రతిపాదించారు. ఇందుకు సంబంధించి ఐజిబిసి అధికారులు, భారత పరిశ్రమల సమాక ప్రతినిధులు కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు.

గ్రీన్ బిల్డింగ్ నిభంధనలు: ప్రస్తుతం జిహచ్‌ఎంసి కార్యాలయ భవనం ఎంత విస్తీర్ణంలో ఉంది, ప్రతి అడుగు ఎంత విద్యుత్ వినియోగం అవుతుంది, గార్డెనింగ్‌తో పాటు నిత్యావసరాలను ఎంత నీరు అవసరం అవుతుంది. జనరేటర్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి అయ్యే డీజిల్ ఎంత అవుతుంది తదితర వాటిని తగ్గించడానికి సహజంగా వెంటిలేషన్, సహజ వెలుగులను ప్రసరించే విధంగా భవన నిర్మాణంలో స్వల్ప మార్పులు చేపట్టడం ప్రస్తుతం ఉన్న సాంప్రదాయక విద్యుత్ దీపాల స్థానంలో ఎల్‌ఇడి బల్బులను వాడటం ప్రస్తుతం ఉన్న ఫ్యాన్‌లు, ఎయిర్ కండిషన్లను తొలగించి ఫైవ్ స్టార్ రేటింగ్ ఉనన ఫ్యాన్లు, ఏసిలను ఏర్పాటు చేయడం చేపట్టనున్నారు. వీటితో పాటు కార్యాలయంలో వర్షపు నీటి ఇంకుడు గుంతలను నిర్మించడం, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం, నీటిని పొదుపుగా వాడడానికి ఎక్కడికక్కడే మీటర్లను ఏర్పాటు చేయడం, ఎకో ఫ్రెండ్లీ భవన నిర్మాణ మెటీరియల్లను ఉపయోగించడం, సోలార్ పవర్ ఏర్పాటు తదితర చర్యలను చేపట్టాల్సి ఉంటుంది. ఈ గ్రీన్ నిబంధనలను అమలు చేయడం ద్వారా 40శాతం వరకు విద్యుత్, 30శాతం వరకు నీరు వినియోగం ఆదా అవుతుంది.

ప్రస్తుతం...ఈ విధంగా ఉంది: జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయాన్ని పరిశీలిస్తే ఏడు ఎకరాల విస్తీర్ణంలో ఎనిమిది అంతస్తుల్లో 88వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ప్రధాన కార్యాలయంలో సంవత్సర కాలంలో ఒక చదరపు అడుగు విస్తీర్ణానికి 119 యూనిట్ల విద్యుత్ వినియోగం రోజుకు ఖర్చు అవుతుంది. 20,150 చదరపు అడుగుల విస్తీర్ణం కవర్ చేసే విధంగా ఎయిర్ కండీషన్లు పనిచేస్తున్నాయి. ఏసిల వల్ల సంవత్సరానికి 51.78 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతుంది. విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే జనరేటర్ ద్వారా 1.26 వేల మిలియన్ల యూనిట్‌ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అదేవిధంగా జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో 510 చదరపు అడుగు విసీ ్తర్ణంలో గ్రీనరీ ఉంది. 200 వరకు వృక్షాలు ఉన్నాయి. రోజు వారి అవసరాలకు, చెట్లకు కలిపి నెలకు రెండున్నర లక్షల నీటిని ఉపయోగించడం జరుగుతుంది. అయితే విద్యుత్ వినియోగం, నీటి వాడకాన్ని గణనీయంగా తగ్గించడం, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు, గాలి, వెలుతురు అధికంగా వచ్చేలా మార్పులు చేపట్టడం వల్ల కలిగే ఇంధన పొదపు ఆధారంగా గ్రీన్ బిల్డింగ్ నిబంధనలు అమలు చేసి భవనాలకు సిల్వర్, గోల్డ్ ప్లాటినం, రేటింగ్ గుర్తింపును అందజేస్తున్నారు. ఉదాహరణకు ప్రస్తుతం జిహెచ్‌ఎంసి భవనంలో చదరపు అడుగుకు 119 యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతుంది, దీనిని 80యూనిట్లకు తగ్గిస్తే సిల్వర్ రేటింగ్ ఇస్తారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగం, నీటి వినియోగాన్ని తగ్గించడం తదితర గ్రీన్ బిలి ండ్ నిబంధనలు అమలు చేసే చర్యలను జిహెచ్‌ఎంసి ప్రారంభించింది. ప్రధాన కార్యాలయంలో నాల్గవ అంతస్తులో మొత్తం ఎల్‌ఇడి బల్బులను అమర్చడం జరిగింది. ఐదు, ఆరు అంతస్థుల్లో ఉన్న బిద్యుత్ బల్బుల స్థానంలో ఎల్‌ఇడి లైట్లను అమర్చే ప్రక్రియను ప్రారంభించారు. కార్యాలయంలో నిరుపయోగం ఉన్న ఫైళ్లను తొలగించడం, పాత అలుమారాలు, కుర్చీలు, టేబుళ్లను పూర్తిగా తొలగించడం, పాతగోడలన్నింటికి కలరింగ్ వేయడం తదితర చర్యలు పురోగతిలో ఉన్నాయి. దీనితో పాటు జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్, డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలోల 80కిలోవాట్‌ల సామర్థ్యం గల పవర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసే ప్రక్రియ జరుగుతుంది. గ్రీన్ బిల్డింగ్ అమలు వల్ల సహజసిద్ధమైన మంచి వెలుతురు, గాలి లభించడం, ద్వారా ఉద్యోగులు, అధికారులు ఆహ్లాదకర మంచి వాతావరణంలో పనిచేయడం ద్వారా పని సామర్థ్యం కూడా పెరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు సుమారు నగరంలో 60భవనాలు ఉన్నాయి. ఐటి కంపెనీల భవనాలు, కార్పోరేట్‌సంస్థల భవనాల్లో మాత్రమే పాటిస్తున్న నిబంధనలను అమలు చేయడం ద్వారా జిహెచ్‌ఎంసి ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శకంగా నిలువనుంది.

కేంద్ర నిధులపై తప్పుదోవ పట్టిస్తున్న రాష్ట్రమంత్రులు !

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: గత రెండు, మూడు రోజుల నుండి ఆర్థిక శాఖమంత్రి ఈటల రాజేందర్, టిఆర్ఎస్ లోక్‌సభ పక్షనాయుడు జితేందర్ రెడ్డిలు కేంద్ర ప్రభుత్వం నుండి అందేనిధుల విషయంలో, ప్రోత్సా హంలో అవాస్త వాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని, దీన్ని బిజెపి తీవ్రం గా ఖండిస్తుందని.. బాధ్యతా యుతమైన హోదాలో ఉన్న ఆర్థికమంత్రి సూతం ఈవిధంగా మాట్లాడటం సమంజసంగా లేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనుగుల రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా కన్వీనర్ సుధాకర్ శర్మతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం 21,631 కోట్లు కేటాయించగా..డిసెంబర్ 2017 నాటికి మొత్తం రూ.19,601 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసిందని స్పష్టం చేశారు. వీటికి అదనంగా కేంద్ర ప్రయోజిత పథకాలకు సంబందించి ఇప్ప టికే రాష్ట్రానికి 9 వేల కోట్లు విడుదల చేసిందని, ఉదాహరణకు ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకంలో భాగంగా రూ.73.2 కోట్లు కేటాయించగా రూ.69.2 కోట్లు విడుదల చేసింద న్నారు. ప్రత్యేకంగా మిషన్ భగీరథ కోసం 3900 కోట్లు, మిషన్ కాకతీయ కోసం 677 కోట్లు విడుదల చేసిందని ఆయన పేర్కొన్నారు. జాతీయ ఆరోగ్య పథకం కింద రాష్ట్రానిక ఈ ఏడాదికి ఇప్పటికే రూ.1532.88 కోట్లు మంజూరు చేసిందని..వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసంత ప్రతి సంవ త్సరానికి ఈఏడాది కూడా రూ.450 కోట్లు అందించిందన్నారు. మొత్తం 2,28,000 ఇళ్ల మంజూరు చేసి 25000 కోట్లు విడుదల చేసిందని రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు. మొత్తం ఈనాలు గేళ్లలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం 3,56, 375 కోట్లయితే దాంట్లో కేంద్రం నుంచి పొందిన నిధులు రూ.1,58, 000 కోట్లని, అంటే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయిలో 45 పైసలు కేంద్రం నుండి అందన వేనని.. ఇవికాకుండా వివిధ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా మరో 1.50,000 కోట్లు ఖర్చు చేసిందని రాకేష్‌రెడ్డి తెలిపారు. అంటే మొత్తం ఈనాలుగేళ్లలో తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 3 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. కేంద్రం అండ లేకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకేసే పరిస్థితి లేదన్నారు.

5న మర్రి కృష్ణారెడ్డికి వాచస్పతి అవార్డు ప్రదానం

హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త: సంస్కృతంలో పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ పొందిన మర్రి కృష్ణారెడ్డికి తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యా పీఠం వాచస్పతి అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును ఫిబ్రవరి 5న నిర్వహించనున్న 21వ స్నాతకోత్సవంలో ప్రదానం చేయనున్నారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా ప్రధాన మంత్రి ఆర్థిక సలహాదారు, నీతి ఆయోగ్ సభ్యుడు బిబేక్ డెబ్రాయ్ హాజరు కానున్నారు. కాగా, కృష్ణారెడ్డి గత 20 ఏళ్లుగా శ్రమించి తెలుగులో నాలుగు వేదాలను టీకా తాత్పర్యంతో భాష్య సహితంగా ముద్రించి వేద పండితుల అభినందనలు పొందారు. ఇప్పటి వరకు సంస్కృతానికే పరిమితమైన నాలుగు వేదాలను మూలంతో సహా తెలుగు పాఠకులకు అందజేసినందుకు రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం ఆయన ప్రతిభను గుర్తించి విశిష్టమైన వాచస్పతి డి.లిట్ గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రకటించింది. ఈ సందర్భంగా మర్రి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా పనిచేసి పదవీ విరమణ పొంది ప్రస్తుతం సంస్కృత విద్యాపీఠానికి చాన్సలర్‌గా ఉన్న ఎన్.గోపాలస్వామి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోనుండటం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఇన్నాళ్ల తన పరిశ్రమకు తగిన గుర్తింపు లభించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాగా, ఇదే స్నాతకోత్సవంలో మాజీ డీజీపీ డా.కె.అరవిందరావుకు సైతం వాచస్పతి అవార్డు ప్రదానం చేయనున్నారు.

కొత్త సిఎస్‌ను కలిసిన టిఎస్ఐఐసి ఎండి

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: ప్రభుత్వ కొత్త ప్రధాన కార్యదర్శిగా బుధవారం బాధ్యతలను స్వీకరించిన శైలేంద్రకుమార్ జోషిని టిఎస్ఐఐసి వైస్ చైర్మన్, ఎండి ఈ.వెంకటనర్సింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం టిఎస్ఐఐసి అమలు చేస్తున్న కార్యాచరణ ప్రణాళికలను కొత్త సిఎస్‌కు వెల్లడించారు. భూసేకరణ పూర్తయి, మౌలిక సదుపాయాల కల్పన పనుల చివరి దశకు చేరిన కీలకమైన పారిశ్రామిక వాడలు మెగా ప్రాజెక్టులు, ఐటి, ఎలక్ట్రానిక్ క్లస్టర్లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఏరో స్పేస్, ఎంఎస్ఎంఈ రంగాల్లో ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయనున్న పార్కుల గురించి సిఎస్‌కు వివరించారు.

టిఆర్‌టి నోటిఫికేషన్ జారీ..పరీక్షల తేదీల వెల్లడి

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: టిఆర్‌టి పరీక్షలపై నోటిఫికేషన్ టిఎస్‌పిఎస్సీ జారీ చేసింది. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ ఖమ్మం, నల్లగొండలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో ఈ పరీక్షలు జరుగుతాయి. కాగా టిఆర్టీ నోటిఫికేషన్, పరీక్షల వివరాలు ఇలా ఉన్నాయి.

ఫిబ్రవరి 24న స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పండిట్ (తెలుగు), ఫిబ్రవరి 25న ఎస్‌జిటి ఉదయం తెలుగు..మధ్యాహ్నం ఇంగ్లీష్, ఫిబ్రవరి 26న స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్), మ్యాథ్స్, సోషల్, ఫిబ్రవరి 27న స్కూల్ అసిస్టెంట్-ఫిజికల్ సైన్స్, ఫిబ్రవరి 27న లాంగ్వేజ్ పండిట్-ఉర్దూ, మరాఠీ, హిందీ, ఫిబ్రవరి 28న స్కూల్ అసిస్టెంట్-పిఈటి పరీక్షలు, మార్చి 2న స్కూల్ అసిస్టెంట్-ఫిజికల్ ఎడ్యుకేషన్, మార్చి 3న స్కూల్ అసిస్టెంట్-ఇంగ్లీష్, మార్చి 4న స్కూల్ అసిస్టెంట్-బయాలజీ, మ్యాథ్స్, సోషల్, మార్చి 4న పిఈటి-ఇంగ్లీష్

హెచ్‌ఎండిఎ సేవలపట్ల ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రతినిధి బృందం సంతృప్తి

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ ద్వారా అందించే సేవలు, పాలనాపరమైన పారదర్శకత, సమాచార హక్కు తీరుపై ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రతినిధి బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. కెప్టెన్ సంజీవ్ సింగ్ చండేల్ నాయకత్వంలోని 18 మంది ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రతినిధుల బృందం మంగళవారం హెచ్‌ఎండిఎ కార్యాలయాన్ని సందర్శించి పౌర సేవలు, పాలన పరమైన సంస్కరణలు, ఆన్‌లైన్ వ్యవస్థ, సమాచార హక్కు అమలు, ప్రజలకు అందించే సమాచార వ్యవస్థ గురించి హెచ్‌ఎండిఎ అధికారులతో సమావేశమై పలు అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. హెచ్‌ఎండిఎ కార్యదర్శి అరుణ కుమారి, ఎస్టేట్ అధికారి గంగాధర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ కార్యాక్రమాలతో పాటు సమాచార హక్కు చట్టు ద్వారా ప్రజలను అందించే సమాచార వ్యవస్థను వారికి వివరించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ హెచ్‌ఎండిఎలో గత రెండు సంవత్సరాల కాలంలో కమిషనర్ టి.చిరంజీవులు చేపట్టిన ఆన్‌లైన్ వ్యవస్థల గురించి వివరించారు. డిపిఎంఎస్, ఎల్ఆర్ఎస్ తదితర పథకాలను నేరుగా ఆన్‌లైన్ వ్యవస్థలో దరఖాస్తు చేసే వ్యవస్థను రూపొందించి మరింత పారదర్శకతను సొంతం చేసుకున్న ఘనత హెచ్‌ఎండిఎదని తెలిపారు. హెచ్‌ఎండిఎ అధికారులు చెప్పిన సమాధానాలు అడిగిన పలు సందేహాలు నివృత్తి చేసుకున్నారు. వారు చెప్పిన సమాధానాలతో సంతృప్తి చేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రతినిధుల బృందలో హెచ్‌వి తివారి, తదితరులు పాల్గొన్నారు.

టిపిసిసి ఒబిసి సాధికారత కమిటీ చైర్మన్‌గా నాగయ్య

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబిసి సాధికారిక కమిటీ చైర్మన్‌గా టి.నాగయ్యను టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియమించారు. ఓబిసి కన్వీనర్‌గా మహేష్‌కుమార్‌గౌడ్‌తో పాటు 25 మంది సభ్యులను టిపిసిసి చీఫ్ నియమించారు.

కువైట్‌లో తెలంగాణ వాసులను ఆదుకోండి

సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ: దాసోజు శ్రవణ్

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: ఎన్నికల ముందు గల్ఫ్ కార్మికులను ఆదుకుంటామని, అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని టిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికల్లో పెట్టారని, కానీ ఒక్క హామి అమలు చేయడం లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్ విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో ఎన్ఆర్ఐ సెల్ చైర్మణ్ వినోద్ కుమార్, అధికార ప్రతినిధులు సుధీర్‌రెడ్డి, ఇందిర, ఎన్ఆర్ఐ సెల్ గల్ఫ్ కన్వీనర్ దేవందర్‌రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు లేఖ రాసారు. కువైట్‌లో తెలంగాణకు చెందిన 50వేల మంది నానా యాతన పండుతున్నారని, దేశ అంబాసిడర్ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారన్నారు. వారంతా తిరిగి తెలంగాణకు వచ్చేందుకు తహతహలాడుతున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందడం లేదని విమర్శించారు. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కువైట్‌లో పడిగాపులు కాస్తున్న తెలంగాణ వాసులను వెంటనే రాష్ట్రానికి తీసుకువచ్చే ందుకు ప్రభుత్వం ప్రత్యేక బృందాలను పంపించాలని, అన్ని వ్యయాలను ప్రభుత్వమే వెచ్చించి తగిన రీతిలో వారికి సహకారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇతర దేశాలలో ఉన్న ప్రవాస తెలంగాణ వాసుల గురించి టిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో పెద్దపెద్ద మాటలు మాట్లాడిందన్నారు. ఎన్నికల ప్రణాళికలలో ఇచ్చిన ఏ ఒక్క హామని కూడా టిఆర్ఎస్ నెరవేర్చలేదన్నారు. గల్ఫ్ బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని, గల్ఫ్ టూర్‌లకు పోయిన టిఆర్ఎస్ నాయకులు జల్సాలు, విలసాలు చేశారే తప్ప ఎలాంటి సమస్యలను పరిష్కరించలేకపోయారన్నారు. కొంత మంది బతుకమ్మ ఆటలు ఆడి సంబరాలు నిర్వహించారే కానీ ఎక్కడావారి సమస్యలను పరిష్కరించేందుకు పాటు పడలేదన్నారు. ప్రభుత్వం ప్రవాసుల కోసం ఎందుకు విధానాన్ని ఇంకా రూపొందించలేకపోయిందని, నాలుగు సంవత్సరాలు అవుతున్నా, ఇంకా విధానాన్ని రూపొందించే విషయంలో జాప్యం చేస్తున్నారని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ అసెంబ్లీ సమావేశాల్లో గల్ఫ్ బాధితులు సంక్షేమానికి విధానాన్ని పాలసీ రూపొందించాలని డిమాండ్ చేశారు. గల్ఫ్ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం రూ.1000కోట్ల నిధులతో రుణాలను ఇప్పించాలన్నారు. పిసిసి నుంచి ఒక ప్రత్యేక బృందం గల్ఫ్ బాధితుల పరిరక్షన కోసం వెళ్లనున్నట్లు, వారికి తగిన సహకారాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు.

గురుకుల ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల పరీక్ష ఫలితాల విడుదల

హైదరాబాద్, జనవరి 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని వివిధ సొసైటీల్లోని గురుకులాలకు నిర్వహించిన ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల రాత పరీక్ష ఫలితాలను టిఎస్‌పిఎస్సీ బుధవారం ప్రకటించింది. ఒక్కో పోస్టుకు ఇద్దరు అభ్యర్థుల చొప్పున మొత్తం 963 మందిని సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఎంపిక చేసింది. ఎంపికైన అభ్యర్థులు ఫిబ్రవరి 7 నుంచి 9వ తేదీ వరకు హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్ నందుగల పాలిటెక్నిక్ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. గత ఏడాది ఆగస్టు 31న..సెప్టెంబర్ 1వ తేదీన టిఎస్‌పిఎస్సీ ఈ ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల నియామకాలకు రాత పరీక్షను నిర్వహించింది.

కోహ్లీసేన చరిత్ర సృష్టిస్తుందా?

నేటి నుంచి భారత్-దక్షిణాఫ్రికా ఆరు వన్డేల సిరీస్ ప్రారంభం

డర్బన్ వేదికగా తొలి వన్డే



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: సఫారీ గడ్డపై ద్వైపాక్షిక సిరీస్ టీమిండియాకు అందని ద్రాక్షగానే మిగిలింది. టెస్టు సిరీసే కాదు, వన్డే సిరీస్‌ను సైతం భారత జట్టు ఇప్పటి వరకు గెలవలేకపోయింది. 25 ఏళ్లుగా సఫారీ పర్యటనకు వెళ్తోన్న భారత జట్టు రిక్తహస్తాలతోనే తిరిగి వస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నో ఆశలతో సఫారీ గడ్డపై అడుగుపెట్టిన కోహ్లీసేన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-2తో చేజార్చుకుంది. టెస్టు సిరీస్ అనంతరం ఇప్పుడు ఆరు వన్డేల సిరీస్‌కు సిద్ధమైంది. ఆరు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్ -దక్షిణాఫ్రికా జట్ల మధ్య దర్బన్‌లోని కింగ్స్‌మీడ్‌లో తొలి వన్డే జరగనుంది. ఇప్పటికే టెస్టు సిరీస్‌ను 1-2తో కోల్పోయిన టీమిండియా వన్డే సిరీస్‌ను ఎలాగైనా గెలిచి చరిత్ర సృష్టించాలని యోచనలో ఉంది. అయితే దక్షిణాఫ్రికా కూడా టెస్టు సిరీస్‌తోపాటు వన్డే సిరీస్‌ను తమ ఖాతాలోనే వేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది.

దక్షిణాఫ్రికాతో టీమిండియా పేలవమైన రికార్డు

సఫారీలపై వారి స్వంత గడ్డపై టీమిండియాకు పేలవమైన రికార్డు ఉంది. టీమిండియా ఇప్పటి వరకు సఫారీ గడ్డపై ఆడిన నాలుగు ద్వైపాక్షిఖ సిరీసుల్లో ఓటమి పాలైంది. ఇందులో రెండుసార్లు దక్షిణాఫ్రికా టీమిండియాను వైట్‌వాష్ చేసింది. 1992-93 సిరీస్‌లో 5-2తో, 2006-07లో 4-0తో, 2010-11లో 3-2తో, 2013-14లో 2-0తో దక్షిణాఫ్రికా సిరీస్‌లను నెగ్గింది. 1996, 2001లలో జరిగిన రెండు ముక్కోణపు సిరీస్‌లలో కూడా టీమిండియా ఆడింది. ఈ రెండు ముక్కోణపు సిరీస్‌లలో ఒకదాంట్లో జింబాబ్వే, మరోదాంట్లో కెన్యా ఆడాయి. అయితే ఈ రెండు ముక్కోణపు సిరీస్‌లను దక్షిణాఫ్రికానే గెలుచుకోవడం విశేషం. గత 25 ఏళ్లలో సఫారీ గడ్డపై భారత్ దక్షిణాఫ్రికా జట్ల మధ్య 28 వన్డేలు జరగ్గా అందులో 21 వన్డేల్లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. అంతేకాదు. జనవరి 2016 నుంచి సొంతగడ్డపై మొత్తం 19 వన్డేలు ఆడింఇ. ఇందులో 17 వన్డేల్లో విజయం సాధించగా, కేవలం రెండింట్లో మాత్రమే ఓటమి పాలైంది. ఈ క్రమంలో ఇంగ్లాండ్, ఐర్లాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, బంగ్లాదేశ్‌లను దక్షిణాఫ్రికా వైట్‌వాష్ చేసింది. అంతేగాకుండా తొలి వన్డే జరిగే వేదికలో టీమిండియా ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. 1992 నుంచి దర్బన్‌లో సఫారీలతో ఆడిన ఏడు వన్డేల్లో టీమిండియా 6 మ్యాచుల్లో ఓడింది. ఒక మ్యాచ్ మాత్రం వర్షం కారణంగా ఫలితం తేలలేదు. అయితే ఇదే స్టేడియంలో 2003 ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్, కెన్యాలపై విజయం సాధించింది. ఈనేపథ్యంలో దక్షిణాఫ్రికాతో జరగబోయే తొలి వన్డేలో కోహ్లీసేన ఏ మేరకు రాణిస్తుందో అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు ఆ చరిత్రను తిరగరాసే అవకాశం కోహ్లీసేనకు వచ్చింది.

చరిత్ర సృష్టించాలనే యోచనలో భారత్...

ఇప్పటికే టెస్టు సిరీస్‌ను 1-2తో కోల్పోయిన టీమిండియా వన్డే సిరీస్‌ను ఎలాగైనా గెలిచి చరిత్ర సృష్టించాలని యోచనలో ఉంది. మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ కోల్పోయినప్పటికీ, జోహాన్స్‌బర్గ్ లోని వాండరర్స్ పిచ్‌పై మూడో టెస్టు గెలిచి ఆత్మ విశ్వాసంతో ఉన్న టీమిండియా పరిమిత ఓవర్ల సిరీస్‌ను విజయంతో మొదలుపెట్టాలని చూస్తోంది. ప్రస్తుతం ఐసిసి వన్డే ర్యాంకుల్లో దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, భారత్ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఆరు వన్డేల సిరీస్ 4-2తో కోహ్లీసేన సొంతం చేసుకుంటే వన్డేల్లో టీమిండియా అగ్రస్థానానికి చేరుకుంటుంది. అదే సిరీస్ 3-3తో డ్రా అయితే మాత్రం సఫారీలదే నెంబర్ వన్ ర్యాంకు. మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-2తో కోహ్లీసేన చేజార్చుకున్న నేపథ్యంలో వన్డే సిరీస్‌నైనా గెలవాలనే పట్టుదలతో భారత క్రికెటర్లు ఉన్నారు. దక్షిణాఫ్రికా స్టార్ బ్యాట్స్‌మెన్ ఎబి డివిలియర్స్ గాయం కారణంగా తొలి మూడు మ్యాచ్‌లకు దూరం కావడం ఒక్కటే టీమిండియాకు కలిసొచ్చే అంశం. ప్రస్తుతం కోహ్లీ నేతృత్వంలోని టీమిండి యా పటిష్టంగా ఉండటంతో ఈసారి సఫారీలకు టీమిండియా గట్టి పోటీ ఇస్తుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. దీంతో టీమిండియా క్రికెట ర్లు నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్ చేశారు. మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని రాకతో...జట్టు బలం గా మారింది.. వన్డేల కోసం ధోనితోపాటు కేదార్ జాదవ్, శ్రేయాస్ అయ్యర్, చాహల్ ఇటీవలే భారత జట్టుతో చేరారు. అక్కడి పరిస్థితులపై అవగాహన వచ్చేందుకు ప్రధాన కోచ్ రవిశాస్త్రి వీరితో ఎక్కువ సేపు ప్రాక్టీస్ చేయించారు. అంతేగాకుండా తొలి వన్డే కోసం తుది జట్టు ఎంపి కలోనూ జాగ్రత్తలు తీసుకున్నారు. సఫారీ గడ్డపై ఇటీవల ముగిసిన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో తుది జట్టు ఎంపికపై టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ, జట్టు మేనేజ్‌మెంట్ తీవ్ర విమర్శలను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. తొలి టెస్టుకు రహానెను తప్పించడం, రెండో టెస్టుకు భువీని ఎంపిక చేయక పోవడం...మొదలైన కారణాల వల్లే తొలి రెండు టెస్టుల్లో కోహ్లీసేన ఓటమి పాలైందని అటు అభిమానులతో పాటు ఇటు క్రికెట్ విశ్లేషకులు విమర్శల వర్షం కురిపించారు. ఈ నేపథ్యంలో బుధవారం తొలి వన్డే కోసం కెప్టెన్ విరాట్ కోహ్లీ, హెడ్ కోచ్ రవిశాస్త్రితో కలిసి తుది జట్టుని ఎంపిక చేశారు. అంతకుముందు స్వదేశంలో శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌కు రెగ్యులర్ కెప్టెన్ విరాట్ కోహ్లీ పెళ్లి కారణంగా తప్పుకోవడంతో అతడి స్థానంలో రోహిత్ శర్మ కెప్టెన్సీ బాధ్యతలను తీసుకున్న సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా శ్రీలంకతో జరిగిన వన్డే, టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం సఫారీ పర్యటనలో రోహిత్ శర్మ వైస్ కెప్టెన్‌గా ఉన్నారు. తొలివనే నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ సఫారీ గడ్డపై వన్డే సిరీస్ ఐసిసి ప్రపంచకప్‌కు సన్నాహకంగా ఉంటుందని పేర్కొన్నాడు. కోహ్లీ నేతృత్వంలోని టీమిండియా ఆరు వన్డేల సిరీస్‌లో దక్షిణాఫ్రికాను ఓడిస్తే అది చరిత్ర అవుతుంది. సఫారీ గడ్డపై టీమిండియా ఇప్పటివరకు ఒక్క వన్డే సిరీస్ కూడా గెలవలేదు. ఇప్పటికే టెస్టు జట్టులో ఉండి ఘోరంగా విఫలమైన....శిఖర్ ధావన్ వన్డే సిరీస్‌లో ఎలాంటి ప్రదర్శన ఇస్తాడోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రహానె స్థానం లో తొలి రెండు టెస్టుల్లో అవకాశం దక్కించుకున్న రోహిత్ విదేశీ గడ్డపై పేలవ రికార్డుని కొనసాగించి విమర్శలు ఎదుర్కొన్నాడు. దీంతో తనకి అచ్చొచ్చిన వన్డేలో రోహిత్ ఏమేరకు బ్యాట్ ఝుళిపిస్తాడో చూడాలి.

నా ఆటతీరు మార్చుకోను : రోహిత్ శర్మ



ఫార్మట్ ఏదైనా తన ఆటతీరును మార్చుకోనని భారత స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ స్పష్టం చేశారు. దక్షిణాఫ్రికాతో గురువారం నుంచి ఆరు వన్డేల సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంల మీడియాతో ఆయన బుధవారం మాట్లాడాడు. రోహిత్ పేలవ బ్యాటింగ్‌తో తొలి రెండు టెస్టుల్లో నిరాశపరిచాడు. దీంతో అతనిపై విమర్శలు రావడంతో మూడో టెస్టులో కోహ్లీ వేటు వేశాడు. బ్యాటింగ్‌లో విఫలమైనంత మాత్రాన...తన ఆటతీరును మార్చుకోబోనని ఈ ఓపెనర్ వెల్లడించాడు. టెస్టు సిరీస్‌లో నేనేమి ప్రత్యేకంగా బ్యాటింగ్ చేసేందుక ప్రయత్నించలేదు. మూడు ఫార్మట్లలోనూ ఒకే తరహా ఆట ఆడతాను. అలా ఆడే సమయంలో కొన్నిసార్లు మంచి స్కోర్లు సాధించవచ్చు. మరికొన్ని సార్లు విఫలమవ్వొచ్చు. అంతమాత్రాన...టెస్టుల కోసం ఆటతీరుని మార్చుకున్నానని అనడం సమంజసం కాదు. నా ఆటను నేను విశ్వసిస్తాను. గతంలోచాలా సార్లు ఫామ్ కోల్పోయినప్పుడు విమర్శలు ఎదుర్కొన్నా...ఇప్పుడూ అంతే...మళ్లీ స్కోరు సాధించగానే అందరూ మాట మార్చేస్తారని రోహిత్ వివరించాడు.

సింధూ శుభారంభం

ఢిల్లీ, జనవరి 31: ఇండియా ఓపెన్ సూపర్ సిరీస్ బాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ సెట్లర్ పివి సింధూ తొలి రౌండ్‌లో ప్రత్యర్థిపై ఆలవోకగా నెగ్గి రెండోరౌండ్‌కు చేరింది. బుధవారం ఏక పక్షంగా జరిగిన మ్యాచ్‌లో రోహ్‌దెక్ కెఎన్ (డెన్‌మార్క్)పై ప్రపంచ 3వ ర్యాంకర్ పివి సింధూ కేవలం 30 నిమిషాల్లో 21-10, 21-13 స్కోరుతో విజయం సాధించింది. ఆట ప్రారంభం నుంచి ప్రత్యర్థిపై ఆదిపత్యం కొనసాగించి వరుస సెట్లలో గెలుపొందింది.

గిల్ గొప్ప క్రికెటర్ అవుతాడు: గంగూలీ



న్యూఢిల్లీ: ఐసిసి అండర్ 19 ప్రపంచ కప్ సెమీ ఫైనల్లో భారత విజయంతో కీలక పాత్ర పోషించిన శుభ్‌మన్ గిల్‌పై మాజీ క్రికెటర్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా భారత క్రికెట్ జట్టు మాజీ సారథి సౌరభ్ గంగూలీ మాట్లాడుతూ. ...ప్రస్తుత అండర్ 19 సారథిగా ఉన్న పృథ్వీ షా కంటే గిల్ మెరుగైన ఆటగాడని నేను అనుకుంటున్నాను. జట్టులోనే అతడు బెస్ట్‌ప్లేయర్. బ్రియన్ లారా, కేన్ విలియమ్సన్‌లా భవిష్యత్తులో గిల్ అద్భుత బ్యాట్స్‌మెన్ అవుతాడు. తన ఆటతీరుతో యావత్తు క్రికెట్ ప్రపంచాన్ని తనవైపు తిప్పుకుంటాడు. బెంగాల్ తరుపున ఆడిన ఇషాన్ పోరెల్ కూడా కొత్త బంతితో అద్భుతాలు చేస్తున్నాడు. టోర్నీ ప్రారంభంలో అతడు గాయపడ్డాడు. వారం తర్వాత జట్టులోకి వచ్చిన అతడు బాగా బంతులేస్తున్నాడు. మిగతావారితో పోలిస్తే వీరిద్దరూ చాలా ప్రత్యేమని గంగూలీ అన్నాడు. అలాగే వికెట్ కీపర్ హార్విక్ దేశాయ్ కూడా ఆశించిన స్థాయిలో రాణిస్తున్నారు. వీరు ముగ్గురు త్వరలో టాప్ లెవల క్రికెట్ ఆడతారు. భవిష్యత్తులో భారత క్రికెట్ వీరి చుట్టూనే తిరగొచ్చు.

టేబుల్ టెన్నిస్‌లో స్వర్ణం నెగ్గిన ఆకుల శ్రీజ

రాంచీ: జాతీయ సీనియర్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో ఆర్‌బిఐకు ప్రాతినిధ్యం వహించిన తెలంగాణ క్రీడాకారిణి ఆకుల శ్రీజ స్వర్ణ పతకాన్ని సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగం ఫైనల్లో శ్రీజ-రాజ్ మోండల్ (ఆర్‌బిఐ) ద్వయం 3-2తో ఆకాశ్-అంకిత (బెంగాల్) జోడీపై గెలిచింది. పురుషుల సింగిల్స్‌లో శరత్ కమల్ ఎనిమిదోసారి విజేతగా నిలిచి కమలేశ్ మెహతా పేరిట ఉన్న రికార్డుని సమం చేశాడు.

'స్టెప్'లోకి యువజన క్రీడలు విలీనం

నేటి నుంచి అమలు

'వార్త' క్రీడాప్రతినిధి- తిరుపతి: రాష్ట్ర యువజన క్రీడల మంత్రిత్వశాఖతోపాటు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)ను రాష్ట్ర సొసైటీ మరియు శిక్షణ, ఉద్యోగ బృతి(స్టెప్)లోకి విలీనం చేస్తూ ప్రభుత్వం జిఒ నెంబర్1ని విడుదల చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 1 నుంచి డిఎస్‌ఎలు, డిఎస్‌డిఒల వ్యవస్థ రద్దుకానుంది. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)కు ఆగ మేఘాలపై మంగళం పాడేశారు. దీంతో కోచ్‌లు విస్మయం చెందగా, క్రీడా సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. ఇన్నేళ్లు స్వయం ప్రతిపత్తి కల్గిన 'శాప్' మరో సంస్థ కింద పనిచేయడాన్ని జీర్ణించుకోలేక పోతోంది. ప్రభుత్వం విడుదల చేసిన జిఒలో స్టెప్ సిఇఒ జిల్లా అధికారిగా వ్యవహారించనున్నారు. డిఎస్‌ఎకు కలెక్టర్ చైర్మన్‌గా, సీనియర్ కోచ్ అసిస్టెంట్‌గా కొనసాగనున్నారు. క్రీడల పర్యవేక్షణ బాధ్యతను సీనియర్ కోచ్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ విధాన పట్ల పలువురు పెదవి విరుస్తున్నారు. 1989 వరకు ఉమ్మడి ఆంధ్రదేశ్‌లో స్పోర్ట్స్‌కౌన్సిల్ వ్యవస్థ కొనసాగుతుండేది. డిఎస్‌సిలకు రెవిన్యూ శాఖ అధికారులు జిల్లా స్థాయిలో విధులు నిర్వహించేవారు. అయితే క్రీడల అభివృద్ధి దృష్ట్యా అప్పటి ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ స్పోర్ట్స్ కౌన్సిల్‌ను రద్దు చేసి స్పోర్ట్స్‌అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు నాందిపలికారు. ఈనేపథ్యంలో స్వయం ప్రతిపత్తి కల్పించి 'శాప్'కు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ల వ్యవస్థను తీసుకు వచ్చారుమరో పక్క తిరుపతి, అమరావతి, విశాఖలో వందల కోట్ల రూపాయలతో అధునాతన స్టేడియంలకు ప్రతి పాదనలు సిద్ధమై టెండర్ దశకు చేరుకున్నాయి. ఈ దశలో వవిలీనం చేయడంతో ముఖ్య మంత్రి ఆశయానికి అధికారులు గండి కొట్టినట్టయింది. జిఒ విడుదలకు ముందు కెబినెట్ ఆమోదం పొందాల్సి వున్నా, అలాంటి ప్రక్రియ ఏమాత్రం జరగలేదు. గత ఏడాది డిసెంబర్ 31న శాప్ మేనేజింగ్ డైరెక్టర్ విలీన ప్రక్రియకు సంబంధించిన ప్రతి పాదనను రాష్ట్ర యువజన క్రీడల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యంకు పంపారు. ఆయన ఈనెల 25న ఆమోదిస్తూ జిఒ విడుదలకు అనుమతించారు. ఈనెల 30న శాప్ మేనేజింగ్ డైరెక్టర్ జిఒ జారీ చేస్తూ ఆదేశాలిచ్చారు. 1988 స్పోర్ట్స్ యాక్ట్ మేరకు ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జిఒ చెల్లదంటున్నారు. అప్పటి యాక్ట్ మేరకు కెబినెట్ ఆమోదం పొందాలని స్పష్టంగా పేర్కొన్నారు.

అన్నీ వివాదాస్పద నిర్ణయాలే

శాప్ ఎండిగా బంగార్రాజు బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి వివాదాస్పద నిర్ణలయాలు తీసుకోవడం పరిపా టికాగా మారింది. గత ఏడాది పొరుగు సేవల కింద కోచ్‌ల నియామకం ఓ హోటళ్లో చేపట్టి ఆరోపణలకు తావిచ్చారు. పెద్ద ఎత్తున నియామకంలో డబ్బులు చేతులు మారినట్టు విమర్శలు వెల్లు వెత్తాయి.. సెంటిస్ట్‌లను దేశ ప్రయోజనాలకు వినియోగిస్తే ఫలితం ఉంటుందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ప్రభుత్వం చేసింది చెప్పుకోండని ముఖ్యమంత్రి ఆదేశిస్తే, ఎండికి సమయం లేదని, క్రీడల మంత్రికి తీరిక లేదనే సమాధానం పలు సందర్భాలో వ్యక్తం చేయడం గమనార్హం.

అయోమంలో కోచ్‌లు

ప్రభుత్వ నిర్ణయం పట్ల కోచ్‌లు ఆయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇన్నాళ్లు స్వేచ్ఛా జీవులుగా కార్యకలాపాలు సాగించి ఉత్తమ క్రీడాకారులను తీర్చి దిద్దడంలో తమ వంతు కృషి చేశారు. ఇప్పటి వరకు డిఎస్‌డిఒలు, డిడిలుగా కొనసాగిన సీనియర్ కోచ్‌లు గురువారం నుంచి శిక్షకుల అవతారం ఎత్తనున్నారు. హోదాను అనుభవించిన కొంత మంది కోచ్‌లు జీర్ణించు కోలేక పోతున్నారు. కాగా, ప్రభుత్వ నిర్ణయం ఏమేరకు సత్ఫలితాన్ని ఇస్తుందనేది ప్రశ్నార్థకంగా నిలుస్తోంది.

క్రీడా సంఘాల ఆందోళన

స్టెప్‌లోకి విలీనం చేయడం పట్ల పలు క్రీడా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జిఒను వెంటనే రద్దు చేయాలనే డిమాండ్ కూడా తెరపైకి వచ్చింది. క్రీడలను అభివృద్ధి పేరుతో అత:పాతాళంలోకి నెట్టేశారని అంతర్జాతీయ వెటరన్స్ అభిప్రాయ పడుతున్నారు. విద్యాశాఖతో క్రీడలను విలీనం చేస్తే ప్రయోజనం వుంటుందని మరి కొంత మంది స్పష్టం చేస్తున్నారు. రెండేళ్ల కిందట ప్రభుత్వం గుంటూరులో పిఇటిలకు నిర్వహించిన ఫిజికల్ లిట్రసీని గుర్తు చేస్తున్నారు

లంకపై భారీ స్కోరు బాదిన బంగ్లా

చిట్టగాంగ్: సొంత గడ్డపై టెస్టుల్లో బంగ్లాదేశ్ మళ్లీ మెరిసింది. ఏడాది క్రితం ఇంగ్లాండ్ జట్టుని ముప్పుతిప్పలు పెట్టిన ఈ పసికూన తాజాగా శ్రీలంకతో జరుగుతున్న టెస్టు సిరీస్‌ని భారీ స్కోరుతో ఆరంభించింది. చిట్టగాంగ్ వేదికగా బుధవారం ఆరంభమైన తొలి టెస్టులో మామినల్ హక్ (203 బంతుల్లో 16ఫోర్లు, ఒక సిక్సర్‌తో 175 పరుగులు)అజేయ శతకం బాదడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ 374/4తో నిలిచింది. హక్‌తో పాటు ముష్ఫికర్ రహీమ్ (192 బంతుల్లో 10ఫోర్లతో 92 పరుగులు)కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టాస్ గెలిచిన బంగ్లాదేశ్ కెప్టెన్ మహ్మదుల్లా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లు తమీమ్ ఇక్బాల్ (53 బంతుల్లో 6ఫోర్లు, ఒక సిక్సర్‌తో 52 పరుగులు), ఇమ్రూల్ కైస్ (75బంతుల్లో 4ఫోర్లతో 40 పరుగులు) తొలి వికెట్‌కి 72 పరుగుల భాగస్వామ్యంతో శుభారంభమిచ్చారు. .క్రీజులోకి వచ్చిన హక్ శ్రీలంక బౌల ర్లని సహనంతో ఎదుర్కొన్నాడు. క్రీజులో కుదు రుకునే వరకు ఎలాంటి సాహసాలకి వెళ్లకుండా ఆచితూచి ఆడిన ఈ యువ క్రికెటం ...తర్వాత వరుస బౌండరీలతో రెచ్చిపోయాడు. జట్టు స్కోరు 120 వద్ద ఇమ్రూల్ ఔటవ్వడంతో క్రీజులోకి వచ్చిన ముష్ఫికర్ రహీమ్ కూడా బ్యాట్ ఝుళిపించడంతో లంక బౌలర్ల కష్టాలు రెట్టింపయ్యాయి. ఈ దశలోనే చేరువైన రహీమ్ బంతిని హిట్ చేసే ప్రయత్నంలో ఔటవ్వగా...లిటన్ దాస్ (0) గోల్డన్ డక్‌గా ఔటయ్యాడు. అయితే. ..తర్వాత వచ్చిన మహ్మదుల్లా (9బ్యాటింగ్)తో వికెట్ పడకుండా తొలి రోజు ఆటని ముగించాడు.

వినోద్ కాంబ్లీకి పితృవియోగం



న్యూఢిల్లీ: భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ తండ్రి గణపత్ మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఈవిషయాన్ని కాంబ్లీ తన ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. ఇన్నాళ్లు నా వెనుక నిల్చుని, నన్ను ప్రోత్సహించిన, నేను క్రికెట్ ఆడేందుకు స్ఫూర్తినిచ్చిన నా తండ్రి గణపత్ ఇక లేరు. ఆయన మృతి చెందాఆరు. మిస్ యూ. థ్యాంక్యూ నాన్న. లవ్ యూ. మీ కుమారుడు వినోద్. అంటూ కాంబ్లీ తన తండ్రి పట్ల ఉన ప్రేమను చాటాడు. అంతేకాడు. గణపత్‌కు సంబంధించిన కొన్ని ఫోటోలను ఈ సందర్భంగా కాంబ్లి అభిమానులతో పంచుకున్నాడు. కాంబ్లి తండ్రి మరణవార్త తెలుసుకున్న పలువురు అభిమానులు నివాళుల ర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. 1991 అక్టోబర్ లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన వినోద్ కాంబ్లీ 17 టెస్టులు, 104 వన్డేలు ఆడిన సంగతి తెలిసిందే.

అంబడి రాయుడిపై రెండు మ్యాచ్‌ల నిషేధం



ముంబయి: హైదరాబాద్ క్రికెటర్ అంబడి రాయుడిపై బిసిసిఐ రెండు మ్యాచ్‌ల నిషేధాన్ని విధించింది. దీంతో అతడు త్వరలో ప్రారంభంకానున్న విజయ్ హజారే ట్రోఫీలో మొదటి రెండు మ్యాచలకు దూరం కానున్నాడు. ఈ టోర్నీలో రాయుడు హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈనెల 11న సయ్యద్ ముస్తాక అలీ టీ20 క్రికెట్ టోర్నీలో భాగంగా విశాఖలో హైదరాబాద్-కర్ణాటక మధ్య మ్యాచ్ నిర్వహించారు. కర్ణాటక ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో హైదరాబాద్ ఫీల్డర్ మెహదీ హసన్ బౌండరీ దగ్గర బంతిని ఆపినప్పుడు అతని కాలు బౌండరీ లైన్‌న తాకినట్లు రీప్లేలో తేలింది. ఆ సమయంలో అంపైర్లు రీప్లే కోరలేదు. దీంతో బ్యాట్స్‌మెన్ తీసిన 2 పరుగుల్ని మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. 204 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ 203తో స్కోరును సమం చేసింది. అప్పుడు మాత్రం అంపైర్లు మ్యాచ్ అయిపోయిందని, హైదరాబాద్ ఓడిపోయిందని ప్రకటించారు. దీంతో హైదరాబాద్ ఆటగాళ్లు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కారణంగా ఆంధ్ర-కేరళ మధ్య మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. ఆ మ్యాచ్‌ను 13 ఓవర్లకు కుదించారు. దీనిపై విచారణ జరిపిన బిసిసిఐ తాజాగా హైదరాబాద్ సారథి అంబటి రాయుడు నిబంధనలు ఉల్లంఘించినట్లు తేల్చి రెండు మ్యాచ్‌ల నిషేధాన్ని విధిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఫిబ్రవరి 5 నుంచి ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీలో మొదటి రెండు మ్యాచ్‌లకు దూరం కానున్నాడు.

ముంబయి జట్టులోకి పృథ్వీషా

ముంబయి: అండర్ 19 ప్రపంచకప్లఓ పరుగుల వరద పారిస్తున్న భారత యువ జట్టు కెప్టెన్ పృథ్వీషా...దేశవాళీ టోర్నీ 'విజయ్ హజారే ట్రోఫీ'ని త్వరలో ఆడబోతున్నాడు. అతడ్ని ముంబయి క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఏ) బుధవారం నిర్ణయం తీసుకుంది. విజయ్ హజారే ట్రోఫీ కోసం 16 మంది సభ్యులతో కూడిన ఈ జట్టుని తాజాగా ప్రకటించిన ఎంసిఏ..కెప్టెన్‌గా ఆతిథ్య తారెని నియమించింది. ప్రస్తుతం జరుగుతున్న అండర్ 19 ప్రపంచకప్‌లో మొత్తం 232 పరుగులు చేశాడు.

నేపాల్ గర్వించేలా ఐపిఎల్‌లో ఆడతా: సందీప్

న్యూఢిల్లీ: సచిన్, షేన్ వార్న్ ఆటను చూస్తూ తాను పెరిగినట్లు ఐపిఎల్‌లో తొలిసారి ఆడబోతున్న నేపాల్ యువ క్రికెటర్ సందీప్ లమి చాన్ వెల్లడించారు. గతవారం బెంగుళూరు వేదికగా జరిగిన ఐపిఎల్ 2018 ఆటగాళ్ల వేలంలో రూ.20లక్షలకి సందీప్‌ని ఢిల్లీ డేర్ డెవిల్స్ ఫ్రాంఛైజీ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. దీంతో నేపాల్ నుంచి ఐపిఎల్ ఆడబోతున్న తొలి క్రికెటర్‌గా సందీప్ నిలిచాడు. నేపాల్ తరుపున అరుదైన ఘనత అందుకున్నందుకు ఆనందం వ్యక్తం చేసిన సందీప్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ 'బిగ్‌బాష్ లీగ్'లో మైకేల్ క్లార్క్‌తో కలిసి ఆడే అవకాశం దక్కింది. అతని పర్యవేక్షణలోనే నా బౌలింగ్‌ని చాలా మెరుగుపరుచుకున్నా. గతంలో లెగ్‌బ్రేక్‌ని మాత్రమే సమర్థంగా విసిరేవాడ్ని. కానీ...ఇప్పుడు గూగ్లీని కూడా వేయగలుగుతున్నా. నా చిన్నప్పటి నుంచి ఇద్దరి ఆటను చూస్తూ పెరిగాను. వాళ్లే సచిన్ టెండూల్కర్, షేన్ వార్న్. నా వరకు ఆ ఇద్దరూ గొప్ప క్రికెటర్లు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.